ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
15-11-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 285, పేజీలు : 10+6 వెల : 6.50

బాలిలో బైడెన్, జిన్‌పింగ్‌ల భేటీ 2లో
గుజరాత్ ప్రచారంలో ఒవైసీకి నిరసన సెగ 5లో



'నటశేఖర' కృష్ణకు
## తీవ్ర అస్వస్థత
### ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న వైద్యులు

**గచ్చిబౌలి, నవంబరు 14 ప్రభాతవార్త:** తెలుగు చిత్రపరిశ్రమ సీనియర్ నటుడు, సూపర్‌స్టార్ ఘట్టమనేని కృష్ణ ఆరోగ్యం అత్యంత విషమంగా ఉంది. అర్థరాత్రి గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు సూపర్‌స్టార్ కృష్ణను చికిత్స నిమిత్తం కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఐసియులో వెంటిలేటర్‌మీదఉంచి చికిత్స అందిస్తున్నారు.

కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకొని ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. కృష్ణ(80) గచ్చిబౌలి ఐటికారిడార్ పరిధిలోని నానక్‌రాంగడలో నివాసం ఉంటున్నారు. ఆదివారం అర్థరాత్రి దాటిన తరువాత దాదాపు 1 గంట ప్రాంతంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ≫2



### నేటి నుంచి జి20
## బాలి సదస్సుకు ప్రధాని
### రెండు రోజులపాటు 20 కార్యక్రమాలు

**న్యూఢిల్లీ, నవంబరు 14:** జి20 దేశాల సదస్సుల్లో పాల్గొనేందుకు ప్రధానిమోడీ ఇండోనేసియా పర్యటనకు బయలుదేరివెళ్లారు. 15,16 తేదీల్లో రెండు రోజులపాటు జరిగే 17వ జి20 దేశాల సదస్సుకు ఆతిథ్యదేశం ఇండోనేసియా ఆహ్వానం మేరకు మోడీ బాలి సదస్సులో పాల్గొంటున్నారు. ఇదే సదస్సు సందర్భంగా అమెరికా అధ్యక్షుడు జోబైడెన్; యుకె ప్రధానమంత్రి రిషిసునక్‌లతో కూడా ఆయన ద్వైపాక్షిక చర్చలుజరుపుతారని విదేశాంగశాఖ ప్రకటించింది. అంతే కాకుండా ఈ రెండు రోజుల్లోను మొత్తం 20 కార్యక్రమాల్లో మోడీ పాల్గొంటున్నారు. ఇండోనేసియా ప్రస్తుతం అధ్యక్ష స్థానంలో జి20 దేశాల కూటమిసదస్సును నిర్వహిస్తోంది. ఇదేసదస్సులో జి20 అధ్యక్ష స్థానాన్ని భారత్‌కు అప్పగించే ముగింపు కార్యక్రమం కూడా ఉంటుంది. ప్రధానంగా ప్రధాని మూడు కీలక సమావేశాల్లో పాల్గొంటారు.

ఆహారం, ఇంధన భద్రత, ఆరోగ్యం, డిజిటల్‌పరివర్తనం అంశాలపైజరిగే సమావేశాల్లో మోడీ చర్చల్లో పాల్గొంటారు. సమిష్టిగా కొనసాగాలని, సమిష్టిగా శక్తివంతం కావాలన్న నినాదంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ప్రపంచ ఆర్థిక ≫2

# బాలల శ్రేయస్సే లక్ష్యం

### మంచి విద్య, వైద్యం అందిస్తున్నాం
### గ్రామీణ గ్రంథాలయాల ఆధునీకరణ
### ప్రభుత్వ స్కూళ్లలో కార్పొరేట్ సౌకర్యాలు
### చిన్నారులందరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్



**విజయవాడ, నవంబరు14, ప్రభాతవార్తప్రతినిధి:** బాలలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడం, మంచి విద్య, వైద్యం, పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని అందించడం కీలక లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి తెలిపారు.గ్రామీణ స్థాయిలో గ్రంథాలయ వ్యవస్థలో అత్యంత ఆధునీకమార్పులు తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.బాలల దినోత్సవం,57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సిఎం జగన్ ట్వీటరు వేదికగాను.సీఎంవో నుంచి విడుదల చేసిన ప్రకటనల్లోను శుభాకాంక్షలు తెలిపారు.చదువు,విలువలు ఇవే పిల్లలకు మనం ఇచ్చే గొప్ప ఆస్తి, సమాజ వికాసానికి వారే పట్టుకొమ్ములు, ప్రేమ, స్నేహం, సమభావంతో పిల్లలు ఎదగాలన్నారు.చిన్నారులందరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలని సీఎం జగన్ ట్విటరు వేదికగా తెలిపారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇంటర్నెట్ సదుపాయం కల్పించనున్నట్లు సిఎం జగన్మోహనరెడ్డి తెలిపారు.బాలల భవితవ్యం దృష్టిలో ఉంచుకుని అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామన్నారు.బాలలల్లో ఆరోగ్య సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు,వారిలో రక్తహీనత, ఇతర సమస్యల పరిష్కరించే దిశలో అంగన్‌వాడీల ద్వారా పోషకాహారం అందిస్తున్నామన్నారు. బాలలలో కంటి సమస్యలను పరిష్కరించడానికి కంటివెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు.అత్యంత ఖరీదైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా లభిస్తోందన్నారు. ఏ కార్పోరేట్ పాఠశాలల్లోను లేని సదుపాయాలు ప్రభుత్వ స్కూళ్లలోకి అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ప్రతి పాఠశాలల్లో అన్ని తరగతుల్లో డిజిటల్ పద్దతిలో విద్యాబోధన కోసం టీవీలు ఏర్పాటు చేస్తామన్నారు.దశల వారిగా అన్ని పాఠశాలల తరగతి గదుల్లో డిజిటల్ స్క్రీన్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. నాడు, నేడు కింద పనులు పూర్తి చేసుకున్న స్కూళ్లలో నిర్వహణ వచ్చే ఏడాది విద్యాకానుక ఏప్రిల్ నాటికి అందించాలన్నారు. 8వ తరగతి విద్యార్ధులకు ట్యాబులు అందిస్తామన్నారు.విద్యార్ధులకు ట్యాబులను వెంటనే ప్రోక్యూర్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.పాఠశాలల నిర్వహణకు ఒక ప్రత్యేక అధికారికి బాధ్యతలు అప్పగిస్తామన్నారు.

ఇవి సత్ఫలితాలు సాధించేదిశలో ఉపా ≫2



## పెన్ కాదు.. గన్ లాంటి రాకెట్
### 18న షార్ నుంచి ప్రయోగం

**శ్రీహరికోట (తడ), నవంబరు 14 ప్రభాతవార్త:** అచ్చం పెన్నులాగా కనిపిస్తున్న గన్ లాంటి రాకెట్ ఇది. భారత అంతరిక్ష పరిశోధనారంగ చరిత్రలో మొట్టమొదటి ప్రైవేటు రాకెట్ విక్రమ్-ఎస్ ఈ నెల 18న ఉదయం 11.30 గంటలకు శ్రీహరికోట నుంచి ప్రయోగించనున్నారు. వాస్తవానికి ఈ నెల 12న ఈ ప్రయోగం జరగాల్సి ఉంది. అనంతరం 15కు వాయిదా వేశారు. వాతావరణం అనుకూలంగా లేని కారణంగా 18కి మళ్లీ వాయిదా పడింది. హైదరాబాద్‌లోని స్కై రూట్ ఏరోస్పేస్ సంస్థ ఈ రాకెట్‌ను రూపొందించింది. అంతరిక్షంలో ప్రయాణించేటప్పుడు ఈరాకెట్ పెన్నులాంటి ఆకృతితో దూసుకుపోనుంది. ఇప్పటికే రాకెట్‌కు సంబంధించిన ఊహాచిత్రాలు మాత్రం విడుదలయ్యాయి. ఆ సంస్థ నిర్వాహకులు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో సమావేశమయ్యారు. తొలి ప్రైవేటు రాకెట్ ప్రారంభ్ చేపడుతున్న నిర్వాహకులను ఛైర్మన్ అభినందించారు. అంతరిక్ష పితామహుల్లో ఒకరైన విక్రమ్ సారాబాయ్ గౌరవార్థం ఈ రాకెట్‌ను విక్రమ్-ఎస్ అనే పేరు పెట్టారు. మూడు పేలోడ్లను అంతరిక్షంలోకి మోసుకెళ్లనున్న సింగిల్ స్టేజ్ సబ్ ఆర్బిటల్ లాంచ్ వెహికల్ ఇది. ఈ తొలి ప్రైవేట్ రాకెట్ ప్రయోగం కోసం అంతరిక్ష శాస్త్రవేత్తలు, దేశ ప్రజలు సైతం ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

### వాణిజ్యపన్నుల వసూళ్లపై
# అవగాహన పెంచాలి

**టాక్స్ ఏజెన్సీల అక్రమాలపై అప్రమత్తత అవసరం**
**చెల్లింపుదారుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి**
**సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అప్‌గ్రేడ్ చేయాలి: సిఎం జగన్**

**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** వాణిజ్య పన్నుల వసూళ్ళపై ట్యాక్స్ చెల్లింపుదారులకు అవగాహన కల్పించాలని ఏపీ సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు.పన్నుల వసూళ్ళలో వాణిజ్య వర్గాల పట్ల ప్రభుత్వం వారి పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరిస్తోందనే విషయాన్ని వారికి వివరించాలన్నారు.పన్నుల చెల్లింపుదారుల చెల్లింపు ప్రక్రియను మరింత సౌలభ్యం చేయా లన్నారు. చెల్లింపుదారుల అభ్యంతరాలను ఎప్పటి కప్పుడు పరిష్కరించడం వలన పన్నులపై ఆదాయం పెరుగుతుందన్నారు.కమర్షియల్ ట్యాక్స్ ఎజెన్సీలు అక్రమాలకు పాల్పడుతున్నందున వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు..రాష్ట్రానికి ఆదాయాలను సమకూరుస్తున్న శాఖలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆయన సీఎం జగన్ మాట్లాడుతూ శాశ్వత భూహక్కు, భూసర్వే కార్యక్రమం జరుగుతున్న గ్రామాల్లో,వార్డుల్లో సబ్‌రిజిస్ట్రార్ భవనం సేవలు వంటివాటిపై అవగాహన కల్పించాలన్నారు.గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఏయే రకాల డాక్యుమెంట్లును రిజిస్ట్రేషన్ చేపుకోవచ్చునన్నారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను అప్‌గ్రేడ్ చేయాలన్నారు.. గ్రామాల్లో అక్రమ మద్యం,నాటు సారా నియంత్రణపై మహిళా పోలీసులు పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించి పనిచేయాలన్నారు.అక్రమ మద్యం తదితరంశాలపై వీరు ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. నివేదికలను రూపొందించి అధికారులకు పంపించాలన్నారు.ఈ నివేదిక ఆధారంగా చర్యలు చేపట్టాలన్నారు.స్థానికంగాను ఈ అంశాలపై వెంటనే ఎక్సైజ్.పోలీసు శాఖలకు సమాచారం అందించడం చేయాలన్నారు.

ముందుగా తమ పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. నాటుసారా తయారీ వృత్తిగా కొనసాగిస్తున్న వారి జీవితాలను మార్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.ప్రత్యామ్నాయ జీవనోపాధి మార్గాలను వారికి అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. దీని కోసం కార్యాచరణ చేపట్టాలన్నారు.రిజిస్ట్రేషన్ ఆదాయాలపై అధికారులు పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకునే వారికి సులభతర,పారదర్శక విధానాలు అందుబాటులో ఉండాలన్నారు. నాన్ రిజిస్ట్రేషన్ పరిస్థితులను పూర్తిగా తొలిగించాలన్నారు.ఇందులో ప్రొపెషనల్ ఏజెన్సీల సహకారం తీసుకోవాలన్నారు.ఆస్తుల విలువ మదింపు, మిగతా రాష్ట్రాలతో పోలిస్తే మన దగ్గర పరిస్థితులు ఏలా ఉన్నాయి?తదితరంశాలు హేతుబద్ధత ఉండేలా చూడాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రజలకు సులభతరం చేసేందుకు, ≫2



### అమరావతి కేసు
## 28కి వాయిదా

**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని వ్యవహారంలో విచారణ ఉన్న కేసును ఈ నెల 28కి భారత అత్యున్నత న్యాయస్థానం సోమవారం వాయిదావేసింది.రాష్ట్ర విభజన, రాజధాని అమరావతి కేసుల విచారణను విడివిడిగానే చేపడతామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ రోజు ఈ కేసుపై సుప్రీం కోర్టు తన నిర్ణయాన్ని ప్రకటిస్తోందని భావించారు.అయితే కేసును వచ్చేసోమవారానికి సుప్రీం కోర్టు వాయిదా వేసింది.ఈ కేసు నేటి విచారణ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీ, మాజీ అటార్ని జనరల్ కేకే వేణుగోపాల్ ధర్మాసనాన్ని కోరారు.హైకోర్టులో రైతులు కోర్టు దిక్కారణ పిటిషన్లు వేసారని కేకే వేణుగోపాల్ సుప్రీం కోర్టు దృష్టికి తీసుకుని వచ్చారు.ఈ దశలో జస్టిస్ కెఎం జోసెఫ్,జస్టిస్ రుషికేశ్‌రాయ్‌లతో కూడిన ధర్మాసనం జోక్యం చేసుకుంటూ సుప్రీం కోర్టులో విచారణ పూర్తయ్యే వరకు హైకోర్టులో రైతులు కోర్టు దిక్కరణ పిటిషన్లపై రైతులు ఒత్తిడి తీసుకుని రాకపోవచ్చునని పేర్కొందన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి రాజధానిని నిర్ణయించే అధికారం లేదంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పులోని అంశాలను ప్రభుత్వం తరపు న్యాయవాది వైద్యనాథన్ ధర్మాసనానికి వివరించారు.



### పేదలకు ఇళ్లు పవన్‌కు
## ఇష్టం లేదా?
### -మంత్రి బొత్స

**విజయవాడ,నవంబర్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఉండటానికి సొంత గూడులేని పేదలకు ఇళ్ళు ఇవ్వడం తప్పా?, ఇది పవన్ కల్యాణ్‌కు ఇష్టంలేదా! పెత్తందారులే బాగుపడలా అంటూ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు.పేదలకు అన్ని వసతులు జగనన్న కాలనీల్లో ఇళ్లను సిఎం జగన్ నిర్మిస్తుంటే పవన్ కల్యాణ్ ,ఆయన పార్టీ జెఎస్పీ ప్రయత్నిస్తున్నాయన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ జగనన్న కాలనీలపై పవన అస్సలు అవగాహన లేదన్నారు,వాస్తవాలు తెలుసుకోకుండా తనను చూడటానికి వచ్చిన జనం ముందు పవన్ నోటికి వచ్చినట్లు మాట్లాడు తున్నారన్నారు. ఆయన మాటలు ప్రజలు నమ్ముతారన్నారు.ఆయన చేష్టలను. జెఎస్సీ కార్యకర్తల వ్యవహారాన్ని ప్రజలు స్వయంగా తిప్పి కొడుతున్నా, నిస్సిగుగా పవన్ వ్యవహరిస్తున్నారన్నారు,రాష్ట్రంలో 30 లక్షల ఇళ్లు కట్టిస్తున్నామన్నారు. పేదలం ≫2

# ఆ ముగ్గురికి బెయిలు 'నో'


- ఫాంహౌస్ కేసులో నిందితులకు ఎసిబి కోర్టు ఝులక్
- సింహయాజి, నందకుమార్, రామచంద్ర భారతిపై మరింత విచారణ
- 'సుప్రీం'లో పిటిషన్ వచ్చే వారానికి వాయిదా

**హైదరాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా సంచలనం రేపిన మొయినాబాద్ ఫాం హౌస్ ఘటనలో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో వున్న రామ చంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లకు నాంపల్లి కోర్టు ఝులక్ ఇచ్చింది. ఈ కేసులో ముగ్గురు నిందితులు దాఖలు చేసుకున్న బెయిలు పిటిషన్‌ను ఎసిబి కోర్టు సోమవారం కొట్టివేసింది. నిందితుల బెయిలు పిటిషన్‌పై ఇప్పటికే విచారణ పూర్తవడం తెలిసిందే. దీనిపై సోమవారం మధ్యాహ్నాం పోలీసుల తరపున పిపి తన వాదనలు వినిపించారు. ఈ కేసు తీవ్రమైనదని, ఈ క్రమంలో ముగ్గురు నిందితులకు బెయిలు ఇస్తే వారు పారిపోయేందుకు ఆస్కారం వుంటుందని, సాక్షాలను, ఆధా రాలను తారుమారు చేసే అవకాశం వుంటుందని ఆయన కోర్టుకు వివరించారు. ఇదే అంశంపై నిందితులు సుప్రీం కోర్టులోనూ పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని ఆ యన గుర్తు చేశారు. అయితే పిపి వాదనలపు డిఫెన్స్ లాయర్ అడ్డుకున్నారు. పోలీసులు చెబుతున్నదంతా అవాస్తవమని ఆయన తెలిపారు. ఈ కేసు సర్కారు కల్పిత కుట్రగా ఆయన అభివర్ణించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత ముగ్గురు నిందితుల బెయిలు పిటిషన్‌ను న్యాయమూర్తి డిస్మిస్ చేశారు. కేసు తీవ్రత దృష్ట్యా ఈ సమయంలో నిందితులకు బెయిలు ఇవ్వడం కుదరదని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఇదిలావుండగా పాం హౌస్ ఘటనలో అరెస్టయిన రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లు తమపై నమోదైన కేసును కొట్టివేయాలని సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ సోమవారం విచారణకు రాగా ఈ కేసు విచారణ ఈ నెల 21వ తేదీకి వాయిదా పడింది. ఈ కేసు విచారణ సుప్రీం కోర్టులో మొదలైన వెంటనే హైదరాబాద్‌లోని ఎసిబి కోర్టులో నిందితుల బెయిలు పిటిషన్ విచారణ జరుగుతుండడంతో ఇక్కడి విచారణను వాయిదా వేయాలని నిందితుల తరపు న్యాయవాది అ భ్యర్థించడంతో ఈ కేసు విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేస్తూ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

**నందకుమార్‌పై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో రెండు కేసులు**

మరోవైపు ఫాం హౌస్ కేసులో ఎ2గా వున్న నందకుమార్‌పై తాజాగా బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో మరో రెండు కేసులు నమోదయ్యాయి. ఇద్దరు వ్యక్తుల నుంచి నందకుమార్ కోటి రూపాయలు తీసుకుని మోసం చేయడంపై బాధితులిద్దరు వేరు వేరుగా ఫిర్యాదు చేయడంతో ఈ కేసులు నమోదుకాగా ఈ కేసులకు సంబంధించి నందకుమార్‌పై పిటి వారంట్ జారీ చేయాలని బంజారాహిల్స్ పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఒకవేళ ఫాం హౌస్ కేసులో నందకుమార్‌కు బె యిలు లభిస్తే అతన్ని వెంటనే అరెస్టు చేసేందుకు బంజారాహిల్స్ పోలీసులు రెడీ అయ్యారు. అయితే అతనికి ఎసిబి కోర్టు బెయిలు నిరాకరించడంతో పిటి వారంట్ పి టిషన్‌పై బంజారాహిల్స్ పోలీసులు మంగళవారం కోర్టును ఆశ్రయించనున్నారు.

### ప్రియుడే కాలయముడు
### చంపేసి.. 35 ముక్కలు చేసి
# విసిరేశాడు
### దేశ రాజధానిలో దారుణం
### అఫ్తాబ్‌ను అరెస్టుచేసిన పోలీసులు



అఫ్తాబ్ అమీన్, శ్రద్ధా (ఫైల్)

**న్యూఢిల్లీ, నవంబరు 14:** ఢిల్లీలో దారుణ ఘటన వెలుగు చూసింది. ఓ యువకుడు తన ప్రియురాలిని అత్యంత దారుణంగా హత్యచేశాడు. హత్య చేసిన అనంతరం మృతదేహాన్ని 35 ముక్కలుగా చేశాడు. వాటిని 18 రోజుల పాటు రిఫ్రీజిరేటర్లో పెట్టి నగరంలోని పలు ప్రాంతాల్లో పడేశాడు. ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. అఫ్తాబ్ అమీన్ అనే వ్యక్తి శ్రద్ధా అనే అమ్మాయి ప్రేమించుకున్నారు. వీరి ప్రేమకు వారి తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో వారు ఇంట్లో నుంచి పారిపోయి వచ్చారు. ఢిల్లీలోని మెహ్రోలీ ప్రాంతంలో ఇల్లు అద్దెకు తీసుకుని సహజీవనం చేస్తున్నారు. ఈ క్రమంలో మే 18న వారి మధ్య గొడవ జరిగింది. గొడవ సమయంలో శ్రద్ధ గట్టిగా అరిచింది. దీంతో అఫ్తాబ్ శ్రద్ధను హత్య చేశాడు. అఫ్తాబ్ హత్య నుంచి తప్పించుకోవడానికి ఓ ప్లాన్ వేశాడు. శ్రద్ధ మృతదేహాన్ని 35 ముక్కలుగా నరికాడు. వాటిని దాచడానికి పెద్ద ఫ్రీజ్ కూడా కొనుగోలు చేశాడు. 18 రోజుల పాటు 35 ముక్కలను ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో పడేశాడు. అఫ్తాబ్ ప్రతి రోజూ రాత్రి 2 గంటలకు అటవీ ప్రాంతంలో శరీర భాగాలను పారవేసినట్లు పోలీసులు గుర్తించారు. శ్రద్ధ తండ్రి కొద్ది రోజుల క్రితం ఢిల్లీకి తన కూతురు ఉన్న ప్రదేశానికి వెళ్లాడు. అయితే తన కూతురు అద్దెకు తీసుకున్న ఇంటికి తాళం వేసి ఉంది. దీంతో ఆయన ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. శ్రద్ధ హత్యకు గురయినట్లుగా గుర్తించారు. శ్రద్ధ ముంబైలోని ఓ కాల్‌సెంటర్‌లో పనిచేస్తుండగా, అఫ్తాబ్ పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారింది. దీంతో ఇద్దరు కలిసి ఢిల్లీకి వెళ్లారని ఆమె తండ్రి ≫2

15-11Pg2exHNWMJQE:Layout 1 11/15/22 12:40 AM Page 1





సోమవారం బాలీలో భేటీ అయిన అమెరికా అధ్యక్షుడు బైడెన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్

# బాలిలో బైడెన్, జిన్‌పింగ్‌ల భేటీ

**బాలి,నవంబరు 14:** సుదీర్ఘకాలం తర్వాత మొట్టమొదటిసారి రెండు అగ్రదేశాధినేతలు భేటీ అయ్యారు. లాంఛనంగా ఇరువురు పలకరించుకున్నారు. కరచాలనంచేసుకున్నారు. అమెరికాఅధ్యక్షుడు జోబైడెన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లు దశాబ్దకాలం తర్వాత మొదటిసారి జి20 దేశాల సదస్సు సందర్భంగా భేటీ అయ్యారు. తైవాన్‌సమస్యనుంచి వాణిజ్యబంధం వరకూ రెండుదేశాలమధ్య సంబంధాలు దెబ్బతిన్నసంగతి తెలిసిందే. బైడెన్ అద్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారి జిన్‌పింగ్‌తోసమావేశం అయ్యారు. అలాగే మూడోసారి అధ్యక్షుడుగా జిన్‌ఫింగ్ పగ్గాలుచేపట్టినతర్వాతజరుగుతున్న మొదటి భేటీ అనే చెప్పాలి. బాలిలోని ఒక లగ్జరీ హోటల్‌లో వీరిద్దరిభేటీ జరిగింది. మిమ్మల్ని కలుసుకోవడం గొప్పగా భావిస్తున్నానని బైడెన్ జిన్‌పింగ్‌కు తెలుపుతూ కరచాలనంచేసారు. రెండుదేశాలమధ్య నెలకొన్న అభిప్రాయబేధాలు పరిష్కరించుకోగలమన్న ధీమా ఉందని వివాదాలుగా మారకముందే వాటిని అధిగమించాల్సిన అవసరం ఉందని ఇరుదేశాధినేతలు ఒక అభిప్రాయానికివచ్చారు. రెండుదేశాల సంబంధాలకంటే ముందుప్రపంచస్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని, వాటిపై రెండుదేశాలతోపాటు జి20 దేశాలతో కలిసి సమిష్టిగా ముందుకువెళ్లాల్సి ఉందని చెప్పారు. చైనా అమెరికా సంబంధాల్లో కొత్త అధ్యాయంప్రారంభం కావాలని జిన్‌పింగ్ ఈసందర్భంగా పేర్కొన్నారు. రెండుదేశాలమధ్య ఉన్న ద్వైపాక్షిక బంధం సవ్యదిశగానే వెళ్లాల్సి ఉందన్నారు.

# బాలల శ్రేయస్సే లక్ష్యం

≫ధ్యాయులను సేవలను అందిపుచుకోవాలన్నారు.మన ప్రభుత్వ పాఠశాలల్లో గమనిస్తే ఉపాధ్యాయుల్లో ఉన్నత విద్యావంతులున్నారన్నారు.వారి సేవలను సరిగ్గా వినియోగించుకుంటే నాణ్యమై విద్యను సాధించగలమన్నారు. నూతన విద్యావిధానానికి అనుగుణంగా పాఠశాలల మ్యాపింగ్ పూర్తి కావాలన్నారు.ఎస్ఈఆర్‌టీ నిబంధనలకు అనుగుణంగా ప్రధానోపాధ్యాయులు తరచు సమావేశాలు నిర్వహించకుండా నెలకు ఒక్కటి మాత్రమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.విద్యార్థుల సంఖ్యను అనుసరించి ఉపాధ్యాయ నిష్పత్తిఉండాలన్నారు.పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయుల బోధన ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.వచ్చే విద్యా సంవత్సరం నాటికి నూతన విద్యా విధానం అమలులోకి రావాలన్నారు.నాడు,నేడు కార్యక్రమం ద్వారా ఇంత డబ్బు ఖర్చు పెట్టిన తరువాత నిర్వాహణ బాగుండాలన్నారు. అలా లేకుంటే మళ్లీ పరిస్థితి మొదటికి వస్తోందన్నారు. పాఠశాలల నిర్వాహణ విషయంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యాకమిటీలు శ్రద్ద చూపించాలన్నారు.పాఠశాలల నిర్వాహణ కీలక బాధ్యత కావాలన్నారు.పాఠశాలల్లో ఎటువంటి మరమ్మత్తులు వచ్చినా, ఏదైనా సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించుకోవడానికి కంటిజెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు.ప్రతి పాఠశాలల్లోను విధిగా ఈ ఫండ్ ఉండాలన్నారు.దీనిపై ఎస్ఓపీలను తయారు చేసుకోవాలన్నారు.నూతన విద్యావిధానం అమలుపై అన్ని రకాలుగా సిద్దం కావాలని,ఆ దిశగా అడుగులు ముందుకేయాలన్నారు,పాఠ్యపుస్తకాల ముద్రణ నాణ్యతను పెంచడంతో పాటు,కనీసం మూడో తరగతి నుంచి పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

సీబీఎస్ఈ అఫిలియేషన్‌పై ముఖ్యమంత్రి జగన్‌కు అధికారులు వివరించారు,ముందుగా 1000 స్కూల్స్‌ను అఫిలియేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని,ఐసీఎస్ ఈ అఫిలియేషన్ మీద కుడా దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి సూచించారు.ప్రభుత్వం పూర్వప్రాథమిక విద్య,ప్రాథమిక విద్యాస్థాయి నుంచే విద్యతో పాటు సామాజిక అవగాహన కలిగించే దిశలో పాఠ్యప్రణాళికను రూపొందించి విద్యను అందించేందుకు కార్యచరణను చేపట్టిందన్నారు.వైఎస్సా ఆర్ ప్రీప్రైమరీ(పూర్వప్రాథమిక).ప్రైమరీ(ప్రాథమిక) స్కూల్స్‌ద్వారా చిన్నతనం నుంచే విద్యార్థుల్లో తెలుగుతో పాటుగా ఆంగ్లపరిజ్ఞానం వృద్ధి చెందాల్సిన అవసరం ఉందని సీఎం జగన్ అన్నారు..జిపీ-1,పీపీ-2,ప్రిపరేటరీ,1వ తరగతి,2వ తరగతి ఫౌండేషన్ స్కూళ్లు, స్థానిక ప్రాథమిక పాఠశాలల్లో,దీనికి అనుకుని ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని విలీనం చేస్తున్నారు.ఆ విధంగా ఫౌండేషన్ స్కూళ్లను ప్రారంభిస్తున్నామన్నారు. నూతన విద్యావిధానం వల్ల ఉపాధ్యాయులకు, పిల్లలకు మేలు కలుగుతుందనే విషయాన్ని గుర్తించాలని ఆయా సందర్భాల్లో సీఎం జగన్ అధికారులతో ప్రస్తావించడంతోపాటుగా ఎప్పటికప్పుడు అధికారులనుంచి ఫీడ్ బ్యాక్‌ను నివేదికలరూపంలో తీసుకుంటున్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సూచిస్తున్నారు.రాష్ట్రంలోని అన్ని గ్రామీణ గ్రంథా లయాలన్నింటి ఆధునీకరిస్తున్నామన్నారు. గ్రంథాలయాలను డిజిటలైజెషన్ చేయడంతో పాటు ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు. ప్రపంచంలోని సమస్తవిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.



బాలలదినోత్సవం, జవహర్‌లాల్ జయంతి సందర్భంగా ప్రసంగిస్తున్న గవర్నర్ హరిచందన్

# బాలల విద్యకు బలమైన పునాదులు వేసిన మహనీయుడు జవహర్‌లాల్ నెహ్రూ

## గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** బాలల విద్యకు బలమైన పునాదులు వేసిన మహనీయుడు భారతదేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ శ్లాఘించారు. చిన్నారులే దేశ భవిష్యత్తుకు కీలకమని ఆయన విశ్వసించారన్నారు.వారి సంక్షేమం కోసం అనేక సంస్కరణలు చేసారన్నారు.పండిట్ నెహ్రూ 133వ జయంతి సందర్భంగా రాజ్‌భవన్‌లోని దర్బార్ హాలులోని నెహ్రూ చిత్రపటానికి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పూలమాల వేసి నివాళిని అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ ఆశించినట్లుగానే ఆయన జయంతిని బాలల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.ఆయనకు గులాబీలు,పిల్లలంటే ఎంతో ఇష్టమన్నారు.పిల్లలు తోటలోని మొగ్గలాంటి వారని,వారిని జాగ్రత్తగా, ప్రేమగా పెంచి పోషించాలనిఇ చెబుతూ ఉండేవారన్నారు.దేశ విద్యారంగాన్ని రూపొందించడంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రు పాత్ర ఎంచదగినదన్నారు.దేశ,విద్యారంగాన్ని రూపొందించడంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రూపొందించడంలో జవహర్‌లాల్ పాత్ర ఎంచదగినదన్నారు.ఆధునీక భారతదేశ దేవాలయాలుగా పండిట్ నెహ్రూ భారీ నీటి పారుదల ప్రాజెక్టుటు.వైజ్ఞానిక పరిశోదనా సంస్థలు, స్టీల్ ప్లాంట్లు, విద్యుదుత్పత్తి కేంద్రాలు, ఉన్నత విద్యాసంస్థలు, స్టీల్ ప్లాంట్లు, విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను అభివర్ణించే వారని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.నేటి సమాజాన్ని అత్యంత విలువలతో ఉంచడంతో పాటుగా,పర్యావరణ పరిరక్షించాల్సిన బాధ్యత బాలలు,రేపటి తరం పౌరులపై ఉందన్నారు. విద్యార్థులు నెహ్రు జయంతి సందర్భంగా మొక్కలు నాటాలన్నారు.

# అవగాహన పెంచాలి

≫ అందుకు తగిన చర్యలు తీసుకునేందుకు ప్రొఫెషనల్ ఏజెన్సీల నుంచి సలహాలు సూచనలు స్వీకరించాలన్నారు.గ్రామ,వార్డు సచివాలయాల్లో సంపూర్ణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ నడిచేందుకు తగిన మార్గదర్శకాలను కూడా రూపొందించాలన్నారు.భూములు,ఆస్తులే కాకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోదగిన సేవల వివరాలను పోస్టర్ల రూపంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలతో ఏర్పాటు చేయాలన్నారు.దీంతో పాటు గ్రామ వాలంటీర్లు సచివాలయాల సిబ్బంది సంబంధిత సమాచారాన్ని కలిగి ఉండాలన్నారు.ప్రతి సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఏసీబీ ఫిర్యాదు నెంబరు అందుబాటులో ఉంచాలన్నారు.గనులు,ఖనిజాల నుంచి గతేడాది సెప్టెంబరు వరకు రూ.1,174 కోట్లు ఆదాయం లభించిందన్నారు.,ఈ ఏడాది రూ.1400కోట్లు ఆదాయం లభించిందన్నారు.గతేడాది పోలి స్తే 19శాతం ఆదాయం పెరిగిందన్నారు,ఈ శాఖపై ఆదాయం ప్రస్తుత ఆర్దిక సంవత్సరం ముగిసే నాటికి 43శాతం పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.మైనింగ్ కోసం ఇప్పటికే అనుమతులు పొందిన వారు, లీజు లైసెన్సులు పొందిన వారు మైనింగ్ ఆపరేషన్ కొనసాగించేలా చూడాలన్నారు.దీని వలన ఆదాయాలు పెరుగుతాయన్నారు. మైనింగ్‌శాఖలో నాన్ ఆపరేషన్ మైన్స్‌పై అధికారులు మరింత దృష్టి పెట్టాలన్నారు.ఆదాయ వృద్ధిలో నూటికి నూరుశాతం లక్ష్యాలను సాధించాలన్నారు.ప్రస్తుతం ఈ విషయంలో పురోగతి బాగుందన్నారు.ఇంకా కొంచెం మెరుగ్గా కృషి చేస్తే అనుకున్నది సాధిస్తామన్నారు.ఆపరేషన్‌లో లేని వాటిపై దృష్టి పెట్టి,లీజుదారులకున్న ఇబ్బందులను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.మైనింగ్ ఆపరేషన్ చేయక పోవడానికి కారణం ఏమిటీ?. వారికున్న ఇబ్బందులు ఏమీటీ? వారికి చేదోడుగా ఎలా నిలవాలి తదితరంశాలపై మార్గదర్శక ప్రణాళికను తీసుకోవాలన్నారు.రవాణా శాఖలో ఆదాయం పెంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కేవలం పన్నులు పెంచడమే ఆదాయం అనుకోకుండా శాఖాపరంగా ఆలోచన చేయాలన్నారు.పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే, వాహనాల కొనుగోలుకు తగిన సానుకూల పరిస్దితులు మన రాష్ట్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబరు22 వరకు జీఎస్టీ ఆదాయ లక్ష్యం రూ.27,445 కోట్లు అని,ఇందులో 94.47శాతాన్ని చేరుకున్నట్లు అధికారులు తెలిపారు.దీనిని అనుసరించి ఇప్పటి వరకు రూ.25,928 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.ఇదే కాలంలో దేశ జీఎస్టీ వసూళ్ళు సగటున 27.8శాతం ఉందని తెలిపారు.మన రాష్ట్రం 28.79శాతం జీఎస్టీ వసూళ్లు చేసిందని తెలిపారు.లీకేజీలను అరికట్టడానికి తీసుకున్న చర్యలను అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.ట్యాక్స్ ఇన్ఫర్మేషన్,ఇన్వెస్టిమెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అభివృద్ధి పరిచామన్నారు.హెచ్‌ఓడి కార్యాలయంలో డేటా అనలిటిక్స్ సెంటర్ ఏర్పాటు చేసామన్నారు.దీనికి సంబంధించిన సిబ్బందిని కుడా నియమించామని తెలిపారు.ఈ సందర్భంగా విద్యుత్తు,అటవీ పర్యావరణ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సిఎస్ సమీర్ శర్మ, అటవీ పర్యావరణ,సైన్స్ అండ్ టెక్నాలాజీ స్పెషల్ సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్,నగర,పురపాలన పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక సీఎస్ వై.శ్రీలక్ష్మి.రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్, ఎక్సైజ్ ప్రత్యేక ప్రధాన కార్మదర్శి రజత్ భార్గవ, కమీషనర్ వివేక్ యాదవ్, రాష్ట్ర ట్యాక్స్ చీఫ్ కమీషనర్ గిరిజా శంకర్,సీఐడీ ఏడీజీ పివి సునీల్‌కుమార్, పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ దివ్వేది పాల్గొన్నారు.

# కృష్ణకు తీవ్ర అస్వస్థత

≫ కుటుంబ సభ్యులు ఆయనను వెంటనే స్థానికంగా ఉన్న కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. అర్థరాత్రి 1.30 ప్రాంతంలో కృష్ణను ఆసుపత్రిలో చేర్చగా, అప్పటికే గుండెపోటుతో కృష్ణ అపస్మారక స్థితికి వెళ్లారు. ఆసుపత్రి వైద్యులు ఐసియుకు తరలించి 20నిమిషాల సిపీఆర్ చికిత్స చేయడంతో కార్డియాక్ అరెస్టు నుంచి బయటకు వచ్చారు. అనంతరం ఐసియులో వెంటిలేటర్ మీద ఉంచి చికిత్సఅందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం విషమంగా ఉండడంతో వెంటిలేటర్ మీదనే ఉంచి చికిత్స కొనసాగిస్తున్నారు.

## వారం - వర్జ్యం

**15-11-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
సప్తమి రా.01.-54; పుష్యమి మ.01-42
వర్జ్యం తె.03-48 ల 05-33
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## SINGAM KUIL YELLOW MONDAY — DrawDate on:14/11/22

| DAY - SINGAM SERIES Dr No:161 | DAY - KUIL SERIES Dr No:161 |
|---|---|
| 1st Prize Rs.100000/- 551425 | 1st Prize Rs.100000/- 417983 |
| 2nd Prize Rs.7000/- 91760 | 2nd Prize Rs.7000/- 38987 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11651 21740 49189 49541 50099 | 01748 04449 12603 23102 65061 |
| 53199 55988 72303 95044 95222 | 80073 86468 88386 92569 94721 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1158 1459 1639 1860 5462 7132 8216 | 0605 1003 2629 2762 2864 3742 4743 |
| 8747 8907 9190 | 6413 7685 9976 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1219 1965 4667 5098 5263 5360 6010 | 0338 3155 6124 6285 7618 8261 8858 |
| 6223 7945 8962 | 9368 9758 9946 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0004 1427 3289 4339 6362 7821 9264 | 0042 1385 3815 5563 6560 8624 9597 |
| 0016 1523 3437 4335 6583 7877 9341 | 0074 1434 3882 5709 6662 8719 9603 |
| 0114 1757 3601 4473 6618 8258 9387 | 0171 1712 4157 5711 6783 8807 9629 |
| 0295 1840 3626 4559 6795 8429 9533 | 0220 1777 4241 5876 7309 8821 9633 |
| 0327 1901 3756 4655 6892 8443 9560 | 0242 2371 4408 5966 7405 8861 9644 |
| 0345 2000 3800 4665 7022 8552 9588 | 0436 2640 4555 6034 7406 9046 9686 |
| 0364 2407 3924 4845 7096 8575 9617 | 0629 2688 4733 6068 7515 9074 9826 |
| 0371 2462 3930 5293 7186 8622 9644 | 0691 3245 4868 6185 7572 9172 9845 |
| 0579 2545 3968 5296 7270 8642 9780 | 0846 3340 4946 6233 8000 9189 9932 |
| 0609 2553 4027 5376 7327 8708 9921 | 1095 3440 5030 6350 8287 9220 9938 |
| 0826 2630 4053 5438 7340 8758 | 1103 3535 5033 6424 8439 9258 |
| 0938 2753 4091 5488 7376 8876 | 1291 3571 5052 6458 8445 9365 |
| 1014 2911 4094 5695 7604 9026 | 1326 3604 5167 6472 8474 9528 |
| 1137 2974 4185 5698 7701 9027 | 1336 3608 5529 6499 8584 9564 |
| 1305 3133 4242 5957 7719 9242 | 1353 3701 5541 6500 8597 9584 |

## ROSA DEER ROYAL MONDAY — DrawDate on:14/11/22

| DAY - ROSA SERIES Dr No:161 | DAY - DEER SERIES Dr No:161 |
|---|---|
| 1st Prize Rs.100000/- 564816 | 1st Prize Rs.100000/- 983862 |
| 2nd Prize Rs.7000/- 68414 | 2nd Prize Rs.7000/- 06295 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07333 13000 30357 60053 62379 | 07295 20073 21396 26470 27227 |
| 66208 67704 68559 77636 86619 | 31161 57619 62786 74476 88832 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0795 1486 1899 1985 4848 6277 6359 | 1246 1289 4307 4513 4698 4719 5789 |
| 7531 8222 9312 | 7143 8523 9975 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0849 1282 2580 2831 3473 3987 8018 | 0170 0432 2468 3456 3577 5313 6504 |
| 8427 8602 8858 | 6684 7456 9483 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0019 1133 2184 4286 5748 7172 9106 | 0016 1600 3011 4189 5682 7359 9227 |
| 0046 1191 2221 4379 6002 7279 9344 | 0119 1661 3019 4468 5695 7516 9329 |
| 0110 1289 2274 4464 6016 7416 9398 | 0154 1677 3043 4574 5713 7611 9341 |
| 0141 1313 2313 4480 6035 7603 9574 | 0172 1742 3320 4638 5758 7641 9347 |
| 0150 1460 2453 4751 6053 7776 9612 | 0566 1969 3521 4707 6006 8094 9485 |
| 0169 1608 2555 4787 6290 7822 9725 | 0654 2167 3614 4831 6051 8379 9521 |
| 0238 1647 2862 4831 6393 8164 9755 | 1003 2242 3683 4838 6212 8403 9561 |
| 0345 1703 2882 5060 6450 8263 9828 | 1023 2287 3818 5060 6310 8501 9652 |
| 0431 1708 2990 5080 6626 8297 9883 | 1270 2341 3922 5064 6393 8525 9729 |
| 0546 1891 3024 5392 6783 8335 9884 | 1348 2444 3955 5134 6453 8696 9863 |
| 0583 1926 3026 5579 6794 8424 | 1387 2455 4007 5310 6556 8779 |
| 0668 1960 3033 5620 6854 8627 | 1423 2466 4010 5331 6612 8929 |
| 0801 2043 3085 5690 6921 8862 | 1456 2500 4014 5397 6740 8969 |
| 0866 2161 3230 5692 7014 8894 | 1555 2595 4038 5565 7022 9009 |
| 0900 2182 4114 5725 7022 9105 | 1596 2950 4106 5639 7296 9159 |

## THANGAM VAIRAM LUCK MONDAY — DrawDate on:14/11/22

| DAY - THANGAM SERIES Dr No:161 | DAY - VAIRAM SERIES Dr No:20 |
|---|---|
| 1st Prize Rs.100000/- 124349 | 1st Prize Rs.50000/- 865137 |
| 2nd Prize Rs.7000/- 12816 | 2nd Prize Rs.7000/- 72778 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07323 11399 15127 21087 30527 | 03407 08607 12822 20653 31220 |
| 33773 36935 51596 54673 98730 | 36857 49218 52572 73913 78399 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0154 4179 5121 5762 6150 6486 7008 | 0045 0298 0970 3433 3755 4971 5894 |
| 7609 9404 9832 | 7255 7476 9655 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0699 2569 2643 3456 4056 5393 6392 | 2185 2276 3758 4558 4995 6827 7249 |
| 7853 8800 8927 | 8391 8932 9638 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0009 0997 2947 4413 6064 7596 9469 | 0185 1839 2795 4631 6284 7558 8802 |
| 0112 1000 3037 4544 6247 7664 9704 | 0215 1856 2811 4693 6317 7607 8804 |
| 0148 1229 3044 4557 6278 7805 9752 | 0383 1877 2894 5115 6440 7727 8813 |
| 0496 1321 3238 4601 6284 8078 9768 | 0537 1929 3182 5295 6603 7729 8976 |
| 0544 1382 3438 4647 6285 8287 9778 | 0595 1935 3195 5299 6800 7805 9345 |
| 0637 1781 3570 4658 6396 8446 9784 | 0599 2172 3670 5334 6978 7907 9662 |
| 0675 1927 3748 4825 6814 8651 9788 | 0669 2192 3679 5348 7095 8025 9701 |
| 0731 2046 3813 4930 7044 8937 9942 | 0863 2213 3779 5356 7096 8125 9702 |
| 0751 2127 4121 5108 7164 8989 9977 | 0932 2220 3788 5532 7097 8145 9945 |
| 0764 2216 4164 5280 7169 9035 9983 | 0935 2306 3822 5561 7116 8413 9972 |
| 0765 2268 4211 5322 7246 9107 | 0976 2313 4197 5641 7162 8433 |
| 0841 2297 4292 5361 7282 9236 | 1148 2445 4205 5741 7312 8521 |
| 0938 2343 4329 5797 7326 9256 | 1216 2532 4361 5844 7369 8726 |
| 0943 2543 4337 5871 7408 9285 | 1623 2762 4393 5879 7471 8750 |
| 0995 2914 4394 5872 7465 9372 | 1709 2775 4570 6129 7556 8775 |

## NALLANERAM MANI LUCK MONDAY — DrawDate on:14/11/22

| DAY - NALLANERAM SERIES Dr No:161 | DAY - MANI SERIES Dr No:20 |
|---|---|
| 1st Prize Rs.50000/- 451680 | 1st Prize Rs.50000/- 237557 |
| 2nd Prize Rs.7000/- 08759 | 2nd Prize Rs.7000/- 51224 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02353 24638 24700 25394 31113 | 00145 14417 30304 30902 40448 |
| 38487 42900 45756 46666 83214 | 64358 77053 78814 81393 90048 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0136 0341 1542 3448 3764 4108 6391 | 4713 4879 4890 5505 5966 6243 8722 |
| 6961 7628 9727 | 8805 9204 9976 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0401 0524 0552 2009 2202 5130 6244 | 1237 1597 1924 2154 3062 3394 5364 |
| 7040 7953 8804 | 6952 7819 8532 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0065 1354 3093 4476 6454 8036 9512 | 0189 1744 3086 5142 6619 7515 9020 |
| 0167 1728 3207 4539 6540 8112 9522 | 0472 1926 3241 5173 6633 7597 9123 |
| 0176 1777 3316 4670 6567 8139 9552 | 0612 2155 3537 5299 6651 7716 9128 |
| 0292 1993 3456 4827 6673 8257 9602 | 0833 2173 3766 5346 6754 7760 9205 |
| 0379 2018 3500 4875 6782 8274 9654 | 0903 2219 3922 5441 6816 7786 9433 |
| 0558 2159 3920 4963 6994 8330 9687 | 0962 2257 3938 5753 6940 7832 9523 |
| 0592 2170 3928 5135 7079 8361 9713 | 1052 2311 3943 5833 6943 7883 9572 |
| 0603 2277 4045 5220 7089 8461 9733 | 1055 2351 4165 5834 6958 7899 9609 |
| 0764 2278 4145 5505 7317 8825 9778 | 1273 2437 4169 6048 7111 7939 9754 |
| 0826 2449 4163 5845 7458 9054 9801 | 1320 2459 4233 6233 7177 8090 9956 |
| 1010 2450 4267 5987 7813 9075 | 1340 2510 4628 6359 7307 8150 |
| 1024 2604 4278 6004 7914 9168 | 1530 2618 4654 6413 7357 8598 |
| 1082 2700 4331 6154 7915 9233 | 1585 2795 4872 6554 7414 8906 |
| 1119 2799 4373 6280 8013 9397 | 1698 2915 5108 6597 7416 8963 |
| 1278 2865 4435 6305 8025 9461 | 1736 3076 5129 6618 7474 8969 |

## KUMARAN VISHNU SUN MONDAY — DrawDate on:14/11/22

| DAY - KUMARAN SERIES Dr No:161 | DAY - VISHNU SERIES Dr No:161 |
|---|---|
| 1st Prize Rs.50000/- 454715 | 1st Prize Rs.50000/- 947103 |
| 2nd Prize Rs.7000/- 37454 | 2nd Prize Rs.7000/- 62386 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 28700 38932 39045 41458 46377 | 12632 21264 24565 35820 60265 |
| 51856 75811 89728 98912 99828 | 65370 72802 87057 96668 99833 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0934 1359 3106 3389 3635 3715 6404 | 0776 3098 4417 4445 4899 5697 6096 |
| 8921 9790 9857 | 7465 8901 9940 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0483 1727 2153 2674 3201 4246 5530 | 0083 0772 3738 4096 5075 6139 8300 |
| 7224 9285 9480 | 8450 9306 9380 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0235 1206 3353 4193 5660 7832 8929 | 0002 1227 2822 3997 5759 7511 8999 |
| 0246 1339 3368 4240 5666 7887 9147 | 0176 1303 2825 4002 5873 7620 9283 |
| 0402 1497 3419 4252 5931 7950 9174 | 0243 1387 2883 4152 6004 7669 9438 |
| 0480 1580 3456 4295 5978 7956 9227 | 0277 1459 2916 4298 6355 7684 9495 |
| 0525 1616 3483 4384 6167 7966 9618 | 0288 1721 2940 4519 6385 7686 9553 |
| 0546 1697 3578 4550 6197 8020 9640 | 0569 1854 2943 4574 6394 7712 9596 |
| 0593 2001 3582 4615 6408 8129 9645 | 0637 1885 3001 4964 6429 7735 9755 |
| 0625 2023 3738 4743 6956 8134 9702 | 0653 1928 3200 5104 6463 7966 9819 |
| 0738 2069 3744 4783 7025 8160 9944 | 0699 2004 3320 5114 6612 7998 9824 |
| 0757 2079 3839 4847 7151 8549 9945 | 0770 2404 3406 5262 6634 8049 9933 |
| 0773 2287 3885 4946 7207 8646 | 0936 2429 3420 5342 6723 8203 |
| 0809 2302 4011 5046 7218 8695 | 1026 2495 3432 5369 6823 8269 |
| 1017 2367 4118 5146 7287 8742 | 1027 2691 3498 5372 6922 8509 |
| 1119 3092 4128 5308 7428 8788 | 1030 2710 3589 5394 7366 8744 |
| 1151 3195 4180 5421 7755 8867 | 1203 2717 3625 5715 7446 8927 |

## SWARNALAXMI LION PEARL MONDAY — DrawDate on:14/11/22

| DAY - SWARNALAXMI SERIES Dr No:161 | DAY - LION SERIES Dr No:20 |
|---|---|
| 1st Prize Rs.50000/- 948517 | 1st Prize Rs.50000/- 214805 |
| 2nd Prize Rs.7000/- 59719 | 2nd Prize Rs.7000/- 58981 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15793 26307 37264 37936 48118 | 14101 25804 36756 47228 58380 |
| 59249 61407 72604 83477 94836 | 69574 71835 82225 93186 93346 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0046 0850 1223 1383 3743 6331 7687 | 0335 1100 2048 2154 4268 5116 6163 |
| 8196 8254 9041 | 6241 6538 8737 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0698 2046 2334 2368 2897 4387 5481 | 1647 2379 2518 3780 4368 5964 7270 |
| 6528 7103 9860 | 7895 8650 8725 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0043 1473 3085 4073 5933 8035 9144 | 0046 1680 3650 4571 5830 7630 9350 |
| 0204 1589 3087 4388 5984 8045 9349 | 0203 1802 3777 4797 6296 7684 9435 |
| 0406 1720 3158 4521 6060 8216 9405 | 0489 2222 3888 4849 6308 7965 9438 |
| 0707 1801 3176 4530 6169 8289 9456 | 0544 2350 3916 4855 6315 8072 9446 |
| 0779 1816 3181 4557 6551 8389 9506 | 0605 2644 3946 4867 6689 8144 9584 |
| 0865 2160 3419 4602 6719 8610 9613 | 0683 2679 4015 4932 6798 8156 9646 |
| 0900 2475 3424 4718 6789 8641 9624 | 0737 2750 4160 4942 6843 8216 9752 |
| 0902 2560 3478 5031 6876 8700 9838 | 0772 2751 4200 5008 6870 8252 9795 |
| 0954 2588 3517 5123 6905 8724 9907 | 0859 2807 4277 5039 6889 8338 9820 |
| 0992 2607 3656 5162 7247 8816 9937 | 1032 3036 4280 5043 6969 8344 9860 |
| 1065 2649 3712 5381 7267 8873 | 1073 3180 4418 5136 7010 8700 |
| 1072 2670 3752 5610 7363 8900 | 1320 3312 4426 5231 7108 8710 |
| 1197 2737 3803 5767 7642 8994 | 1590 3379 4514 5531 7211 9037 |
| 1290 2793 3849 5847 7645 9004 | 1601 3523 4518 5628 7365 9210 |
| 1346 2870 4050 5875 7875 9116 | 1668 3584 4557 5816 7555 9285 |

# రేపు రాష్ట్ర సమాచార కమీషనర్ల ప్రమాణ స్వీకారం

**సచివాలయం, నవంబరు 14, ప్రభాతవార్త:** నవంబర్16న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషన్ నూతన కమీషనర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుందని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. 16వ తేదీ బుధవార మధ్యాహ్నం 3 గంటలకు అమరావతి సచివాలయం మొదటి బ్లాకు సీఎం సమావేశ మందిరంలో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య సమాచార కమీషనర్‌గా నియమితులైన మహబూబ్ భాషా, రాష్ట్ర సమాచార కమీషనర్‌గా నియమితులైన శామ్యూల్ జొనాతన్‌లచే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ ప్రమాణ స్వీకారం చేయించనున్నారని ఆయన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషన్‌కు ముఖ్య సమాచార కమీషనర్‌గా మహబూబ్ భాషా, సమాచార కమీషనర్‌గా శామ్యూల్ జొనాతన్‌లను నియమిస్తూ గత నెల 21వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం జిఓఎంఎస్ 128, 129 ద్వారా ఆదేశాలు జారీ చేసిందన్నారు.

# ఇష్టం లేదా?

≫ దరికి ఇళ్లు ఇవ్వాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత ప్రతిపాదికన పేదలకు ఇళ్ళు కట్టిస్తున్నామన్నారు.పేదల ఇళ్లకోసం 71వేల ఎకరాల భూమి సేకరించామన్నారు. రూ.11వేల కోట్లతో 20వేల ఎకరాల ప్రైవేటు భూమి కొనుగోలు చేసామన్నారు. భూమితో పాటు మౌలిక వసతులకు రూ.15వేల కోట్లు వ్యయం చేసామన్నారు. జనసేన రాజకీయపార్టీ కాదన్నారు.ఓ విదానం లేదన్నారు. అది సెలబ్రిటీపార్టీ అన్నారు.వాస్తవాలు తెలుసుకోకుండా పవన్ మాట్లాడుతున్నారన్నారు. నోటికొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు నమ్ముతారా ? అన్నారు. ఇళ్లులేని వాని నిరుపేదలకు ఇంటి వసతి కల్పించాలని సిఎం జగన్ అనుకుంటున్నారన్నారు. ఆరంభంలోనే న్యాయస్దానాల ద్వారా పవన్,ఆయన దత్త త తండ్రి న్యాయస్దానాల ద్వారా ప్రయత్నించారన్నారు.

పేదలకు సొంత ఇళ్లు ఉండకూడదని వారు దత్త పుత్రుడు, ఆయన దత్త తండ్రి ప్రయ త్నిస్తున్నారన్నారు.పవన్‌కు ఆయన జెఎస్పీకి ప్రజలు ఎక్కడిక్కడ బుద్ది చెబుతున్నా,ఇంకా ఎదో చేయాలని ఆశపడుతున్నారన్నారు.

# బాలి సదస్సుకు ప్రధాని

≫ వృద్ధి, ఇంధనం, పర్యావరణం, వ్యవసాయం, ఆరోగ్యం, డిజిటల్‌పరివర్తనం వంటి కీలక అంశాలపైనే ఈ సదస్సు జరుగుతుందని విదేశాంగకార్యదర్శి వినయ్‌క్వాత్రా తెలిపారు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకారణంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ సదస్సుకు హాజరుకాకుండా విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్‌ను ప్రతినిధిగా పంపించారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ రంగాల్లో నెలకొంటున్న పరిణామాలపై ఈ జి20 దేశాల్లోచర్చజరుపుతారని తేలింది. ప్రస్తుతం ఎదుర్కొంటున్న వాతావరణసవాళ్లు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలసాధన, కరోనా మహమ్మారి వంటి అంశాలు ఈ వేదికపై విస్తృత చర్చకు అజెండాగా ఉన్నాయి. మహమ్మారి అనంతరం ఆర్థిక రికవరీ, రుణలభ్యత దక్షిణాదిదేశాలకు ఎదురవుతున్న ఆర్థిక సమస్యలు, యూరోప్‌లోకొనసాగుతున్న వివాదం, ఆహారభద్రత సవాళ్లు, ఇంధన సంక్షోభం, ప్రపంచదేశాల్లో ద్రవ్యోల్బణ పెరుగుదల వంటి అంశాలపైనే సమగ్రచర్చలుపరిష్కారాలకు జి20 వేదిక అవుతున్నది. చివరిరోజు నేతలందరూ బాలిలో ప్రపంచ ప్రఖ్యాతిచెందిన తమన్ హూటన్ రాయా మడ అడవిని సందర్శిస్తారు. కోస్తాప్రాంత జీవవైవిధ్యంలో మడ అడవుల పాత్ర ఎంతో ఉంటుంది. భారత్‌లో ఉన్న మడ అడవులు పర్యావరణానికి రక్షణకవచంగా ఉంటున్నాయని ప్రపంచంలోనే అత్యున్నతస్థాయి జీవ వైవిధ్యపరిరక్షణకు మడ అడవులు కీలకం అవుతున్నట్లు ఈ అంశాలు కూడా జి20 వేదికపై ప్రసప్తావనకు వస్తుందని క్వాత్రా తెలిపారు. అంతేకాకుండా భారత్ ఇటీవలే ఇండోనేసియా, యుఎఇలు సంయుక్తంగా ప్రారంభించిన గ్లోబల్ మాంగ్రోవ్ అలయన్స్‌లో చేరేందుకు కూడా నిర్ణయించినట్లు తెలిపారు. మొత్తం 19 దేశాల కూటమితో ఉన్న జి20లో అర్జంటీనా, ఆస్ట్రేలియా,బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, ఇండియా, ఇండోనేసియా, ఇటలీ, జపాన్, దక్షిణకొరియా, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, టర్కీ, బ్రిటన్, అమెరికా, యూరోపియన్ దేశాలు సభ్యులుగా ఉన్నాయి. ప్రపంచ జిడిపిలో 80శాతం ఈ దేశాలవాటాగాఉంది. అలాగే అంతర్జాతీయవాణిజ్యంలో 75శాతం, ప్రపంచజనాభాలో మూడింట రెండొంతుల జి20 దేశాల్లోనే ఉంది. ఈసదస్సుతోనే ఇండోనేసియా అధ్యక్షస్థానం ముగుస్తుంది. తర్వాత డిసెంబరు ఒకటవతేదీనుంచి భారత్ అధ్యక్షస్థానంలోకి వస్తుంది.

# విసిరేశాడు

≫ తెలిపారు. ఫేస్‌బుక్ ద్వారా తన కూతురు అడ్రస్ తెలుసుకున్నానని, కానీ వచ్చేసరికి ఆమె లేదని చెప్పారు. శ్రద్ధ హిమాచల్ ప్రదేశ్‌ని సందర్శించేందుకు వెళ్లినట్లు ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేసిన ఫొటో ద్వారా అడ్రస్ తెలుసుకున్నట్లు వివరించాడు. నవంబర్ 8వ తేదీన ఎలాంటి ఛతర్‌పూర్‌లోని కుమార్తె అద్దెకు ఉంటున్న ఫ్లాట్‌కు వెళ్లినట్లు తెలిపారు. అక్కడ తన కూతురు లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు చెప్పాడు. కాగా అఫ్తాబ్‌ప్రియురాలి శవాన్ని మటన్‌లా ప్యాక్‌చేసి ఫ్రిజ్‌లోపెట్టి 18 రోజుల్లో ఢిల్లీలోని వేర్వేరుచోట్ల వాటిని విసిరేసి చేతులు దులుపుకున్నాడు. అయితే ముక్కలుగా నరికిన ప్రియురాలిమృతదేహం శరీరాన్ని పాలితిన్‌కవర్‌లో ప్యాక్‌చేసుకుని తెల్లవారురూమునే రెండు గంటలసమయంలో వాటిని తీసుకెళ్లి పారేసి వచ్చేవాడని పోలీసుల విచారణలో తేలింది. వీరిద్దరూ ఐదునెలలకుముందే ఢిల్లీకి వచ్చి గుట్టుగా ఉంటున్నారు. శ్రద్ధ తన ప్రియుడు అఫ్తాబ్‌ను పెళ్లిచేసుకుందామని కోరింది. అందుకు ఆతడు నిరాకరించినట్లు తేల్చారు. అదే క్రమంలో ఇద్దరూ గొడవపడుతుండటంతోవిసిగిపోయిన అఫ్తాబ్ ఆమెను గొంతుకోసి చంపినట్లు విచారణలో అంగీకరించాడని పోలీసులు వెల్లడించారు.

## వార్తాఫలం

**మేషం:** సాహస యాత్రలు చేస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి అవుతాయి.

**వృషభం:** శత్రువులు మిత్రులవుతారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** అనాథాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు. ప్రయాణం లాభిస్తుంది.

**కర్కాటకం:** వాక్చాతుర్యంతో అన్ని పనులు చక్కబెట్టుకుంటారు. వాహన యోగం.

**సింహం:** కోర్టు వ్యవహారాలు వాయిదా. చిరు వ్యాపారులకు లాభదాయకం.

**కన్య:** ప్రారంభించిన పనులు పూర్తి. వివాదాలకు దూరంగా వుండండి.

**తుల:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నం ఫలించే సూచనలున్నాయి. స్థిరాస్తి కలిసొస్తుంది.

**ధనుస్సు:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. అనుకున్న పనులు సకాలంలో చేస్తారు.

**మకరం:** పాపకార్య చింతన మంచిది కాదని గ్రహిస్తారు. వ్యాపారులకు లాభాలుంటాయి.

**కుంభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలు.అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**మీనం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు.కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. చర్చలు వాయిదా.

*- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
64.04కోట్లు
మరణాలు-66.15 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 547
మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 26
మృతులు -0

# అలిపిరి తనిఖీ కేంద్రం దాటి తిరుమలకు చేరిన అన్యమత లోగో వాహనం

- పాంచజన్యం వద్ద కనుగొన్న స్థానికులు
- స్టిక్కర్ తొలగింపుతో సమసిన వివాదం



**తిరుమల,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి అలిపిరి సప్తగిరితనిఖీకేంద్రంలో సిబ్బంది వ్యవహారం అయిన వారికి ఆకుల్లో కానవారికి కంచాల్లో అనే చందంగా నిశిత తనిఖీలు ఉద్యోగులు, సిబ్బంది, మీడియాకే అన్నట్లు తయారైంది. యాత్రికుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఏదేని నిషేధిత వస్తువులు ఉన్నా, అన్యమతాలకు సంబంధించి ప్రతిమలు, వాహనాలపై స్టిక్కర్లు ఉన్నావాటిని అలిపిరిలోనే తొలగించి ఆ తరువాత కొండకు అనుమతించాలి. అయితే ఇక్కడ సందట్లో సడేమియా అన్నట్లు అలిపిరి తనిఖీ కేంద్రంలో తరచూ తనిఖీ వైఫల్యాలు చోటుచేసుకుంటున్నాయి. సోమవారం ఉదయం తమిళనాడుకు చెందిన భక్తబృందం ఓ వాహనంలో అలిపిరి తనిఖీ కేంద్రం మీదుగా తిరుమల పాంచజన్యం విశ్రాంతి భవనం వద్దకు చేరుకుంది. భక్తులు గది పొంది అనంతరం స్వామివారి దర్శనానికి వెళ్ళిపోయారు. ఇక్కడ పార్కుచేసిన తమిళనాడు రిజిస్ట్రేషన్‌తో ఉన్న కారు ముందువైపు అద్దంపై అన్యమతానికి సంబంధించిన దేవుని నినాద స్టిక్కర్ ఉండటంతో స్థానికులు గమనించారు. వెంటనే ఈ విషయం సోషల్‌మీడియా ద్వారా క్షణాల్లో హల్‌చల్ చేసింది. సమాచారం అందుకున్న విజిఓ బాలిరెడ్డి వెంటనే తమ సిబ్బందిని అక్కడకు పంపి వాహనం అద్దంపై ఉన్న అన్యమత స్టిక్కర్‌ను తొలగింపజేశారు. దీంతో వివాదంసమసింది. తరచూ ఇలాంటి పొరబాట్లు చోటుచేసుకుంటూనే ఉన్నా అలిపిరిలో తనిఖీ సిబ్బంది మాత్రం కఠినంగా వ్యవహరించడంలేదనే విమర్శలు లేకపోలేదు. స్థానిక ఉద్యోగులు, సిబ్బంది చివరకు మీడియా సిబ్బందిని కూడా భద్రత సిబ్బంది నిశిత తనిఖీలు చేసి కొండపైకి అనుమతిస్తారు.మరి ఇలాంటి తప్పిదాలు కనిపించకుండా పంపడం ఎంతవరకు నిక్కచ్చి విధులు నిర్వహిస్తున్నారో అర్థమవుతుంది.

# చిన్న పుస్తకం మొత్తం సమాజాన్ని మేలుకొలుపుతుంది

- రాష్ట్ర విద్యా, పౌరగ్రంథాలయాల మంత్రి బొత్ససత్యనారాయణ




**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్తప్రతి నిధి:** వర్తమాన సమాజంలో చోటు చేసుకుంటున్న అనేక మార్పులకు ప్రత్యామ్నయ అన్వేషణా మార్గం పుస్తకపఠనమని ఏపీ విద్యా,పౌరగ్రంథాలయాల శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు.వ్యవస్థలో వికృతంగా మారుతున్న మద్యం,మాదక ద్రవ్యాల అలవాటు నుంచి విద్యార్థులను దారి మళ్ళించాలంటే వారి పుస్తక పఠనాభిరుచి పెంచాలన్నారు.ఆ లక్ష్యంతోనే సీఎం జగన్ ఆదేశాలకనుగుణంగా ప్రతి గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ గ్రంథాలయాల్లో డిజటలైజేషన్‌తో పాటు,ఇంటర్నెట్ సదుపాయం ఉంటుందన్నారు.ప్రతి గ్రంథాలయంలోను ఆధునీక అధ్యయనాంశాలు అందుబాటులో ఉంటాయన్నారు.దేశంలోనే తొలి డిజిటలైజడ్ లైబ్రరీని ఆంధ్రప్రదేశ్‌లో సీఎం జగన్ చొరవతో ఏర్పాటు చేసామన్నారు.రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయి 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జ్యోతి ప్రజ్వలనతో మంత్రి బొత్స సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు మండపాటి శేషగిరిరావు అధ్యక్షతన జరిగిన సభలో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తోందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల వలన రాష్ట్రంలో డి గ్రీల్లో అడ్మిషన్లు పెరిగాయన్నారు.డిగ్రీ కళాశాలల్లో 1.48లక్షల మంది చేరారన్నారు.బిఇడి కళాశాలల్లో నాణ్యతతో కూడిన విద్యను అందిస్తామన్నారు.శేషగిరిరావు అధ్యక్షోపన్యాసం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ సంస్కరణాభిలాషి అన్నారు.విద్యతో పాటు గ్రంథాలయ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారన్నారు.ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ మల్లాది విష్ణు మాట్లాడుతూ జాతీయోద్యమంలో గ్రంథాలయోద్యమం కీలకభూమికను నిర్వహించిందనా న్నరు.శాసనమండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ పుస్తక పఠనంతో విద్యార్థులకు అత్యవశ్యకమన్నారు.అదే సందర్భంలో బోధనా విధానంలో నాలుగు కీలకంశాలు చోటు చేసుకోవాలన్నారు. నో అటెండెన్స్, ఒపెన్ ఎగ్జామ్స్,సమకాలీనంశాల వారిగా సమాంతరంగా పరీక్షలు నిర్వహించాలన్నారు.ఎంఎల్‌సీ కల్పలతా, పాఠశాల విద్యశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెద్దినాయుడుపేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## డివైడర్‌ను ఢీకొన్న కారు ఇద్దరు మృతి.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు


**పలాస (శ్రీకాకుళం జిల్లా), నవంబర్ 14 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా పలాస సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ మండే రమేష్ (44), అతని కుమారుడు మృతి. భార్య ప్రసన్న లక్ష్మి, కుమార్తెకు తీవ్రగాయాలతో పలాస ప్రభుత్వం ఆసుపత్రికి తరలింపు. తండ్రి కొడుకుల మృతదేహాలను పోస్టుమార్టం కోసం పలాస ప్రభుత్వ ఆసుపత్రి తరలించిన పోలీసులు. విద్యార్థి దశ నుంచి నాకు మంచి మిత్రుడు, వైద్య వృత్తిలో సహచరుడు, మితభాషి, నిరాడంబరుడు, పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా సేవలందిస్తున్న డాక్టర్ మడియా రమేష్ కుటుంబ సమేతంగా విశాఖపట్నం నుంచి పలాస ప్రయాణమవుతుండగా రోడ్డు ప్రమాదంలో డాక్టర్ రమేష్ మరియు ఆయన కుమారుడు అకాల మరణం చెందారు. ఆయన భార్య మరియు కుమార్తె గాయాలపాలై చికిత్స పొందుతున్నారు. ఇది అత్యంత బాధాకరమైన సంఘటన. గాయాలపాలైన ఇద్దరూ సురక్షితంగా కోలుకోవాలని భగవంతుడిని డాక్టర్ సీదిరి అప్పలరాజు వేడుకుంటూ మిత్రుడు మడియా రమేష్ మరియు ఆయనకుమారుడి ఆత్మకు సంతాపం ప్రకటిస్తూ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జోరువానలోనూ కొండపై తగ్గని భక్తులు

**తిరుమల,అక్టోబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీక మాసం.. వరుసగా రెండవశని,ఆదివారాలు సెలవులు ముగిసినా సోమ వారం మధ్యాహ్నానికి తిరుమలలో భక్తులు మోస్తరుగా ఉన్నారు. మధ్యాహ్నానికి వైకుంఠమ్ 2లో 25కంపార్టుమెంట్లలో భక్తులు నిరీక్షించి, దర్శనానికి 20గంటలు సమయం కేటాయించారు. ఓ వైపు జోరువాన మరో వైపు చల్లి ,పొగమంచుతో ఉన్నా భక్తులు స్వామివారి దర్శనానికి కంపార్టు మెంట్లలో వేచివున్నారు. సాయంత్రానికి సర్వదర్శనంలో 50 వేలమంది భక్తులు మహాలఘులో వెంకన్నను దర్శనం చేసుకున్నారు.

# రేపు వర్చువల్ ఆర్జితసేవ టిక్కెట్లు విడుదల

**తిరుమల,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి రానున్న డిసెంబర్ నెలకు గాను వర్చువల్ ఆర్జితసేవ టిక్కెట్లను టిటిడి బుధవారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. ఇప్పటికే ఆర్జితసేవల టిక్కెట్లను తిరుమల తిరుపతి దేవస్థానం ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. వర్చువల్ విధానంలో గృహస్థులు వారివారి ఇళ్ళనుంచే సేవల్లో పాల్గొని వారికి ఇష్టమైన రోజు తిరుమలకు చేరుకుని స్వామివారిని దర్శించుకునే వీలు కల్పించింది. ఈ మేరకు రానున్న డిసెంబర్ నెల కోటా వర్చువల్ ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ, సహస్ర దీపాలంకారసేవ టిక్కెట్లను 16న ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. భక్తులు "ఎతిరుపతిబాలాజీ.ఎపి.జీవోవి,ఇన్"వెబ్‌సైట్‌ద్వారా బుక్ చేసుకోవాలి.



# కార్తీక సోమవారం..

## శివయ్య సన్నిధిలో భక్త జనం



**శ్రీకాళహస్తి, నవంబర్ 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్త జనంతో నిండింది. శివనామస్మరణతో దద్దరిల్లింది.కార్తిక మాసం మూడవ సోమవారం కావటంతో మహిళా భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఆలయం శివరాత్రిని మరపించింది. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్త తాకిడి అధికంగా చోటు చేసుకుంది. సాధారణంగానే శ్రీకాళహస్తీశ్వరాయలంలో సోమవారం గుక్కతిప్పుకునే వీలు లేని విధంగా రాహుకాలంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటారు. ఎంతో నమ్మకంతో శ్రీకాళహస్తీశ్వరుని అభిషేకాలు జరిపించుకొనుటకు వస్తుంటారు. అలాగే ఈ ఏడాది కూడా భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు.దాంతో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకున్న అధికారులు ముందు చూపుతో తోసులాట తొక్కిసలాటకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు.. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకున్న ఇఓ సమయస్ఫూర్తితో ముందు చూపుతో ఇన్అవుట్ అంటూ చర్యలు తీసుకున్నారు.దాంతో భక్తులు ప్రశాంతతో దర్శనాలు చేసుకున్నారు. **ఎటు చూసినా శివనామస్మరణే:** సోమవారం శ్రీకాళహస్తి పట్టణం, ఆలయ పరిసరాల్లోని నాలుగుమాడావీధులు, సన్నిధివీధి, సువర్ణముః నది పరిసరాలు ఓంకార నాదం,శివనామస్మరణతో దద్దరిల్లాయి. వేకువ జామునుంచి కర్నాటక, తమిళనాడు నుంచి తరలి వచ్చిన భక్త జనం జీవనది సువర్ణముఃలో ఉన్న నీటిలోనే స్నానమాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. నాలుగు గంటలకే ఇఓ వికెసాగర్‌బాబు ఆలయంలో గోపూజను పర్యవేక్షించారు. సిబ్బందికి బాధ్యతల్ని అప్పగించారు. గోపూజ అనంతరం భక్తుల్ని సర్వదర్శనానికి అనుమతించారు. కాగా ఐదుగంటల నుంచి స్వామిఅమ్మవార్లకు ఆలయం తరఫున అభిషేకాలు ప్రారంభించారు. ఆయన ఇఓ ఆలయంలోని తిష్టవేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పర్యవేక్షించారు. ఇక ప్రసాదాల తయారి కేంద్రంలో సిబ్బందికి ముచ్చెమటలు పట్టాయి. అంచనాలకు మించి భక్తులు రావటంతో భారీ ఎత్తున ప్రసాదాల అమ్మకాలు జరిగాయి. **ప్రసాదాలతో పాటు నిత్యాన్నదానం:** ఆలయానికి వచ్చిన భక్తులు ఇబ్బంది పడకుండా దేవస్థానం బస సదుపాయాలతో పాటు ఏర్పాటు చేసిన నిత్యాన్నదానం ఎంతో ఉపయోగకరంగా ఉంది.ఇక మహిళా భక్తులు దీపాలు వెలిగించుకొనుటకు ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేసారు.అయితే దర్శనాలకు సంబంధించి దళారుల ఇష్టారాజ్యంగా మారింది.

# వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో అన్నప్రసాదాలు అరకొరే!

## భక్తులకు సాంబారు అన్నమే శరణ్యం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండలవాడా వేంకటరమణా గోవిందా అంటూ తిరుమలకొండకు చేరుకొంటున్న సామాన్యభక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు అధికప్రాధాన్యతనిస్తూ పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. తదనుగుణంగా క్రిందిస్థాయి ఉద్యోగులు, సిబ్బంది వాటి అమలులో కొంత నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు భక్తుల నుంచి వినిపిస్తోంది. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ దేశవిదేశాల నుంచి లక్షమంది వరకు భక్తులు వస్తున్నారు. సామాన్యభక్తులు సాధారణ సర్వ దర్శనంలో ఇష్టదైవాన్ని దర్శించుకునేందుకు భారీగానే కొండపైకి చేరుకుంటున్నారు. ఇంకా టైమ్‌స్లాట్ సర్వ దర్శనం టోకెన్లు పొందిన భక్తులు రోజువారీగా సరాసరి 20వేల మందివరకు , 300 రూపాయలు ఆన్‌లైన్ ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు కలిగిన భక్తులు 30వేలమంది వరకు వస్తున్నారు. సాధారణరోజుల్లో అన్ని రకాల దర్శనాల భక్తులు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ 1,2 క్యూలైన్ల ద్వారా ఆలయంలోనికి చేరుకుంటారు. ఈ సమయంలో భక్తులను రద్దీని బట్టి అర్ధగంట నుంచి రెండు గంటల సమయం పైగా కూడా టిటిడి అధికారులు కంపార్టుమెంట్లలో కూర్చోబెడుతున్నారు. ఎటువంటి దర్శన టిక్కెట్లు లేని భక్తులను వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో నాలుగైదుగంటలు నిరీక్షింపజేస్తున్నారు.ఈ సమయంలో భక్తులకు సకల సౌకర్యాలు టిటిడి కల్పిస్తుంది. ఉదయం వేళ అల్పాహారంగా ఉప్మా, పొంగల్,చట్నీ పంపిణీ చేసేవారు. మధ్యాహ్నం 12గంటల నుంచి నిరంతరాయంగా రాత్రి వరకు సాంబారు అన్నం, పెరుగుఅన్నం, మధ్యమధ్యలో వేడి పాలు అందించేవారు. అయితే ఇప్పుడు ఇవేమీ లేకుండా ఉదయం అల్పాహారంగా ఉప్మామాత్రమే అందిస్తున్నారని, ఆ తరువాత ఎప్పుడో పాలు, మధ్యాహ్నం తరువాత సాంబారుఅన్నం వరకే పంపిణీ చేస్తున్నారనేది భక్తుల నుంచి వినిపిస్తున్న విమర్శలు. ఇలా వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్‌లో 32కంపార్టుమెంట్లు ఉన్నాయి. ఒక్కసారి అన్ని కంపార్టుమెంట్లునిండితే సుమారు 12వేలమంది వరకు భక్తులు ఉంటారు. ఇక వెలుపల క్యూలైన్లతోబాటు భక్తులు రద్దీ ఉండే ప్రాంతాల్లో అన్నప్రసాద కౌంటర్లును ఏర్పాటుచేశారు. ఇక్కడ కూడా భక్తులకు కూడా ఒక్క సాంబారు అన్నంమాత్రమే పంపిణీ చేస్తున్నారని చెబుతున్నారు. గతంలో భక్తులకు అల్పాహారంగా అందించే పదార్థాలు, అన్నప్రసాదాల్లో కొన్నిటిని భక్తులకు అందించడంలేదనే విమర్శలు వ్యక్తమవుతూన్నాయి .రోజురోజుకూ పెరుగుతున్న శ్రీవారి భక్తుల రద్దీగా తగ్గట్లు టిటిడి అధికారులు కంపార్టుమెంట్లలో,వెలుపల క్యూలైన్లలో అన్నప్రసాదాల్లో పెరుగు అన్నం,చట్నీ అందించాలని కోరుతున్నారు. అన్నప్రసాదాల తయారీ పూర్తిగా దాతల సహకారంతోనే జరుగుతుంది. ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు విరాళాలు కూడా 1500కోట్లపైనే నిధులు ఉన్నాయి.



# పేదలకు పక్కా ఇళ్లు నిర్మిస్తాం



- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు

**అనంతపురం, నవంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో:** తాము అధికారంలోకి వచ్చాక పేదల అభిరుచులకు అనుగుణంగా పక్కా ఇళ్లను నిర్మించి ఇచ్చి పేదల సొంతింటి కలను సాకారం చేస్తామని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఆయన జూమ్ ద్వారా విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదవాడి పక్కా ఇళ్ల నిర్మాణం పూర్తిగా పడకేసింది. ఎన్నికలకు ముందు వైసీపీ నాయకులు ఇంటింటికీ తిరిగి ఇళ్లు లేని ప్రతి పేదవాడికి నవరత్నాలు అనే పథకం కింద 5 సంవత్సరాల్లో పాతిక లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తామని ఊదరగొట్టారన్నారు. ఈ మూడున్నరేళ్ల కాలంలో ప్రారంభించి పూర్తి చేసిన ఇళ్లు 60వేలు కూడా లేవన్నారు. మిగిలిన ఏడాదిన్నర కాలంలో ఎన్నికల హడావిడిలో అధికార యంత్రాంగం ప్రజలు పక్కా గృహాల పథకానికి అంతగా శ్రద్ద పెట్టే అవకాశం లేదన్నారు. మిగిలిన ఈ పది నెలల కాలంలో పూర్తి చేయడం ఎలా సాధ్యమో తెలపాలన్నారు. ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కాకమ్మ కబుర్లు చెబుతూ.. ప్రజల్ని మభ్య పెడుతూ, మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటోందే తప్ప ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ప్రభుత్వం చెప్పినదానికి, చేసిన దానికి ఎక్కడా పొంతన లేదన్నారు. పక్కా గృహ నిర్మాణానికి 28,30,000 ఇళ్లు లేని పేదలుంటే 80 వేల ఇళ్లు కూడా పూర్తి చేయలేదన్నారు. 2019-20 బడ్జెట్‌లో 3,600 కేటాయించి ఖర్చు చేసింది రూ.760 కోట్లు మాత్రమే. 2020-21లో 3,690 కోట్లు కేటాయించి 1,141కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. పేదల పక్కా ఇళ్ల నిర్మాణానికి జగన్ ప్రభుత్వం ఆసక్తి చూపడం లేదన్నారు. టీడీపీ హయాంలో బ్రహ్మాండంగా ఉన్న గృహ నిర్మాణ పథకం నేడు కుదేలైందన్నారు. జగనన్న కాలనీలు జనావాసాలకు అనుగుణంగా పూర్తి చేసుకోవడం అసాధ్యం అన్నారు. పక్కా గృహాలకిచ్చే లక్షా 80వేలల్లో లక్షా 50వేలు కేంద్రం, 30వేలు ఉపాధిహామీ పథకం డబ్బులు ఇస్తోందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నుంచి పేదల ఇళ్లకు వస్తున్న సాయం గుండుసున్నా అన్నారు. కాకమ్మ కబుర్లు చెబుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే ఆలోచన వైసీపీ ప్రభుత్వానికి కించెత్తు కూడా లేదన్నారు. 25 లక్షల ఇళ్ల హామీ ఇచ్చారు.. హామీ హామీగానే మిగిలిందన్నారు. పేదల సొంత ఇళ్ల స్థలాల పంపిణీ పేరుతో పెద్ద ప్రకటనలు చేశారు. వేల ఎకరాల ప్రైవేట్ భూములు సేకరణ పేరుతో ఒక ఎకరా 3 లక్షలు మొదలుకొని 6 లక్షల వరకు ధర పలికే భూములను 20 నుంచి 60 లక్షల ధర ప్రభుత్వానికి చూపించి వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపిలు మంత్రులు స్వాహా చేశారు. ఈ విషయంలో వైసీపీ నాయకులు దళారులుగా మారారన్నారు. పేదల పేరు చెప్పి వేల కోట్ల రూపాయలు ప్రజా ధనాన్ని స్వాహా చేశారన్నారు. ఎక్కడో జనావాసాలకు దూరంగా 5 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఇంటి స్థలాలు ఉన్నాయి. జగన్ సెంటు స్థలం ఇచ్చారు. సెంటు స్థలంలో అభిరుచులకు అనుగుణంగాఇళ్లనిర్మించుకోమని జగన్ ప్రభుత్వంలో చెబుతోంది. ఆ వెసులుబాటు ఎక్కడుంటుందో చెప్పాలన్నారు. తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో దాదాపు 11 లక్షల ఇళ్లనిర్మాణాలను పూర్తి చేశామన్నారు. టిడ్కో ద్వారా మరో 2లక్షల 12వేల ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేయగలిగామన్నారు. అన్ని లక్షల ఇళ్ల నిర్మాణం చేయగలగిన ప్రభుత్వం ఆ కాలంలో బహుశ ఎక్కడ లేదన్నారు. దేశంలోనిపలు రాష్ట్రాల అధికారులు నాయకులు వచ్చి గృహ నిర్మాణ పథకం అమలు తీరును చూసి ప్రశ్నించారన్నారు. తెలుగు దేశం హయాంలో కేంద్రం ఇచ్చే లక్ష 50వేలు ఆర్థిక సాయానికి అదనంగా లక్ష రూపాయలు చేర్చి సొంత స్థలాలలో ఇళ్లు నిర్మించుకుంటామంటే 2.50లక్షల సహాయం అందించామన్నారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి జగనన్న కాలనీలవైపు తొంగి చూసినా దాఖలాలు లేవన్నారు. జగనన్న కాలనీలు భవిష్యత్తులో నిరర్థక ఆస్తులుగా మిగులుతాయే తప్పా ఎక్కడా అవి ఉపయోగపడవన్నారు. అందులో జీవనం సాగించలేమన్నారు. ఊరికి దూరంగా ఉండే ఈ కాలనీల్లో నేటికి మౌలిక వసతులు లేవన్నారు. నీటి సదుపాయం లేదన్నారు.



# అంతర్వేది పూజలో పాల్గొన్న శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మన్

**శ్రీకాళహస్తి,నవంబర్ 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, బోర్డు సభ్యులు కొందరు పంచారామాల్లో అమలు జరుగుతున్న పూజా విధానాలు, అర్చనలు, అభిషేకాల విధానాలను పరిశీలిస్తున్నారు. సోమవారం ఆయన అంతర్వేదిలో వెలసి లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో పూజలు జరిపించుకున్నారు.ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి ప్రతిరోజూ వేలాది మంది దర్శనాలకు వస్తున్నారు.అయితే భక్తులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. పంచారామాల్లో అమలు జరుగుతున్న పూజా విధానాలతో పాటు పంచభూత లింగాలు వెలసిన తమిళనాడులో క్షేత్రాల్లో పరిస్థితిని సమీక్షించనున్నట్లు వివరించారు.సోమవారం అంతర్వేదిలో పాలకమండలి సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ముందుగా ఆలయం ఇఓ సత్యనారాయణ చక్కటి ఏర్పాట్లు చేసారు.తరువాత వేదపండితులతో ప్రత్యేకా శీర్వచనాలు అందించారు. ఆయనతోపాటు నందా మెడికల్స్ యజమాని నరసింహారాజు, న్యాయవాది లక్ష్మీపతి, పిఎం, చంద్ర, జోషిశర్మ, బాలాగౌడ్, సునీల్ తేజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సొమ్ము కాజేసిన నాయకుడు చంద్రబాబు

## రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**ప్రభాతవార్త, విశాఖపట్నం** గజదొంగ చం ద్రబాబు తన హయాంలో 20 డిస్టిలరీల్లో 14 డిస్టిలరీలకు 1400 కోట్లు పుచ్చుకుని చంద్రం కానుకగా 2016-18లో గవర్నర్స్ చాయిస్, పవర్ స్టార్ 999, లెజెండ్ లాంటి 115 చీప్ లిక్కర్ బ్రాండ్లకి పర్మిషన్లు ఇచ్చాడని, 40 వేల బెల్టు షాపులు నడిపించిన రాక్షస చరిత్ర అతనిదని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా సోమవారం పలు అంశాలు వెల్లడించారు. తిరుపతి రైల్వేస్టేషన్‌లో జేబులు కొట్టే స్థాయి నుంచి వెన్నుపోట్ల వరకూ ఎదిగి 5లక్షల కోట్లు వెనకేసుకుని హెరిటేజ్‌తో సంపాదించానని కవరింగ్ ఇచ్చుకుంటున్నాడని అన్నారు. సొంత మామని వెన్నుపోటు పొడిచి చంపేసిన హంతకుడు, 5లక్షల కోట్లు ప్రజల సొమ్ము కాజేసినోడు, ఇప్పుడు ఆదాన్ డిస్టలరీస్ మా అరబిందో కుటుంబానిదని ఆరోపిస్తున్నాడని మండిపడ్డారు. అదే నిజమైతే ఫ్రీగా రాసిచ్చేస్తాం ఏ పత్రం మీదైనా సంతకం పెట్టించుకో అంటూ చం ద్రబాబుకు సవాల్ విసిరారు. బాలల ఆరోగ్యం-జగన్ ప్రభుత్వ లక్ష్యం.. నేటి బాలలే రేపటి నవభారత నిర్మాతలని బాలల దినోత్సవం సందర్భంగా ఆయన బాలలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న తరం పిల్లలకు మంచి ఆరోగ్యం, శుభ్రత అందించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈమేరకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పాఠశాలల ఆధునీకీకరణ చేపట్టి పిల్లల నమోదు గణనీయంగా పెంచిందని, నిరుపేదలకు సైతం ఉన్నత చదువులు అందుబాటులోకి తెచ్చేందుకు అనేక పథకాలు రూపొందించిందని అన్నారు. పిల్లల ఆరోగ్యం ప్రత్యేక దృష్టి సారించి పోషకాహార లోపం లేని సమాజం సృష్టించేందుకు చర్యలు చేపట్టిందని అన్నారు.

# పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో

## ప్రఖ్యాత కవిపండితులు చింతలపాటి పూర్ణచంద్రరావు

**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** అమ్మ కన్నా ఎవ్వరు గొప్ప కాలేరని ప్రఖ్యాత కవిపండితులు చింతలపాటి పూర్ణచంద్రరావు స్పష్టం చేసారు.భాగవతంలో అమ్మా తము మ్రడు మన్ను తిన్నాడని బాలరాముడు తల్లి యశోధకు చెప్పిన ఘటనను పద్యరూపంలో వివరిస్తూ ఓ మహత్తర జీవన సందేశాన్ని ఆయన తెలిపారు.యశోద తన బిడ్డ కృష్ణున్ని మందలిస్తూ అతని నోరు తెరవగానే ఏడేడులోకాలను చూసి పరవశించిందన్నారు.అన్ని లోకాలను నోటపట్టిన కృష్ణుడు తనను ఎత్తుకుని,లాలించి,పెంచి పెద్ద చేసిన తల్లి కన్నా ఎంత మాత్రం గొప్పవాడు కాగలడో చెప్పాలన్నారు.తల్లిదండ్రులను గౌరవించడం మంటే సర్వేశ్వరుని అనుగ్రహం నేరుగా పొందడమేనన్నారు.ఎన్టీఆర్ జిల్లాలో అంతర్జాతీయ,జాతీయ స్థాయిలో రాజకీయ నేతలను, విద్యావంతులను, వైద్యులను, మేథావులను తీర్చిదిద్దిన శతాధికవత్సరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1978నాటి పూర్వవిద్యార్థుల సమ్మేళనం " అరే,ఒరేయ్ అల్లాయి. బల్లాయి " కార్యక్రమంగా జరిగింది.ఈ కార్యక్రమంలో దేశ,విదేశాలు,పలు రాష్ట్రాల నుంచి హాజరైన పూర్వ విద్యార్థులు తమకు చదువులు చెప్పిన ఉపాధ్యాయులకు గురు పూజోత్సవం నిర్వహించారు.వారి దీవెనలను తీసుకున్నారు.ఈ సందర్భంగా తెలుగునాట కవిపండితునిగా ప్రసిద్ధులైన పూర్ణచంద్రరావు ఉద్వేగం గా మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను కొట్టినా, తిట్టినా గురుశిష్యుల బంధం అనురాగమయంగానే వర్ధిల్లుతుందన్నారు. ప్రబంధ కావ్యాల్లో అంతర్లీన సందేశం ఎంతో ఉందన్నారు.వినయం,సహనం మనిషికి ముఖ్యమన్నారు.ఎదగడం కన్నా ఒదగడంలో సంస్కారం ఉందన్నారు. కృష్ణ తులాభారంలో పట్టపురాణ అహంకారం లేనందువల్లే భర్తను తులా భారంతో తూయగలిగిందన్నారు.అహంకారంతో ధనంతో కొనుగోలు చేయాలని ప్రయత్నించి సత్యభామ భంగపాటుకు గురైందన్నారు. ఇంగ్లీషు భాషా జ్ఞానం వర్తమాన రోజుల్లో అవసరమైన మాతృభాషను మరువ కూడదన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం

నిట్ నం. 250 నుండి 251/2022-23 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేదీ: 09.11.2022

శ్రీకాకుళం, PIU డివిజన్ కార్యాలయంలో GGMP గ్రాంట్ క్రింద రూ.20.00 లక్షల అంచనా ధరతో 2 పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. కాగోరు బిడ్డర్లు ఇ-ప్లాట్ ఫారంపై 16.11.2022 తర్వాత బిడ్స్ డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. తదుపరి వివరాలు దిగువ సంతకందారుని నుండి పొందవచ్చును.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PIU-శ్రీకాకుళం.

DIPR.No. 6698/CL/Advt/1/1/2022-23 తేదీ: 14.11.2022

15-11Pg4 :Layout 1 11/15/22 12:16 AM Page 1



వార్త

గ్రంథాలను పఠించడం కంటే మనుషులను చదవడం ఎంతో అవశ్యకం.

-రోష్ ఫోకాల్డ్

# అగ్రనేతల భేటీకి జి20 వేదిక!

అంతర్జాతీయంగా రెండు దేశాలు ఒకటికి ఒకటి ప్రపంచదేశాలపై ఆధిపత్యం కొనసాగించేపోరుతో ఉంటాయి. రెండుదేశాలు తరచూ ఒకరిపై ఒకరు సవాళ్లు విసురుకోవడం, ఆపై ఎవరికివారు తమ మిత్రదేశాలను మచ్చికచేసుకుని తమ బలప్రదర్శన చేయడం రివాజుగా వస్తోంది. ప్రపంచంలో రెండు అగ్రరాజ్యాలు చైనా, అమెరికాలపరంగా నిత్యం ఏదో ఒక వివాదాస్పద వార్త వింటూనే వస్తున్నాం. సామ్రాజ్య విస్తరణ కాంక్ష ఒకవైపు, ప్రపంచ వాణిజ్య, నదీజలాలపై గుత్తాధిపత్యం సాధనకోసం చైనా నిరంతరం తన పట్టును బిగిస్తూనే ఉంది. అలాగే తీరం వెంబడి ఉన్న చిన్నదేశాలను పెట్టుబడులు, కండబలంతో అదిరించో బెదిరించో తన దారికి తెచ్చుకోవడం చైనాకు రివాజుగా వస్తున్నసంగతి తెలిసిందే. ఇక ఈ రెండుదేశాల సంబంధాలు భిన్నకోణాల్లో ఉంటే ఇపుడు ఈ అగ్రదేశాధినేతలు ఇరువురి భేటీ ప్రపంచదేశాలకు ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఇండోనేసియా నగరం బాలిలో జరిగే జి20 దేశాల సమావేశం సందర్భంగా ఇరువురి భేటీ జరిగింది. తైవాన్‌పై సైనికచర్య, దక్షిణచైనా సముద్రజలాల్లో చైనా ఆధిపత్య ధోరణులు, హాంకాంగ్‌పై అణిచివేత పద్ధతులు, నిర్బంధ వాణిజ్య విధానాలు, స్వయంప్రతిపత్తి ఉన్న తైవాన్‌పై సైనికచర్య, చైనాలోని ఉయ్‌ఘర్ ముస్లింలపై బీజింగ్ పాలకులు అమలు చేస్తున్న ఉక్కుపాదం వంటివి ఇపుడు అమెరికా జిన్‌పింగ్ వద్దప్రస్తావిస్తుందని ఇప్పటికే అంచనాలు వెల్లడి అయ్యాయి. అలాగే ప్రపంచం మొత్తం ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను ఖండిస్తున్నప్పటికీ పాకిస్థాన్, చైనా, ఇరాన్ వంటి కొన్ని దేశాలు మాత్రమే నిర్లిప్తంగా ఉన్నాయి. తైవాన్‌పై సైనికచర్యను ముందు నుంచీ అమెరికా వ్యతిరేకిస్తోంది. తైవాన్‌కు అండదండలిస్తామని ముందుగానే ప్రకటించడంతోపాటు అమెరికా చట్టసభల స్పీకర్ నాన్సీ పెలోసీ ఆ దేశంలో పర్యటించి మరీ చైనాకు సవాల్ విసిరారు. అలాగే చైనా సైనిక కసరత్తులు, సమీపంలోని సముద్రజలాల్లోకి బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం వంటివాటిద్వారా తైవాన్‌పై తమకే హక్కులని పేర్కొంటూ వస్తోంది. ట్రంప్ హయాం నుంచి ఇరుదేశాలు ఒకరిపై ఒకరు వాణిజ్య సుంకాలు విధించుకున్నారు. చైనా దిగుమతులను కట్టడిచేసిన అమెరికా చైనా కంపెనీలకు చిప్‌ల సరఫరాను కూడా పరిమితం చేసింది. దీనితో చైనా ఇపుడు ఇతర దేశాలపై ఆధారపడక తప్పలేదు. ఈ పరిస్థితుల్లో బైడెన్ జిన్‌పింగ్‌ల భేటీ ఇపుడు ప్రధాన చర్చనీయాంశం అయింది. ఇప్పటివరకూ నేరుగా ఇరుదేశాధినేతలు ముఖాముఖి భేటీ అయిన దాఖలాలు లేవు. కేవలం ఐదారు విడియో కాల్స్ లేదా ఫోన్‌కాల్స్‌తో సంప్రదింపులు మాత్రమే జరిగాయి. ఇరుదేశాల విదేశాంగమంత్రులు మాత్రమే పరస్పరం తమతమ అభిప్రాయాలు, తమ వైరుధ్యాలను పంచుకోవడం జరిగింది. కొవిడ్ మహమ్మారి ఆవిర్భావం చైనానుంచే జరగడంతో చైనాపై ప్రపంచదేశాలను ఏకం చేసేందుకు ఆనాడు ట్రంప్ చేసిన ప్రయోగం మెజార్టీ దేశాల్లో సానుకూలత కనిపించింది. అయితే చైనా తరచూ నిర్వహిస్తున్న ఆక్రమణలు, తన అండదండలున్న దేశాల్లో ఉగ్రస్థావరాలు, ఉగ్రవాదుల నిషేధిత జాబితాలపరంగా కూడా మోకాలడ్డుతుండటం అగ్రరాజ్యాలకు ససేమిరా నచ్చడంలేదు. మధ్యంతర ఎన్నికల్లో తన పట్టును పెంచుకున్న బైడెన్, మూడోసారి అధ్యక్షుడిగా పగ్గాలు చేతబట్టిన జిన్‌పింగ్‌ల భేటీగడచిన 11 ఏళ్లలో ఈ హోదాలో ఇదే మొదటిసారి. ఇరుదేశాలమధ్య సామరస్యపూర్వక వాతావరణం ఏర్పడుతుందా? చర్చల ద్వారా ఇరుదేశాల్లో నెలకొన్న వైరుధ్యాలకు ముగింపు లభిస్తుందా అన్నది కూడా సందేహమే. ఇండోనేసియాలోని బాలినగరంలో జి20 దేశాధినేతల శిఖరాగ్రసదస్సు జరుగుతున్న నేపథ్యంలో ఇపుడు ప్రత్యేకించి బైడెన్ జిన్‌పింగ్‌ల భేటీయేప్రపంచదేశాలకు ఉత్కంఠ రేపుతోంది. ఆర్థికంగాను, వాణిజ్యపరంగాను, మానవ హక్కుల పరంగాను, రక్షణరంగం, భద్రతా పరంగా ఇరుదేశాలమధ్య ఎంతో అగాథం నెలకొంది. ఇరుదేశాల సంబంధాలు ట్రంప్ హయాంనుంచి మరింతగా దెబ్బతిన్నాయి. చైనా అనుసరిస్తున్న వైఖరి ఎంతమాత్రం సమర్థనీయం కాదంటూ అమెరికా ప్రతినిధులు పదేపదే తమ నిరసనల రూపంలోను, అభిప్రాయాలపరంగాను స్పష్టం చేస్తూ వచ్చారు. అన్నింటికంటే తైవాన్ ఇపుడు రెండు దేశాల మధ్య వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. తైవాన్ తమ భూభాగమేనని, ఎప్పటికైనా తమ పరిధిలోకి తీసుకుంటామని, అవసరమైతే సైనిక చర్య తప్పదని చైనా హెచ్చరించింది కూడా. అక్కడితో ఆగకుండా తైవాన్ గగన స్థలంలోకి యుద్ధవిమానాలను లెక్కకుమించి పంపించి విన్యాసాలు చేసింది. తైవాన్‌ను మరింతగా భయపెట్టేందుకు వీలుగా పరిసరాల్లోని సముద్రజలాల్లోకి క్షిపణి ప్రయోగాలు చేయడం కూడా అమెరికాకు అసలు నచ్చలేదు. అలాగే పొరుగుననే ఉన్న ఉత్తరకొరియా కూడా అణుక్షిపణుల ప్రయోగాలు పరీక్షలపై చైనా నోరుమెదపక పోవడం కూడా శ్వేతసౌధం పాలకులకే కాదు ఇతర అగ్రరాజ్యాలకు కూడా సుతరాము నచ్చడంలేదు. ఉత్తరకొరియా అనుసరిస్తున్న ఏకపక్ష పోకడలపైనా విస్తృత చర్చలు జరిపేందుకు ఇపుడు జి20 సదస్సుకూడా వేదిక అవుతోంది. ఈ పరిణామాలన్నీ చైనా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఇస్తున్న తోడ్పాటువల్లనే జరుగుతున్నాయన్న భావన అమెరికా పెద్దలకు లేకపోలేదు. వీటన్నింటికిచెక్‌పెట్టేందుకే అన్నట్లు జి20 సదస్సు సందర్భంగా ఇరువురుఅగ్రనేతలు భేటీ అయ్యారు. తొలిసారి జరిగిన ఈ భేటీలో విస్తృత స్థాయి చర్చలుజరక్కపోయినా విడతలవారీగా అయినా కొనసాగితే ఈ రెండుదేశాలమధ్య నెలకొనే సుహృద్భావ సంబంధాలు ప్రపంచ దేశాలకు మేలుచేస్తాయని ఖచ్చితంగా చెప్పగలం. ఆ దిశగా ఇతర దేశాలు కూడా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నిరుపేదల కష్టాలనుచూసి ద్రవించే గుండె కలవాడే మహాత్ముడు. అది లేనివాడు దురాత్ముడు.



స్వామి వివేకానంద

మంచి మాట సులువైన కర్తవ్యం వంటిది. చెడు పలుకకుండా ఉండడానికి మూల్యం లేని మౌనం చాలు.



టిలోట్సన్

## ప్రజావాక్కు



### ప్రకృతిని నాశనం చేస్తున్నారు

మైనింగ్ పేరుతో దేశం, రాష్ట్రంలో గుట్టలప్రాంతాలను యధేచ్ఛగా తవ్వడం పర్యావరణానికి ఎంతో చేటు చేస్తుంది. ప్రకృతి సంపద హరించుకుపోతుంది. తద్వారా వినాశనానికి దారి తీసే అవకాశం ఉంది. పచ్చని ప్రకృతిని కొల్లగొట్టి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. భవిష్యత్తులో గుట్టలు కనిపించకుండాపోయే ప్రమాదం ఉంది. మైనింగ్, రియల్ ఎస్టేట్ పేరుతో వందల ఎకరాలను తవ్వుతూ వెంచర్లు, ప్లాట్లు నిర్మించి భూతల్లిని గుల్ల పొడుస్తున్నారు. వేల సంవత్సరాల నాటి సహజ సంపదను కానరాకుండాచేస్తున్నారు. వన్యప్రాణుల జీవన విధానానికి ఆటంకం కలిగిస్తున్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### చిట్‌ఫండ్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ చిట్‌ఫండ్స్ మోసాలు శృతిమించిపోతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్ని చిట్‌ఫండ్స్ సంస్థలు ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుండి చిట్టీలు వేయించుకుని ప్రతీనెలా చిట్టీ డబ్బులు తీసుకుని చిట్టీ పూర్తి అయిన తర్వాతకూడా చిట్టీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారు నరకయాతన పడుతూ ఆయా చిట్‌ఫండ్స్ సంస్థలు ముందు ధర్నాలు, గొడవ చేస్తున్న సందర్భాలు ఎక్కువగా ఉంటున్నాయి. అనేక చిట్‌ఫండ్స్ సంస్థలు చిట్ వసూళ్ల పేరు మీద కోట్లాది రూపాయలు కూడబెట్టి ఇల్లు, భూములు కొంటూ వారి ఆస్తులు పెంచుకుంటూ చీటీలు వేసే వారికి ఎగనామం పెడుతూ ఉన్నారు. ప్రభుత్వం, పోలీసుశాఖ స్పందించి చిట్‌ఫండ్స్ సంస్థల ఆగడాలను అరికట్టి చిట్టీ దారులకు డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### పశు సంపదను కాపాడండి

రాష్ట్రంలోని వివిధ గ్రామాల్లో పశువులకు లంపివైరస్ వ్యాధి విజృంభిస్తోంది. వైరస్‌సోకి పశువులు నడవలేని స్థితికి చేరుకుంటున్నాయి. శరీరంపై మొదట చిన్న బొబ్బలు ఏర్పడి, తర్వాత రంధ్రాలు ఏర్పడి పుండ్లుగా మారుగుతున్నాయి. పశు వైద్యాధికారులు టీకాలు వేసినా అదుపులోకి రావడం లేదు. చాలా చోట్ల పశువులు ముఖ్యంగా దూడలు మృత్యువాత పడుతున్నాయి. అధికారులు స్పందించి ఈ వ్యాధిపై రైతులకు అవగాహన కల్పించడమే కాకుండా ఈ వ్యాధి నివారణకు ప్రత్యేక టీకాలు వేసి పశు సంపదను కాపాడాలి.

-తూలురు, రమణారావు, విజయనగరం జిల్లా

### రాష్ట్ర ప్రయోజనాలు ఎక్కడ?

ప్రధాని రాష్ట్రపర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యంగా కేంద్రంతో సంబంధాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. అయితే విభజన హామీల అమలు విషయం పక్కన బెడితే, రాష్ట్రప్రజలందరూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు. పాలకవైకాపా కూడా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఇప్పటికే ప్రకటించినా కేంద్రం ప్రైవేటీకరణ ప్రక్రియను ముందుకు తీసుకుపోతుంది. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి కాలరీస్ సంస్థను ప్రైవేటీకరణ చేయబోమని చెప్పిన ప్రధాని అందుకు విరుద్ధంగా విశాఖఉక్కును ప్రైవేటీకరించాలని నిర్ణయం తీసుకోవడం ద్వంద్వ ప్రమాణాలను పాటించడమే. కేంద్ర పాలకుల తీరు, దేశ ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమన్న విషయంమరోసారి స్పష్టమైంది. అయినా ముఖ్యమంత్రి విశాఖ ఉక్కు విషయం ప్రస్తావించకపోవడం వారి బలహీనతకు అద్దం పడుతున్నది. కేంద్రం వైఖరితో రాష్ట్ర పాలకులు మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### చేసిన మేలు చెప్పండి?

రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అని ముఖ్యమంత్రి అంటుంటే ఉత్తరాంధ్ర ప్రయోజనాలే ముఖ్యం అని సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ అంటున్నారు. ఇంతకాలం అధికారంలో ఉన్నారు. అసలు ప్రజలకు కానీ మీ మీ ప్రాంతాల్లో కానీ మీరు చేసిన మేలు ఏమిటో చెప్పగలరా? గతంలో ఉత్తరాంధ్రకు వోక్స్‌వాగన్ పరిశ్రమవస్తే, మీ నిర్వాకంతో వేరే రాష్ట్రానికి తరలిపోయింది. మరో వెనుకబడిన ప్రాంతం రాయలసీమలో ఉక్కు కర్మాగారం అతీగతీ లేదు. ప్రతిష్టాత్మక కియా కార్ల పరిశ్రమకు అనుబంధంగా ఎన్నో పరిశ్రమలు వచ్చేవి. అధికార దురహంకారంతో వాటిని రాష్ట్రానికి రాకుండా చేశారు. మీ దుందుడుకు, అసంబద్ధ అవినీతిఆలోచనలతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వైపుకన్నెత్తి చూసే పరిస్థితి లేదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### చారిత్రక కట్టడాలను అభివృద్ధి చేయాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాలల ఆధునీకరణకు నాడు నేడు తీసుకొచ్చింది. అలాగే నాడునేడు కార్యక్రమాలు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ఆరోగ్య కేంద్రాలు, లైబ్రరీలు, గ్రామవార్డు కార్యాలయాలు, పోస్టాఫీసులు, రైల్వేస్టేషన్‌లు, కాలేజీలు, బస్‌స్టాండ్‌లు, కోర్టులు, ఇతర పాడుబడిన చారిత్రక కట్టడాలను నాడు నేడు ద్వారా అభివృద్ధి చేసి ఆధునీకరించాలి.

-డి. చాంద్‌బాషా, కర్నూలు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'మాదక' మరణాలను అరికట్టలేమా?

**ఇది అంతర్జాతీయ సంస్య. ఒక ప్రాంతానికి పరిమితమైనది కాదు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వీడియో, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, మాదకద్రవ్యాల దురలవాట్ల అవగాహన సదస్సులు నిర్వహించాలి. దీనివలన యువత చెడు అలవాట్లకు దూరంగాఉండి, తమ తోటివారితో సఖ్యతగా మెలుగుతారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమాచార మంత్రిత్వశాఖల సమన్వయంతో గ్రామీణ స్థాయిలో వివిధ కళారూపాల ద్వారా మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపర్చాలి. అప్పుడే సమాజం. చైతన్యవంతమై, మత్తుపదార్థాలకు దూరంగా ఉంటారు. చికిత్స కంటే నివారణ మేలు. దీన్ని అందరూ పాటించాలి. అప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుంది. బానిస బతుకు నుండి విముక్తి పొంది ఉజ్వల భవిష్యత్తుకై పయనిస్తారు.**

మోటె చిరంజీవి

మాదకద్రవ్యాలు చాలా ప్రమాదకరం. ప్రపంచంలో 15 ఏళ్ల నుండి 70 ఏళ్ల వయస్సుగల వారిలో 30 కోట్ల మంది గత నాలుగేళ్ల నుంచి ఒక్కసారైనా ఏదోఒక మాదక ద్రవ్యాన్ని ఉపయోగించిన వారేనన్నది ఐక్యరాజ్యసమితి అంచనాలో వ్యక్తమైన అంశం. ఇప్పుడు యువతను పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్య డ్రగ్స్. డ్రగ్స్ చెరలో యువత విపరీతంగా డ్రగ్స్‌తీసుకొని బానిసై తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోతున్నారు. డ్రగ్స్ అంటే శరీరాన్ని మత్తులో ముంచే పదార్థాలను మాద్రక ద్రవ్యాలు అంటారు. వాడుక భాషలో డ్రగ్స్‌అని వ్యవహరిస్తారు. ఆరోగ్యానికి చేటు తెచ్చే ఈ పదార్థాలను రోజూ సేవించడం వలన అది అలవాటుగా మారుతుంది. నల్లమందు, కొకైన్, హెరాయిన్, డెమోరాల్, డార్వోన్, మార్ఫిన్, మేథాడోన్, వికోడిన్, ఆక్సీకోన్టిన్, చరస్, హ్యాష్ ఆయిల్, ఎల్.ఎస్.డి వంటి వాటితో పాటు డ్రగ్స్ అనేక రూపాల్లో ఉంటాయి. మనదేశంలోని చట్టం ప్రకారం గంజాయి కూడా మాదకద్రవ్యంగానే పరిగణించబడుతుంది. మత్తుని తీసుకొనే ప్రారంభ దశలో దానికి బానిస అయ్యే ఉద్దేశం ఎవరికీ ఉండదు. కౌమార దశలో ఉన్న పిల్లలు, యువత ప్రతి దానినీ ధిక్కార ధోరణితోనే చూస్తారు. ఎదుగుతున్న వయసులో వారి మనస్తత్వం అలాగే ఉంటుంది. ఈ క్రమం వాళ్లు డ్రగ్స్ తీసుకోవడం గొప్ప సాహసంగా భావిస్తారు. ముఖ్యంగా స్నేహితుల ద్వారా ఈ విష వలయంలోకి లాగబడతారు. ఆయాచితంగా వచ్చిపడే డబ్బు, వారంతపు వేడుకలు, వ్యాపారంలో నష్టాలు, భార్యభర్తల మధ్య గొడవల వలన వచ్చే చికాకులు మొదలైన వాటితో పెద్దవారు ఈ కూపంలోకి దిగుతారు. ధూమపానం, మద్యపానం వంటివి కూడా డ్రగ్స్ ఉచ్చులోకి లాగుతాయి. ఏదో సరదాగానో, తాత్కాలికంగానో ప్రారంభం అయిన ఈ దురలవాటు దీర్ఘకాలిక జాడ్యంగా మారుతుంది. ఒకసారి ఈ ఊబిలోకి దిగిన వాళ్లు బయటపడటం కష్టసాధ్యమే. వ్యసనంగా మత్తుపదార్థాలను విరివిగా తీసుకోవడం వలన మెదడులో ఉత్పత్తిఅయ్యే రసాయనిక ప్రభావాల వలన, అదే మత్తును మళ్లీ మళ్లీ కోరుకొంటారు. వీరి మెదడు ఆ మత్తుకి కండిషనింగ్ అయి బానిసగా మారిపోతుంది. ప్రపంచ జనాభాలో సుమారు పదిశాతం మంది మాదకద్రవ్యాలకు బానిసలై ఉన్నారు. ప్రతియేటా రూ.200 నుంచి రూ.300 కోట్ల మాదకద్రవ్యాల వ్యాపారం జరుగుతున్నదని ఐరాస పేర్కొంది. మాదకద్రవ్యాల వ్యాపారం వల్ల సంపాదిస్తున్న డబ్బు ఆసియా, ఆఫ్రికా దేశాలలో తిరుగుబాట్లకు, ఉగ్రవాద కార్యకలాపాలకు ఉపయోగించబడుతున్నదని, అంతర్జాతీయ మాదకద్రవ్యాలనియంత్రణ సంస్థ వెల్లడించింది. ఆఫ్ఘనిస్థాన్‌లో 'పాపి' (నల్లమందు) బాగా పండిస్తారు. దీనివల్ల వచ్చే డబ్బుతో తాలిబాన్ మొదలైన ఉగ్రవాదులు బలపడుతున్నారు. పాక్ గూఢచార సంస్థ పాకిస్థాన్ సైన్యం, మాఫియా ఏకమై మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేస్తున్నాయి. మనదేశంలో సుమారు 15కోట్ల మంది మాదకద్రవ్యాలకు బానిసలైనారు. కొకైన్ వ్యాపారం భారత్‌లోనూ బాగా సాగుతున్నది. కొకైన్ ఒక్క గ్రాము సుమారు ఇరవైవేల రూపాయల ధర ఉంటుందని సమాచారం. మనదేశంలో యేడాదికి 200 కిలోల కొకైన్ వినియోగిస్తున్నారని తెలుస్తున్నది. గతేడాది డ్రగ్స్ వినియోగం పెరిగినట్టు, నగరాలలో, పట్టణాలలో ముఠాలుగా ఏర్పడి కాలేజీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ సరఫరా చేస్తూ అనేక మంది పట్టుబడిన ఉదాంతాలున్నాయి. ఈ డ్రగ్స్‌రాకెట్‌లో పెద్దల హస్తం కూడా ఉన్నట్టు తెలుస్తోంది. మత్తులో ముంచెత్తే డ్రగ్స్



టీనేజ్ కుర్రకారును ఆగమాగం చేస్తున్నాయి. వీటి బారిన పడిన వారు ఎవరితో మాట్లాడకుండా ఒంటరిగానే గడుపుతూ మృత్యువుకు చేరువవుతారు. డ్రగ్స్‌కి అలవాటుపడ్డవారు సామాజిక సంబంధాలను సైతం కోల్పోతుంటారని, సన్నిహితులకు దూరంగా గడుపుతారని, కోపం, సీరియస్‌గా ఉంటూ తరచూ ఉద్రేకానికి గురవుతూ వారిలో వారే మాట్లాడుకుంటారని వైద్యులు చెబుతున్నారు. డ్రగ్స్‌లో కూడా అనేక రకాలుంటాయి. ముక్కుద్వారా పీల్చేవి, నోటితో తీసుకునేవి, ఇంజక్షన్ రూపంలో తీసుకునేవి, పొగ పీల్చేవి. గతంలో మన రాష్ట్రంలో గంజాయిని పండించిన వారు ఆర్థికంగా ఎదిగారు. ఏజెన్సీ ప్రాంతాలు, గుట్టల ప్రదేశాలలో గంజాయిని అంతర పంటగా వేసేవారు. ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంతో గంజాయి పంట రాష్ట్రంనుండి తుడిచి పెట్టుకుపోయింది. అనేకమంది సిగరెట్లలో గంజాయిని పెట్టుకుని దమ్ముకొట్టేవారు. ప్రభుత్వాలు జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు చెబుతున్నా డ్రగ్స్ దందాలో యువత భాగస్వాములవుతున్నారని నిఘావర్గాలు హెచ్చరిస్తున్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాలలో చాపకింద నీరులా డ్రగ్స్‌వ్యాపారం విస్తరిస్తున్నది. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలి. కాలేజీలలో, పాఠశాలల్లో వారిప్రవర్తన ఎలా ఉంటుందో ఆరా తీయాలి. ధూమపానం ఆరోగ్యానికి హానికరం అని తెలిసినా సిగరెట్లు, బీడీలు తాగేవారి సంఖ్య అధికంగా ఉన్నది. వీటి అమ్మకాల మాటున డ్రగ్స్, మత్తు పదార్థాల విక్రయాలు పెరుగుతున్నాయి. 1985లో మన భారత ప్రభుత్వం నార్కోటిక్ డ్రగ్స్‌అండ్ సైకోట్రిపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టాన్ని చేసింది. దీనిప్రకారం మాదకద్రవ్యాల ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు కనీసం పదేళ్ల జైలుశిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తారు. నార్కోటిక్ కంట్రోల్ బ్యూరోను 1986 మార్చి 17న ఏర్పాటు చేశారు. యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ వెల్లడించిన వివరాల ప్రకారం రెండువేల సంవత్సరంలో డ్రగ్స్ కారణంగా 1.05 లక్షల మంది మరణిస్తే 2015 నాటికి ఈ సంఖ్య 1.68 లక్షలకు చేరుకుంది. ఇప్పుడు రెండు లక్షలకుపైగా దాటింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 28.4 కోట్ల మంది నిషిద్ధ మాదకద్రవ్యాలకు బానిసలుగా ఉన్నారని 2020లోనే తెలిపారు. సాక్షాత్తూ ప్రపంచ ఆరోగ్యసంస్థ విడుదలచేసిన గణాంకాలు చెబుతున్నాయి. మెడికల్ ట్రీట్మెంట్ తీసుకోవడానికి వచ్చేవారిలో కేవలం 10 శాతం మాత్రమే మనసా, వాచా, కర్మణా ఈ వ్యసనం నుండి బయటపడాలని దృఢమైన నిశ్చయంతో ఉంటారు. వీరికి శాస్త్రీయంగా వైద్యం అందిస్తే ఆ రొంపి నుండి బయటపడి కొత్త నాణెమువలే మెరుస్తూ నూతన జీవితానికి తెరతీస్తారు. ట్రీట్మెంట్‌కు వచ్చే మిగిలిన తొంభై శాతం మంది మాత్రం మానసికంగా చికిత్సకు సంసిద్ధులు కారు. వారికి తల్లిదండ్రులు బలవంతంగా ట్రీట్మెంట్ ఇప్పిస్తారు. ఈ సందర్భాల్లో ఎటువంటి ట్రీట్మెంట్ అయినా సత్ఫలితాలను ఇవ్వలేదు. ఎంతటి అధునాతనమైన కారు ఉన్నప్పటికీ ఆ కారు పరుగులీడటానికి రహదారి కావల్సిందేగా. అలాగే వ్యసనం నుండి విముక్తికి ట్రీట్మెంట్ సజావుగా సాగాలంటే రోగి మానసిక సన్నద్ధత అతి ప్రధానమైన అంశం. డిఅడిక్షను ట్రీట్మెంట్ కోసం శాస్త్రీయమైన వైద్యాన్నే ఆశ్రయించాలి. నాటు విధానాలకు వెళితే చేతులారా మరింత చేటు చేసుకొన్నట్లయివుతుంది. ఇది అంతర్జాతీయ సంస్య. ఒక ప్రాంతానికి పరిమితమైనది కాదు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వీడియో, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, మాదకద్రవ్యాల దురలవాట్ల అవగాహన సదస్సులు నిర్వహించాలి. దీనివలన యువత చెడు అలవాట్లకు దూరంగాఉండి, తమ తోటివారితో సఖ్యతగా మెలుగుతారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమాచార మంత్రిత్వశాఖల సమన్వయంతో గ్రామీణస్థాయిలో వివిధకళారూపాల ద్వారామాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపర్చాలి. అప్పుడే సమాజం. చైతన్యవంతమై, మత్తుపదార్థాలకు దూరంగా ఉంటారు. చికిత్స కంటే నివారణ మేలు. దీన్ని అందరూ పాటించాలి. అప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుంది. బానిస బతుకు నుండి విముక్తి పొంది ఉజ్వల భవిష్యత్తుకై పయనిస్తారు. ●

# పేదరిక నిర్మూలనే ప్రపంచానికి పెద్ద సవాల్

ఐ.ప్రసాదరావు

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మారుతున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితులు, వాతావరణ మార్పుల వలన 2030నాటికి ప్రపంచవ్యాప్తంగా 100మిలియన్ల జనాభా కడు పేదరికంలోకి జారుకుంటుందని, సుమారు 200 మంది నిరాశ్రయులయ్యే అవకాశం ఉందని 'ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యు.యన్.డి.పి) పేర్కొంది. అక్టోబర్ 17 ప్రపంచ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా ప్రపంచంలో పేదరికం, ఆకలి, పోషకాహారలోపం మరింత విజృంభిస్తున్నట్లు తెలి పారు. ఇదే విషయాన్ని యు.ఎన్.డి.పి మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ 2022రిపోర్ట్, ఆక్స్‌ఫర్డ్ పావర్టీ డెవలప్మెంట్ ఇనిషియే టివ్ సమర్థించారు. అంతేకాకుండా ఈ సంస్థలు ప్రపంచవ్యాప్తం గా 111 దేశాలలో 1.2బిలియన్ల మంది బహుముఖ పేదరికంతో బాధపడుతున్నారు అని తెలిపింది. ప్రపంచంలో పేదవారు ఎక్కువగా సబ్ సహారా ప్రాంతంలో, ఆఫ్రికా ప్రాంతంలో సుమారు 579 మిలియన్లు, సౌత్ ఆసియాలో 385 మిలియన్ల మంది ఉన్నారు. 84 శాతం పేదలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారు. రోజుకు 1.9 అనగా 2అమెరికా డాలర్లు లోపు సంపాదన ఆధారంగా ఈ పేదరికాన్ని అంచనా వేశారు. ప్రపంచంలో కొవిడ్ వలన, యుద్ధాలు, దాడులు, ఘర్షణల వలన ఈ పేదరికం మరింత విజృంభిస్తుంది. పలు దేశాల్లో ప్రభుత్వాలు పేదరికం నిర్మూలన కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. దీంతో కొంతమేర పేదరికం తగ్గించగలిగారు. ఇక మనదేశంలో గత 15సంవత్సరాల కాలంలో సుమారు 415మిలియన్ల జనా భాను పేదరికం నుంచి బయటపడేటట్లు చేశారు. అయితే కొవిడ్ కాలంలో లాక్‌డౌన్ కర్ఫ్యూలతో మొత్తం పరిస్థితి మారిపోయింది. నేటికీ ఇంకా 229మిలియన్ల జనాభా పేదరికంలోమగ్గుతున్నారు. వీరిలో సుమారు 205 మిలియన్ల మంది గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారు. 2021 నీతి ఆయోగ్ రిపోర్టు ప్రకారం 25.01 శాతం మంది బహుముఖ పేదరికంతో బాధపడుతున్నారు అని తెలిపింది. 1.4 బిలియన్ల జనాభాలో 32.7శాతం గ్రామీణ ప్రాంతాల్లో 8.81శాతం పట్టణ ప్రాంతాల్లో ఉన్నారు. ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను 2030 నాటికి చేయడానికి భారత్ ఇకనైనా పలుచర్యలు చేపట్టాలి. ప్రపంచవ్యాప్తంగా కొవిడ్‌కాలంలో సుమారు 163 మిలియన్ల జనాభా పేదరికంలోకి జారుకు న్నారు. వీరిలో సగంమంది సౌత్ ఆసియా ప్రజలే. డిప్రివేషన్, న్యూట్రీషన్ వంట చెరకు, శానిటేషన్, నివాసంవంటి ఐదు అంశాలు ఆధారంగా ఈ పేదరికాన్ని నిర్వచించారు. ఈ పేదలకు కనీసం ఉపాధి, ఆరోగ్యం, విద్య, సామాజిక భద్రత, సేవలు, మౌలిక సదుపాయాలు అందుట లేదు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న రాజకీయ ఆర్థికసామాజిక పరిణామాలు, వాతావరణం మార్పులు ముఖ్యంగా మహిళల పరిస్థితి మరింత దిగజారడం దురదృష్టకరం. 2022స్టేట్ ఆఫ్‌ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ రిపోర్టు ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 828 మిలియన్ల జనాభా తీవ్రమైన ఆకలి కోరల్లో చిక్కుకున్నారు. మల్టీ ఏజెన్సీ రిపోర్ట్ 2021 ప్రకారం 2.37మిలియన్ల జనాభాకు సరైన ఆహారం అందుటలేదు. 2017లోనే ఐక్యరాజ్యసమితి 2018- 2027నాటికి ప్రపంచంలో పేదరికం తరిమివేయాలని తీర్మానంచేశారు. అదేవిధంగా 2016-2025 మధ్యకాలంలో పోషకా హారలోపం నివారించాలి అని నిర్ణయించారు. కానీ కరోనావైరస్, ప్రస్తుత రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, చైనా, అమెరికా మధ్య కోల్డ్‌వార్, పలుచోట్ల దాడులు, ఘర్షణలు ఈ పేదరికాన్ని మరింతగా పెంచుట ఆందోళన కలిగిస్తోంది. ఇకనైనా ప్రపంచదేశాలు తమతమ దేశాల్లో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలి. చిన్న, కుటీర పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు రావాలి. ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితి నుంచి బయటపడాలి. స్వయం సమృద్ధి సాధించుటకు మార్గాలు అన్వేషించాలి. విద్య, ఆరోగ్య రంగానికి ఎక్కువ నిధులు విడుదల చేస్తూ, ప్రభుత్వ ఆధీనంలో ఉంచాలి. నిరుద్యోగం నిర్మూలనకు ఉపాధి హామీ పథకాలు, పరిశ్రమలు స్థాపించడా నికి ముందుకు రావాలి. అనుత్పాదక వ్యయాలు తగ్గించాలి. వాస్తవాలు ఆధారంగా పారదర్శకంగా పాలన అందించాలి. రాజకీయ సుస్థిరతకు ప్రాధాన్యత కల్పించాలి. ●

# గ్రంథాలయాలు జ్ఞానామృత దేవాలయాలు



రమాప్రసాద్ ఆదిభట్ల

గ్రంథాలు అలంకరణ కోసమో, అలంకారం కోసమో పుట్టవు. అలంకరింపబడిన మనీషిగా, మనిషి తయారయ్యేందుకు గ్రంథాలు ఎంతో ఉపయోగపడతాయి. అక్షర రూపం పొందిన సిరా చుక్క. వేలకోట్ల మెదళ్లను కదిలిస్తుందని పెద్దలంటారు. అక్షరం మన భావనా తరంగాలకు ప్రాణం పోసే శక్తివంతమైన ఆయుధం. మన ఆలోచనలను ఇతరులు సునాయాసంగా చదవగలిగే సంపూర్ణ దృశ్యరూపానికి ప్రతిరూపం. మనిషి తన ఆలోచనలను ఓ క్రమపద్ధతిన నిక్షిప్తం చేస్తే ఆ ఆకారం పేరు గ్రంథం. మన ఆలోచనలను ఇతరులు చదవగలిగే సాధనం గ్రంథం. గ్రంథం మన ఆలోచనలను మన తర్వాతి కాలంలోనూ ప్రతిఫలింప చేస్తుంది. మన ఆలోచనా పరిధిని విస్తృతం చేస్తుంది. గ్రంథానికి వయసనేది ఉండదు. మానవుని వయసు వందేళ్లయితే గ్రంథం వయసు అనంతం. 'పుస్తకం హస్త భూషణం' అన్నారు పెద్దలు. సరస్వతీ స్వరూపం పుస్తకం. జ్ఞానానికి ప్రతిరూపం పుస్తకం. విజ్ఞానదీపం, జ్ఞానభాండాగారం పుస్తకం. వెలుగుల మార్గం వెలుతురు పయనం పుస్తకం. వెలుతురు పిట్టపుస్తకం. వెలుగుల గుట్ట పుస్తకం. పుస్తకం జ్ఞానమార్గాలను మనిషిని నడిపించే దివ్వ ఔషధం. నవ్యదివ్య కౌముదీ సమున్నతం పుస్తకం. జాతికి వెలుగులు పంచే మరకతం. వెలుగును జిలుగును పంచే రవి కిరణం పుస్తకం. జగతిని నడిపించే వెలుగుల ఆభరణం పుస్తకం. పుస్తకం జ్ఞానాన్ని అందిస్తుంది. మంచి నడకను నడతను అందిస్తుంది. అందుకే నా జీవితం తెరిచిన పుస్తకం అంటారు. పుస్తకం చింతలు పోయే మార్గం చూపెడుతుంది. చింతనను ప్రోదిచేస్తుంది. చింతనా మార్గంలో జీవితాలను పండేలా చేస్తుంది. మన సనాతన సంస్కృతి, సాంప్రదాయం, ధర్మం, సమున్నతా సౌందర్యం, ఆర్షధర్మం, విలువలు గ్రంథాలలో నిక్షిప్తం చేయబడి ఉన్నాయి. వేదాలు, వేదాంగాలు, ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు, మన జ్ఞానసంపదా, విజ్ఞాన సర్వస్వమూ అంతా గ్రంథాల రూపంలో మనకి లభ్యమవుతోంది. మొదట్లో గ్రంథాలు ముఖ్యంగా తాటాకు గ్రంథాల రూపంలో నిక్షిప్తం చేయబడ్డాయి. తాళపత్ర, తామ్రపత్ర, బూర్జపత్ర, చర్మపత్ర, ఇత్యాది రూపాల్లో పురాతన గ్రంథాలన్నీ ఆవిష్కృతమై ఉన్నాయి. ఇవి శిథిలావస్థకు వస్తే తిరిగి పునఃలిఖితాలు అవలసి ఉంటుంది. పుస్తకాలు మనుషులను జ్ఞానమూర్తులను చేస్తాయి. వెలుగుల పథంలో నడిపిస్తాయి. జీవితాలకు మార్గనిర్దేశనం చేస్తాయి. నిన్న నీ, నేటినీ రేపునీ అనుసంధానం చేస్తాయి. భారతీయసంస్కృతిని చాటిచెప్పే శక్తివంతమైనమాధ్యమం గ్రంథం. వేదాలు, అరణ్యాలు, బ్రాహ్మణకాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ఉపపురాణాలు, ప్రస్థానపత్రాలు, ఇతిహాసాలు, ప్రబంధాలు, కావ్యాలు, మతగ్రంథాలు, సాహిత్యగ్రంథాలు, ఇతర



విద్యావైజ్ఞానిక గ్రంథాలు, భారతీయ సంస్కృతిని చాటేఉద్గ్రంథాలు, మనో వికాసగ్రంథాలు, ముద్రణా యంత్రాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత గ్రంథాలుగా విస్తృతంగా మనకు అందుబాటులోకి వచ్చాయి. భారతదేశానికి ఏదేశమూ సాటిరాదనే సత్యం ప్రపంచం మొత్తానికి తెలిసింది. 'చినిగిన చొక్కా అయినా వేసుకో కానీ మంచి పుస్తకం కొనుక్కో' అని అన్నారు కందుకూరి విరేశలింగంపంతులు. ఇంతటి విశిష్టతగల పుస్తకం గురించి మహాత్మాగాంధీ గారు ఇలా అన్నారు. ఒక కోటి రూపాయలు మీకు దొరికితే మీరు ఏం చేస్తారని మహాత్మాగాంధీ గారిని అడిగితే ఒక గ్రంథాలయాన్ని కట్టిస్తాను అన్నారు. పుస్తకం గొప్పదనం అందులో ఉండే విషయం మీద ఆధారపడదు. ఆ పుస్తకం మనలో కలిగించే ఆలోచన మీద ఆధారపడి ఉంటుంది అంటారు మరో సందర్భంలో మహాత్మాగాంధీ. ఎవరూ లేని ఒక దీవిలో మిమ్మల్ని ఒంటరిగా వదిలేస్తే మీరేమి చేస్తారని నెహ్రూ గారిని అడిగితే, పుస్తకాలతో ఆనందంగా గడిపి, రెట్టింపు సంతోషంతో తిరిగి వస్తాను అన్నారు. ఇక్కడొక పుస్తకాల పురుగు శాశ్వత నిద్రలోఉన్నాడని నా సమాధిపైన మరిచిపోకుండా రాయండి అని కోరుకున్నారు ఫ్రెడ్రంట్ రసెల్ మహాశయుడు. మానవుడు సృష్టించిన వాటిలో గొప్పది ఏది అని అడిగినప్పుడు కొంచెం కూడా ఆలోచించకుండా 'పుస్తకం' అని చెప్పారు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్. తుపాకీ కంటే పెద్ద ఆయుధం పుస్తకం అని అన్నారు లెనిన్. ఒక పిల్లవాడికి మీరు ఇవ్వాల్సిన గొప్ప బహుమతి ఏది అని అడిగితే పుస్తకం అని అన్నారు విన్‌స్టన్ చర్చిల్. చాలా గొప్ప యుద్ధ ఆయుధాలు ఏవని అడిగినప్పుడు 'పుస్తకాలు' అని బదులిచ్చేరు మార్టిన్ లూథర్ కింగ్. ఉరివేసే క్షణం ముందు వరకు పుస్తక పఠనం చేసేరు భగత్‌సింగ్. పుస్తకం మనిషిని మేధావిని చేసే మనోనేత్రం. అద్భుతాలు సృష్టించే మహాద్వీపం పుస్తకం. పుస్తకం మనిషిని మహోన్నత శిఖరాలకు చేర్చేసాధనం. ప్రముఖులు ఎందరికో వెలుగులు ఇచ్చినవి, వారి జీవితాలను వెలుగుల మయం చేసినవీ గ్రంథాలే. భౌతికాన్ని ఆధ్యాత్మికంలో అన్వయం చేస్తూ అనుసంధానం చేసేవి, అన్వయం చేస్తూ అవసరమైన శక్తిని అందించేవి పుస్తకాలే. పుస్తకపఠనం గొప్పవ్యాపకం. మంచివ్యసనం. జ్ఞానసముపార్జనకు ఓ మార్గం. పుస్తక పఠనాసక్తి పెంచడం కోసం ప్రతియేటా నిర్వహించే పుస్తక మహోత్సవాల పాత్రఎంతోగొప్పది. గ్రంథాలయ పితామహుడుగా పేరు గాంచిన అయ్యంకి వెంకట రమణయ్య గ్రంథాలయ ఉద్యమాన్ని ప్రారంభించి గ్రంథాలయాల అభివృద్ధికి ఎంతో సేవ చేసేరు. 1911లో రామమోహన గ్రంథాలయాన్ని అయ్యంకి వెంకట రమణయ్య విజయవాడలో స్థాపించేరు. 1914లో మొదటి గ్రంథాలయ సభలు విజయవాడలో జరిగాయి. ఈ సభలకు చిలకమర్తి లక్ష్మీనరసింహం అధ్యక్షత వహించేరు. గ్రంథాలయాల ఉద్యమానికి త్రిమూర్తులనబడే అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, పాతూరు నాగభూషణం గార్లు గ్రంథాలయాల అభివృద్ధికి చేసిన కృషిఎనలేనిది. వెలగా వెంకటప్పయ్య చేసిన కృషి కూడా మరువలేనిది. అదే సమయంలో ప్రత్యేక నిధులిచ్చి, గ్రంథాలయసంస్థలను నెలకొల్పి గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వాలు చేస్తున్న కృషి కూడా అభినందనీయమే. గ్రంథాలయ వారోత్సవాలను నవంబర్ 14 నుంచి 20 వరకు నిర్వహించే సంప్రదాయం భారత్‌లో 1968లో ప్రారంభమైంది. గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు. సరస్వతీ దేవి పవిత్ర చరణార విందాలు. జాతిని జాగృతపరిచే చైతన్యనందనాలు. దేశానికి దశను దిశను నిర్దేశించే మహిమోన్నత సాధనాలు. ●

## తుపాకీ సంస్కృతికి అడ్డుకట్ట దిశగా పంజాబ్ ప్రభుత్వం చర్యలు

### హింసను కీర్తించే పాటలపై నిషేధం



**చండీగఢ్:** తుపాకీ సంస్కృతిని కట్టడి చేసేందుకు పంజాబ్‌లోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమైంది. బహిరంగ ప్రదేశాలు, సామాజిక మాధ్యమాల్లో ఆయుధాల ప్రదర్శనతోపాటు తుపాకీ సంస్కృతి, హింసను కీర్తిం చే పాటలపై నిషేధం విధించింది. తుపాకీ లైసెన్సుల విషయంలోనూ నిబంధనలను కఠినతరం చేసింది. రాష్ట్రంలో ఇప్పటివరకు జారీ చేసిన అన్ని ఆయు ధాల అనుమతులను రానున్న మూడు నెలల్లో సమీక్షించాలని ఆదేశించింది. తప్పుడు వ్యక్తులకు ఆయుధ లైసెన్స్ జారీ అయినట్లు తేలితే వెంటనే రద్దు చేస్తారు. తప్పనిసరి కారణాలున్నపుడు మాత్రమే జిల్లా కలెక్టర్ అనుమతితో కొత్తగా గన్ లైసెన్సులు మంజూరు చేస్తారు. నిర్లక్ష్యంగా తుపాకులను వినియో గించడం, వేడుకలు, ఇతర కార్యక్రమాల్లో వాటిని పేల్చడంలాంటివి శిక్షార్హమైన నేరంగాపరిగణిస్తారు. అక్రమఆయుధాలున్నట్లు సమాచారముంటే ఆకస్మిక తని ఖీలు చేపడ్తారు. విద్వేష ప్రసంగాలు చేసినవారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు.

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్య, ఇటీవల శివసేన నేత సుధీర్‌సూరి, డేరా సచ్చా సౌదాకు చెందిన పర్‌దీప్‌సింగ్ హత్య..పంజాబ్‌లో తుపాకీ సంస్కృతికి నిదర్శనంగా నిలిచాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో శాంతి,భద్రతల అంశం మరోసారి చర్చకు వచ్చింది. ఇటీవలి సంఘటనలపై ప్రతిపక్షాల నుంచి భగవంత్‌సింగ్‌మాన్ ప్రభుత్వం విమర్శలనెదుర్కొంటోంది. తుపాకీ సంస్కృతిని, గూండాయిజాన్ని ప్రోత్సహించే పంజాబీ గాయకులకు గత కొంతకాలంగా ఆదరణ ఉండేది. ఇప్పుడా సంస్కృతికి అడ్డుకట్ట వేసే చర్యలకు ఆప్ ప్రభుత్వం పూనుకుంది. ఆచరణలో ఎలాంటి ఫలితాలను సాధిస్తుందన్నది చూడాలి.

## లంచం ఇవ్వనిదే మా రాష్ట్రంలో ఏ పనీ జరగదు: ఉత్తరాఖండ్ మాజీ సిఎం తిరత్‌సింగ్ రావత్



**డెహ్రాడూన్:** తమ రాష్ట్రంలో లంచం ఇవ్వనిదే ఏ పనీ జరగదని ఉత్తరాఖండ్ మాజీ సిఎం తీరత్‌సింగ్ రావత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను కూడా ముఖ్యమంత్రిగా పని చేసినందున ఇలాంటివి చెప్పకూడదేమో అంటూనే ఆయన ఈ ఆరోపణలు చేశారు. ఉత్తరాఖండ్‌లో కమిషన్లు ఉన్నాయనడంలో ఎలాంటి అనుమానం లేదని తీరత్‌సింగ్ అన్నారు. తమ రాష్ట్రం ఉత్తర్‌ప్రదేశ్ నుంచి విడిపోయే సమయంలో ఏవైనా పనులు జరగాలంటే 20 శాతం కమిషన్లు ఇవ్వాల్సి వచ్చేది. రాష్ట్రం విడిపోయిన తర్వాత అవి తగ్గాయి. కానీ, మళ్లీ ఆ విధానం కొనసాగుతోంది. కమిషన్లు 20 శాతం నుంచి ప్రారంభమయ్యాయి. కొంతమొత్తం ఇస్తేనేగాని ఉత్తరాఖండ్‌లో ఎవరికీ ఏ పనీ జరగదు. దీనికి ఫలానావారే బాధ్యులని చెప్పలేను. కానీ, ఇదో అలవాటుగా మారిందని తీరత్ సింగ్ అన్నారు. తీరత్‌సింగ్ చేసిన ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఉత్తరాఖండ్‌లో ప్రస్తుతం బిజెపి ప్రభుత్వమే అధికారంలో ఉండగా, అదే పార్టీకి చెందిన సీనియర్ నేత ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత కలిగి ఉంది. తీరత్‌సింగ్ ప్రస్తుతం లోక్‌సభ సభ్యుడిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో యుపి నుంచి ఉత్తరాఖండ్ ఏర్పడిన విషయం గమనార్హం.

తీరత్‌సింగ్ వ్యాఖ్యలతో బిజెపి ఇరకాటంలో పడింది. ఇప్పటికే కర్నాటకలోని బిజెపి ప్రభుత్వాన్ని కమీషన్ల సర్కార్ అంటూ కాంగ్రెస్ విమర్శిస్తోంది. వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తీరత్‌సింగ్‌కు కొత్తేమీకాదు. తాను ఆ రాష్ట్ర సిఎంగా ఉన్న సమయంలో (గతేడాది మార్చిలో) మహిళల వస్త్రధారణపై ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఇద్దరు పిల్లల తల్లై ఉండి కూడా ఓ మహిళ చిరిగిన జీన్స్ వేసుకుందని, అలాంటావిడ సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తుందని తీరత్‌సింగ్ వ్యాఖ్యానించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 547, ఒకరు మృతి దేశంలో మొత్తం బాధితులు 4,46,66,924

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 547 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,66,924కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,26,924 మంది కోలుకోగా 9468మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,532కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,34,440కి చేరగా,79,85,028మంది వరకు కోలుకున్నారు.1,48,401మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,24,342కి చేరింది. అందులో 67,50,537మంది కోలుకున్నారు.71,431మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,70,382కి చేరింది.అందులో 40,28,221మంది కోలుకున్నారు.40,302మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,93,447కి చేరింది.అందులో 35,54,688మంది కోలుకున్నారు. 38,048 మంది మరణించారు.

## 39 మంది అభ్యర్థులతో రెండు జాబితాలు విడుదల చేసిన కాంగ్రెస్

### వడ్గామ్ స్థానం నుంచి బరిలోకి జిగ్నేష్ మేవాని



**న్యూఢిల్లీ, నవంబరు 14:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే 39 మంది అభ్య ర్థులతో కూడిన రెండు జాబితాలను కాంగ్రెస్‌పార్టీ ఆదివారం విడుదల చేసింది. ఈ జాబితాలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ యువనేత జిగ్నేష్ మేవాని వడ్గామ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్నారు. బనస్‌కంఠ జిల్లాలో ఉన్న ఈ నియో జకవర్గం నుంచి 2017లో జిగ్నేష్‌మేవాని స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ ఆరుగురు అభ్యర్థులతో కూడిన ఐదవ జాబితాను తొలుత ఉదయం విడుదల చేసింది. ఈ జాబితాలో మన్‌హార్ పటేల్ తదితరులు ఉన్నారు. అలాగే సాయంత్రం విడుదల చేసిన జాబితాలో 33 మంది అభ్యర్థులకు చోటు కల్పించారు. ఈ జాబితాతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు ప్రకటించిన అభ్యర్థుల సంఖ్య మొత్తం 142కు చేరింది. కాగా, కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఐదవ జాబితాలో మోర్బి నుంచి జయంతి జెరజ్‌భాయిపటేల్, జామ్‌నగర్ రూరల్ నుంచి జీవన్ కుంభార్‌వైద్య, ధ్రంగద్‌రా నుంచి చత్తార్‌సిన్హా గుంజారియా, రాజ్‌కోట్ పడమర నుంచి మన్‌సుఖ్‌భాయి కలారియా, గరియాధర్ నియోజకవర్గం నుంచి దివ్యేష్‌చావ్డా పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఆరవ జాబితాలోని 33 మంది అభ్యర్థుల్లో వడ్గామ్ అసెంబ్లీ నియోజకవర్గం (ఎస్‌సి) నుంచి జిగ్నేష్ మేవాని, మాన్సా నుంచి ఠాకూర్ మోహన్‌సిన్హా, కలోల్ నుంచి బల్దేవ్‌జీ ఠాకూర్, జమాల్‌పూర్-ఖాడియా నుంచి ఇమ్రాన్‌ఖేడావాలా, ఆంక్‌లవ్ నియోజకవర్గం నుంచి అమిత్ చావ్డా, దభోయి నుంచి బాల్‌కిషన్ పటేల్, జెట్‌పూర్ (ఎస్‌టి) స్థానం నుంచి సుఖ్‌రామ్‌భాయి రత్వా తదితరులు అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ ఈ నెల 4న 43 మంది అభ్యర్థులతో తొలి జాబితా, 10న మరో 46 మంది అభ్యర్థులతో మరో జాబితా విడుదల చేసింది. ఎలాగైనా గుజరాత్ నుంచి బిజెపిని ఇంటికి సాగనంపాలనే ధ్యేయంతో కాంగ్రెస్ తీవ్రంగా కృషి చేస్తున్నది. ఈ రాష్ట్రంలో కాషాయదళం రెండుదశాబ్దాలకుపైగా అధికారంలో కొనసాగుతున్న సంగతి విదితమే. 182 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న గుజరాత్ రాష్ట్ర ంలో రెండు విడతలుగా డిసెంబరు 1, 5, పోలింగ్ జరనున్నది. అదే నెల 8వ తేదీన ఓట్ల లెక్కింపు చేపడతారు.

## రైల్వేట్రాక్‌పై భారీపేలుడు

### ఉగ్రమూకల పనేనని అనుమానం



**జైపూర్, నవంబరు 14:** ప్రధాని ప్రారంభించిన రెండురోజులకే రైల్వేట్రాక్‌పై భారీ పేలుడు సంభవించింది. కేవలం ట్రాక్‌ను పేల్చివేసే లక్ష్యంతోనే ఈ పేలుడు జరిపారు. ప్రధాని నరేంద్రమోడీ చేతులమీదుగా ఈ రైల్వేలైన్ రెండు వారాలక్రిందటే ప్రారంభించారు. పేలుడుకోసం మూడు కిలోల డైనమైట్‌ను ఉపయోగించినట్లు అధికారులు గుర్తించారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ సమీపంలో శనివారం 7.30 గంటల సమయంలో ఈపేలుడు చోటుచేసుకుంది. పేలుడు జరగడానికి రెండు గంటలముందు ఆమార్గంలో ఓప్యాసింజర్‌రైలు వెళ్లింది. ఉదయ్‌పూర్ అహ్మదాబాద్ మార్గంలోబ్రాడ్‌గేజ్ లైన్‌లో ఓ వంతెన వద్ద ట్రాక్‌ను పేల్చివేసినట్లు గుర్తించిన అధికారులు ఆమార్గంలో రైళ్లరాకపోకలు నిలిపివేయడంతోప్రమాదం తప్పింది. ఇది ఉగ్రవాదుల దుశ్చర్యగా పోలీసులు అనుమానిస్తున్నారు. రాజస్థాన్‌పోలీసులు, ఎన్ఐఎ అధికారులు ఉగ్రదాడికోణంలో దర్యాప్తుచేస్తున్నారు. శని ఆదివారాల రాత్రి స్లంబర్ మేఘా హైవేపై ఓడా రైల్వేబ్రిడ్జి సమీపంలో పేలుడు సంభవించడంతో రైల్వేట్రాక్‌లు దెబ్బతిన్నాయని రైల్వే అధికారులు ఆదివారం తెలిపారు. అక్టోబరు 31నుంచి ఈమార్గంలో రైళ్లరాకపోకలు కొనసాగుతున్నాయి. రాత్రివేళ పెద్ద పేలుడు శబ్దం సంభవించింది. ఆ తర్వాతరైల్వే అధికారులకు పోలీసులకు స్థానిక అధికారులకు సమాచారం అందించామని స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై ఎటిఎస్; స్థానికపోలీసులు, ఎఫ్ఎస్ఎల్ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని విచారణచేపట్టారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తుచేయాల్సిందిగా అటు రాజస్థాన్ డిజిపికి సిఎం అశోక్‌గెహ్లోత్ ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్ర ఎటిఎస్ బృందాలు ఘటనాస్థ లంలో దర్యాప్తును ముమ్మరంచేసాయి. ఈసంఘటన పూర్తిగా నిఘా వర్గాల వైఫల్యమేనని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సతీష్‌పూనియా అన్నారు. ఇందుకు సిఎం గెహ్లోత్ బాధ్యతవహించాలని ఆయన డిమాండ్ చేసారు. రాష్ట్రంలో నిఘా వైఫల్యాలు కొనసాగు తున్నాయి. సిఎం జవాబుదారీగా ఉండాలని, పోలీ సింగ్ పటిష్టంగా ఉండాలన్నారు.

## ఉరితీసేందుకు ఏడుసార్లు ఆదేశాలు

### రాజీవ్ హత్యకేసు దోషి నళిని శ్రీహరన్



**చెన్నై, నవంబరు 14:** రాజీవ్‌గాంధీ హత్య కేసులో తన ప్రమేయం ఏమీలేదని నళిని శ్రీహరన్ మరోమారు స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో రాజీవ్ హత్య కేసు దోషులంతా జైలు నుంచి బయటపడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నళిని మీడియాతో మాట్లాడారు. జైలు జీవితం గురించి, ప్రియాంక గాంధీ తనను కలవడం గురించి వివరాలను పంచుకున్నారు. తన భర్త శ్రీహరన్ స్నేహితులతో తిరిగిన మాట వాస్తవమే అయినా వాళ్ల కుట్రలో తనకు సంబంధం లేదని వివరించారు. కోర్టు తనను దోషిగా నిర్ధారించి, ఉరిశిక్ష వేశాక క్షణక్షణం భయంగా బతికానని నళిని తెలిపారు. ఉరిశిక్ష అమలుకు ఏడుసార్లు వారెంట్ అందిందని, ఇంతటితో తన జీవితం ముగిసిందని భయాందోళనలకు గురయ్యానని చెప్పారు. కోర్టు నన్ను దోషిగా తేల్చింది కానీ హత్య కుట్రతో నాకు సంబంధం లేదు. నిజమేమిటో నా అంతరాత్మకు తెలుసు అని నళిని వ్యాఖ్యానించారు. 2001లో ఉరిశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చేంత వరకు భయంభయంగానే బతికానని చెప్పారు. రాజీవ్ గాంధీ కుమార్తె ప్రియాంక గాంధీ తనను కలిసిన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ ప్రియాంక చాలా మంచి వ్యక్తి. ఆమె నిజంగా దేవతే. ఆ రోజు నన్ను కలవడానికి వచ్చినప్పుడు కూర్చోబెట్టి మాట్లాడారు. జైలు అధికారులు మమ్మల్ని కూర్చోనిచ్చేవాళ్ల కాదు. కానీ ప్రియాంక నన్ను తన పక్కనే కూర్చోబెట్టుకున్నారు. తన తండ్రిని ఎందుకు చంపారని అడుగుతూ భావోద్వేగానికి లోనయ్యారు. అప్పుడామె ఏడ్చేశారు అని నళిని వివరించారు. జైలుకు వెళ్లే సమయంలో తను రెండు నెలల గర్భవతినని నళిని చెప్పారు. జైలులోనే బిడ్డకు జన్మనిచ్చానని, రెండేళ్ల వయసులో తనకు దూరమయ్యానని నళిని తెలిపారు. ఇప్పుడు తన కూతురు హారిత్ర లండన్‌లో డాక్టర్‌గా పని చేస్తోందని చెప్పారు. భర్తతో కలిసి కూతురును చూడటానికి వెళతానని నళిని పేర్కొన్నారు.

## గుజరాత్ ఎన్నికల ప్రచారంలో ఒవైసీకి నిరసన సెగ

**గాంధీనగర్, నవంబరు14:** వచ్చే నెలలో జరగనున్న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి మరోసారి అధికారంలోకి రావాలని ఆశిస్తున్న బిజెపికి ప్రతిపక్షాల నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. ఇప్పటికే ప్రధాన ప్రతిపక్షానికి తోడు ఆమ్ ఆద్మీ పార్టీ



కూడా బరిలో నిలవడంతో త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్, ఆప్‌తో పాటు ఎఐఎంఐఎం కూడా పలు స్థానాల్లో పోటీ పడుతోంది. ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థుల కోసం మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ప్రచారం చేస్తున్నారు. అయితే ఆయన ప్రచారానికి కొందరు అడ్డంకులు సృష్టిస్తున్నారు. ఒవైసీకి నల్లజెండాలు, మోడీ మోడీ నినాదాలతో స్వాగతం పలుకుతున్నారు. సూరత్ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తమ అభ్యర్థి తరపున ప్రచారం చేసేందుకు ఒవైసీ నగరానికి వచ్చారు. మాజీ ఎమ్మెల్యే వారిష్ పఠాన్‌తో కలిసి ఆయన ప్రసంగించారు. అయితే, ఆయన వేదికపైకి రాగానే కొందరు యువకులు ప్రధాని నరేంద్ర మోడీ పేరుతో నినాదాలు చేయడం ప్రారంభించారు. ఒవైసీ పర్యటనను వ్యతిరేకిస్తూ నల్లజెండాలు ప్రదర్శించారు. ఆయన ప్రసంగానికి పలుమార్లు అడ్డు తగిలారు. కాగా గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీలో ఉన్న చిన్న పార్టీలలో ఎంఐఎం ఒకటి. మైనారిటీల ప్రాబల్యం ఉన్న కొన్ని స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన పార్టీ మరికొంత మంది అభ్యర్థులను బరిలోకి దించే అవకాశం ఉంది. కాగా, వచ్చే నెల 1,5 తేదీల్లో గుజరాత్‌లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడుతాయి.




## కొవిడ్ మహమ్మారిపై పోరుకు జి20 ప్రత్యేక నిధి!

**జకార్తా, నవంబరు 14:** అభివృద్ధి చెందుతోన్న దేశాలు తదుపరి సంభవించే కొవిడ్ లాంటి మహమ్మారులను సమర్థంగా ఎదుర్కొనేందుకు గాను జి20 దేశాల ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రులు 1.4 బిలియన్ డాలర్లతో ఉమ్మడి నిధిని ప్రారంభించారు. ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడో ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఈ మహ్మారి నిధిని లాంచ్ చేశారు. తదుపరి మహమ్మారిని నిరోధించేందుకు, దాన్ని ఎదుర్కొనేందుకుగాను ఈ ఫండ్‌ను ఏర్పాటు చేసేందుకు జి20 అంగీకరించింది. కూటమి సభ్యదేశాలతో పాటు ఇతర దేశాలు, దాతృత్వ సంస్థలు ఆర్థిక సహకారం అందించాయి. కానీ 1.4 బిలియన్ డాలర్లు సరిపోవు. కనీసం 31 బిలియన్ డాలర్లు అవసరం అని విడోడో పేర్కొన్నారు. పాండమిక్ ఫండ్ ఆరోగ్య సంక్షోభాలను మెరుగ్గా ఎదుర్కొనేందుకుగాను అల్ప, మధ్య ఆదాయ దేశాలకు తోడ్పడే ఒక ముఖ్యమైన సాధనమని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు డేవిడ్ మాల్పాస్‌తెలిపారు. ప్రపంచాన్ని సురక్షితంగా మార్చడంలో ఇది సహాయపడుతుందన్నారు. ఇప్పటివరకు 24 దేశాలు భూగస్వామ్యమైన ఈ ఫండ్‌లో దాదాపు మూడోవంతు నిధులు అమెరికా సమకూర్చింది. బ్రిటన్, భారత్ చైనా, ఫ్రాన్స్, కెనడా, ఆస్ట్రేలియా, జపాన్‌లు ఇతర ప్రధాన దాతలుగా ఉన్నాయి. కొవిడ్ నుంచి నేర్చుకున్న పాఠాలను పరిగణలోని తీసుకుంటూ భవిష్యత్తులో ప్రపంచ ఆరోగ్య విపత్తులతో ఏర్పడే ముప్పును తగ్గించేందుకు ఈ నిధిని ప్రారంభించారు.

## అత్యధిక నేరచరితుల్ని నిలబెట్టిన కాంగ్రెస్! ఎడిఆర్ నివేదిక

**గాంధీ నగర్, నవంబరు 14:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు ఇప్పుడు అధికార బిజెపితో పాటు కాంగ్రెస్, ఆప్ వంటి విపక్ష పార్టీలకు కూడా ఎంతో కీలకంగా మారిపోయాయి. బిజెపిని ఎలాగైనా గద్దెదించేందుకు కాంగ్రెస్, ఆప్‌తో పాటు పలు పార్టీలు ఇప్పుడు సర్వశక్తులొడ్డుతున్నాయి. ఈ పోరులో కాంగ్రెస్ అందరి కంటే ముందుంది. డిసెంబర్ 1,5 తేదీల్లో రెండు దఫాలుగా జరిగే గుజరాత్ అసెంబ్లీ ఎన్నిల్లో అన్ని పార్టీలు దాదాపుగా నేరస్తులకు టిక్కెట్లు ఇస్తుండగా, ఇందులో కాంగ్రెస్ పార్టీ అందరి కన్నా ముందున్నట్లు తేలింది. దేశంలో ప్రజాస్వామ్య సంస్కరణల కోసం పోరాడుతున్న అసోసియేషన్ ఫర్ డెమెక్రాటిక్ రిఫార్మ్స్ ఈ వివరాలను బయటపెట్టింది. గుజరాత్ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు అన్ని పార్టీలు నేరమయ రాజకీయాల్ని నమ్ముకుంటున్నట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో నేరస్తులకు అన్ని పార్టీలు దాదాపుగా టిక్కెట్లు కేటాయిస్తున్నాయి. ఇందులో కాంగ్రెస్ కాస్త ముందున్నట్లు ఎడిఆర్ నివేదిక చెబుతోంది. 2004 నుంచి గుజరాత్‌లో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని పార్టీల నుంచి 6043 మంది పోటీ చేస్తే వీరిలో 685 మంది నేరస్తులు గెలిచారు. 2004 నుంచి అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన 659 మంది అభ్యర్థుల్లో 32 శాతం అంటే 212 మంది తమకు నేరచరిత్ర ఉందని అఫిడవిట్లలోనే పేర్కొన్నారు. వీరిలో 15 శాతం మంది అంటే 106 మందిపై అతి తీవ్రమైన క్రిమినల్ కేసులున్నట్లు ఎడిఆర్ నివేదిక వెల్లడించింది. అలాగే బిజెపి నుంచి పోటీ చేసిన 684 మందిలో 24శాతం అంటే 162 మంది నేరస్తులు ఉన్నట్లు తెలింది. గుజరాత్‌కే చెందిన భారతీయ ట్రైబల్ పార్టీ అత్యధికంగా టిక్కెట్లు ఇచ్చిన వారిలో 36శాతం మంది నేరస్తులున్నారు. అయితే ఈ పార్టీ 2004 నుంచి ఇప్పటి వరకూ కేవలం 14 మందినే నిలబెట్టింది.

## గుజరాత్ ఎన్నికలకు కాంగ్రెస్ పరిశీలకుల నియామకం



**అహ్మదాబాద్,నవంబరు 14:** గుజరాత్ అసెంబ్లీలోని 182 స్థానాలకు జరుగనున్న ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ పరిశీలకులను నియమించింది. డిసెంబరు ఒకటి, ఐదు తేదీల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. ఓట్ల లెక్కింపు ఎనిమిదవ తేదీ జరుగుతుందని ఎన్నికల సంఘం ప్రకటించిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి ముకుల్ వాస్నిక్ పార్టీ పరిశీలకులుగా దక్షిణమండలానికి నియమితులయ్యారు. ఆయన సూరత్‌లోనే ఎన్నికలయ్యేంతవరకూ బసచేస్తారు. సౌరాష్ట్ర జోన్‌కు మోహన్‌ప్రకాష్ పరిశీలకులుకాగా ఆయన రాజ్‌కోట్‌నుంచి పరిశీలనచేస్తారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పృథ్వీరాజ్ చవాన్‌ను సెంట్రల్ రీజియన్ పరిశీలకులుగా పనిచేస్తారు. బరోడా కేంద్రంగా ఆయన ఎన్నికలకు పనిచేస్తారు. పార్టీ నాయకులు బికె హరిప్రసాద్; కెహెచ్‌మునియప్పలు ఉత్తర మండలంలో ఉంటారు. వారంతాకూడా అహ్మదాబాద్‌కేంద్రంగా ఎన్నికలను పర్యవేక్షిస్తారని పార్టీప్రకటించింది. మొత్తం 26 లోక్‌సభ స్థానాలకు కూడాపరిశీలకులనునియమించింది. ఈలోక్‌సభా నియోజకవర్గాలపరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎన్నికల ప్రక్రియకు సన్నద్ధతను వారంతా పర్యవేక్షిస్తారు. షకీల్ అహ్మద్‌ఖాన్, రాజేష్ లిలోతియా, జైకిషన్‌లను సాధారణ పరిశీలకులుగాను, శివాజీరావు మోగేను దక్షిణగుజరాత్; కాంతిలాల్ భూరియాను సెంట్రల్ గుజరాత్ పరిశీలకులుగానియమించారు. రెండు దశాబ్దాలపాటు గుజరాత్‌లో అధికారంలో ఉన్న బిజెపిని గద్దెదించేందుకు ఈసారి కాంగ్రెస్ పార్టీ శతవిధాలా కృషిచేస్తోంది.

## బాయ్‌ఫ్రెండ్‌ను పెళ్లాడిన ట్రంప్ కూతురు

### దగ్గరుండి పెళ్లి జరిపించిన అమెరికా మాజీ అధ్యక్షుడు



**వాషింగ్టన్, నవంబరు 14:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నటి మార్లా మాపెల్స్ ఏకైక కుమార్తె టిఫానీ ట్రంప్ వైవాహిక జీవితం లోకి అడుగుపెట్టారు. బాయ్ ఫ్రెండ్ మైఖేల్ బౌలస్‌ను సౌత్ ఫ్లోరిడాలోని పామ్ బీచ్‌లో ఉన్న తమ ఫ్యామిలీ క్లబ్‌లో వివాహం చేసుకున్నారు. అంగ రంగ వైభవంగా జరిగిన వివాహానికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. లాంగ్ స్లీవ్ వెడ్డింగ్ గౌనులో టిఫానీ మెరిసిపోయారు. ఆమె తల్లి మార్లా లావెండర్ ఈవెనింగ్ గౌన్ ధరించారు. ఈ రెండింటినీ ప్రముఖ డిజైనర్ ఇలీసాబ్ రూపొందించారు. ఈ వివాహానికి ట్రంప్ సహా ఇవాంకా ట్రంప్, ఆమె భర్త జేరెడ్ కుష్నర్, మెలానియా ట్రంప్, డొనాల్డ్ ట్రంప్ జూనియర్, ఎరిక్ ట్రంప్, బరోన్ ట్రంప్ తదితరులు హాజరయ్యారు. ట్రంప్ దగ్గరుండి ఈ పెళ్లి జరిపించారు. టఫానీని వివాహ వేదిక వద్దకు తీసుకొచ్చిన ట్రంప్ ఆ తర్వాత ఆమెకు ముద్దుపెట్టి వరుడు మైఖేల్‌కు వధువు చేతిని అందించారు.

## చిన్ననాటి స్నేహితుడితో జో బైడెన్ మనవరాలి పెళ్లి



**వాషింగ్టన్, నవంబరు14:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మనవరాలు నయోమీ బైడెన్ వివాహం వచ్చే శనివారం వైట్‌హౌస్ లాన్ జరగనుంది. పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్ర పట్టభద్రురాలైన పీటర్ నీల్‌ను ఆమెవివాహంచేసుకో నున్నారు. ఓ ప్రెసిడెంట్ మనవరాలు వైట్‌హౌస్‌లో పెళ్లి కూతురుగా నడవడం ఇదే మొదటిసారి కావడం విశేషం. అయితే వైట్‌హౌస్‌లో ఇది 10వ డాక్యుమెంట్ వెడ్డింగ్ అవనుంది. ఇక్కడ ఇప్పటికే 18 వివాహాలు జరిగాయి. వాటిలో మెజారిటీ అధ్యక్షుడి కుమార్తెల పెళ్లి వేడుకలే ఉన్నాయి. వైట్‌హౌస్ హిస్టారికల్ అసోసియేషన్ ప్రకారం ఈ ప్రదేశంలో అమెరికా అధ్యక్షుడి మనవరాలి వివాహం జరగ నుండటం ఇదే తొలిసారి. జోబైడెన్ కొడుకు హంటర్ బైడెన్ కుమార్తె అయిన 28 యేళ్ల నయోమీ, నీల్‌తో గత నాలుగేళ్లుగా సహజీవనం చేస్తున్నారు. నయోమీ న్యాయవాద వృత్తిలో ఉండగా నీల్ ఇటీవల యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా లా స్కూల్ నుండి పట్టభద్రుడయ్యారు. వారిద్దరూ వాషింగ్టన్‌లో నివసిస్తున్నారు.



## బాలలనేస్తం చాచాజీకి ఘన నివాళి

### శాంతివనంలో పుష్పాంజలి ఘటించిన కాంగ్రెస్ నేతలు ఖర్గే, సోనియా గాంధీ, కెసి వేణుగోపాల్

### ప్రథమ ప్రధానికి నివాళులర్పించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ:** భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు కాంగ్రెస్ పార్టీ ఘన నివాళులర్పించింది. నెహ్రూ జన్మించిన నవంబర్ 14ను బాలల దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, ఎఐసిసి ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ సోమవారం ఢిల్లీలోని నెహ్రూ స్మారకం శాంతివనాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించారు. పలువురు కాంగ్రెస్ నేతలు సోషల్ మీడియా ద్వారా దేశానికి నెహ్రూ చేసిన సేవల్ని గుర్తు చేశారు.

పండిట్ నెహ్రూ ఆధునిక భారత నిర్మాత అని మల్లికార్జున్ ఖర్గే కొనియాడారు. ఆయన సేవల్ని గుర్తు చేసుకోకుండా 21వ శతాబ్దంలో భారత్‌ని ఊహించలేమన్నారు. ప్రజాస్వామ్యానికి ఆయన ఓ ఛాంపియన్ అంటూ ట్విటర్ వేదికగా నెహ్రూ సేవల్ని గుర్తు చేశారు. ఆయన ప్రగతిశీల ఆలోచనలకు అనుగుణంగానే దేశం సాంఘికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిందన్నారు. ఆయన నిజమైన దేశభక్తుడని ఖర్గే పేర్కొన్నారు.

మహారాష్ట్రలో భారత్ జోడో యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్..నెహ్రూ జన్మదినం సందర్భంగా ఆయన రచించిన డిస్కవరీ ఆఫ్ ఇండియా అనే గ్రంథాన్ని యాత్రలో పాల్గొంటున్న కార్యకర్తలకు పంపిణీ చేస్తామని తెలిపారు. అందుకోసం ఢిల్లీ నుంచి 600 కాపీలు తెప్పించామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారిక ట్విటర్‌లోనూ నెహ్రూ సేవల్ని గుర్తు చేస్తూ పోస్ట్ పెట్టారు. నెహ్రూను సామ్యవాది, ప్రజాస్వామ్యవాది, మానవతావాది, లౌకికవాదిగా కొనియాడారు. సంక్షేమ రాజ్యాన్ని ఆకాంక్షించిన నేతగా కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. నెహ్రూ జయంతి సందర్భంగా ప్రధాని మోడీ నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవల్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలంటూ ప్రధాని ట్వీట్ చేశారు.

1989, నవంబర్ 14న జన్మించిన నెహ్రూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ప్రథమ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. 1964, మే 27న తుదిశ్వాస విడిచే వరకూ ఆ పదవిలో కొనసాగారు.


## బలవంతపు మతమార్పిళ్లపై మీచర్యలేమిటి?

### కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ,నవంబరు 14:** దేశంలో బలవంతపు మతమార్పిడి తీవ్రంగా పరిగణించాల్సిన అంశమేనని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. కేంద్రం ఈ పరిణామాలపై వెంటనే స్పందించి ఇలాంటి కార్యక్రమాలను కట్టడిచేయాల్సిన అవసరం ఎంతో ఉందని వెల్లడించింది. బలవంతపు మతమార్పిళ్లు ఆగనిపక్షంలో ఖచ్చితంగా కఠినమైన పరిస్థితులు ఏర్పడతాయని, అంతేకాకుండా కఠిన చర్యలు కూడా తప్పవని హెచ్చరించింది. జస్టిస్ ఎంఆర్‌షా, హిమా కోహ్లీలతో కూడిన బెంచ్ సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతాను ఈ కార్యా చరణను నిలువరించేందుకు తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని కోరింది. ఈదురాచారం అత్యంత తీవ్రమైన అంశమని కేంద్రం ఇందుకు సంబంధించి కఠిన కార్యాచరణ అమలుచేయాలని, లేనిపక్షంలో క్లిష్టపరిస్థితులు ఉత్పన్నం అవుతాయని హెచ్చరించింది. మీరేమి చర్యలు తీసుకోవాలనుకుంటున్నారో కూడా తెలియజేయాలని సుప్రీం కేంద్రాన్ని కోరింది. ఈ బలవంతపు మత మార్పిడి అనేది సాంఘిక దురాచారమేనని, దేశభద్రతకుసైతం ముప్పు కలు గుతుందని, మతస్వేచ్ఛ, మతవిశ్వాసాలకు భంగం కలిగించేదిగా ఉంటుం దన్నారు. ఈ దురాచారాలపై కేంద్రం వైఖరి స్పష్టంగా ఉండాలని, వెంటనే ప్రభుత్వ స్పందన తెలియజేయాలని ఆదేశించింది. న్యాయవాది అశ్వినీకుమార్ ఉపాధ్యాయ్ దాఖలుచేసిన వ్యాజ్యం స్వీకరించిన సుప్రీంబెంచ్ కేంద్ర రాష్ట్రాలు ఈ సాంఘిక దురాచారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి అక్రమ మతమార్పిడిలు ఎక్కువగా భయభ్రాంతులనుచేసి,బెదిరించి, ప్రలోభాలకు గురిచేసి బహుమతులు, నగదురూపేణా గిఫ్ట్‌లు ఎరవేసి చేయడాన్ని సుప్రీం బెంచ్ వ్యాఖ్యానించింది.

## సిరియా మిలిటరీ ఎయిర్ బేస్‌పై ఇజ్రాయెల్ దాడి!



**డమాస్కస్, నవంబరు 14:** సిరియాపై ఇజ్రాయెల్ మరోసారి భీకర దాడికి పాల్పడింది. హామ్స్ ప్రావిన్స్‌లో ఉన్న షరియత్ మిలిటరీ ఎయిర్ బేస్‌పై క్షిపణులతో విరుచుకుపడింది. ఈ విషయాన్ని సిరియా మిలిటరీ ధృవీకరించింది. ఇజ్రాయెల్ దాడులతో తమ ఎయిర్‌బేస్ స్వల్పంగా ధ్వంసమయిందని వెల్లడించింది. ఈ దాడుల్లో ఇద్దరు సైనికులు మరణించగా పెద్ద సంఖ్యలో గాయపడ్డారు. ఈ విమానాశ్రయాన్ని కొంత కాలంగా ఇరాన్ వైమానిక దళం ఉపయోగించుకుంటోంది. ఈకారణంగానే ఇజ్రాయెల్ దాడికి దిగినట్లు సమాచారం.రన్‌వేను ధ్వంసం చేయడమే లక్ష్యంగా దాడులు జరిపింది. రెండు నెలలక్రితం కూడా ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది. సిరియా రాజధాని డమాస్కస్‌పై దాడి చేసింది. ఇంటెలిజెన్స్ కార్యాలయాలు, అత్యున్నత ర్యాంకులు కలిగిన అధికారుల కార్యాలయాలే లక్ష్యంగా క్షిపణులనుప్రయోగించింది.ఆ దాడుల్లోముగ్గురుసైనికులు ప్రాణాలుకోల్పోగా మరో10మంది తీవ్రంగా గాయపడ్డారు.

## 64 కోట్లను దాటేసిన ప్రపంచ వైరస్ బాధితులు 66.15 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, నవంబరు 14:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు పెరుగుతున్నాయి. సోమవారం నాటికి మొత్తం 64.04 కోట్లకు కరోనా బాధితులుపెరిగారు. వారిలో ఇప్పటివరకూ 66.15 లక్షలమంది చనిపోయినట్లు తేలింది. మరో 35,792 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.01 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.37 కోట్లమందివరకూ ఇప్పటికీ చికిత్సలు పొందుతూనే ఉన్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.59 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 19.51 లక్షలమందిచనిపోయారు. మరో 7645 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు రికవరీలు 23.01 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 38.93 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.83 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.57 లక్షలమంది చనిపోయారు. మరో 7799 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.39కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.31 లక్షలమందిపరిస్థితి విషమంగా ఉంది. ఆసియా దేశాల్లో మొత్తం 19.60 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 14.93 లక్షలమంది చనిపోయారు. మరో 9276 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 59.96లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.46 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.34 లక్షలమంది చనిపోయారు. మరో 10,110 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,49,552 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,969 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,19,929మందిపరిస్థితి మరింతగా ఆందోళనకరంగామారింది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,887మందిచనిపోయారు.రికవరీలు 1.25 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2,13,230 మందిపరిస్థితి మరింతగా క్షీణించినట్లు తెలుస్తోంది.

15-11Pg6exHMNWJQE:Layout 1 11/15/22 12:26 AM Page 1



# తెలుగు రాష్ట్రాల మీదుగా శబరిమలైకి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 14 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలై వెళ్లేయాత్రికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే మరికొన్ని వారాంతపు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నాందెడ్‌నుంచి కొల్లాంవెళ్లే నెంబర్ 07129 వీక్లీ ప్రత్యేకెక్స్‌ప్రెస్ రైలు ఈనెల 17, 24 తేదిల్లో ప్రతి గురువారం రాత్రి 11:45 గంటలకునాందేడ్ నుంచి బయల్దేరి శనివారంమద్యాహ్నం 12:55 గంటలకుకొల్లాం చేరుకుంటుంది. ఈ రైలు మార్గం మధ్యలో, ముద్‌ఖేడ్, ఉమ్రి ధర్మాబాద్, బాసర, నిజామాబాద్, కామారెడ్డి, అక్కన్నపేట, మైడారం, మేడ్చల్,బోలారం, సికింద్రాబాద్, బేగంపేట, లింగంప్లి, వికారాబాద్, తాండూరు, సేరం, మల్ఖాయిడ్‌రోడ్, సూలేహల్లి, యాద్గీర్, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, కొండాపురం, ఎర్రగుంట్ల, కమలాపురం, కడప, రాజంపేట, కోడూరు, రేణిగుంట, కాట్పాడి జోలారుపేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం, కొట్టాయం, చెంగనచెర్రి, తిరువళ్ల, చెంగనూరు, మవెలికెర, కన్యాకులం, సంస్థాన్‌కోట రైల్వే స్టేషన్‌లలో నిలుస్తోంది. కొల్లాం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07130 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19, 26 తేదీల్లో శనివారం మధ్యాహ్నం 3:00 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి, ఆదివారం అర్థరాత్రి 12:30 గంటలకు (సోమవారం తెల్లవారు జామున) సికింద్రాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైలు, సంస్థాన కోట, కన్యాకులం, మలికెర, చెంగనూరు, తరువెళ్ల, చెంగనచెర్రి, కొట్టాయం, ఎర్నాకులం, అలువ, త్రిశూర్, పాల్ఘట్, కోయంబత్తూరు, తిరుప్పూర్, ఈరోడ్, సేలం, జోలార్‌పేట, కాట్పాడి, రేణిగుంట, కోడూరు, రాంపేట, కడప, కమలాపురం, ఎర్రగుంట్ల కొండాపురం, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం, రాయచూరు, యాద్గీర్, సులేహళ్లి, మల్ఖాయిడ్‌రోడ్, సేరం, తాండూరు, వికారాబాద్, లింగంపల్లి, రైల్వే స్టేషన్లలో నిలుస్తోంది. నర్సాపూర్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07132 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 21, 28 తేదీల్లో ప్రతి సోమవారం సాయంత్రం 5:10 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి మంగళవారం సాయంత్రం 6:50 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్07132 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 22, 29 తేదీల్లో ప్రతి మంగళవారం రాత్రి 8:45 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి బుధవారం రాత్రి 10:00 గంటలకు చేరుకుంటుంది. ఈ రైల్లు మార్గ మధ్యంలో, పాలకొల్లు, భీమవరం, భీమవరం టౌన్, ఆకివీడు కైకలూరు, గుడిబండ, విజయవాడ, తెనాలి బాపట్ల చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుట, తిరుపతి చిత్తూరు, కాట్పాడి జోలారుపేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం కొట్టాయం, చెంగనచెరి, తిరువళ్ళ, చెంగనూరు, మవెలికెర, కన్యాకులం, సంస్థాన్ కోట రైల్వేస్టేషన్లలో నిలుస్తాయి.

# కడియద్ద భారీ విస్ఫోటనంపై వెల్లువెత్తుతున్న విమర్శలు

**తాడేపల్లిగూడెం,నవంబర్14,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామంలో ఈ నెల 10వ తేదీన సంభవించిన భారీ విస్ఫోటనంలో అధికార యంత్రాంగానికి బాధ్యత లేదా అనేది చర్చనీయాంశమయింది. ఈ నెల 10వ తేదీ గురువారం రాత్రి కడియద్దలో బాణసంచా తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటనం సంభవించింది. ఈ భారీ విస్ఫోటనానికి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. మంటల్లో తీవ్రంగా గాయపడిన మరొక వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదం జరిగి నేటికి ఐదు రోజులు కావస్తోంది. పండూరి అన్నవరం అనే వ్యక్తి పేరు మీద ఈ బాణసంచా తయారీ కేంద్రం లైసెన్సు ఉంది. ఇతనిని రూరల్ పోలీసులు అరెస్టు చేసి సోమవారం విలేకరుల సమావేశంలో చూపించారు. ఇంతవరకు బాగానే ఉంది. అయితే బాణసంచా తయారీ కేంద్రంలో ప్రమాదం జరగడానికి అక్కడ నిబంధనలు పాటించడంలేదని స్పష్టంగా తెలుస్తోంది. మరి నిబంధనలు సక్రమంగా పాటిస్తున్నారో, లేదో చూడవలసిన బాధ్యత ఎవరిది? సంబంధిత ప్రభుత్వ యంత్రాంగానిది కాదా?? మరి నిబంధనలు పాటించకుండా ఇక్కడ బాణసంచా తయారీ జరుగుతుంటే సంబంధిత యంత్రాంగం ఏమి చేస్తున్నట్లు??? ముఖ్యంగా బాణసంచా తయారీ కేంద్రం పై అగ్ని మాపక శాఖతో పాటు రెవెన్యూ, పోలీసు, కార్మిక శాఖ, స్థానికంగా పంచాయతీ లేదా మునిసిపాలిటీ యంత్రాంగానికి బాధ్యత ఉంటుంది. బాణసంచా తయారీ కేంద్రంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పాటించవలసిన రక్షణ చర్యలు పాటిస్తున్నారా? లేదా? అనేది అగ్నిమాపక శాఖ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. అలాగే లైసెన్సు ఉందా? లేదా? ఉంటే ఆ లైసెన్సుకు అనుగుణంగా జరుగుతుందా? లేదా? అనేది రెవెన్యూతో పాటు స్థానికంగా పంచాయతీ, లేదా మునిసిపాలిటీ యంత్రాంగం పర్యవేక్షిస్తూ ఉండాలి. అలాగే అక్కడ పని చేస్తున్న కార్మికులకు సంబంధించి కార్మిక శాఖ పర్యవేక్షణ ఉండాలి. ఇక పోలీసు యంత్రాంగం ఈ బాణసంచా తయారీ కేంద్రం వలన ఎటువంటి శాంతి భద్రతలు సమస్య తలెత్తకుండా చూస్తూ ఉండాలి. దాడులు నిర్వహించి అక్రమ నిల్వలను కూడా అరికట్టే అవకాశం ఉంది. ఇక్కడి వరకు బాగానే ఉంది. కాని విస్ఫోటనం సంభవించిన కడియద్ద బాణసంచా తయారీ కేంద్రంలో నియమ,నిబంధనలకు నీళ్లొదిరానేది తేటతెల్లమవుతోంది. ఎందుకంటే లైసెన్సులో అనుమతించిన ప్రకారం 15 కేజీలకు మించి నిల్వ



ఉండకూడదు. తయారు చేసిన బాణసంచా కాని లేదా తయారీకి ఉపయోగించే ముడి సరుకు గాని ఈ రెండు కలిపి ఏ సమయంలో చూసినా కేవలం 15 కేజీలు మాత్రమే బాణసంచా తయారీ కేంద్రంలో నిల్వ ఉండాలి. కాని ఇక్కడ ఇది అమలు జరగలేదనేది సుస్పష్టం. అనుమతికి మించి భారీ మొత్తంలో అక్రమంగా నిల్వ ఉంచడం వలనే భారీ విస్ఫోటనానికి కారణమయినట్లు తెలుస్తోంది. ఎందుకంటే విస్ఫోటనం సంభవించిన రోజున పరిస్థితులు చూసినట్లయితే మృతుల అవయవాలు చెల్లా చెదురుగా మాంసం ముద్దలుగా ప్రమాద స్థలంలో పడి ఉన్నాయి. అలాగే అక్కడ ఉన్న కొబ్బరి చెట్లు, రేకులు, ఇటుకలు వంటివి ఎగిరి పడ్డాయి. అంతే కాకుండా ప్రమాదం సంభవించిన కడియద్ద గ్రామంతో పాటు సుమారు పది కిలోమీటర్లు దూరంలో ఉన్న తాడేపల్లిగూడెం పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ, గొల్లగూడెం, ఆర్టీసి బస్టాండ్ ప్రాంతాల్లోకి భూకంపం సంభవించిందా అనేంత ఆ విస్ఫోటనం తాలూకా భారీ శబ్దం వినిపించింది. అంటే కడియద్దలో జరిగిన భారీ విస్ఫోటనం ఎంత తీవ్ర స్థాయిలో జరిగిందో అర్థమవుతోంది. నిబంధనలను అతిక్రమించి భారీ ఎత్తున అక్కడ అక్రమ నిల్వలు ఉంచడం వలనే ఇంత పెద్ద ఎత్తున భారీ విస్ఫోటనం సంభవించిందనేది తేటతెల్లమవుతోంది. మరి నిబంధనలకు మించి పెద్ద మొత్తంలో అక్రమంగా బాణసంచా తో పాటు బాణసంచా తయారీకి ఉపయోగించే ముడి సరుకు నిల్వ చేస్తే పర్యవేక్షించి చర్యలు తీసుకోవలసిన యంత్రాంగం ఏమి చేస్తుందని సర్వత్రా చర్చ జరుగుతోంది. అంతే కాకుండా విస్ఫోటనం రాత్రి సమయంలో సంభవించింది. అంటే భారీ ఎత్తున అక్రమంగా బాణసంచా, ముడి సరుకు నిల్వ చేయడమే కాకుండా వేళా పాళా లేకుండా బాణసంచా తయారీ కూడా జరుగుతుందనేది స్పష్టంగా తెలుస్తోంది. ఇంత దారుణంగా నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నా సంబంధిత ప్రభుత్వ యంత్రాంగాలు చోద్యం చూస్తున్నాయా అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రమాదం జరిగి ఐదు రోజులు అవుతున్నా ఇంతవరకు ప్రభుత్వ యంత్రాంగంలో సంబంధిత బాధ్యత కలిగిన అధికారులపై ఎటువంటి చర్యలు లేకపోవడంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాణసంచా తయారీకి, బాణసంచా విక్రయాలకు జిల్లాలోనే పేరొందిన తాడేపల్లిగూడెంలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే అధికార యంత్రాంగం కట్టుదిట్టంగా వ్యవహరించాలని, అలాగే కడియద్ద విస్ఫోటనానికి సంబంధించి బాధ్యులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటేనే అధికార యంత్రాంగం లోను బాధ్యత ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నారు.

# మెట్రో ఫేజ్ 2 విస్తరణకు కేంద్రం భారీగా నిధులు కేటాయించాలి

## రూ.8,453 కోట్ల విలువైన మెట్రో పనులకు సూత్రప్రాయంగా అంగీకారం ఇవ్వాలి

## కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి హార్‌దీప్‌సింగ్‌పూరీకి మంత్రి కెటిఆర్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 14:** హైదరాబాద్ మెట్రో విస్తరణకు ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ఐటీ. మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాద్ ఫేజ్ టూ,పేజ్ వన్ కారిడార్ నెంబర్ 3(నాగోల్-ఎల్బీనగర్) విస్తరణకు కేంద్ర ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఇప్పటికే బిహెచ్ఈఎల్, లక్డీకాపూల్ మధ్య 26 కిలోమీటర్ల(23 స్టేషన్లతో) ఎల్బీనగర్-నాగోల్ మధ్య(నాలుగు స్టేషన్లతో కూడిన 5 కిలోమీటర్ల మేర) మెట్రోను మరింత విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించిందని కెటిఆర్ తెలిపారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి అవసరమైన ఆర్థిక సహాయాన్ని కోరేందుకు కేంద్ర పట్టణాభివృద్ధి, హౌజింగ్ శాఖ మంత్రి హార్‌దీప్ సింగ్ పూరీని స్వయంగా కలిసి వివరించేందుకు సమయం అడిగినట్లు తెలిపిన కెటిఆర్. ఈ విష యంలో మరింత ఆల స్యం కాకుండా తెలం గాణ ప్రభుత్వం తరఫున మెట్రో విస్తరణకు సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్( ఢిల్లీ



మెట్రో రైల్ కార్పొరేషన్ సారథ్యంలో రూపొందించిన) కేంద్రానికి పంపినట్టు లేఖలో పేర్కొన్నారు. రోజురోజుకు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరా బాద్ నగరంలో ప్రజారవాణా వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడే వృద్ధి కొనసా గుతుందని కెటిఆర్ తెలిపారు. భారత ప్రభుత్వం, తెలంగాణ సర్కార్ భాగస్వామ్యంలో ప్రారం భమై విజయ వంతంగా కొనసాగుతున్న హైదరాబాద్ మెట్రో ప్రపంచం లోనే అతి పెద్ద పీపీపీ ప్రాజెక్టు అన్న సంగతిని కెటిఆర్ గుర్తు చేశారు. ఔ ఫేజ్ 1లో 69 కిలోమీటర్ల మేర నడుస్తు న్న మెట్రోకు అదనంగా మరో31 కిలో మీటర్లకు విస్తరిం చాల నుకుంటున్న తెలంగాణ ప్రభు త్వ ప్రయత్నా లకు ఆర్థికంగా చేయూత ఇవ్వాలని తన లేఖలో విజ్ఞప్తి చేశారు. బిహెచ్ఈఎల్- లక్డీకాపూల్, నాగోల్-ఎల్బీనగర్ కారిడార్ నిర్మాణానికి 8453 కోట్ల రూపాయలవుతుందున్న కెటిఆర్. దీని నిర్మాణాన్ని భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వ ఉమ్మడి భాగ స్వామ్యంలో నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభు త్వం పంపిన రూ. 8,453 కోట్ల ప్రాజెక్టు ప్రతిపాద నలకు సూత్రప్రాయ అంగీకారమిచ్చి వచ్చే (20 23-24) బడ్జెట్‌లో భారీగానిధులు కేటాయించాలని కోరారు.

# ఇంటర్ బోర్డు సిఒఇ ఖాలిక్ హఠాన్మరణం

## ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

## సంతాపం ప్రకటించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:**ఇంటర్ బోర్డులో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్(సీవోఈ)గా పనిచేసున్తన్న మహ్మద్ అబ్దుల్ ఖాలిక్ హఠాన్మరణం చెందారు. అనారోగ్యంతో ఉన్న ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మరణించారు. గత రెండేళ్లుగా ఆయన సీవోఈగా డిప్యూటేషన్‌లో విధులు నిర్వరిస్తున్నారు. ఇంటర్ బోర్డు పరీక్షల నియంత్రణ అధికారి అబ్దుల్ ఖాలిక్ హఠాన్మరనం పట్ల రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంటర్ బోర్డులో ఖాలిక్ ఉత్తమ సేవలు అందించారని మంత్రి కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు మంత్రి సానుభూతి తెలిపారు.

# టిటిడి హిందూ ధర్మప్రచారం అద్భుతం



## శ్రీవారి ఆలయం రాకతో విశాఖకు అన్నీ శుభాలే

## విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి

## కార్తీక దీపోత్సవంలో పాలుపంచుకోవడం పూర్వజన్మ సుకృతం

## టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** తిరుమల తిరుపతి దేవస్థానములు (టీటీడీ) దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున హిందూ ధర్మప్రచారం చేస్తోందని విశాఖ శారదాపీఠాధిపతి శ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి అభినందించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణంతో పాటు ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఆసేతు హిమాచలం బద్రీనాథ్ క్షేత్రం నుంచి కన్యాకుమారి వరకు ఎక్కడా లేనివిధంగా తిరుమలలో ప్రతినిత్యం వేద ఘోష జరుగుతుందన్నారు. ఇది మానవాళికి అంత్యంత శ్రేయస్కరమన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నగరంలోని రామకృష్ణ బీచ్‌లో కార్తీక మహా దీపోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. వేలాదిమంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని సామూహిక దీపారాధన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి అనుగ్రహ భాషణం చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో వరుసగా మూడోసారి విశాఖలో కార్తీక మహాదీపోత్సవాన్ని టీటీడీ నిర్వహించడం ఇక్కడి ప్రజల అదృష్టమన్నారు. భక్తుల చెంతకు భగవంతుడు అన్న నినాదంతో దేశవ్యాప్తంగా శ్రీవెంకటేశ్వర వైభవోత్సవాలు, శ్రీనివాస కళ్యాణాలు, కార్తీక దీపోత్సవాలను టీటీడీ నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రానికి కేంద్రంగా మారనున్న విశాఖ నగరానికి శ్రీవారి అనుగ్రహం ఉండాలన్న కోరికతో స్థానిక ప్రజలు టీటీడీని సంప్రదించడం, వారు అంగీకరించడం సంతోషకరమన్నారు. టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, సుందర విశాఖ సాగర తీరంలో అశేష భక్తజనంతో కార్తీక దీపోత్సవం జరుపుకోవడం పూర్వజన్మ సుకృతమన్నారు. హైందవ సాంప్రదాయంలో కార్తీక మాసానికి విశేష ప్రాముఖ్యం ఉందని, పూజాధికాలు పాటించిన వారు దైవ కృషకు పాత్రులవుతారన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు హిందూ ధర్మ ప్రచారంతో హైందవ ధర్మాన్ని ప్రపంచ నలుమూలలా పెంపొందిస్తున్నామని చెప్పారు. అనకాపల్లి, రంపచోడవరంలోని దళిత, గిరిజనవాడల్లో మారుమూల పల్లెల్లో కూడా శ్రీవారి కళ్యాణ మహోత్సవాలు జరిపామని వివరించారు. టిటిడి ఆస్తుల విషయంలో తమ ప్రభుత్వం పారదర్శకంగా ఉందని, రూ. 15వేల కోట్ల నగదు, 10 వేల కేజీల బంగారాన్ని బ్యాంకుల్లో జమ చేశామన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేం ద్ర సరస్వతి మహాస్వామి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి దైవాన్ని దగ్గరకు చేరుస్తున్న టిటిడి కృషిని కొనియాడారు. మన ఆంధ్రాలో తిరుపతి మహా క్షేత్రం ఉండడం రాష్ట్ర ప్రజల అదృష్టమని, ఏ క్షేత్రం చేయనంతగా టిటిడి హిందూ ధర్మాన్ని ప్రచారం చేస్తుందని కొనియాడారు. ఘనంగా కార్తీక దీపోత్సవం విశాఖ సాగరతీరంలో సోమవారం సాయంత్రం కార్తీక దీపోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. ముందుగా ఎస్వీ వేద విశ్వవిద్యాలయం వేదపండితులు శ్రీఫణియాజులు బృందం వేదస్వస్తి వినిపించారు. పండితులు డాక్టర్ పివిఎన్ఎన్ మారుతి స్వాగతం, సందర్భ పరిచయం చేశారు. కార్తీక దీపోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్రమంలో ప్రదర్శించిన దీపలక్ష్మీ నమోస్తుతే నృత్య రూపకం భక్తులను ఆద్యంతం ఆకట్టుకుంది. దీపం ప్రాశస్యాన్ని కళ్ళకు కట్టేలా కళాకారులు అద్భుత ప్రదర్శన ఇచ్చారు. దీప మంత్రం 9 సార్లు భక్తులతో పలికిస్తూ సామూహిక లక్ష్మీ నిరాజనం సమర్పించారు. భక్తుల గోవిందనామ స్మరణతో విశాఖ సాగర తీరం మారుమ్రోగింది. టిటిడి ఈవో ధర్మారెడ్డి పాల్గొన్న ఈ కార్యక్రమంలో టీటీడీ జెఈఓ సదాభార్గవి, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, వేశాచల దీక్షితులు, మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్సీ వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాస్, అదీప్‌రాజ్, జిల్లా కలెక్టర్ మల్లికార్జున, టీటీడీ సీవీఎస్వో నరసింహ కిషోర్, ఎస్వీబీసీ సీఈఓ షణ్ముఖ కుమార్, మాజీ సీఈఓ సురేష్‌కుమార్, దాతలు రాజేష్, హిమాంశు ప్రసాద్, కృష్ణప్రసాద్ బృందం కార్య క్రమ నోడల్ ఆఫీసర్లు ఎస్ఈ2 జగదీశ్వర‌రెడ్డి, డిఇ రవిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# బాణాసంచా తయారీ కేంద్రం యజమాని అరెస్టు

**తాడేపల్లిగూడెం,నవంబర్14,ప్రభాతవార్త** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామంలో ఇటీవల భారీ విస్ఫోటనం సంభవించిన బాణసంచా తయారీ కేంద్రం లైసెన్సుదారుడిని పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను రూరల్ ఎస్ఐ శ్రీనివాసరావు తో కలిసి రూరల్ సిఐ మూర్తి సోమవారం రూరల్ సర్కిల్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. బాణసంచా తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటనంతో ముగ్గురు మృతి చెంది, మరొకరు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. ఈ నెల 10వ తేదీ గురువారం రాత్రి కడియద్ద గ్రామంలో పండూరి అన్నవరానికి చెందిన బాణసంచా తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటనం సంభవించింది. పండూరి అన్నవరం ఈ బాణసంచా తయారీ కేంద్రం లైసెన్సు కలిగి ఉన్నాడు. ఇతనిని పోలీ సులు అరెస్టు చేశారు. నియమ,నిబంధనలు పాటించకుండా, సమయపాలన లేకుండా బాణ సంచా తయారు చేస్తూ భారీ విస్ఫోటనానికి కారణమై ముగ్గురు ప్రాణాలు కోల్పోవడానికి కారణ మయింది. ఈ మేరకు కడియద్ద విఆర్వో ఖండవల్లి ఆదా ము రాజు ఫిర్యాదు మేరకు నిందితుడు అన్న వరాన్ని అరెస్టు చేశామని, అతనిపై నాన్ బెయిల బుల్ కేసు నమోదు చేశామని తెలియజేశారు. ఈ కేసు దర్యాప్తులో రూరల్ ఎస్ఐ శ్రీనివాసరావు, పెంటపాడు ఎస్ఐ సత్యనారాయణ, పట్టణ ఎస్ఐ రాజు, సర్కిల్ సిబ్బంది సహకరించారని తెలిపారు.



బాణసంచా తయారీ కేంద్రం యజమాని పండూరి అన్నవరం (ముసుగు వేసిన వ్యక్తి) ని అరెస్టు చేసి మీడియాకు చూపిస్తున్న రూరల్ సిఐ మూర్తి, రూరల్ ఎస్ఐ శ్రీనివాసరావు

# సింగరేణి సిఎండి శ్రీధర్ కాలపరిమితి పెంపు?


## మర్యాదపూర్వకంగానే కేంద్రానికి ప్రతిపాదనలు గతంలోనే వ్యతిరేకించిన బొగ్గు గనుల శాఖ

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సిఎండిగా ఎన్ శ్రీధర్‌ను మరోసారి కొనసాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తి కనపరుస్తున్నట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా సింగరేణి సిఎండిగా వ్యవహరిస్తున్న శ్రీధర్‌ను మరల కొనసాగించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించినట్లు సమాచారం అందింది. శ్రీధర్ నేతృత్వంలో సింగరేణి మంచి వృద్ధి సాధించిందని, ఈ దృష్ట్యా ఆయన పదవీ కాలాన్ని మరోసారి పొడిగించేందుకు అవకాశం ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేసింది. అయితే కేంద్రం అనుమతించినా, లేకున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం శ్రీధర్‌ను కొనసాగించేందుకే నిర్ణయించింది. 2015 సంవత్సరంలో సింగరేణి కాలరీస్‌కు సిఎండిగా శ్రీధర్ బాధ్యతలను చేపట్టారు. ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగిన తర్వాత 2017లో కాలపరిమితి ముగియడంతో తదుపరి ప్రతీ ఏటా పొడిగింప చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి, బొగ్గు గనుల శాఖ మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపుతూ వస్తోంది. ఈ ఏడాది డిసెంబరు 31వ తేదీతో సిఎండిగా ఎనిమిదేళ్లు పూర్తి కావస్తున్న తరుణంలో మరల పొడిగింపునకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది. కాగా సింగరేణి కాలరీస్‌కు శ్రీధర్‌ను సిఎండిగా కొనసాగించడాన్ని గతంలోనే కేంద్ర బొగ్గు గనుల శాఖ తీవ్ర వ్యతిరేతను కనపరచింది. శ్రీధర్ పదవీ కాలాన్ని పొడిగించే విషయమై వార్షిక సర్వసభ్య సమావేశం జరగ్గా ఇందులో పాల్గొన్న కేంద్ర బొగ్గు గనుల శాఖ కార్యదర్శి వ్యతిరేకించారు. అయితే సింగరేణిలో తెలంగాణ ప్రభుత్వ వాటా ఎక్కువగాను, కేంద్రవాటా తక్కువగా ఉండటంతో మెజా ర్టీ రాష్ట్రానిదే అవుతోంది. సింగరేణి కాలరీస్‌లో తెలంగాణ ప్రభు త్వం 51 శాతంతో మెజారీ వాటాదారునిగా ఉండటం, కేంద్ర ప్రభు త్వం వాటా 49 శాతం కావడంతో అప్పట్లో రాష్ట్ర నిర్ణయమే ఫైనల్ అయి శ్రీధర్ సిఎండిగా కొనసాగుతున్నారు. ఇప్పుడు కూడా సింగరేణి పై సంపూర్ణ అధికారం తెలంగాణ ప్రభుత్వానికే ఉండటంతో మరోసారి శ్రీధర్ సిఎండిగా కొనసాగేందుకు మార్గం సుగమం అవుతోంది.

# బిసి కాలేజ్ హాస్టళ్లలో సమస్యలు లేకుండా చూడాలి

## విద్యార్థులు సీట్లు పొందేలా చర్యలు తీసుకోవాలి - అధికారులతో బిసి కమిషన్ సభ్యుడు కిషోర్ సమీక్ష

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సిఎండిగా ఎన్ శ్రీధర్‌ను మరోసారి కొనసాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తి కనపరుస్తున్నట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా సింగరేణి సిఎండిగా వ్యవహరిస్తున్న శ్రీధర్‌ను మరల కొనసాగించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించినట్లు సమాచారం అందింది. శ్రీధర్ నేతృత్వంలో సింగరేణి మంచి వృద్ధి సాధించిందని, ఈ దృష్ట్యా ఆయన పదవీ కాలాన్ని మరోసారి పొడిగించేందుకు అవకాశం ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేసింది. అయితే కేంద్రం అనుమతించినా, లేకున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం శ్రీధర్‌ను కొనసాగించేందుకే నిర్ణయించింది. 2015 సంవత్సరంలో సింగరేణి కాలరీస్‌కు సిఎండిగా శ్రీధర్ బాధ్యతలను చేపట్టారు. ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగిన తర్వాత 2017లో కాలపరిమితి ముగియడంతో తదుపరి ప్రతీ ఏటా పొడిగింప చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి, బొగ్గు గనుల శాఖ మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపుతూ వస్తోంది. ఈ ఏడాది డిసెంబరు 31వ తేదీతో సిఎండిగా ఎనిమిదేళ్లు పూర్తి కావస్తున్న తరుణంలో మరల పొడిగింపునకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది. కాగా సింగరేణి కాలరీస్‌కు శ్రీధర్‌ను సిఎండిగా కొనసాగించడాన్ని గతంలోనే కేంద్ర బొగ్గు గనుల శాఖ తీవ్ర వ్యతిరేతను కనపరచింది. శ్రీధర్ పదవీ కాలాన్ని పొడిగించే విషయమై వార్షిక సర్వసభ్య సమావేశం జరగ్గా ఇందులో పాల్గొన్న కేంద్ర బొగ్గు గనుల శాఖ కార్యదర్శి వ్యతిరేకించారు. అయితే సింగరేణిలో తెలంగాణ ప్రభుత్వ వాటా ఎక్కువగాను, కేంద్రవాటా తక్కువగా ఉండటంతో మెజా ర్టీ రాష్ట్రానిదే అవుతోంది.



## 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకల్లో కాయల వెంకటరెడ్డి

అల్లిపురం, నవంబర్ 14, ప్రభాతవార్త

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు బాలల దినోత్సవం పుస్తక ప్రదర్శన వేడుకలలో విశాఖపట్నం జిల్లా కేంద్ర గ్రంథాలయ వారోత్సవాల భాగంగా సోమవారం విశాఖ విఎంఆర్‌డీఏ చిల్డ్రన్ ఎరీనాలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సొమ్ము కాజేసిన గజదొంగ చంద్రబాబు

### రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి



ప్రభాతవార్త, విశాఖపట్నం

గజదొంగ చంద్రబాబు తన హయాంలో 20 డిస్టిలరీల్లో 14 డిస్టిలరీలకు 1400 కోట్లు పుచ్చుకుని చంద్రం కానుకగా 2016-18లో గవర్నర్స్ చాయిస్, పవర్ స్టార్ 999, లెజెండ్ లాంటి 115 చీప్ లిక్కర్ బ్రాండ్లకి పర్మిషన్లు ఇచ్చాడని, 40 వేల బెల్టు షాపులు నడిపించిన రాక్షస చరిత్ర అతనిదని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా సోమవారం పలు అంశాలు వెల్లడించారు. తిరుపతి రైల్వేస్టేషన్‌లో జేబులు కొట్టే స్థాయి నుంచి వెన్నుపోట్ల వరకూ ఎదిగి 5లక్షల కోట్లు వెనకేసుకుని హెరిటేజ్‌తో సంపాదించానని కవరింగ్ ఇచ్చుకుంటున్నాడని అన్నారు. సొంత మామని వెన్నుపోటు పొడిచి చంపేసిన హంతకుడు, 5లక్షల కోట్లు ప్రజల సొమ్ము కాజేసినోడు, ఇప్పుడు ఆదాన్ డిస్టలరీస్ మా అరబిందో కుటుంబానిదని ఆరోపిస్తున్నాడని మండిపడ్డారు. అదే నిజమైతే ఫ్రీగా రాసిచ్చేస్తాం ఏ పత్రం మీదైనా సంతకం పెట్టించుకో అంటూ చం ద్రబాబుకు సవాల్ విసిరారు. బాలల ఆరోగ్యం-జగన్ ప్రభుత్వ లక్ష్యం.నేటి బాలలే రేపటి నవభారత నిర్మాతలని బాలల దినోత్సవం సందర్భంగా ఆయన బాలలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న తరం పిల్లలకు మంచి ఆరోగ్యం, శుభ్రత అందించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈమేరకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పాఠశాలల ఆధునీకీకరణ చేపట్టి పిల్లల నమోదు గణనీయంగా పెంచిందని, నిరుపేదలకు సైతం ఉన్నత చదువులు అందుబాటులోకి తెచ్చేందుకు అనేక పథకాలు రూపొందించిందని అన్నారు. పిల్లల ఆరోగ్యం ప్రత్యేక దృష్టి సారించి పోషకాహార లోపం లేని సమాజం సృష్టించేందుకు చర్యలు చేపట్టిందని అన్నారు.

#### రాష్ట్రంలో 31 లక్షల మందికి ఇళ్లు..

దేశంలోనే మొట్టమొదటి సారిగా దాదాపు 31 లక్షల మంది పేదలకు ఇళ్ళ స్థలాలిచ్చి గృహాలను కూడా నిర్మించి ఇస్తోన్న రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమని విజయసాయిరెడ్డి అన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.80లక్షలు చొప్పున చెల్లిస్తోందని, దీంతో పాటు ఇంటికి రూ.35వేల చొప్పున బ్యాంకు రుణాన్ని పావలా వడ్డీకే సమకూరుస్తోందని అన్నారు. మరోవైపు ఉచితంగా ఇసుక, మార్కెట్ ధరల కన్నా తక్కువ రేటుకు సిమ్మెంట్, ఇనుము, ఇతర నిర్మాణ సామగ్రిని సరఫరా చేస్తోందని అన్నారు.

## టీటీడీ హిందూ ధర్మప్రచారం అద్భుతం





### దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో కార్యక్రమాలు-శీహరి ఆలయం రాకతో విశాఖకు అన్నీ శుభాలే : విశాఖ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి

### కార్తీక దీపోత్సవంలో పాలుపంచుకోవడం పూర్వజన్మ సుకృతం : టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి

ప్రభాతవార్త, విశాఖపట్నం

తిరుమల తిరుపతి దేవస్థానములు (టీటీడీ) దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున హిందూ ధర్మప్రచారం చేస్తోందని విశాఖ శారదాపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి అభినందించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణంతో పాటు ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఆసేతు హిమాచలం బద్రీనాథ్ క్షేత్రం నుంచి కన్యాకుమారి వరకు ఎక్కడా లేనివిధంగా తిరుమలలో ప్రతినిత్యం వేద ఘోష జరుగుతుం దన్నారు. ఇది మానవాళికి అంత్యంత శ్రేయస్కరమన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నగరంలోని రామకృష్ణ బీచ్‌లో మిగతా9లో




## గోపాలపట్నం సీతమ్మకొండను అభివృద్ధి చేస్తా

**- మంత్రికి ఘనస్వాగతం పలికిన స్థానికులు ప్రజాప్రతినిధులు - భక్తులకోసం కొండపైకి రహదారి నిర్మిస్తా : రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్**

పాయకరావుపేట రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం గోపాలపట్నం గ్రామంలో సీతమ్మ కొండపై ఉన్న ఉమాధర్మలింగేశ్వరస్వామి వారిని రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్ సోమవారం దర్శించుకున్నారు. మంత్రి అమర్‌నాద్‌నుఎమ్మెల్యే గొల్ల బాబూరావు, జిల్లా వ్యవసాయ సలహామండలి కమిటీచైర్మన్ చిక్కాల రామారావుతో పాటుగా పలువురు ముఖ్యనాయకులు స్థానికులు ఘనంగా స్వాగతం





పలికారు. ఈ సంధర్భంగా స్థానిక విలేకరులతో మంత్రి అమర్‌నాథ్ మాట్లాడారు. సీతమ్మకొండగా అత్యంత ప్రసిద్ధి గాంచిన ఉమా ధర్మలింగేశ్వరస్వామికి మొక్కు చెల్లించుకునేందుకు వచ్చినట్టు చెప్పారు. తనతండ్రి గుడివాడ గుర్నాధరావుకు పాయకరావుపేట నియోజకవర్గంలో ఈ ప్రాంతంలో మాకుటుంబ సభ్యులతో మంచి సంబందాలు ఉన్నాయని జరిగే కార్యక్రమాలకు తరచూ రావడం జరుగుతుందన్నారు. తన చిన్నతనంలోనే తనతండ్రి గుర్నాధరావు గోపాలపట్నం సీతమ్మకొండ విశిష్టతను చెప్పడం జరిగిందన్నారు. దాదాపు 32 ఏళ్ళక్రితం శాసనసభ్యులుగా తొలిసారిగా ఇక్కడ స్వామివారిని దర్శించి వెళ్ళిన తరువాత తన తండ్రి మంత్రిగా రాష్ట్ర క్యాబినెట్‌లో అప్పట్లో బాధ్యతలు తీసుకోవడం జరిగిందన్నారు. స్వామి ఆశీస్సులు పొందిన తన తండ్రి స్వర్గీయ గుర్నాధరావు ఇక్కడ దేవస్థానంనకు విద్యుత్ సరఫరా ఇచ్చే భాగ్యం తన తండ్రికి దక్కిందన్నారు. తాను కూడా సెంటిమెంటుతో మంత్రి కాకముందు స్వామివారిని దర్శించుకున్నానని అయితే స్వామి కృపాకటాక్షాలతో మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. ఇక్కడ దేవస్థానంనకు మొట్టమొదటిసారిగా గతంలో వచ్చిన తాను భక్తులు ఎదుర్కొంటున్న రహదారి ఇబ్బందులు గుర్తించడం జరిగిందన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు సహకారంతో రహదారి నిర్మాణంపై ప్రధానంగా మిగతా11లో

## పోలీసులకు మానవ హక్కుల కమిషన్ నోటీసులు..!

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)




విశాఖ పోలీసులకు ఏపీ మానవ హక్కుల కమిషన్ నోటీసులను జారీ చేసినట్టు తెలుస్తోంది. తమపై తప్పుడు గంజాయి కేసులు పెడుతూ, కుటుంబ సభ్యుల్ని పోలీసులు వేధిస్తున్నారంటూ కొందరు బాధితులు మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో పిటిషన్‌పై ఏపీ మానవ హక్కుల కమిషన్ స్పందించింది. విశాఖ నగరానికి చెందిన పెంటకోట మధు, మెరుగు చిట్టిబాబు, తిరుపతి ఆర్యకుమార్, అంబటి మధుసూధనరావు, జంపరంగి షణ్ముఖ కుమార్, టేకుమురి సునీత తదితరులు మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించగా పోలీసులపై దాఖలైన కేసును పరిశీలించి ఉల్లంఘనలు ఉన్నాయంటూ పోలీసులకు నోటీసులు జారీ చేసింది? ఇదిలా వుండగా పిటిషనర్ల తరపు న్యాయవాది రాజేష్ పెద్దిభొట్ల వాదనలు వినిపిస్తూ విశాఖ పోలీసులు అక్రమ గంజాయి కేసులు నమోదు చేస్తూ, చట్టవిరుద్ధంగా అరెస్టులు చేస్తూ, పిటిషనర్ల కుటుంబ సభ్యుల్ని వేధిస్తున్నారని మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. తన పిటిషనర్లపై నమోదు చేసిన కేసులన్నీ వేరే నిందితుల వాంగ్మూలం మీద నమోదు చేసినవని, అటువంటి వాంగ్మూలం ఆధారంగా మిగతా11లో

## కళ్లు మూసుకున్నాం... అక్రమ నిర్మాణాలు మాకు కనబడవు..!

**టౌన్ ప్లానింగ్ యంత్రాంగం వింతధోరణి**

వార్త 11లో

## ఆర్టీసీ బస్సులో నగర మేయర్ గొలగాని ప్రయాణం



విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు మేయర్ గొలగాని హరి వెంకటకుమారి విశేష కృషిచేస్తున్నారు. వారంలో ఓ రోజు జీవీఎంసీ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది తమ సొంత వాహనాలు వదిలి ప్రజా రవాణా వ్యవస్థ ద్వారానే రాకపోకలు సాగించాలనే సంకల్పాన్ని కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం తన క్యాంపు కార్యాలయం నుంచి నడుచుకుంటూ ఆర్టీసీ బస్టాప్‌నకు వెళ్లారు. సిటీ బస్ ఎక్కి సాధారణ ప్రయాణికుని వలే డబ్బులిస్తూ మిగతా11లో

## పశ్చిమ నియోజక వర్గంలో సమస్యలు, అభివృద్ధి పనులు మంజూరుకు సీఎంను కలిసిన ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, నవంబర్ 14, ప్రభాతవార్త



విశాఖ పశ్చిమ నియోజక వర్గంలో గల సమస్యలు, అభివృద్ధి పనులు మంజూరు కొరకు రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని పశ్చిమ నియోజకవర్గం సమన్వయ కర్త ఆడారి ఆనంద్‌కుమార్ కలిశారు. సోమవారం సాయంత్రం సీఎం కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమం త్రిని మర్యాదపూర్వకంగా కలిసి పశ్చిమ నియోజకవర్గంలో గల ప్రధాన సమస్యలను పలు అభివృద్ధి పనుల కొరకు కలిసి చర్చించారు. అనంతరం ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సానుకూలంగా స్పందించి ఈ దిగువ తెలిపిన పనులను సత్వరమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మొదటిగా ఏకెసి కాలనీ నందు 437 కుటుంబాలకు శాశ్వత గృహ వసతి, 92వ వార్డు పద్మనాభ నగర్ నందు చాలా రోజులుగా పెండింగ్లో వున్న కాపు కళ్యాణమండపం నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 91వ వార్డు కుమారి కళ్యాణమండపం నుండి లక్ష్మీనగర్ మిగతా11లో

## చరిత్రకు నిలయాలు గ్రంథాలయాలు

**-జిల్లా గ్రంథాలయ పునర్ నిర్మాణానికి చర్యలు**

**-గ్రంథాలయ వారోత్సవ సభలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్**






అల్లిపురం, నవంబర్ 14, ప్రభాతవార్త

చరిత్ర గురించి తెలుసుకోవాలన్నా వివిధ అంశాలపై విజ్ఞానాన్ని సంపాదించాలన్న గ్రంథాలయాల్లోనే సాధ్యమవుతుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించునున్న 55వ గ్రంథాలయ మిగతా11లో

## 20 మంది ప్రతిభ విద్యార్థులకు క్రీడా వస్త్రాల పంపిణీ

పాయకరావుపేట రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పెంటకోట జిల్లాపరిషత్ ఉన్న తపాఠశాలలో బాలల దినోత్సవం పురస్క రించుకుని గతనెలలో స్కూల్ గేమ్సు ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన మండల అలాగే నియోజక వర్గస్థాయిలో జరిగిన వివిధ పోటీల లోప్రతిభకనపరచిన 20మంది పెంటకోట విద్యార్థులకు పాయకరావుపేట హైమాహె ల్పింగ్‌హాండ్సు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో హైమానేత్రాలయం కంటివైద్యు లు డాక్టర్ శివరాజప్రసాద్ క్రీడాదుస్తులు అందచేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో రాణించడం అభినందనీయ మ న్నారు. క్రీడలలో ప్రతిభకనపరస్తున్న విద్యా ర్థులను మరింత ప్రోత్స హిం చాల న్నారు. 20మందికి క్రీడాదుస్తులు అందచేసిన కంటివైద్యులు శివరాజప్రసాద్‌కు ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరరావు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, ప్రకాష్, క్రాంతికుమార్, తాతారావు, కృష్ణంరాజు,హారిక, గోవింద్, ఫణికుమార్, శ్రీనివాస్, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ జన్మదిన వేడుకలు

పాయకరావుపేట, నవంబర్ 14 ప్రభాతవార్త



పాయకరావుపేట శాఖాగ్రంథా లయంలో సోమవారం 55వ గ్రంథా లయ వారోత్స వాలకార్య క్రమం పురస్కరించుకుని భారత దేశ మాజీ ప్రధానమంత్రి దివంగత పండిత జవహర్ లాల్‌నెహ్రూ జయంతి వేడుకలను జరుపుకు న్నారు. గ్రంధాలయ చైర్మన్ ఆదే శాలతో అలాగే గ్రంథాలయఅధికారి వామా లలక్ష్మణరావు సూచనల మేరకు బాలబాలికలు, గ్రంధాలయ కమిటీ సభ్యులు,గ్రంధాలయసిబ్బంది, గ్రామపెద్దలు పలువురు మహిళలు నెహ్రూచిత్రపటానికి పూలమాలవేసిఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో జోగారావు జ్యోతిప్రజ్వలన చేసివారి సందేశాలను అందరికీ వినిపించారు. ఈనెల 14నుండి 20వతేదీవరకూ జరగనున్న గ్రంథాలయవారోత్సవకార్యక్రమాలలో అంతా పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కమిటీభ్యులుకోరారు. ఈకార్యక్రమంలో ఆర్‌విరత్నం, మూర్తి, వరప్రసాద్, సత్యనారాయణ, రామస్వామి,అచ్చుతరావు, దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి నియంత్రణ పట్ల అవగాహన

పాయకరావుపేట రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్ ఎయిడ్సు కంట్రోల్ సొసైటీ అలాగే జిల్లా ఎయిడ్సు నియం త్రణాసంస్థ, చైల్డుఫ ండ్ఇం డియా లింక్ వర్కర్‌స్కీం ఆధ్వ ర్యంలో పాయక రావు ఎట మండలం మం గవరం గ్రామంలో సోమవారం అడ్వకేసీ సమావేశం నిర్వహించారు. లింక్‌వర్కర్‌స్కీం జిల్లారిసోర్సు పర ్సన్ ఎన్‌గోవిందరావు మాట్లాడుతూ గ్రామంలో ప్రతిఒక్కరూ హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలన్నారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులపట్ల వివక్షత చూపకుండా వారికి సహాయసహకారాలు అందించాలనిప్రభుత్వపథకాల్లో వారికి చోటుకల్పిం చాలని అలాగే ఐసీటీసిఎ ఆర్‌టిఎస్ సెంటర్‌సర్వీసుగురించి తెలియచెయ్యాలన్నారు. గ్రామసర్పంచ్ వంగలపూడిరామారావు మాట్లాడుతూ గ్రామంలోప్రతిఒక్కరూ రక్తపరీక్షలు చేసుకోవాలని లింక్‌వర్కర్‌స్కీం గ్రామంలో చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ నవీన్, సచివాలయసిబ్బంది, వార్డుసభ్యులు, అంగన్‌వాడీటీచర్సు, యూత్‌సభ్యులు, ఆశావర్కర్లు, వాలంటీర్లు, లింక్‌వర్కర్లు, సూఫర్వైజర్ రమణ, ఇఎల్‌డబ్ల్యూ జిసిహెచ్ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## కనోసాలో బాలల దినోత్సవ వేడుకలు

పాయకరావుపేట, నవంబర్ 14 ప్రభాతవార్త




పాయకరావుపేట పట్టణ కనోసాస్కూల్ నందు నవం బర్ 14 బాలలది నోత్స వవేడు కలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. నృత్యాలు, పాటలు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిం చారు.పిల్లలచే అనేక ఆటల పోటీలు కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిఫాల్‌సిస్టర్ సోఫియామేరీ, మేనేజర్ సిస్టర్, పిఇటి శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గాంధీజీ కలలుకన్న గ్రామస్వరాజ్యం.. జగనన్నతోనే సాధ్యం

### సచివాలయ భవనాల ప్రారంభోత్సవంలో,'గడప గడప'లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు, నవంబర్14, ప్రభాతవార్త




గాంధీజీ కలలుకన్న గ్రామస్వ రాజ్యపాలన ముఖ్య మంత్రి జగన్‌మోహ న్‌రెడ్డితోనే సాధ్య మని పాడేరు ఎమ్మెల్యే కొట్ట గుల్లిభాగ్యలక్ష్మి అన్నారు. సోమ వారం మండలంలోని బంగారం ఎట, అంతాడ గ్రామసచివాలయ భవనాలను, అంతాడలోని రైతు భరోసా కేంద్రాన్ని ఆమె ఎంపిపి బదుగ రమేష్, జెడ్పీటీసి వారాసూరరాజు, వైస్‌ఎంపిపి అప్పలవెంకటరమణ, స్థానిక సర్పంచులు సుర్లంద్రావు, కురుసాపెంటమ్మలతో కలిసి ప్రారంభించారు. అనంతరం అంతాడ గ్రామసచివాలయ పరిధిలోని అంతాడ, తాటిమానుపాలెం, మునసల, దోమలగొంది, కొత్తపల్లి, రాతిమామిడి గ్రామాల్లో నిర్వహించిన 'గడపగడపకు మనప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్నారు. వేర్వేరుగా సాగిన ఈ కార్యక్రమాల్లో స్థానికనేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులతోకలిసి సుమారు 336 గడపగడపలవద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమపథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ప్రతీకుటుంబం ఏ ప్రభుత్వపథకాలను అందుకున్నదీ అడిగితెలుసుకున్నారు. అర్హులందరికీ మున్ముందు ప్రభుత్వపథకాలు పొందడానికి అవగాహన కల్పించే ప్రయత్నంచేసారు. కాగా స్వయానా ఎమ్మెల్యే తమ గడపవద్దకు వచ్చి తమ సమస్యలను అడిగితెలుసుకోవడంపై గ్రామస్థులు హర్షంవ్యక్తంచేసారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలకు సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి మాట్లాడుతూ గిరిజనులంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేకమైనమమకారమని, అందుకే గిరిజనజిల్లా ఏర్పాటుచేసి అల్లూరిసీతారామరాజుజిల్లాగా నామకరణం చేసారని అన్నారు. గిరిజనుల అభ్యున్నతికి, గిరిజనప్రాంతాల్లో మౌళికవసతుల కల్పనకు మరింత బృహత్తర ప్రణాళిక అమలుచేయనున్నట్లు ఆమె వివరించారు. ఏజెన్సీలో ప్రతిగ్రామానికి రోడ్డు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రానున్న ఎన్నికల్లోనూ మరలా జగన్‌ను సీఎంగా గెలిపిస్తే ఏజెన్సీ సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని ఆమె ఆశాభావం వ్యక్తంచేసారు. కార్యక్రమంలో వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, వైస్‌సిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, పీఏసీఎస్ నరేష్‌కుమార్, ఎంపిడిఓ మేరీరోజ్, ఎస్‌ఎంఎడిఇ రామకృష్ణ, ఎంఇఒ బోడెనాయుడు, ఎన్‌ఆర్‌ఇజిఎస్, వెలుగు, ఐసిడిఎస్, గ్రామసచివాలయ సిబ్బంది, పిఎసిఎస్‌ఛైర్మన్ గుజ్జుదొర, బిసిడైరెక్టర్ గాడినాగమణి, నేతలు గాడితత్తిబాబు, కొప్పరాజులమ్మ, ధోనిబాబ్జీ, ముసిలినాయుడు, బిడిజనపారావు, గాడిఅచ్చిరాజు, ఉల్లిసూరిబాబు, పాటికోట పాల్గొన్నారు.

## కాఫీ రైతులను బోర్డు ద్వారా మరింత ప్రోత్సహించాలి

### కేంద్ర కాఫీ బోర్డు సమావేశంలో అరకు ఎంపి గొడ్డేటి మాధవి

కొయ్యూరు, నవంబర్14, ప్రభాతవార్త



కాఫీసాగుచేసిన రైతులను మరింత పెద్దసంఖ్యలో ప్రోత్సహించేందుకునూ వారికి కాఫీబోర్డుద్వారా ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కేంద్రకాఫీబోర్డుసభ్యులూ, అరకుఎంపి గొడ్డేటిమాధవి అభిప్రాయపడ్డారు. సోమవారం బెంగుళూరులో జరిగిన కేంద్రకాఫీబోర్డు సమావేశంలో పాల్గొన్న ఆమెను తొలుత కాఫీబోర్డ్ సీఈఓ మరియు కార్యదర్శి డా.కెజెజగదీష్ పుష్పగుచ్ఛం అందించి సమావేశానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపిమాధవి పలువురురైతులు బోర్డు దృష్టికి తీసుకువచ్చారు. కాఫీకి గిట్టుబాటుధర కల్పించడంతోపాటు కాఫీకి మంచి మార్కెటింగ్‌సౌకర్యం కల్పించాలని బోర్డుసభ్యులను కోరారు. రైతులంతా దళారులచేతుల్లో మోసపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకా కాఫీసాగును పెంచి, రైతులను ప్రోత్సహించేవిధంగా తీసుకోవాల్సిన చర్యలను ఆమె సూచించారు. కార్యక్రమంలో కేంద్రకాఫీబోర్డుసభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## శివాలయం వద్ద భక్తులకు ప్రసాదం పంపిణీ

పాడేరు,నవంబర్ 14,ప్రభాతవార్త



కార్తిక మాసం మూడవ సోమవారం కావడంతో పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వరస్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు సోమవారం తెల్లవారుజామునుండే అధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు .శివాలయానికి స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు, [illegible] భక్తి బృందం సభ్యులు ఉప్పల వెంకటరత్నం,కొట్టగుల్లి రామారావు,శివరాత్రి శ్రీనివాస్ కుమార్,దాసరి నాగు,బాలన్న,పోతురాజు తదితరులు స్వామి వారి ప్రసాదాన్ని పంపిణీ చేసారు.

## నెహ్రూ ఆశయాలు చిరస్మరనీయం

### సర్పంచ్ పెట్టెలి దాసుబాబు

అరకులోయ, నవంబర్ 14, ప్రభాతవార్త




భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఆశయాలు చిరస్మరనీయమని పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు పేర్కొన్నారు. జవహర్ లాల్ నె హ్రూ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక గిరిజన సంఘం భవనంలో గిరి బాల నేస్తం జిల్లా కన్వీనర్ వివి జయ ఆధ్వర్యంలో జరిగిన బాలల దినోత్సవం వేడుకల్లో పలువురు వక్తలు పాల్గొని నెహ్రూ ఆశయాలను కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్య అతిది గా పాల్గొన్న సర్పంచ్ దాసుబాబు మాట్లాడుతూ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూకు బాలలంటే ప్రాణమని, అలాగే భారత దేశమంటే ఆయుస్సు ని దీంతో మాజీ ప్రధాని నెహ్రూ ని ప్రతి ఒక్కరూ ఎంతగానో ప్రేమించేవారని, గౌరవించేవారని ఆయన తెలిపారు. బాలల కోసం బాలికల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవ, సహృుద్యాత ఎవ్వరూ మరువలేనిదని ఆయన అన్నారు. నాటి నుండి ప్రతి ఏటా నవంబర్ 14 వ తేదీన నెహ్రూ జయంతి రోజున బాలల దినోత్సవం అత్యంత ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ రోజు గిరిజన సంఘం భవనం లో బాలల దినోత్సవం అత్యంత ఘనంగా జరగడం అభినందనీయమన్నారు. ప్రతి ఏటా జవహర్ లాల్ నెహ్రూ జయంతి రోజున ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన బావిభారత బాలల కు నెహ్రూ ఆశయాలు తెలియజేసిన వారవుతామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిదులు వర్తక సంఘం అధ్యక్షులు కాపుగంటి కృష్ణారావు, డిగ్రీ కళాశాల వైస్ చైర్మన్ బేతా రాజారావు, గిరిబాల నేస్తం జిల్లా కన్వీనర్ వివి జయ లు మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా నవంబర్ 14 న బాలల దినోత్సవాన్ని అత్యంత ఘనంగా జరుపుకుంటున్నామంటే అందుకు ప్రదాన కారణం మాజీ ప్రధాని జవహర్ లాల్ నె హ్రూ యే నని తెలియజేసారు. ఆయన కు బాలలంటే ఎంతో ఇష్టమని, ఆయన పర్యటనలో ఏ పాఠశాలకు వెళ్ళినా తాను గులాభి పువ్వు దరించడమే కాకుండా పిల్లలకు గులాభి పువ్వులు పంచిపెట్టేవారని, పిల్లల భవిష్యత్ కు సూచనలు, సలహాలు తెలియజేవారని, ఆయనకు పిల్లలంటే ప్రాణమని పేర్కొన్నారు. ఈ కారణం వలనే ప్రతి ఏటా నవంబర్ 14 వ తేదీన మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం ను జరుపుకుంటూ వస్తున్నామని, ఇది గర్వించదగ్గ విషయమని వారు అన్నారు. ఆ మహనీయుని సేవలు మరువరాదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగి వాసు, గిరి బాల నేస్తం ప్రతినిదులు సుస్మిత, జయ, నీరజ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు

### అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు హాజరు

పాడేరు, నవంబర్ 14,ప్రభాతవార్త



పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు ఆధ్వర్యంలో పాడేరు పట్టణ వ్యాపారి శివరాత్రి నాగేశ్వరరావు దంపతులు అయ్యప్ప స్వాములకు కార్తిక మాసం మూడవ సోమవారం కావడంతో భిక్ష కార్యక్రమాన్ని స్వాములకు ఏర్పాటు చేసారు.ముందుగా శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి సన్నిధిలో గురుస్వామి ఈశ్వరరావు స్వాములతో శరణ ఘోష చేయించారు.అనంతరం అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన స్వాములకు భిక్ష (భోజన ప్రసాదం) ఏర్పాటు చేసారు.అయ్యప్ప స్వాములకు భోజనంతో పాటు ఫలాలను అన్నదాత శివరాత్రి నాగేశ్వరరావు అందజేసారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు,గ్రామ పెద్ద,పాడేరు సూపర్ సర్పంచ్ కొట్టగుల్లి సుబ్బారావు,ఉప సర్పంచ్ బూరెడ్డి రాము,పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ రమాదేవి,బాలన్న,కొట్టగుల్లి పోతురాజు,శివరాత్రి శ్రీనివాస్‌కుమార్,ఆలయ కమిటీ సభ్యులు ఉప్పల వెంకటరత్నం,దాసరి నాగు,సత్యవరపు సోమరాజు,వుడా త్రినాధ్,సిద్దినాతి కొండలరావు,కిముడు సన్యాసిరావు,బిక్కవోలు విజయ,శివరాత్రి చక్రధర్,బాలంనాయుడులతో పాటు అధిక సంఖ్యలో అయ్యప్పస్వాములు హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు.

## శివాలయాలకు పోటెత్తిన భక్తులు

పాడేరు,నవంబర్ 14,ప్రభాతవార్త



కార్తీకమాసం మూడవ సోమవారం కావడంతో పాడేరు పట్టణంలో ఉన్న శ్రీఉమానీలకంఠేశ్వర స్వామి వారి ఆలయం,పిఒ బంగ్లా ఎదురుగా ఉన్న త్రిలింగేశ్వర ఆలయం,పాతపాడేరు శివాలయాలకు సోమవారం తెల్లవారు జామునుంచే భక్తులు బారులు తీరారు. ఆలయాల్లో ఓం నమ:శివాయా అంటూ మరహర మహదేవ శంభోశంకర అంటూ భక్తులు శివనామస్మరణతో శివాలయాలు మారుమ్రోగాయి.శివాలయాలకు భక్తులు బారులు తీరడంతో ఆలయాల ప్రాంగణాలన్నీ భక్తులతో కిటకిటలాడుతూ కిక్కిరిసిపోయాయి.పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారి పేరిట ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.ద్వజస్తంభం వద్ద ప్రత్యేక దీపారాధన కార్యక్రమాలు మహిళలు నిర్వహిస్తూ భక్తి శ్రద్ధలతో కార్తీక మాసం మూడవ సోమవారం నిర్వహించారు.

## సమైఖ్యంగా పనిచేస్తే అధికారం తధ్యం - సుపరి పాలన సాధ్యం

అరకులోయ, నవంబర్ 14, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమైఖ్యంగా పనిచేస్తే భవిష్యత్ లో జరగబోయే సాదారణ ఎన్నికల్లో అధికారం తధ్యమని, తద్వారా రాష్ట్రంలో సుపరి పాలన సాధ్య మవుతుం దని మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ దాసుబాబు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి బాబురావు అన్నారు. సోమవారం స్థానిక రోడ్లు భవనాలు శాఖ అతిది గృహం వద్ద టీడీపీ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు అధ్యక్షతన పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ దాసుబాబు, శెట్టి బాబురావు మాట్లాడుతూ పార్టీ విజయం సాది ంచాలంటే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమిష్టి కృషి తో పనిచేయాలని, వైసీపీ పరాభవాన్ని తెలియపర్చాలని వారు పేర్కొన్నారు. ప్రతి పక్షంలో ఉన్న ప్రతి ఒక్కరూ అధికార పక్షాన్ని ఎండగట్టే విదంగా ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్య పరిచే రీతిలో ముందుకు సాగాలని వారు పిలుపు నిచ్చారు. ఇంకా కొద్ది నెలల్లోనే సాధారన ఎన్నికలకు గడువు ఉండడంతో ఇప్పటి నుండే ప్రతి నాయకుడు, కార్యకర్త, అభిమాని తెలుగుదేశం పార్టీ జెండా రాష్ట్రంలో ఎగిరే విదంగా నిర్విరామ కృషి జరపాలని వారు విజ్ఞప్తి చేసారు. పార్టీకి కార్యకర్తలు, నాయకులు , అభిమానులే బలమని, వారి లేనిదే పార్టీ లేదని, వారంతా ఐకమత్యంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధే లక్ష్యంగా అధికారమే సంకల్పంగా అధినేత శ్రేయస్సే ధ్యేయంగా ముందుకు సాగితే మునుముందు టీడీపీ పార్టీ అధ్భుతాలు సృష్టించడం ఖాయమని వారు ఉద్ఘాటించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రతి ఒక్కరూ వర్గ విభేదాలను విడనాడి, ప్రార్టీ శ్రేయస్సే ముఖ్యంగా, అధినేత ఆదేశాలే లక్ష్యమంగా పనిచేయాలని ఆ విధంగా పనిచేస్తే వచ్చేది మన ప్రభుత్వమే నని వారు స్పష్ట పరిచారు. ఇదిలా ఉండగా వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు విసిగి వేసారిపోయిన మండలానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకోవడం విశేషం. పార్టీలో చేరిన వారిలో మండలంలోని కొత్తభల్లుగు పంచాయతీ పాత భల్లుగుడ గ్రామానికి చెందిన సిరగాం కృష్ణ, మాడగడ గ్రామానికి చెందిన సమర్ది పండు ఉన్నారు. ఈ సమావేశంలో టీడీపీ పార్టీ ఏజెన్సీ మహిళా సీనియర్ నాయకురాలు బి లక్ష్మి, మాజీ ఉప ఎంపిపి పొద్దు అమ్మన్న, ఇచ్చావతి, బిబి లక్ష్మి, ద్రౌపతి, సొనాయి కృష్ణ, నాగరాజు, చందు పాడి, సివేరి చినగుండు, ఎస్ బలరాం, అభిమాన్, కూన రమేష్, మొస్య, కిల్లో వెంకటరావు, సొన్నాయి బస్సు, నూకరాజు, ఎస్ లైచోన్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణమహంతి చెరువును అభివృద్ధి చేయాలంటూ వినతి

గాజువాక, నవంబర్14, ప్రభాతవార్త.



జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెం గ్రామమునకు ఆనుకొని కృష్ణమహంతి చెరువు 17ఎకరాలు విస్తరించి ఉన్నది. గత ప్రభుత్వం ఈ చెరువు అభివృద్ధి కొరకు 96లక్షలు జీవీఎంసీ మంజూరు చేసియున్నారు. అయితే ఈ17 ఎకరాలు చెరువులో అభివృద్ధి ఏమాత్రం కానరాలేదు చెరువు చుట్టూ గట్టు మాత్రం వేశారు. చెరువులో పూడిక పూర్తిగా తొలగించలేదు అలాగే చెరువును సుందరీకరణ చెయ్యాలంటే చెరువులో పూడిక మెత్తం తొలగించి ఒక ప్రణాళిక ప్రకారం చెరువు చుట్టూ ఆధునిక లైటింగ్, వాకింగ్‌ట్రాక్ చిల్డ్రన్స్‌పార్కు మొదలగు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలో అని 69వ వార్డు నాతయ్యపాలెం ప్రజల కోరిక ప్రకారం సంతకాల సేకరణ చేసి జీవీఎంసీ కమిషనర్‌ని కోరడమైంది. కార్యక్రమంలో గోపిశెట్టి గోపి, సంద్రాన వరహాలరాజు, నర్సింగ్, హరి తదితరులు వినతిపత్రం ఇచ్చార

## జవహార్‌లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు

గాజువాక, నవంబర్14, ప్రభాతవార్త.



గాజువాక నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ శ్రేణుల వార్డు కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో భారతదేశ తొలి ప్రధాని జవరలాల్‌నెహ్రూ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ ఉరుకూటి అచ్చిబాబు హాజరయి తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం నెహ్రూ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నగర కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి గవర వెంకట రమ ణారావు, నాయకులు పల్లెల శ్రీనివాసరావు, చట్టి సింహాచలం, ఉరుకూటి అప్పలనాయుడు, ఉరు కూటి కృష్ణమూర్తి, శంకర్, సీహెచ్ మురళీశ్వరరావు, అనిల్‌కుమార్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపిలో భారీ చేరికలు-కండువా కప్పి ఆహ్వానించిన ఎంపీ జీవీఎల్

గాజువాక, నవంబర్14, ప్రభాతవార్త.



గాజువాక 75వ వార్డు పెదగంట్యాడ ఎస్.సికాలనీలో బీజెపి మెర్చా ఆధ్వర్యంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి నాయకులు సీనియర్ ప్లీడర్ ఎ.ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సభలో పలువురు బీజెపిలో చేరారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న దక్షిదాని రాష్ట్రాల విప్ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావుపార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ప్రధాని మోది సుపరిపాలనకు ఆకర్షితులైన నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా పార్టీలో చేరడం సుభపరిణామమని అన్నారు. 2024లో రాష్ట్రంలో బీజెపి, జనసేన కూటమి అధికారంలోకి రావడం కాయమని అన్నారు. పార్టీలో చేరిన వారు కోనచినబాబు, కోన నీలవతి, దొమ్మేటి భానుమూర్తి, పెద్దాడ వెంకటరమణ, కార్యక్రమంలో కిలాని ముసలయ్య, కట్టా పద్మ, ముకలపల్లి ప్రకాశ్, వెంకటరావు, విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకసామగ్రి అందజేసిన కెవిఎన్ఆర్

గాజువాక, నవంబర్ 4, ప్రభాతవార్త



పెదగంట్యాడ మండలం ఎస్సీ కాలనీలో నాయకులు వెంకటరావు ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిధిగా పాల్గొన్నా బీజెపి నేత కరణంరెడ్డి నరసింగరావు చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పలకలు పంపిణీ చేశారు. నరసింగరావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి ఒక్కరు దేశం కోసం ధర్మం కోసం పాటుపడాలని బాగా చదువుకొని అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గంట్యాడ గురుమూర్తి, ములకపల్లి ప్రకాశ్, కిలాని ముసలయ్య, డాక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ఆర్ డిజీ పాఠశాల వార్షిక క్రీడా దినోత్సవం

### ముఖ్యఅతిధిగా సౌత్ ఏసీపీ త్రినాధ్





గాజువాక, నవంబర్14, ప్రభాతవార్త

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల వార్షిక క్రీడా దినోత్సవాన్ని ఘనంగా సోమవారం నిర్వహించారు. పాఠశాల విద్యార్ధినీ, విద్యార్థులందరూ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(సౌత్) త్రినాధ్, గౌరవ అతిధిగా కన్స్యూమర్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు తిలక్ విచ్చేసి క్రీడా వార్సికోత్సవాన్ని ప్రారంభించి పాఠశాలలో ఏర్పాటు చేసిన వివిద సాంస్కృతిక కార్యక్రమాలను చాలా ఆసక్తిగా తిలకించారు. ఎన్‌సీసీ స్పోర్ట్సు విద్యార్థులు అతిధులును కవాతుతో స్వాగతం పలికారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించి అందరినీ ఉత్తేజపరిచారు. క్రీడలు శారీరక మానసికోల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని అవి విద్యార్థుల శారీరక ఎదుగుదలతో పాటు విద్యా వికాసానికి కూడా ఎంతో దోహదం చేస్తాయని తెలియజేశారు. వివిద క్రీడాంశాలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలను, పతకాలను అందజేస్తూ చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని క్రమశిక్షణ కలిగిన భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల యాజమాన్యం అతిధులను ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో పాఠశాలల డీజీఎం మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ గౌరీ చంద్రశేఖర్, ఉపాధ్యాయులుతో పాటు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతో ఆకట్టుకున్నాయి.

## అర్ధనాధీశ్వర వేషదారణలో అలరించిన పల్లా సందీప్

గాజువాక, నవంబర్14, ప్రభాతవార్త



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం చిన్నారులంతా వివిద వేషధారణలో అందరినీ అలరించారు. జ్యోతి బాల విహార్‌లో యూకేజీ చదువుతున్న పల్లా సందీప్ అనే 5ఏళ్ల చిన్నారి అర్ధనాధీశ్వర వేషధారణలో అందరినీ మంత్రముగ్దలను చేశాడు. తండ్రి పల్లా పెంటారావు, తల్లి తులసీ లక్ష్మీలను ఈ సందర్భంగా అందరూ అభినందించారు. చిన్నతనం నుండి భక్తి పట్ల అవగాహన కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కిమిడి రామ్ మాలిక్‌నాయుడుకు సత్కారం

గాజువాక, నవంబర్14, ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గ టీడీపీ పరిశీలకులుగా నియమితులైన సందర్భంగా విశాఖ పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును సోమవారం కిమిడి రామ్ మాలిక్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. పరిశీలకులుగా నియమితులయి మొదటి సారి నియోకవర్గానికి విచ్చేసిన ఆయనను పల్లా శ్రీనివాసరావు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 3ఏళ్లగా జగన్మోహన్‌రెడ్డి పాలనలో అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మారిపోయిందని రాబోవు రోజుల్లో టీడీపీ అధికారంలోకి రావడం తధ్యమని అన్నారు. కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ ఇంచార్జి ప్రసాదుల శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, పల్లా శ్రీనివాస్, విల్లా రామ్మోహన్‌కుమార్, తమ్మిన విజయ్‌కుమార్, చెరుకూరి నాగేశ్వరరావు, వాసు, అనంత్, జగదీష్, బాలునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు మేజర్ పంచాయితీ డంపింగ్ యార్డు పరిసరాల పనులు

పాడేరు,నవంబర్ 14,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు పట్టణం సిల్వర్‌నగర్ శివారులో ఉన్న డంపింగ్ యార్డులో పేరుకు పోయి ఉన్న చెత్తాచెదారాన్ని జెసిబితో తొలగించి డంపింగ్ యార్డు ప్రదేశాన్ని పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషరాణి,సూపర్ సర్పంచ్,గ్రామ పెద్ద కొట్టగుల్లి సుబ్బారావు,పాడేరు ఉపసర్పంచ్ బూరెడ్డి రామునాయుడు సోమవారం ఉదయం దగ్గరుండి కార్మికులతో డంపింగ్ యార్డు పనులను చేయించారు.శివారు ప్రదేశంలో ఉన్న డంపింగ్ యార్డు ఎప్పటి కప్పుడు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని గ్రామ పెద్ద కొట్టగుల్లి సుబ్బారావు తెలిపారు.పాడేరు మేజర్ పంచాయితీ పరిధిలో ఉన్న వీధులన్నీ పరిశుభ్రంగా ఉండేలా అలాగే ఎప్పటి కప్పుడు డ్రైనేజీలు పూడిక తీర కార్యక్రమాలను చేపడుతున్నట్టు కొట్టగుల్లి సుబ్బారావు తెలిపారు.

## వాయిద్య కళాకారుల పిల్లలకు వితరణ

చోడవరం, నవంబరు 14, ప్రభాతవార్త




చోడవరం జ్యోతి జ్యూయలరీ షాప్ పెద్దబజార్ వీధి వారు త్యాగరాజు వాయిద్య సంగీత పాఠశాల సంగీత పేద వాయిద్య విద్యార్థి పిల్లలకు 25కేజీలు రైస్ ఒక ఫ్యాన్ ఒక స్వీట్ బాక్స్ సంగీత పాఠశాల ప్రిన్సిపాల్ రాయవరపు నానాజీ అందజేశారు.

## దండిగా అక్రమ నిర్మాణాలు... నిండుగా కాసులు

గాజువాక, నవంబర్14, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డులో అక్రమ నిర్మాణాలకు అదుపు లేదు. ఈ వార్డులో కాసులే ముఖ్యం అన్నట్టుగా పట్టణ ప్రణాళిక అధికారులు వ్యవహరిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో పదుల సంఖ్యలో నిర్మాణాలు జరుగుతున్న ఒక్క నిర్మాణం పై కూడా చర్యలు తీసుకున్న దాఖలా లేదు. ఉన్నత అధికారులు చర్యలు తీసుకోమని ఆదేశాలు జారీ చేసిన గాజువాక పట్టణ ప్రణాళిక అధికారులు కొమ్ము కాయటం చర్చనీయాంశం అవుతుంది. సదరు వార్డు కళింగ సచివాలయం పరిధిలో బొట్టవానిపాలెంలో అనధికార అదనపు నిర్మాణం జరుగుతుంది. నిర్మాణం పూర్తి అయిపోతున్న చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇదే సచివాలయం పరిధిలో ప్రధాన రోడుడ్లఓ అదనపు నిర్మాణంకి సుమారు 50వేలు రూపాయలు కాసులు ముట్టచెప్పినట్టు నిర్మాణదారుడే బహిరంగంగా వాపోయాడు. ఎరుకుల సచివాలయం పరిధిలో సచివాలయంకి ఎదురుగా రెవెన్యూ అధికారి బంధువు అంటూ 40 లక్షల విలువైన స్థలం కలుపుకుంటూ ఆక్రమణ చేస్తూ నిర్మాణం చేస్తున్నారూ. ఇదే సచివాలయం పరిధిలో 88వ వార్డు ప్లానింగ్ సెక్రటరీ అదనపు నిర్మాణం నిర్మాస్తున్నారు. అవే కాకుండా ప్రధాన రోడ్డులో వ్యాపార సముదాయం నిర్మిస్తున్నారు. గణేష్ నగర్ సచివాలయం పరిధి విశ్వ బ్రాహ్మణ వీధిలో నకిలీపత్రాలుతో ఆక్రమణ చేస్తున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఇలా పదుల సంఖ్యలో నిర్మాణాలు జరుగుతున్న కాసులు మోజులో పట్టణ ప్రణాళిక అధికారులు చర్యలుకి వెనుకడుగు వేస్తున్నారు. పట్టణ ప్రణాళిక అధికారినే వీటికి పరోక్షంగా సహకరిస్తున్నారని అందుకే నిర్మాణాలు తొలగింపులో వెనుకడుగు వేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా సంభందిత ఉన్నతాధికారులు ఈ వార్డుపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# టీటీడీ హిందూ ధర్మప్రచారం అద్భుతం

7వ పేజీ తరువాయి



కార్తీక మహా దీపోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. వేలాదిమంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని సామూహిక దీపారాధన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి అనుగ్రహ భాషణం చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో వరుసగా మూడోసారి విశాఖలో కార్తీక మహాదీపోత్సవాన్ని టీటీడీ నిర్వహించడం ఇక్కడి ప్రజల అదృష్టమన్నారు. భక్తుల చెంతకు భగవంతుడు అన్న నినాదంతో దేశవ్యాప్తంగా శ్రీవెంకటేశ్వర వైభవోత్సవాలు, శ్రీనివాస కళ్యాణాలు, కార్తీక దీపోత్సవాలను టీటీడీ నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రానికి కేంద్రంగా మారనున్న విశాఖ నగరానికి శ్రీవారి అనుగ్రహం ఉండాలన్న కోరికతో స్థానిక ప్రజలు టీటీడీని సంప్రదించడం, వారు అంగీకరించడం సంతోషకరమన్నారు. టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, సుందర విశాఖ సాగర తీరంలో అశేష భక్తజనంతో కార్తీక దీపోత్సవం జరుపుకోవడం పూర్వజన్మ సుకృతమన్నారు. హైందవ సాంప్రదాయంలో కార్తీక మాసానికి విశేష ప్రాముఖ్యం ఉందని, పూజాధికాలు పాటించిన వారు దైవ కృపకు పాత్రులవు తారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహ న్‌రెడ్డి ఆదేశాల మేరకు హిందూ ధర్మ ప్రచారంతో హైందవ ధర్మాన్ని ప్రపంచ నలుమూలలా పెంపొం దిస్తున్నామని చెప్పారు. అనకాపల్లి, రంప చోడవరంలోని దళిత, గిరిజనవాడల్లో మారుమూల పల్లెల్లో కూడా శ్రీవారి కళ్యాణ మహోత్సవాలు జరిపామని వివరించారు. టిటిడి ఆస్తుల విషయంలో తమ ప్రభుత్వం పారదర్శకంగా ఉందని, రూ. 15వేల కోట్ల నగదు, 10 వేల కేజీల బంగారాన్ని బ్యాంకుల్లో జమ చేశామన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించిన నిర్వాహకులకు అభినం దనలు తెలిపారు. విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేం ద్ర సరస్వతి మహాస్వామి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి దైవాన్ని దగ్గరకు చేరుస్తున్న టిటిడి కృషిని కొనియాడారు. మన ఆంధ్రాలో తిరుపతి మహా క్షేత్రం ఉండడం రాష్ట్ర ప్రజల అదృష్టమని, ఏ క్షేత్రం చేయనంతగా టిటిడి హిందూ ధర్మాన్ని ప్రచారం చేస్తుందని కొనియాడారు.





### ఘనంగా కార్తీక దీపోత్సవం



విశాఖ సాగర తీరంలో సోమవారం సాయంత్రం కార్తీక దీపోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. ముందుగా ఎస్వీ వేద విశ్వవిద్యాలయం వేదపండితులు శ్రీఫణి యాజులు బృందం వేదస్వస్తి వినిపించారు. పండితులు డాక్టర్ పివిఎస్ఎస్ మారుతి స్వాగతం, సందర్భ పరిచయం చేశారు.





### ఆకట్టుకున్న నృత్య రూపకం

కార్తీక దీపోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్రమంలో ప్రదర్శించిన దీపలక్ష్మీ నమోస్తుతే నృత్య రూపకం భక్తులను అద్యంతం ఆకట్టుకుంది. దీప ప్రాశస్త్యాన్ని కళ్లకు కట్టేలా కళాకారులు అద్భుత ప్రదర్శన ఇచ్చారు. దీప మంత్రం 9 సార్లు భక్తులతో పఠింపజేసి సామూహిక లక్ష్మీ నీరాజనం సమర్పించారు. భక్తుల గోవిందనామ స్మరణతో విశాఖ సాగర తీరం మారుమ్రోగింది. టిటిడి ఈవో ధర్మారెడ్డి పాల్గొన్న ఈ కార్యక్రమంలో టీటీడీ జెఈఓ సదాభార్గవి, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, వేదాచల దీక్షితులు, మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్సీ వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాస్, అదీప్‌రాజ్, జిల్లా కలెక్టర్ మల్లికార్జున, టీటీడీ సీవీఎస్ఓ నరసింహ కిషోర్, ఎస్వీబీసీ సీఈఓ షణ్ముఖ కుమార్, మాజీ సీఈఓ సురేష్‌కుమార్, దాతలు రాజేష్, హిమాంశు ప్రసాద్, కృష్ణప్రసాద్ బృందం కార్య క్రమ నోడల్ ఆఫీసర్లు ఎస్ఈ2 జగదీశ్వరరెడ్డి, డిఇ రవిశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## నాటక గ్రంథాలయంలో జాతీయ వారోత్సవం

**అల్లిపురం, నవంబర్ 14, ప్రభాతవార్త**



జాతీయ గ్రంథాలయ వారోత్సవాన్ని నగరంలోని రంగసాయి నాటక గ్రంథాలయం పాటించింది. భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వారం రోజులు పాటు దేశవ్యాప్తంగా నిర్వహించే గ్రంథాలయం కూడా భాగస్వామ్యం అయింది. సోమవారం ఉదయం నాటక గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో పలువురు నటీనటులు పాల్గొన్నారు. నాటక గ్రంథాలయం వ్యవస్థాపకులు బాదంగీర్ సాయి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ ఎన్ఎస్ఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం పంతులు రాసిన చమత్కార రత్నావళి, కన్యాశుల్కం వ్యవహార ధర్మబోధిని నాటకాలకు సంబంధించి చర్చ నిర్వహించారు. సీనియర్ నటులు పిసి హెచ్ నాయుడు, ఎం శివజ్యోతి ఆంధ్రకళాపరిషత్ రంగస్థలం విభాగం పూర్వపు విద్యార్థులు సందీప్, మహిళా నటీమణులు, సహాయ గ్రంథ పాలకులు జమ్మా చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వం సమ్మిళితం బాలలందరికీ అందిద్దాం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.గోపి

**ప్రభాతవార్త, విశాఖపట్నం**



ఆంధ్రప్రదేశ్ ప్రో చైల్డ్ గ్రూప్, విశాఖ ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్ రూపొందించిన పోస్టర్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. గోపి జిల్లా కోర్టులోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఐక్య రాజ్యసమితి బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా కళల ద్వారా పిల్లలలో మార్పు తీసుకువొచ్చే ప్రయత్నాలు చేయడం అభినందనీయమన్నారు. జిల్లా న్యాయ సేవల విభాగం కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కె కె వి. బులి కృష్ణ పిల్లలందరూ సమానం, అందరూ కలిసి ఆడి, పాడాలి అనే భావంతో పోస్టర్‌ను రూపొందించడం బావుందన్నారు. ఈ కార్యక్రమంలో ధరణి సంస్థ కార్యదర్శి, కార్టూనిస్టు బి. హరి వెంకటరమణ, కెన్ ఫౌండేషన్ పి. సంతోష్, సమాజహిత సంస్థ అధ్యక్షులు కెవి ఎస్ నరసింహం, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## బిచ్చగాడి గొప్ప మనసు... వేల రూపాయలు విరాళం

**అల్లిపురం, నవంబర్ 14, ప్రభాతవార్త**



ఎన్ని కోట్లు సంపాదించిన పిల్లికి కూడా భిక్షం పెట్టని వాళ్లున్న సమాజంలో బిచ్చం ఎత్తుకుంటూ కొన్ని వేల రూపాయలను విరాళంగా ఇచ్చాడు విశాఖపట్నానికి చెందిన ఓ బిచ్చగాడు అతడి మంచి మనసును అర్థం చేసుకున్న వాళ్లంతా శభాష్ అని మెచ్చుకుంటున్నారు. తను మరో నలుగురికి ఆదర్శమంటూ కితాబాస్తున్నారు. భిక్షాటన చేస్తూ జీవిస్తున్న ఆ వ్యక్తి తన భవిష్యత్ గురించి ఆలోచించకుండా తన సంపాదనలో కొంత మొత్తాన్ని దానం చేస్తుండేవాడు యాచకుడి పూర్తి వివరాల్లోకి వెళ్తే ఉత్తరప్రదేశ్‌కు చెందిన పురందర్ 14ఏళ్ల క్రితం విశాఖ నగరానికి వలస వచ్చాడు అప్పటినుంచి నక్కవానిపాలెంలోని ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయ వెనుక ఉన్న స్నానాలు గదినే నివాసంగా మార్చుకుని జీవితాన్ని గుడుపుతున్నాడు తన పొట్ట నింపుకునేందుకు ఆ ఆలయం వద్దనే భిక్షాటన చేస్తున్నాడు. తన దుస్తులతో పాటు తాను సంపాదించిన నగదును కూడా ఆ బాత్ రూమ్‌లో దాస్తుంటాడు అయితే ఇటీవల ఆలయ పూజారి బాత్‌రూమ్‌లో ఉన్న పురంధర్ బట్టలను ఇతర సామాగ్రిని బయటకు విసిరేశాడు మూటలో ఉన్న నగదు చెల్లాచెదురుగా పడిపోయింది. అలా పడిన డబ్బులను చూసి పూజారి సహా అక్కడ ఉన్నవారు షాక్ తిన్నారు. వెంటనే ఆలయ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారులు యాచకుని ఆరా తీశారు. దీంతో పురంధర్ దగ్గర ఉన్న డబ్బులు భక్తుల ధర్మం చేసిందేనని తేలింది మొత్తాన్ని లెక్కించగా లక్షరూపాయలకు పైగా నే ఉంది దీంతో పురంధర్ అందులోని సగం సొమ్మును స్వామి వారికి విరాళంగా సమర్పించాడు. రూ. 50వేల విలువైన నాణేలను హుండీలో వేశారు. మిగిలిన సగం తనకు అనారోగ్యం చేస్తే వైద్య ఖర్చుల కోసం దాచుకుంటానని వెల్లడించాడు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 37 ఫిర్యాదులు





**(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)**

విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు స్పందన కార్యక్రమాన్ని అడ్మిన్ ఎడిసిపి ఏమార్కే రాజు సోమవారం విశాఖ సిటీ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. అన్నీ పోలీస్ స్టేషన్లలో జరిగిన స్పందన కార్యక్రమాలను సీపీ సిహెచ్.శ్రీకాంత్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించారు. అందులో భాగంగా అడ్మిన్ ఎడిసిపి ఏమార్కేరాజు స్వయంగా స్పందన పిటిషనర్లతో మాట్లాడి ఫిర్యాదులను పరిశీలించారు. తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో ప్రజలు కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయానికి సంబంధించిన 37 ఫిర్యాదులను అందజేశారు.

## చాచా నెహ్రూ 133వ జయంతి కార్యక్రమాలు

### -ఆధునిక భారత రూపకర్తకు జేజేలు.. ఘన నివాళులు- రాజీవ్‌గాంధీ మానవసేవ జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల

**అల్లిపురం, నవంబర్ 14, ప్రభాతవార్త**



శ్రీ గాయిత్రి వేల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో ప్రకృతి చికిత్సలయం మహారాణిపేట ఆవరణలో జరిగినీ కార్యక్రమంలో పాల్గొన్న రూపాకుల రవికుమార్, డా.లక్ష్మీనారాయణ మందుగా చాచా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ నెహ్రూకి పసిపిల్లల అంటే తగని మక్కువ అని వీరి పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. స్వాతంత్ర్య అనంతరం దేవ తొలి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి ఆనాటి దేశ స్థితిగతులను గాడిన పెట్టారని అన్నారు. నవంబర్ 14, 1889వ సంవత్సరంలో మోతిలాల్‌నెహ్రూ స్వరూపారాణిలా ప్రథమ సంతానంగా జన్మించారని అన్నారు. డా.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జాతీయ స్వాతంత్ర్య ఉద్యమంలో నెహ్రూ భూమిక అధికమని మహాత్ముని అడుగుజాడల్లో నడిచారని అన్నారు జైలు జీవితం గడిపారని, కాం గ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారని అన్నారు. ప్రజా ఆకర్షణ నేతగా పేరుగాంచారిన ప్రధానిగా అనేక సంస్కరణలు చేశారని అన్నారు. కార్యక్రమంలో డా.ఎస్ శ్రీలక్ష్మి,ఎంఎస్ఆర్ స్వామి నిర్మాల, సిహెచ్ శైలజా, మల్లేశ్వరి, వి రమణమ్మ, పి శ్రీనివాస్, హరి, ఎస్ మహేష్, ఎస్ చాతుర్య, క్షీరాబ్ధి, దుతి, గేదెల శ్రీహరి, రమణ, రాము, మంగ, కొండమ్మ, బంగారమ్మ పాల్గొన్నారు. అనంతరం అందరికీ పండ్లు, స్వీట్స్ పంచారు.

## డిసెంబర్ 17న గీతం పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**రుషికొండ, నవంబర్ 14, ప్రభాతవార్త**




గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 2001 సంవత్సరం నుంచి 2007 సంవత్సర కాలంలో వివిధ కోర్సులు అభ్యసించి దేశ, విదేశాలలో ఉన్నత స్థానాలలో నిలిచిన పూర్వవిద్యార్థులకు డిసెంబర్ 17వ తేదీన హోమ్ కమింగ్ 2022 పేరిట అంతర్జాతీయ సమ్మేళనం ఏర్పాటుచేస్తున్నట్లు గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీధర్ తెలిపారు. 42 సంవత్సరాల గీతం సుదీర్ఘ చరిత్రలో దాదాపు లక్ష మందికి పైగా విద్యార్థులు వివిధ కోర్సులను పూర్తిచేసి ప్రముఖ సంస్థలలో కీలక స్థానాలకు ఎదిగారని అమెరికా తదితర దేశాలలో గీతం పూర్వ విద్యార్థి సంఘాల చైతన్యవంతంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యార్థులకు మార్గదర్శకం వహించడంతో పాటు సిలబస్ రూపకల్పనలో నూతన అంశాలపై పూర్వ విద్యార్థుల విలువైన సూచనలు పరిగణలోకి తీసుకుంటున్నామన్నారు. పూర్వ విద్యార్థుల కోసం ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పామని తెలిపారు. గీతంలోని గ్రంథాలయం ఇతర మౌలిక సదుపాయలు పూర్వ విద్యార్థులు ఉపయోగించుకునేలా ఐడి కార్డు ఉపకరిస్తోందన్నారు. 2019లో నిర్వహించిన గీతం హోమ్మకమింగ్ ఉత్సవానికి 1500మందికి పైగా పూర్వవిద్యార్థులతో జరిగే హోమ్‌కమింగ్-2022 లో భాగంగా క్రీడా, సాంస్కృతిక పోటీలు, గీతం సందర్శన, అధ్యాపకులతో ముఖాముఖి భవిష్య ప్రణాళికపై చర్చలు నిర్వహిస్తామన్నారు. గీతం హోమ్‌కమింగ్ -2022 సమ్మేళనంలో పాల్గొన దలచిన పూర్వవిద్యార్థులు గీతం వెబ్‌సైట్‌ను పరిశీలించవచ్చునన్నారు. పూర్తి సమాచారం కోసం మొబైల్ 7842530045 సంప్రదించాల్సిందిగా సూచించారు.

## జగనన్న గృహాలు అర్హులకే అందాయని దీన్ని రాజకీయం చేయడం తగదు : వైసీపీ నాయకుల వెల్లడి

**అనకాపల్లి, ప్రభాతవార్త**

పిసినగాడ పంచాయితీ 371, 372 సర్వే నంబర్‌లో నిర్మాణం జరుగుతున్న గృహాల వద్ద వైసీపీ నాయకులు దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో నివాళులు అర్పించారు. జగనన్న గృహాలలో అవినీతి జరుగుతుందని జనసేన నాయకులు పరుచూరి భాస్కర్ ఆధ్వర్యంలో జగనన్న గృహాల వద్దకు వచ్చి నిరసన తెలిపారు. ఇది సరికాదని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కుల మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకే ఇంటి పట్టాలు అందాయని సోమవారం జరిగిన కార్యక్రమంలో వైసీపీ నాయకులు తెలిపారు. పిసినగాడ పంచాయితీ పరిధిలోనీ రామాపురం బిఆర్‌టి కాలనీ, వరామభద్ర పురం, కాలనీలలోని ఇల్లు లేని నిరుపేదలకు గృహాలు అందాయని మంత్రి అమర్నాథ్ సహకారంతో మరికొంత మందికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. లబ్ధిదారుల అందరూ వారి పట్టాలుతో సిద్ధంగా ఉన్నారని అన్నారు. అవనీతికి తావులేని కాలనీ నిర్మాణం జరుగుతుందని, అభివృద్ధి నీ అడ్డుకొకండి అని హితవు పలికారు. కార్యక్రమంలో పేదిశెట్టి రమేష్, సర్పంచ్ యల్లపు రమేష్, ఎమ్ పి టి సి మొల్లెటి శివాజీ, బుద్ధ నాగేష్, భీశెట్టి తాతారావు, దొడ్డి కుమార్‌రాజా, దాడి రామకోటి పోలిశెట్టి ఈశ్వరరావు, నీలకంఠ లక్ష్మీ కీర్తి లక్ష్మీ, ఇల్ల లబ్ధిదారులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **Vanka Shiva Kumar,** residing at D.No. 6-21-11/2, Skyline Vaibhavam Apartments, Flat No. 202, East Point Colony, Visakhapatnam. My son name changed from **VANKA SRI ABHAYA PHANI KRISHNA BHARAT KUMAR** (Old Name) to **VANKA BHARATH KUMAR** (New Name). Henceforth my son is being called as **VANKA BHARATH KUMAR** (New Name) S/o Vanka Shiva Kumar for all purpose.

## మధుర జ్ఞాపకాల ఆత్మీయ కలయిక

**అగనంపూడి, ప్రభాతవార్త**

లంకెలపాలెం, ఆదివారం జడ్పీహెచ్ స్కూల్ 1092-93 బ్యాచ్ విద్యార్థులు 30ఏళ్ల తర్వాత రెండవసారి ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకొని ఆనాటి మధుర అనుభూతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అగనంపూడి ఇండస్ట్రీయల్ పార్క్ ఆనుకొని ఉన్న మామిడి వనంలో వేదికగా చేసుకొని అద్యంతం ఆటపాటలతో మధుర జ్ఞాపకాలతో సంతోష సాగరంలో మునిగితేలారు. కొందరు విద్యార్థులు మాట్లాడుతూ వారి జీవనశైలి గుర్తు చేసకుంటూ జీవితాలకు జ్ఞానమార్గాలు కావచ్చు, మనిషి ఎదుగుదల సంస్కారం మంచి మర్యాద చదువుకున్న చదువు మీద ఉన్న పరసరాల మీద తల్లిదండ్రుల పెంపకం మీద వారి జీవశైలి మీద వారి గుణగణాలు మీద ఆధారపడి ఉంటాయి ఇవన్నీ కలిసోచ్చిన బయట సమాజం కలిసి రాకపోయినా పరిస్థితులు భిన్నంగా ఉన్న దీనికి తోడు అర్థిక పరమైన ఆటంకాలు కూడా ఉన్న వీటన్నిటిని అధిగమించి ఎదురొచ్చిన సమస్యలను ధైరంగా ఎదుర్కొని సాహసంతో ముందుకు కొనసాగాలని వారి భావాలను అందరితో పంచుకున్నారు.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**ఎ.యు. క్యాంపస్ బ్రాంచ్ (10561)**
దత్ ఐల్యాండ్ ఎదురుగా, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం. ఫోన్: 8500536748

**స్వాధీనత ప్రకటన**

[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎయు క్యాంపస్ బ్రాంచ్, విశాఖపట్నం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 30/08/2022వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 34,22,793.86 (అక్షరాల ముప్పై నాలుగు లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల తొంభై మూడు రూపాయలు మరియు ఎనభై ఆరు పైసలు)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): **శ్రీ తోటకూర రామరాజు, తండ్రి: వెంకట రామ్మూర్తి** వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **14-11-2022 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎయు క్యాంపస్ బ్రాంచ్, విశాఖపట్నం వారికి చెల్లించవలసిన బకాయి రూ. 34,22,793.86 (అక్షరాల ముప్పై నాలుగు లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల తొంభై మూడు రూపాయలు మరియు ఎనభై ఆరు పైసలు)** + తేది. 30.07.2022 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

జివిఎమ్‌సి పరిధి, విశాఖపట్నం, ద్వారకానగర్ సబ్-రిజిస్ట్రీ, మద్రిపాలెం గ్రామం, కరాస ఏరియా, పాత సర్వే నెం. 124/1 భాగం, ప్రస్తుత సర్వే నెం.124/1బి3, మునిసిపల్ అసెస్‌మెంట్ నెం.100005/11779, ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నెం.1111281712321630, నెం.58-9-114/8, మొత్తం 229 చ.గ.లు లేదా 191.480 చ॥మీ॥ల విస్తీర్ణంలో అవిభాజ్యమైన మరియు అనిర్దేశపు 13 చ.గ.లు లేదా 10.86 చ.మీ. వాటాతో "సాయి లక్ష్మి గోల్డెన్ నివాస్" నాల్గవ అంతస్తులో 921 చ॥అ॥ ప్లింత్ ఏరియా గల ఫ్లాట్ నెం.501 శ్రీ తోటకూర రామరాజు పేరున గలదు (సేల్ డీడ్ నం: 3833/2017). స్థలానికి హద్దులు: తూర్పు: ఎ. హేమలత యొక్క ఫ్లాట్ నెం.11 (35 అడుగులు లేదా 10.67 మీటర్లు), దక్షిణం: వాసుదేవరావు ఫ్లాట్ నెం.6 (59 అడుగులు లేదా 17.98 మీటర్లు), పశ్చిమం: 20 అడుగుల వెడల్పు రహదారి (35 అడుగులు లేదా 10.67 మీటర్లు), ఉత్తరం: కార్యనిర్వాహకుల ఫ్లాట్ నెం.8 (59 అడుగులు లేదా 17.98 మీటర్లు), **నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.501కు హద్దులు:** తూర్పు: మెట్లు మరియు ఉమ్మడి వరండా, దక్షిణం: బహిరంగ ప్రదేశం, పశ్చిమం: బహిరంగ ప్రదేశం, ఉత్తరం: బహిరంగ ప్రదేశం.

**తేది: 14.11.2022** సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
**ప్రదేశం: విశాఖపట్నం** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

Bank of Baroda

ఆర్ ఓ స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, రీజినల్ ఆఫీస్: 10-1-44/10&11, 4వ అంతస్తు, పీజే ప్లాజా, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం-03, e-mail: sarvis@bankofbaroda.com

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన**

(APPENDIX- IV-A రూల్ 6(2) & 8(6) చూడుము)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలు క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా **ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు(లు)**లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడి **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క బకాయి మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే"** మరియు **"ఏదైతే ఉన్నదో అదే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ చెప్పబడినది.

| వ. నెం. | ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు)/తనఖాదారుల పేర్లు మరియు చిరునామా | స్థిరాస్తి వివరములు | మొత్తము బకాయి | ఇ-వేలం తేది మరియు సమయం | రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల | స్వాధీనత స్వభావం: | ఆస్తులు తనిఖీ తేదీ మరియు సమయం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | 1. మెస్సర్స్ ఎబిసి బిల్డర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ తెలి ఇస్సాక్ రత్నాకర్, డి. నెం. 43-7-27, రైల్వే న్యూ కాలనీ, విశాఖపట్నం - 530016. 2. శ్రీ తెలి ఇస్సాక్ రత్నాకర్ (పార్ట్‌నర్) మెస్సర్స్ ఎబిసి బిల్డర్స్, డి. నెం.43-7-27, రైల్వే న్యూ కాలనీ, విశాఖపట్నం - 530016. 3. శ్రీమతి తెలి విజయ కుమారి (పార్ట్‌నర్), భర్త : తెలి ఇస్సాక్ రత్న కుమార్, మెస్సర్స్ ఎబిసి బిల్డర్స్, డి. నెం.43-7-27, రైల్వే న్యూ కాలనీ, విశాఖపట్నం - 530016. 4. శ్రీ హనుమంతు లజపతిరాయ్ (హామీదారు) మెస్సర్స్ ఎబిసి బిల్డర్స్, తండ్రి : హనుమంతు వెంకట కృష్ణారావు, నివాసం : మద్రి చెన్నారెడ్డి, హ్యూమన్ రిసోర్స్ సెంటర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్. వేరొక చిరునామా : డి. నెం. 10-5-16, 21సి, శ్రీనిధి కాంపౌండ్, కైలాష్ మెట్ట, విశాఖపట్నం - 530003. | విశాఖపట్నం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు విశాఖట్నం, మధురవాడ ఆఫీసు సబ్ జిల్లా రిజిస్ట్రేషన్‌లో, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మధురవాడ గ్రామంలోని సర్వే నెం. 150/1 నుండి 7, 153/1, 2, 151/1 నుండి 11, 154/1 నుండి 4, 156/1 నుండి 3, 158/పి లను కలుపుతూ వుడా ఎల్.పి. నెం. పి.ఆర్.19/86 యొక్క ప్లాట్ నెం.71లోని 300 చ॥గ॥లు లేదా 250.840 చ॥మీ॥ల విస్తీర్ణం గల యావత్తు ఖాళీ స్థలం. **హద్దులు : తూర్పు** : ప్లాట్ నెం.70, **పడమర** : ప్లాట్ నెం.72, **ఉత్తరం** : ప్లాట్ నెం.64, **దక్షిణం** : 30 అ॥ వెడల్పు రోడ్డు. **కొలతలు : తూర్పు భాగం** : 60 అ॥ లేదా 18.28 మీ॥లు, **పడమర భాగం** : 60 అ॥ లేదా 18.28 మీ॥లు, **ఉత్తర భాగం** : 45 అ॥ లేదా 13.71 మీ॥లు, **దక్షిణ భాగం** : 45 అ॥ లేదా 13.71 మీ॥లు., | రూ.65,14,091.68 పై. (అక్షరాల అరవై ఐదు లక్షల పద్నాలుగు వేల తొంభై ఒక్క రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే) + తేది.24-05-2022 నుండి చెల్లింపుచేయు తేది వరకు వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. | 15-12-2022 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును) | రిజర్వు ధర: రూ.75,00,000/- (అక్షరాల డెబ్బై అయిదు లక్షల రూపాయలు మాత్రమే) ధరావతు: రూ.7,50,000/- (అక్షరాల ఏడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) బిడ్ పెంపుదల: రూ.50,000/- (అక్షరాల యాభై వేల రూపాయలు మాత్రమే) | భౌతిక | 07-12-2022 ఉ॥11.00 గం.ల నుండి సా॥04.00 గం.ల వరకు |
| 2. | 1. మెస్సర్స్ లార్వెన్ ఇంటీరియర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : కె. సూరిబాబు & పార్ట్‌నర్ : శ్రీ హెచ్.వి.ఎస్. ప్రసన్న కుమార్, డి.నెం. 9-1-222, సిబిఎమ్ కాంపౌండ్, విశాఖట్నం - 530020. 2. శ్రీ కె. సూరిబాబు (పార్ట్‌నర్) మెస్సర్స్ లార్వెన్ ఇంటీరియర్స్, డి.నెం. 9-1-222, సిబిఎమ్ కాంపౌండ్, విశాఖట్నం - 530020. 3. శ్రీ హెచ్ వి ఎస్ ప్రసన్న కుమార్ (పార్ట్‌నర్) మెస్సర్స్ లార్వెన్ ఇండీరియర్స్, డి. నెం. 10-5-16, 21సి, శ్రీనిధి కాంపౌండ్, కైలాస్ మెట్ట, విశాఖపట్నం - 530003. 4. శ్రీ హనుమంతు లజపతిరాయ్, డి. నెం. 10-5-16, 21సి, శ్రీనిధి కాంపౌండ్, కైలాస్ మెట్ట, విశాఖట్నం - 530003. | విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం రిజిస్ట్రేషన్ ఆఫీస్, భీమునిపట్నం మండలం, రేఖవానిపాలెం గ్రామ పంచాయితీ, మూలకుద్దు గ్రామం పరిధిలో ఎస్.నెం.3/2సి లోని ఎ. 1.36 సెంట్ల భాగంలో ఎ.0.40 సెంట్లు లేదా 1936 చ॥గ॥లు లేదా 1626.24 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణం. **హద్దులు : ఉత్తరం** : గెడ్డ మరియు భీమిలి టు తగరపువలస 80 అ॥ రోడ్డు, **దక్షిణం** : 12 అ॥ల దారి మరియు మల్లేటి గురువులు, బుడుపన వెంకాయమ్మ గార్లకు చెందిన బీడు భూమి, **తూర్పు** : సమ్మిటి తమ్మయ్య గారికి చెందిన బీడు భూమి, **పడమర** : హనుమంతు వెంకట సూర్య ప్రసన్న కుమార్ గారికి చెందిన బీడు భూమి. | రూ.40,60,812/- (అక్షరాల నలభై లక్షల అరవై వేల ఎనిమిది వందల పన్నెండు రూపాయలు మాత్రమే) + తేది.01-05-2016 (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత చెల్లించిన రూ.20 లక్షలు మినహాయించి) నుండి చెల్లింపుచేయు తేది వరకు వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. | 15-12-2022 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును) | రిజర్వు ధర: రూ.70,00,000/- (అక్షరాల డెబ్బై లక్షల రూపాయలు మాత్రమే) ధరావతు: రూ.7,00,000/- (అక్షరాల ఏడు లక్షల రూపాయలు మాత్రమే) బిడ్ పెంపుదల: రూ.50,000/- (అక్షరాల యాభై వేల రూపాయలు మాత్రమే) | భౌతిక | 07-12-2022 ఉ॥11.00 గం.ల నుండి సా॥04.00 గం.ల వరకు |

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్ సైట్ :https://www.bankofbaroda.in/e-auction.htm నందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి మరియు https://ibapi.in కూడ చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు **అధీకృత అధికారి: శ్రీ కె.వి.ఎన్. రవికాంత్, ఫోన్ : 7995565216 & 88977 20236** నందు సంప్రదించగలరు.

**తేది : 14-11-2022, ప్రదేశం : విశాఖపట్నం** సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

## సీతం కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు




**మాధవధార, నవంబర్ 14 ప్రభాతవార్త**

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం జరిగింది. ఈ వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు జరుపబడును. వారోత్సవాలలో భాగంగా మొదటి రోజు ఉపాధ్యాయలకి, విద్యార్థుల కి క్విజ్ నిర్వహించటం జరిగింది. గ్రంధాలయల యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ స్థానిక గాజులరేగలో గల ప్రభుత్వ పాఠశాలలో 500 వరకు విద్యార్థులకి పుస్తకాలను పంచిపెట్టటం జరిగింది. గ్రంధాలయల యొక్క విశిష్టతను వివరిస్తూ తరచు గ్రంధాలయాలను వినియోగించు కోవటం వలన మనం కోరుకున్నది సాధించవచ్చు అని సీతమ్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణరావు అన్నారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తునందుకు సత్య కళాశాలల సెక్రటరీ, కరెస్పాండంట్ డా.బొత్స ఝాన్సీ లక్ష్మి, చైర్మన్ బొత్స సత్యన్నారాయణ తమ అభినందనలతో సందేశాలు పంపించారు. ప్రిన్సిపాల్ డా.డి.వి.వి. రామ్మూర్తి, లైబ్రరియన్ డా.ఎల్.సత్యవతి, సీతం లైబ్రరీ కమిటీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

**మాధవధార, నవంబర్ 14 ప్రభాతవార్త**



చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాల భావన విద్యాలయంలో బాలల దినోత్సవం జరిగింది. బాలభాను విద్యార్థులు వివిధ రకాల భారత జాతీయ నాయకుల వేషధారణలో ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమానికి బాలభాను ప్రధానోపాధ్యాయురాలు శుభశ్రీ, ఉప ప్రధానోపా ధ్యాయురాలు మనోరమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత సనపల అప్పలస్వామి మృతి



**మాధవధార, నవంబర్ 14 ప్రభాతవార్త**

టీడీపీ నేత సనపల అప్పల స్వామి గుండెపోటుతో సోమవారం ఉదయం మాధవధారలో మృతి చెందారు. సోమవారం సాయంత్రం మాధవదార స్మశానం దగ్గర అంత్యక్రియలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సీ ఓ.రామారావు, కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, ఆర్.వెంకట రమణ, 50వ వార్డు టిడిపి అధ్యక్షుడు సనపల వర ప్రసాద్, ఉన్నతాధితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో సినిమా షూటింగ్ సందడి

**చింతపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త**



చింతపల్లి ఏజెన్సీ ప్రాంతంలో సినిమా షూటింగ్ సందడి నెలకొంది. కార్తీక సోమవారం సందర్భంగా స్థానిక ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శ్రీ పాద క్రియేషన్స్ బ్యానర్లో (వింటేజ్ పిక్చర్) సరయు తలశిల ప్రెజెంట్ వారి తుఫాన్ హెచ్చరిక అనే సినిమాను వైసిపి సీనియర్ నాయకుడు చింతకాయల సన్యాసి పాత్రుడు(జెమీల్) ముహూర్తపు షాట్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు జగదీష్ కె కె మాట్లాడుతూ చిత్రంలోని సన్నివేశాలను అల్లూరి జిల్లా మన్య ప్రాంతంలోని చింతపల్లి, లమ్మసింగి, జి.మాడుగుల, పాడేరు పరిసర ప్రాంతాల్లో సుమారు 40 రోజుల పాటు సినిమా షూటింగ్ సాగుతుందన్నారు. చిత్రం మొత్తం మన్య ప్రాంతంలోని ఒక యువకునికి సంబంధించినదన్నారు. అన్నీ ఉంటే ఎవరైనా, ఏమైనా చేయగలరు. ఏమీ లేని వాడు కూడా తనని తాను గెలిపించుకోవాలంటే ఎలా చేస్తే సమస్యల నుంచి బయట పడి విజయం సాధిస్తాడు అనే దాని పైనే చిత్రం షూటింగ్ జరుగుతుందన్నారు. సిటీలో ఉన్నవాడికి మంత్రి, ఎమ్మెల్యేలు సహకరిస్తారు. అటువంటి వాడు ఏమైనా చేయగలడు. ఒక కొండ ప్రాంతంలో వున్న వాడికి ఎవరి సహకారం ఉండదు. అలాంటి వాడికి ఎదురయ్యే సమస్యలను ఎలా ఎదుర్కొంటాడు.. సమస్యల నుంచి ఎలా బయటకు రాబోతున్నాడు అనే దాని మీద ఈ సినిమా సాగుతుందన్నారు. ఈ చిత్రానికి 30కి పైగా చిత్రాలలో నటించిన కథానాయకుడు రాఖీ, కథానాయకురాలి గా బాలీవుడ్ నటి సుహాన, నిర్మాతలుగా డా.శ్రీనివాసకృష్ణ అనపు, డా.రజనీ కాంత్, సాహిత్యం శ్రీకాంత్, మాటలు అరుణ్ వీర, సంగీతం వంశీ కృష్ణ రేఖన పనిచేస్తున్నారని జగదీష్ తెలిపారు. ఈకార్యక్రమములో పసుపు లేటి వినాయకరావు, మాధవి దంపతపలు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కడుగుల గ్రామ పాఠశాలకు నాడు నేడు భూమి పూజ : ఎంపీపీ కుమారి

### ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు మత్స్యరస విశ్వేశ్వరరాజు

**గూడెంకొత్తవీధి నవంబర్ 14 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో రింతాడ పంచాయితీ పరిధిలో గల కడుగుల గ్రామంలో పాఠశాలలో నాడు నేడు శంకుస్థాపన కార్యక్రమం స్థానిక ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచ్ బొబ్బిలి లక్ష్మీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు, జడ్పీటిసి కిముడు శివరత్నం ముఖ్యఅతిథులుగా విచ్చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరావు మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్య వైద్యానికి పెద్దపీట వేసి గిరిజన ప్రాంతాల బడి ఈడు పిల్లలు ఉన్నతమైన విద్యను అభ్యసించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నాడు నేడు కార్యక్రమంతో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచన విధానం ఎంతో గొప్పదని కొనియాడారు. అనంతరం గూడెంకొత్తవీధి మండలం అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక మౌలిక సదుపాయాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం కీలకంగా వ్యవహరిస్తుందని హితవు పలికారు. అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి ప్రభుత్వాన్ని కొంతమంది గిట్టని నాయకులు విమర్శలు చేయడం తగదని ఆరోపించారు. వాస్తవాలను పరిగణంలోకి తీసుకొని విమర్శలు చేయాలని లేదంటే ఎన్నికలలో పోటీచేసి సత్తా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## రైతు భరోసా జమా కాని రైతుల వివరాలు సేకరించిన వ్యవసాయ సిబ్బంది

**గూడెంకొత్తవీధి నవంబర్ 14 ప్రభాతవార్త**




గూడెంకొత్తవీధి మండలంలో చిన్న అగ్రహారం గ్రామంలో రైతు భరోసా జమా కాని రైతుల గురించి వార్తాపత్రికలో ప్రచురితమైన చిన్న అగ్రహారం గ్రామానికి నోచుకోని రైతు భరోసా అనే శీర్షికపై స్థానిక సంబంధిత వ్యవసాయ అధికారులు స్పందించి రైతుల వివరాలను సేకరించడం జరిగింది. పాస్ పుస్తకాలు ఉన్నప్పటికీ రైతు భరోసా అందక పోవడంపై సమగ్ర విచారణ జరిపి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి రైతుల నగదు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. కొన్ని కొన్ని లోపాల కారణంగా కొంతమంది రైతులకు రైతు భరోసా అందలేదని వ్యవసాయ అధికారులు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఏ పరమేష్, అగ్రికల్చర్ అసిస్టెంట్ బాలకృష్ణ, వాలంటీర్ దేవదాస్, రైతులు పాల్గొన్నారు.

## 15న మెగా వైద్య శిబిరం

### అనారోగ్యంతో బాధపడుతున్న వారందరూ సద్వినియోగించుకోండి: ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

**గూడెంకొత్తవీధి నవంబర్ 14 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలం దారకొండ గ్రామ పరిధిలో మంగళవారం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. గ్రామీణ ప్రాంతం గిరిజన ప్రజలకి నాణ్యమైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో విశాఖపట్నం నుండి డాక్టర్ ఎలిసి ప్రసాద్, బృందంతో పాటు అన్ని రకాల వ్యాధులకు వైద్యనిపుణులు వస్తున్నారని గూడెం మండల కేంద్రానికి దగ్గరలో ఉండే దారకొండలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని ఈ వైద్య శిబిరానికి మండలంలో ఉన్నటువంటి వ్యాధిగ్రస్తులందరూ పాల్గొనాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. గుమ్మిరేవులు, దారకొండ, సప్పర్ల దుప్పులవాడ, సీలేరు గ్రామ పంచాయితీ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమం దారకొండలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## నిలిచిన బిఎస్ఎన్ఎల్ సేవలు... సచివాలయలలో అవస్థలు

**అనంతగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త**



మండలంలోని వాలాసి పంచాయితీకు బిఎస్ఎన్ఎల్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. డముకు నుండి వాలాసి పంచాయితీ వరకు బీబీఎన్ఎల్ ఫైబర్ లైను ఉంది. ముఖ్యంగా ఈ లైన్ ద్వారా సచివాలయాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించారు. అయితే మరల అదే సచివాలయాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ పునరుద్ధరించేందుకు బిఎస్ఎన్ఎల్ సిబ్బంది చర్యలు చేపడుతుండగా ఇటీవల ఎయిర్ టెల్ నెట్వర్క్ గుత్తేదారులు బిఎస్ఎన్ఎల్ ఫైబర్ను ధ్వంసం చేయడంతో సచివాలయాల్లో ఆన్లైన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ధ్వంసం చేసిన లైనును పునరుద్ధరించి ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలని సంబంధిత గుత్తేదారులకు తెలిపిన ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా సచివాలయంలో ఆన్లైన్ సేవలు అందక గిరిజనులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై బిబిఎన్ఎల్ ఎస్డిఈ రాజ్ కుమార్ను వివరణ కోరగా ప్రస్తుతం ఈ సమస్య తమ దృష్టికి వచ్చిందని సంబంధిత ఎయిర్టెల్ అధికారులతో మాట్లాడుతున్నామని వారు స్పందించకపోతే శాఖాపరమైన చర్యలు చేపట్టి సంబంధిత టెలికం సంస్థకు డిమాండ్ నోట్ పంపిస్తామని తెలిపారు.

## సమిద స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో మెడికల్ క్యాంపు

**అనంతగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త**




మండల కేంద్రంలో సోమవారం సమిద సంస్థ నిర్వహించిన మెడికల్ క్యాంపును స్థానిక మండల పరిషత్ అధ్యక్షురాలు శెట్టి నీలవేణి జడ్పీటీసీ దీసరి గంగరాజు స్థానిక సర్పంచ్ సోమేల రూతు సబ్ ఇన్స్పెక్టర్ కరక రాము ప్రారంభించారు. కార్యక్రమంలో మెడికల్ క్యాంపును ఉద్దేశించి ఎంపీపీ శెట్టి నిలవేణి జడ్పీటీసీ దీసరి గంగరాజు ఎస్ఐ రాము డాక్టర్ బుద్ధా సోమేశ్వరరావు మాట్లాడుతూ సమీద స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేస్తున్న ఇలాంటి మెడికల్ క్యాంపులను మారుమూల గిరిజన గ్రామాలలో కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసిన సమీద సంస్థను అభినందించారు. సమిద కార్యదర్శి దొడ్డి వీరభద్రరావు మాట్లాడుతూ మెడికల్ క్యాంపులో సుమారు 260 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశామన్నారు. పిల్లలు వృద్ధులు తీసుకోవలసిన జాగ్రత్తలు అదేవిధంగా సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. సంస్థ కోఆర్డినేటర్ దీసరి బుద్ధ రాజు సంస్థ అధ్యక్షులు పడాల రమణ ప్రసాద్ పాల్గొన్నారు.

## స్వయం కృషి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చలి కోట్ల పంపిణీ



**అనంతగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త**

మండలంలో కొండిభ పంచాయతీ, నడిమివలస మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విశాఖపట్నంకు చెందిన స్వయం కృషి ఆర్గనైజేషన్ వారు గిరిజన పేద విద్యార్థులకు ఏడు రకాల ఆట వస్తువులు 45 మంది విద్యార్థిని విద్యార్థులకు చలి కోట్లు స్వయం కృషి ప్రెసిడెంట్ ఉగ్గిన శ్రీనివాసరావు, సంగీత, వైస్ ప్రెసిడెంట్ భానుప్రియ, కృష్ణ చైతన్య, రజిని సునీత రాయుడు చిన్మాయి చేతుల మీదుగా పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరాజి మల్లేశ్వరరావు పాఠశాల చైర్మన్ జర్రా సీతారాం పాల్గొన్నారు.

## ఆగని శిశు మరణాలు.. పసి పిల్లల పాపం వైసిపి ప్రభుత్వానిదే

### మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

**ముంచంగిపుట్టు, నవంబర్ 14 ప్రభాతవార్త**



అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం జోలపుట్టు పంచాయితీ పోలిపుట్టు గ్రామంలో గడుతుల సుభాష్ చంద్రరావు కుమార్తె దీప్తిరాణి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పోలిపుట్టు గ్రామంలో చేరుకుని దీప్తిరాణి పార్థివ దేహాన్ని పూల మాల వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో శిశు మరణాలు పెరిగిపోతున్నాయని ఇటీవల కాలంలో పెదబయలు, హుకుంపేట డుంబ్రిగూడ మండలలో కూడ శిశు మరణాలు జరిగాయని శిశు మరణాలు కేవలం ప్రభుత్వ హత్యగానే భావిస్తున్నామని పసి పిల్లల మరణాలు ఇంత సంభవిస్తున్న కనీసం ప్రభుత్వం స్పందించటం లేదని ఎక్కడ చూసినా శిశు మరణాలు అధికంగా ఉందని ప్రభుత్వం స్పందించి తక్షణమే వైద్య నిపుణులతో పరీక్షలు చేయించాలని ఏజెన్సీలో శిశు మరణాలపై వైద్య నిపుణులతో అధ్యయనం చేయాలని కానీ కనీసం రాష్ట్ర వైసిపి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడ లేదని శిశు మరణాలపై కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని గిరిజన ప్రాంతంలో ఇన్ని మరణాలు సంభవిస్తున్న స్పందించకపోవడం చాలా దుర్మార్గమని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రటరీ జగత్ రాయ్, అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రీబాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, జొలపుట్ ఉప సర్పంచ్ బొడ్నాయిక్ రామచందర్, జోలపుట్టు మాజీ సర్పంచ్ వంతల రామస్వామి, మండల టీడీపీ సీనియర్ నాయకులు కిరసాని లైకొన్, నీలకంఠ పాత్రో, కిలో లైకొన్, కత్తి రాందాసు, కొచ్చొ రామరాజు, కిముడు రామదాసు, చెండా గోపాల్, బొడ్నాయుక్ రామరాజు, బోడ్నాయిక్ సుందర్ బి. సుకులాల్, బి.శ్యామ్, ప్రహాలధ్, గణపతి, నాగేశ్వరావు, రామమూర్తి, అరకు నియోజకవర్గ కో కన్వీనర్ శివ సాగర్, వార్డు మంబర్ కిల్లో రాంబాబు, మురళి టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిముడు గురు, కిరసాని కమల కుటుంబాలకు కిడారి పరామర్శ

**ముంచంగిపుట్టు, నవంబర్ 14 ప్రభాతవార్త**



అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం పనసపుట్టు పంచాయితీ కడుతుల గ్రామంలో కడుతుల కిముడు గురు, కిరసాని కమల ఇటీవల మరణించిన విషయం తెలిసిందే తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కడుతుల గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి వెంట మండల జనరల్ సెక్రటరీ జగత్ రాయ్, అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రీబాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, జొలపుట్ ఉప సర్పంచ్ బొడ్నాయిక్ రామచందర్, జోలపుట్టు మాజీ సర్పంచ్ వంతల రామస్వామి, మండల టీడీపీ సీనియర్ నాయకులు కిరసాని లైకొన్, నీలకంఠ పాత్రో, కిలో లైకొన్, కత్తి రాందాసు, కొచ్చొ రామరాజు, కిముడు రామదాసు, చెండా గోపాల్, బొడ్నాయుక్ రామరాజు,బోడ్నాయిక్ సుందర్ బి.సుకులాల్, బి.శ్యామ్, ప్రహాలధ్, గణపతి, నాగేశ్వరావు, రామమూర్తి, అరకు నియోజకవర్గ కో కన్వీనర్ శివ సాగర్, మురళి టీడీపీ కార్యకర్తలు టీడీపీ మాజీ సర్పంచ్ ముల్యా, కములు, రాందాసు, రాజు, త్రినాథ్, కృష్ణ గ్రామస్తులు టీడిపి కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

## రోజురోజుకు పెరుగుతున్న చలి...

### దట్టంగా కురుస్తున్న మంచు



**ముంచంగిపుట్టు, నవంబర్ 14 ప్రభాతవార్త**

ముంచంగిపుట్టు మండలంలో రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతూ వస్తుంది. గిరిజన గ్రామాలపై చలి పంజా విసురుతుంది. మంచు దట్టంగా కురుస్తుండడంతో రోజువారీ పనులకు వెళ్లే కూలీలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు గజగజ వణుకుతున్నారు. సాయంత్రం 4గం. నుంచి చలి మొదలు ఉదయం 10గం. వరకు చలితీవ్రత అధికంగా ఉంటుంది. చలి నుంచి ఉపశమనం పొందేందుకు గ్రామాల్లో చలి మంటలు వేసుకుంటున్నారు. సోమవారం ఉదయం 9గం. వరకు మంచు గ్రామాలపై కప్పబడి ఉంది. వాహనదారులు హెడ్లైట్లు వేసుకుని మంచులో రాకపోకలు సాగిస్తున్నారు. రోజువారి పనులకు వెళ్లే గిరిజనులు మంచు, చలితో నరకయాతన అనుభవించారు. మంచులో సూర్యుడు కూడా చంద్రుడు లాగా దర్శనమిస్తున్నాడు. వ్యవసాయ పనులు చేసే గిరిజన రైతులు చలి, మంచులోనే నూర్పులు చేస్తున్నారు. మత్స్యగెడ్డలో నాటు పడవలపై గిరిజనులు మంచులోనే గజగజ వణుకుతూ ప్రయాణాలు చేస్తున్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి

**అరకులోయ, నవంబర్ 14 ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలి, రాజనీతి శాస్త్ర విభాగం, జాతీయ సేవా పథకం యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపకులు చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ మొదటి దేశ ప్రధానిగా బాధ్య తలు నిర్వహించిన గొప్ప వ్యక్తి నెహ్రూ అని అన్నారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పి.నాగబాబు మాట్లాడుతూ దేశ స్వతంత్ర్యం కోసం అవిశ్రాంతంగా కృషి చేసి బ్రిటిష్ పాలకులు వెళ్లిన తర్వాత భారతదేశ అభ్యున్నతికి ఎంతగానో సేవలందించిన గొప్ప వ్యక్తి పండిట్ నెహ్రూ అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, ఎన్ఎస్ఎస్ పిఓవై విజయ లక్ష్మి అధ్యాపకులు డా.కె. పుష్పరాజు, పి.సుందరిరాణి, ఎవిఆర్ ప్రసాదరావు, ఎన్.నాగేశ్వరరావు, బి.గురవయ్య, ఎం.అనిత కుమారి, ఎస్.రాజు, జి.సంధ్యారాణి, ఎస్.అన్నపూర్ణ, పి.శోభన్, కె.గోపాల్కృష్ణ పాల్గొన్నారు.

## 15 నుంచి కుష్టు నిర్మూలన పథకంపై అవగాహన



**పి.ఎం.పాలెం, నవంబర్ 14 ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన వారి కార్యాలయంలో జాతీయ కుష్టు నిర్మూలన పథకం మీద ప్రజలకు అవగాహన కల్పించటం కొరకు 15 నవంబర్ నుండి 5 డిసెంబర్ వరకు ఇంటింటి సర్వే చేసి లెప్రసీ కేసులు గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. డా.కె.విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ ఈ లెప్రసీ కేసులు గుర్తించుట కొరకు విశాఖపట్నం జిల్లాలో 925 టీమ్స్ను వేయడం జరిగిందని ప్రతీ టీంలోను ఒక ఆశా కార్యకర్త, ఒక మగ వాలంటీర్ ఉంటారని మొత్తం 21,06,675 జనాభాని ఇంటింటి సర్వే చేసి శరీరంపై రాగి రంగు మచ్చలు, స్పర్శ, దురద లేకపోవుట, చెమట పట్టక పోవుట, చెవులపై, నొప్పి లేని బొడుపులు రావటం మొదలగు లక్షణాలు గలవారిని గుర్తించి సమీప ఆరోగ్య జిల్లా కేంద్రానికి తెలియచేయాలి. ఈ సర్వేలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది టీం సభ్యులకు సహకరించాలని విస్తృతంగా ప్రజల్లో అవగాహన కలుగచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డా.సత్యవాణి, న్యూక్లియాస్ వైద్యాధికారిణి, వైద్యులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**పాడేరు, నవంబర్14, ప్రభాతవార్త**



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సోమవారం కళాశాలలో గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో 14 నుండి 20 నవంబర్ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రంథా లయ పితామహుడు ఎస్సార్ రంగనాథ్ని స్మరించుకొని వారికి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనుము చిట్టి అబ్బాయి మాట్లాడుతూ గ్రంథాలయాల వలన విద్యార్థిని విద్యార్థులకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరు గ్రంథాలయాల్లో ఉన్న బుక్స్ను ఉపయోగించుకొని పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరచాలని సూచించారు. గ్రంథాలయ శాఖ విభాగ్యపతి అనిత, పి.మణి కుమార్ మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కళాశాలలో వారం రోజు లు రకరకాల ప్రోగ్రామ్స్ నిర్వహిస్తామని తెలియజేశారు. వ్యాసరచిన వక్తృత్వ పోటీలు పుస్తక ప్రద ర్శన పోటీలు నిర్వహిస్తామన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.ఆర్ రసూల్ సీనియర్ అధ్యాపకులు డా.వి.రమేష్ బాబు ఏ మురళీధర్ రావు పి సాంబమూర్తి పి కోటేశ్వరరావు అశ్విని రెడ్డి పి రమేష్ కుమార్ ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రేబాకలో సామూహిక కుంకుమ పూజలు

### ముఖ్యఅతిథిగా హాజరైన ఆదిపరాశక్తి క్షేత్ర పీఠాధిపతి



**నక్కపల్లి, నవంబరు 14 ప్రభాతవార్త**


మండలంలోని రేబాక గ్రామంలో గూడుపుమ్మతల్లి ఆలయ సన్నిధిలో కార్తీకమాసం మూడో సోమవారం సందర్భంగా అంబరాన్ని తాకే విధంగా సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. సర్పంచ్ సాధిరెడ్డి శ్రీను, ఎంపీటీసీ వెల్లంకి ధనలక్ష్మి కాసు బాబు ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. రేబాక, దోసలపాడు, రమణయ్యపేట, ముకుందరాజుపేట, గొడిచెర్ల, జి.జగన్నాధపురం, చీడిక, రామాపురం, గుల్లిపాడు, జానకీయంపేట తదితర గ్రామాల నుంచి వందల సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. సత్యనారాయణాచార్యులు, శ్రీపాద సత్యదేవశర్మ, గురుభవాని దవరసింగి రాంబాబు, కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి, దుర్గాదేవి, శివుడి పంచలోహ విగ్రహాలకు పంచామృతాభిషేకాలు చేశారు. అనంతరం మధ్యాహ్నం 3వేలమందికి అన్నదానం చేశారు.

**హిందువుగా జన్మించడం ఒక వరం**

**ఆదిపరాశక్తి క్షేత్రం పీఠాధిపతి నిత్యవిద్యానంద భారతీ స్వామి**

హిందువుగా జన్మించడం గొప్పవరమని, భారతదేశ హిందూధర్మం సనాతనమైనదని, ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయమని చిలకలూరిపేట ఆదిపరాశక్తి క్షేత్ర పీఠాధిపతి, భారతీయ హైందవ సనాతన ధర్మ అధ్యక్షులు నిత్య విద్యానంద భారతీ స్వామీజీ అన్నారు. రేబాక గ్రామంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో భక్తులనుద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. నేటి తరం పిల్లలకు మన ధర్మం, సంప్రదాయాల గురించి తెలియజేయాల్సిన బాధ్యత పెద్దలపై వుందన్నారు. పెద్దలను గౌరవించడం, భగవత్ ఆరాధన, వల్ల మనిషి గుణం మారుతుందని, సత్వగుణం అలవడుతుందని చెప్పారు. పంచభూతాల ఆరాధన అంటే ప్రకృతి ఆరాధనే అనే విషయాన్ని ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. 84 లక్షల జీవరాశుల్లో మానవజన్మ అరుదైనదని, ఇతరులకు సాయం చేయడం, మంచి మాటలు చెప్పడం, దేవుడికి పూజలు చేయడం వంటి అవకాశం ఈ జన్మలోనే సాధ్యపడుతుందన్నారు. రెండుగంటల పాటు సాగిన ఆయన ప్రసంగం భక్తులను విశేషంగా అలరించింది.


## ఘనంగా చాచా నెహ్రూ జయంతి



**భీమునిపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త**

జవహర్ లాల్ నెహ్రు జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవంలో భాగంగా భీమిలి మండలం, దాకమర్రి హైస్కూల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం యు.పి.స్కూల్ నుంచి హైస్కూల్గా మార్చిన ప్రభుత్వానికి అక్కడ స్టాఫ్, విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు వాసు రాజు, స్థానిక ఎంపీటీసీ చెల్లూరి నగేష్, చెల్లూరి సంతోష్ పాల్గొని విద్యార్థులతో సరదాగా గడిపారు.


## శివాలయానికి పోటెత్తిన భక్తులు... భారీగా అన్న సమారాధన



**నక్కపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త**

కార్తీక మాసం సందర్భంగా మండలంలోని శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు స్థానిక శివాలయం, వేంపాడు, గొడిచెర్ల, రాజయ్యపేట గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో భక్తులు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే భక్తులు ఉపమాక బందుర సదస్సు వద్ద పూజలు చేసిన అనంతరం ధ్వజ స్తంభం వద్ద దీపాలను వెలగించిన అనంతరం పూజలు చేశారు. శివనామస్మరణతో ఉపమాక శివాలయం మారు మ్రోగింది. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన వేలాదిమంది భక్తులకు దాతల సహకారంతో చైర్మన్ వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నసమారాధన ఏర్పాటు చేశారు. శివాలయానికి వచ్చిన సుమారు 4500 మంది భక్తులకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ మాజీ ఎంపీటీసీ కొప్పిశెట్టి హరిబాబు, ఎంపీటీసీ (చందనాడ) గంటా తిరుపతిరావులతో పాటు ఎంపీటీసీ కొల్నాటి బుజ్జిలు దర్శించుకుని సేవలో పాల్గొన్నారు.

## ఘనంగా బాలదినోత్సవం



**నక్కపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త**

మాజీ ప్రధాని దివంగత నేత జవహర్లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి శ్రీవిద్య ఆధ్వర్యంలో పలు కేంద్రాల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా సోమవారం నిర్వహించారు. కేంద్రాల్లో చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, టీచర్ దుర్గారాణి, పద్మ ఆయాలు ఆధ్వర్యంలో చిన్నారులకు బహుమతులు అందజేశారు.

## అర్జీలను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలి -స్పందన అర్జీలు రీఓపెన్ కాకూడదు

### గడప గడపకు కార్యక్రమంలో అందిన ప్రజా సమస్యలను అధిక ప్రాధాన్యతతో పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున

ప్రభాతవార్త, విశాఖపట్నం



స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్క రించాలని, ఎట్టి పరిస్థితుల్లోను రీ ఓపెన్ కాకూడదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తులు పరిష్కారం మరియు పలు విషయాలపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమం ద్వారా వివిధ సమస్యలపై ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశిత సమయంలో పరిష్కరించాలన్నారు. స్పందన అర్జీలు ఎట్టి పరిస్థితుల్లోనూ రీ ఓపెన్ కాకూడదని, కాలపరిమితిలోగా దరఖాస్తులన్నింటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. వచ్చిన అర్జీలను కాలపరిమితిలోగ పరిష్కరించిన తరువాత దాని ఫోటోను స్పందన పోర్టల్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తించిన పనులను ప్రాధాన్యత అంశం వారీగా తక్షణమే టెండర్లు పిలిచి పనులను ప్రారంభించి పూర్తి చేయాలని జీవీఎంసీ, పంచాయతీరాజ్, ఎంపిడీఓలను ఆదేశించారు. అదే విధంగా హౌసింగ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. టిడ్కో ఇళ్ల పనులు పూర్తిచేయాలన్నారు. ఖాళీగా ఉన్న గ్రామ వార్డు వాలంటీర్స్ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీచేయాలని ఆదేశించారు. ఎమ్మెల్సీ ఓటు దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలన్నారు.

## వ్యవసాయ సలహామండలి చైర్మన్‌గా..

### కోల్లు సత్యనారాయణను నియమించిన ఎమ్మెల్యే గణేష్

గొలుగొండ నవంబర్ 14, ప్రభాతవార్త



గొలుగొండ మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్‌గా రావణాల్లి గ్రామానికి చెందిన కోల్లు సత్యనారాయణను నియమిస్తు సోమవరాం నియామక ప్రతాన్ని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ తన క్యాంపు కార్యలయంలో అందజేసారు. క్యాంపు కార్యాలయంలో కలిసిన రావనాపల్లి,ఏటిగైరంపేట నాయకులు పిఏసిఎస్ అధ్యక్షుడు కిపర్తి పెద్దిరాజు,మాజీ సర్పంచ్ పాము అప్పలనాయుడు,మాజీ ఎంపిటీసి పాము రాజు సమక్షంలో నియామక పత్రాన్ని సత్యనారాయణ స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల నాయకులు మార్కెట్ కమిటీ చైర్మెన్ చిటికెల బాన్కరనాయుడు,జెడ్పిటీసి సుర్ల వెంకట గిరిబాబు,మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాణ,ఎంపిపి గజ్జలపు మనికుమారిలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్‌గా నియమించిన ఎమ్మెల్యేకు ధన్యవాదములు తెలిపారు. అలాగే రైతులకు అన్ని విదాల సహకారం అందిస్తు వ్యవసాయ అధికారులను అందుబాటులో ఉంచి తగిన సూచనలు,సలహాలు అందించేలా కృషిచేస్తాన్నారు. ఈకార్యక్రమంలో కోమిర సర్పంచ్ అల్లు రాజు,మాజీ ఎంపిటీసి పాము రాజు,గ్రామ కమిటీ అధ్యక్షుడు మడగల పైడియ్య, పాల్గోన్నారు. అయితే ఇంత వరకు ప్రస్తుత మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ ఈ పదవిలో కోనసాగారు. ఇటీవలే పార్టీ అధ్యక్షుడుగా నియమించిడంతో ఈ పదవిని రావనాపల్లి కోల్లు సత్యనారాయణను నియమించారు.

## ఎంపిపి స్కూల్లో బాలల దినోత్సవం

గొలుగొండ నవంబర్ 14, ప్రభాతవార్త

భారత మాజీ ప్రదాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకోని బాలల దినోత్సవం ఎంపిపి స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యలమంచిలి రఘురామచంద్రరావు పాల్గోని ప్రశంగించారు. బాలల దినోత్సవంగా చాచా నెహ్రూ జయంతి ప్రతీ ఏడాది నవంబర్ 14న నిర్వహించి అయన సేవలును పాఠశాలల్లో పిల్లలకు తలెలియడంతో పల్లల్లో దేశనాయుకలపట్ల సద్భావం కుల్గుతుందన్నారు. అలాగే రాబోవు తరాలకు గత చరిత్రపై అవగామన ఉంటుదన్నారు. అలాగే మంలంలో అన్ని పాఠశాలలు,అంగనవాడీల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించి పిల్లలచే దేశనాయుకలు వేషాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## విశాఖ వేలిలో ఘనంగా బాలల దినోత్సవం

ఆరిలోవ, నవంబర్ 14, ప్రభాతవార్త



మన దేశ తొలి ప్రధాని పండిట్ జవహార్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని విశాఖ వేలి స్కూల్ లో పాఠశాల ప్రధానాచార్యులు డా॥ ఈశ్వరిప్రభాకర్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా శ్రీకనక మహాలక్ష్మి విశ్రాంత చైర్మన్ వంకాయల సన్యాసిరాజు, ప్రముఖ అధ్యాత్మిక వేత్త ఎం.వి. రాజశేఖర్, సత్యనారాయణ, జయశ్రీ హట్టంగడి, ఇండియన్ బాక్సర్ ఉషా నాగిశెట్టి హాజరయ్యారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. విద్యార్థులు చేసిన యోగ, కరాటే పిల్ల ప్రజ్ఞను తెలియజేశారు. కవాతు అందరిని ఆకట్టుకుంది. మినీ స్పోర్ట్స్ లో భాగంగా విద్యార్థులకు అండర్ 10 విభాగంలో క్రికెట్, పరుగు పందెంవంటి పోటీలు నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

## పౌరసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాలల దినోత్సవం వేడుకలు




పియంపాలెం నవంబర్ 14 ప్రభాతవార్త

జీవీయంసీ జోన్ 2 పరిదిలోని మధురవాడ 7వ వార్డు గణేష్‌నగర్ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో జవహర్‌లాల్ నెహ్రూ జన్మమదిన వేడుకలు పౌరసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా పౌరసంక్షేమ సంఘం అధ్యక్షులు నాగోతి సూర్యప్రకాష్, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ చేతుల మీదుగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని దేశావ్యాప్తంగా వేడుకలాచేసుకుంటారు. బాలల దినోత్సవం అంటే భారత తొలి ప్రధానిగా పనిచేసిన పండిట్ జవహరలాల్ నెహ్రూ జన్మదినం అని చాచా నెహు పిల్లను అమితంగా ఇష్టపడే వారని తెలిపారు. పాఠశాలలో విద్యార్దులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న వారికి పౌరసంక్షేమ సంఘం తరపున బహుమతులు అందజేశారు. కార క్రమంలో సిహెచ్.జగన్మోహనరావు, బి.పాపారావు, వంటాకుల శ్రీనివాసరావు, డాక్టర్ రమేష్, ఆశాప్వరూప్, పి.అప్పన్న, మామిడి వరలక్ష్మీ, బాబ్జి తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ అండ్ ఇనిస్టిట్యూట్‌లో బాలల దినోత్సవం వేడుకలు

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త



నాయుడుతోటలో శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ అండ్ ఇనిస్టిట్యూట్‌లో బాలల దినోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పిల్లల హక్కులు, విద్య, సంక్షేమం గురించి అవగాహన పెంచడానికి, ప్రతీ సంవత్సరం నవంబర్ 14న భారతదేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజున జరుపుకుంటారు. అతను పిల్లలను ఇష్టపడేవాడు.ఈ బాలల దినోత్సవం సందర్భంగా శంకర్ ఫౌండేషన్ కళాశాలల విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఆశా, వహిద, శృతి, శ్రావ్య, మధులత, జగదీష్‌లు విశేష ప్రతిభ కనబరిచారు. విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ అండ్ ఇనిస్టిట్యూట్ మేనేజింగ్ ట్రస్టీ అండ్ గ్రూప్ సీఈఓ కెబిఎస్.మణిమాల అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ప్రతీ విద్యార్థి ఉన్నత స్థితికి చేరాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కృష్ణప్రసాద్ విద్యార్థులు వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ కె.బంగారురాజు, ఏజీఎం వేణుగోపాల్, సుభాషిణి సీనియర్ మేనేజర్ హెచ్‌ఆర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గంలో సమస్యలు, అభివృద్ధి పనులు మంజూరుకు సీఎంను కలిసిన ఆడారి ఆనంద్‌కుమార్

7వపేజీ తరువాయి

సుసర్ల కాలనీ మీదుగా వంటిల్లు వరకు రెండు రెండు వరసల రహదారి చేయడం, 58వ వార్డు కొండవాలు ప్రాంతాలకు మంచినీటి సరఫరా, నూతన పైపులైన్ ఏర్పాటు చేయడం, హెచ్‌పిసిఎల్ కంపెనీ ద్వారా వెళ్ళ ప్రధాన డ్రైనేజీ కాలువ మరమ్మత్తు, పారిశ్రామిక ప్రాంతంలో గల ఏడు వార్డుల నందు గల మొత్తం డ్రైనేజీలు కల్వర్టులు కొండవాలు ప్రాంతపు రిటైనింగ్ వాల్స్ అన్ని ప్రధాన సమస్యలపై పరిష్కారం కొరకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి అమలు చేయుటకు హామీ ఇచ్చారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం తీరును ప్రజల స్పందనను అడిగి తెలుసుకొని ఈ కార్యక్రమాన్ని ఇంకా మరింత చేరువగా ఉండేటట్లు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపారు.

## గోపాలపట్నం సీతమ్మకొండను అభివృద్ధి చేస్తా

7వపేజీ తరువాయి

దృష్టిసారించడం జరుగుతుందన్నారు. అనంతరం అన్నదాన సంతర్పణ కార్యక్రమంలో మంత్రి అమర్‌నాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ పన్నీరు బాబ్జీ, దాడిశెట్టిశ్రీనివాస్. మండల పార్టీ అధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా, వంగలపూడి రాము, కలిదండి సత్యనారాయణరాజు, దేవవరపు రాజేష్‌ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు మానవ హక్కుల కమిషన్ నోటీసులు..!

7వపేజీ తరువాయి

నమెదు చేసిన కేసులు చట్టపరంగా చెల్లుబాటు కావు అని హైకోర్టు వ్యక్తపరచిన అభిప్రాయాన్ని మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. పోలీసులు మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్నట్టు భావిస్తున్నామంటూ అభిప్రాయపడింది. పిటిషనర్ల తరపు న్యాయవాది వాదనలు విన్న కమిషన్ పోలీసులు మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్నట్టు భావిస్తున్నామంటూ అభిప్రాయం వ్యక్తం చేస్తూ విశాఖ నగర పోలీసులకు నోటీసులు జారీ చేస్తూ కౌంటర్లు దాఖలు చేయమని ఆదేశించినట్టు తెలుస్తోంది.

## చరిత్రకు నిలయాలు గ్రంథాలయాలు

7వపేజీ తరువాయి

వారోత్సవాలు స్ధానిక ఉడా చిల్డ్రన్ థియోటర్‌లో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మంరతి అమర్‌నాథ్ మాట్లాడుతూ చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో అంటూ కందుకూరి వీరేశలింగం పంతులు మాటలను ఉటంకిస్తూ...పుస్తకానికి ఉన్న బలం చాలా గొప్పదని పేర్కొన్నారు. పుస్తకం చేతిలో ఉంటే ప్రపంచానిన ఏలవచ్చని అమర్నాధ్ అన్నారు. గ్రంధాలయాల కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు జరిగాయి. ఉద్యమంలో అనేక మహా అనేకమంది మహానుభావుల పోరాట పటిమలను మనం చూసాం అప్పటి పెద్దల ఆలోచన విధానం వల్లే నేడు దేశంలో వేలాది గ్రంధాలయాలు వెలిశాయని ఆయన అన్నారు. సాంకేతికవిజ్ఞానం పెరగడంతో అందరూ సెల్ ఫోన్ల ద్వారా వివిధ సమాచారాన్ని తెలుసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. గ్రంధాలయాల్లో దానికన్నా విలువైన సమాచారం ఉందన్న విషయాన్ని అమర్నాధ్ గుర్తు చేశారు.గ్రంధాలయాలకు వెళ్లడం వల్ల వివిధ రకాల పుస్తకాలతో పాటు నిన్న సంస్కృతులు సంప్రదాయాలు కలిగిన వ్యక్తులతో పరిచయాలు కలిగిన వ్యక్తులుతో పరిచయాలు కూడా ఏర్పడతాయని చెప్పారు. ఏ స్థలం ఎక్కడ ఉందో తెలయకపోయినా.. గ్రంధాలయం ఎక్కడ ఉందో తెలుసుకో అన్న ఐనస్టీన్ మాటలను మంత్రి అమర్నాధ్ ఈసందర్భంగా గుర్తు చేశారు. గ్రంధాలయాలు జ్ఞానానికే కాదు మానసిక ఉల్లాసానికి కూడా ఉపయోడపడతాయని ఆయన చెప్పారు. ముఖ్యంగా విద్యార్ధులు గ్రంధాలయాల్లో నేర్చుకోవాల్సిందిగా చాలా ఉందని ఆయన అన్నారు. విద్యా వ్యవస్థలు సమూల మార్పులు తేచ్చేందుకు రాష్ట్రంలో 15వేల కోట్ల రూపాయలతో నాడు నేడు పధకం కింద పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలియజేశారు. నేడు కార్పొరేట్ స్కూల్సు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య భోదన సాగుతోందని ఆయన చెప్పారు. ఉన్నత శిఖరాలను చేరుకోవాలని లక్ష్యంతో చదువుకునే విద్యార్దులకు ప్రభుత్వం ఎటువంటి సహాయమైన అందిస్తుంది, విశాఖ నడిబొడ్డున ఉన్న సుమారు ఎకరం స్థలంలో అత్యాధునిక గ్రంథాలయాన్ని నిర్మించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు.చాలాకాలంగా ఈ స్థలం ఆర్మడ్ ఫోర్స్ ఆధీనంలో ఉండేదని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్లమెంటరీ పార్టీ నాయకులు విజయసాయిరెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్ కొండా రమాదేవి చొరవతో తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుందనీ తెలిపారు. ఈ గ్రంధాలయ నిర్మాణానికి అయ్యేఖర్చులో భాగం వివిధ పారిశ్రామిక సంస్థలు చెల్లించే విధంగా తాను చర్యలు తీసుకుంటానని అమర్నాధ్ వెల్లడించారు. విశాఖ నగరపాలక సంస్థ నుంచి జిల్లా గ్రంధాలయ సంస్థకు 120 కోట్ల రూఆయల నిధులు రావాల్సి ఉందని నెలకు 50లక్షల రూపాయలు చొప్పున చెల్లించే విధంగా ఆదేశాలు జారీ చేయడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున మాట్లాడుతూ దేశమంతా పిల్లలు దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. గ్రంధాలయల ప్రాముఖ్యతను పిల్లలకు చేరేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. బాలల కోసం గ్రంధాలయ వారోత్సవాలు జరపడం మంచి శుభపరిణామన్నారు. మనదగ్గర ఉన్న పుస్తకాలే కాకుండా గ్రంధాలయంలో ఉండే పుస్తకాలను కూడా పఠనం చేయాలన్నారు. జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్‌పర్సన్ కొండా రమాదేవి మాట్లాడుతూ సమాజ వికాశంలో గ్రంధాలయాల ప్రాధాన్యతను తెలియజేసేందుకు గ్రంధాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. పిల్లలు టీవీలు, ఫోన్‌లకు పరిమితం కాకుండా పుస్తక పఘనానిన అలవర్చుకోవాలని సూచించారు. పెద్దవారు కూడా పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవడమే కాకుండా పిల్లల్లో పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ గొలగాని హరివెంకటకుమారి, శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్, తిప్పల నాగిరెడ్డి, డిఇఓ చంద్రకళ, వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లు, కార్పొరేటర్లు ప్రజా ప్రతినిధులు, గ్రంధాలయ సిబ్బంది, అధికసంఖ్యలో విద్యార్ధులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో నగర మేయర్ గొలగాని ప్రయాణం

7వపేజీ తరువాయి

టిక్కెట్ తీసుకున్నారు. అనంతరం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వరకు ప్రయాణించి జీవీఎంసీలో నిర్వహించిన డయల్ యువర్ మేయర్, స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంకా కొంతమంది అధికారులు సొంత వాహనాల్లో ఆఫీసుకు వస్తున్నట్టు తెలిసింది. కానీ సొంత, ప్రభుత్వ వాహనాలను విడనాడి ప్రయివేటు వాహనాలపై రావాల్సిందిగా ఆదేశించారు. అనంతరం ప్రజా రవాణా వాహనమైన బస్సులో మేయర్ ఆరిలోవ క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు.

## రీసర్వేలో ఇరువర్గాల కోట్లాట.. కేసు నమోదు

గొలుగొండ నవంబర్ 14, ప్రభాతవార్త

పాకలపాడు రెవెన్యూలో నిర్వహిస్తున్న సమగ్ర భూ సర్వేలో ఇరువర్గాలు కోట్లాట చోటుచేసుకుంది. పాకలపాడు గ్రామానికి చెందిన మేడిశెట్టి సత్తిబాబు బార్య గంగతల్లిపై బావ అయిన మేడిశెట్టి ఫకీరునాయుడు భూములు సర్వేలో ఈ వివాదం జరిగింది. భూమి సాగులో ఒక్కరు హక్కు పత్రాలు ఒక్కరు కల్గి ఉండటంతో తగాదాకు దారి తీసింది. ఈ దాడిలో గంగతల్లిపై కత్తితో దాడికి దిగడంతో తీవ్రగాయాలో అసుపత్రిలో చేసారు. ఈ సంఘనపై గొలుగొండ ఎస్ఐ నారాయణరావు కేసునెదు చేసినట్లు తెలిపారు.

## కళ్లు మూసుకున్నాం... అక్రమ నిర్మాణాలు మాకు కనబడవు..!

### టౌన్ ప్లానింగ్ యంత్రాంగం వింతధోరణి



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

తొమ్మిదేళ్ళ క్రితం కట్టిన నిర్మాణాన్ని కొట్టేయడానికి వెళ్తారు... కళ్ళు ముందు నిబంధనలు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాన్ని పట్టించుకోరు. ఎందుకంటే... 'గ్రేటర్' ప్రతినిధి చేతులో టౌన్ ప్లానింగ్ అధికారులు కీలుబొమ్మల్లా మారారు కాబట్టి. 'గ్రేటర్' ప్రతినిధుల కబంధాల్లో చిక్కుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులకు విధుల్లో నియం నిబంధనలు తేలియడం లేనట్లు కనిపిస్తోంది. ఆసలు విషయాల్లోకి వెళ్తే.. విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలోని 39వ వార్డులో జరుగుతున్న పరిణామాలు పరిశీలిస్తే... నిబంధనలు ఇక్కడ చెల్లవనేది తేటతెల్లమవుతోంది. ఎప్పుడో తొమ్మిదేళ్ళ క్రితం నిర్మించిన నిర్మాణాన్ని కూల్చేవేసేందుకు తెల్లారే వచ్చిన టౌన్ ప్లానింగ్ యంత్రాంగానికి.. కళ్ళ ముందు అనధికార నిర్మాణం జరుగుతున్నది కనిపించకలేకుండా పోయింది. ఎందుకంటే.. 'గ్రేటర్' సభ్యులకు తొత్తులకు మారి.... సలాం గిరి చేస్తున్న వారిగా మారడంతోనే.... పురాతన కట్టడాన్ని కూల్చేందుకు రావడం.. అదే సభ్యుడు సిఫార్సు చేసిన అదనపు భవనం జోలుకు రాకపోవడం వత్తిడి కారణంగా అని అనిపిస్తోంది. 39వ వార్డు 'గ్రేటర్' ప్రతినిధి వత్తిడి కారణంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ యంత్రాంగానికి.. ఆ సభ్యుడి కార్యాలయం ఎదుట వున్న డీడీఆర్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజీ భవనంలో జరుగుతున్న అనధికార నిర్మాణం టౌన్ ప్లానింగ్ సిబ్బందికి కనిపించలేదట. ఇదే విషయాన్ని జోన్4 టౌన్‌ప్లానింగ్ విభాగం టీపీఏ వద్ద ప్రస్తావించగా.. మీరు చూశారా? చూస్తే పేపర్లలో రావాలి కదా అనడం విశేషం. ఆయన చెప్పిన మాటలు చూస్తుంటే... నేను ప్రభుత్వ అధికారిని కాదు... 'గ్రేటర్' సభ్యుడి తొత్తుని అని చెప్పినట్లు అనిపిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వార్డు పరిధిలోని తొమ్మిదేళ్ల క్రితం నిర్మించిన కట్టడం కోసం మందీ మర్భలంతో వెళ్లిన టౌన్ ప్లానింగ్ యంత్రాంగం.. ప్రస్తుతం వార్డు సభ్యుడు వత్తిడి నిర్మిస్తున్న భవనం(38వ వార్డులోని భవనం)పై ఏమి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం.

## పాఠశాలల్లో ఘనంగా బాలల దినోత్సవం

కొయ్యూరు, నవంబర్14, ప్రభాతవార్త



సోమవారం మాజీప్రధాని జవహర్‌నెహ్రూ జయంతి సంధర్భంగా మండలంలోని పలు పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఇందు లోభాగంగా మండలంలోని డౌనూరు జిటిడబ్ల్యు ఎపాఠ శాలలో ప్రధానోపా ధ్యాయు లు ఎస్.ప్రభుదాసు బాలల దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆటల పోటీల విజేతలకు ఉపాధ్యాయులు, వార్డెన్‌తో కలిసి బహుమతులు అందించారు. అలాగే పెదమాకారం బాలికల ఆశ్రమపాఠశాలలో హెచ్‌ఎం దేవేశ్వర్రావు నేతృత్వంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించి విద్యార్థులకు అవసరమయ్యే బాక్సులను ఉపాధ్యాయులు అందజేసారు. అలాగే మండలంలోని మిగతా ఆశ్రమ, ప్రాథమికపాఠశాలల్లోనూ, గురుకులకళాశాల, గురుకులపాఠశాలలోనూ, కెజిబివిలోనూ బాలలదినోత్సవాలను ఆయా పాఠశాలల యాజమాన్యం ఘనంగా నిర్వహించి విద్యార్థులకు బాలలదినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.

## లక్కవరం జిల్లా పరిషత్ హైస్కూలులో బాలల దినోత్సవం

చోడవరం, నవంబరు 14, ప్రభాతవార్త



చాచా నెహ్రు జన్మదిన సందర్భంగా లక్కవరం హై స్కూఉలలో బాలల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో చాచా నెహ్రు జీవిత విశేషాలను స్వాతంత్ర్య అనం తరం భారత దేశపు పరిస్థితులు చక్కదిద్దడంలో ఆయన పాత్రను గుర్తు చేసుకుని ఆయన చిత్రపటానికి పూలమాలతో అలంకరించారు. ఇదే సభలో ఇటీవల అనకాపల్లి జిల్లాస్థాయిలో స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆటల పోటీల్లో గెలుపొంది జిల్లాస్థాయికి సెలక్ట్ కాబడిన విద్యార్థులు గంగోత్రి, చక్రవర్తి, మధు, తరుణ్ లను పాఠశాల చైర్మన్ మెడల్స్‌తో సత్కరించారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయి యోగ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన నరేష్‌ను అభినందించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయి పంపిణీ చేశారు. మధ్యాహ్నం నుంచి విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జెజెసుందర్‌సింగ్, పాఠశాల చైర్మన్ సింహాచలంనాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఉండి మేలైన యాజమాన్య పద్ధతులు వివరించాలి

నక్కపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త



రైతులకు అందుబాటులో ఉండి మేలైన యాజమాన్య పద్ధతులు వివరించాలని వ్యవసాయ సహాయసంచాలకులు టిఎస్‌రాజ్‌కమల్ తెలిపారు. నక్కపల్లి రైతుభరోసా కేంద్రంలో పాయకరావుపేట సబ్ డివిజన్‌లో సిబ్బందికి మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. రాజ్‌కమల్ అధ్యక్షతన 5మండలాలు వ్యవసాయశాఖ సిబ్బందికి క్షేత్రస్థాయిలో వివిధవ్యవసాయ ఉద్యానవనశాఖ మేలైన యాజమాన్య పద్ధతులు ముఖ్యంగా పొలంబడి తోటబడిపట్ల అవగాహన కలుగచేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయఅధికారిణి చిరంజీవి సేంద్రియ వ్యవసాయ అలాగే ధృవీకరణపై అవగాహన కలుగచేసారు. జిల్లావనరుల కేంద్రం అనకాపల్లి వ్యవసాయసహాయసంచాలకులు టిదాసు వరిలో సుడిదోమ తెగుళ్ళు సేంద్రియపద్ధతిలో నివారించుటకు తూటికాడ, ఆవుమూత్రం కలిపి 10కేజీలు తూటికాడ ఆకులు 10లీటర్లు ఆవుమూత్రగం కలిపి వేడిచేసిన మిశ్రమాన్ని ఫిల్టర్‌చేసి ఒక ట్యాంకు ఒకలీటరు చొప్పున స్ప్రే చేయడం ద్వారా పూర్తిగా తగ్గించవచ్చునని క్షేత్రస్థాయిలో సిబ్బందికి తెలిపారు. అలాగే వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు తెగుళ్ళు పురుగులు నివారణ గురించి రాజ్‌కమల్ ఉద్యానవన పంటలు యాజమాన్యం గురించి ఎన్‌సత్తిబాబు వరిలో కోతలద్వారా పాటించాల్సిన జాగ్రత్తలు గురించి లక్ష్మీతులసి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవనశాఖాధికారి ఉమామహేశ్వరి ఆయామండలాల వ్యవసాయ అధికారులు చిరంజీవి, అరుణకుమారి, ఆదినారాయణ, ఏఈఓలు వివిధమండలాల ఆర్‌కె సిబ్బంది ఎంపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

## మీకు నిరంతరం అందుబాటులో ఉంటాను

### జనసేనపార్టీ సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి

పాయకరావుపేట, నవంబర్ 14

ప్రభాతవార్త



మీకు నిరంతరం అందుబాటులో ఉంటానని జనసేనపార్టీ సీనియర్ నాయకులు గెడ్డంబుజ్జి పార్టీతీర్ధంపుచ్చుకున్న యువకులలో ఉత్సాహం మనోధైర్యం నింపారు. పాయకరావుపేట నియోజకవర్గం కోట ఉరట్ల మండలానికి చెందిన పలువురు ఇతరపార్టీలకు చెందిన యువకులు సోమవారం సాయంత్రం గెడ్డంబుజ్జి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరందరికీ గెడ్డంబుజ్జి పార్టీ చిహ్నాంగల కండువాలను మెడలో వేసి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జిచిరంజీవి, కెచిరంజీవి, ప్రసాద్, కెరాము, విరామకృష్ణ ఉన్నారు. ఈ కార్యక్రమంలో గూడుపురాజబాబు, పల్లిదుర్గారావు, జువ్వాదిబద్రి, సిహెచ్‌నాగేశ్వరరావు, బోయినసురేష్, దొమ్మేటిచరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలు పరిశీలించిన జనసేనా

గొలుగొండ నవంబర్ 14, ప్రభాతవార్త

జగనన్న కాలనీలల్లో మౌలికి వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైయి ్యందని నర్సీపట్నం నియెజకవర్గ జనసేనా పార్టీ సమన్వయకర్త రాజాన సూర్యచంద్ర అరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ పిలుపు మేరకు జగనన్న కాలనీలు-పేదల కనీళ్లు కాక్రమంలో భాగంగా జోగంపేట పంచాయితీ జగనన్న కాలనీ నిర్మాణ ప్రాంతాను సదిర్సంచిన జనసేన నాయుకులు. రోష్ట్ర ప్రభుత్వం కనీసం మౌలిక వసతులు కల్పించి అబ్ధిదారులకు సకాలంలో ఇల్లు నిర్మించి లేకపోతుందని అరోపించారు. నేటికి ఒక్క ఇల్లు కూడా నిర్మాణ కాకాపోవడం గమనార్హం అన్నారు. ఇదేనా పేదల పట్ల ప్రభుత్వాని ఉన్న చిత్తశుద్ది అన్నా ప్రశ్నించారు. ఇంటి నిర్మాణం జరిగే పైటుల్లో కనీస వసతులు కరెంటు,నీరు,మౌలిక వసతులు కల్పించక పోవడం విడ్డూరమన్నారు. అలాగే ప్రతీ లబ్ధిదారుడికి బరోసా కల్పించడంలో విఫలమైయ్యిందన్నారు. పరిశీలన కోనసాగుతున్న సమయంలో వైసిపి మహిళా కార్యకర్తలతో ఏదురు దాడికి దిగడంలో స్వల్ప ఉద్రిక్తత నెలకోంది. ఇటువంటి భౌకికదాడులు వైసిపి ప్రభుత్వానికి సరామామూలే అన్నారు. ఏన్ని దాడులు చేసినా,అరెస్టులు చేసినా వెనకడుగు వేసేది లేదన్నారు. మండలంలో అన్ని జగనన్న కాలనీ ప్రాంతాల్లో పర్యటించి ప్రభుత్వం వైఫల్యాలను ఏడగడతామని అన్నారు. ఇలా ఏన్ని దాడులు చేసి ప్రతిపక్షలాపై దాడులు చేయమే ముఖ్యమంత్రి నైజమని ఏద్దేవా చేసారు. అసమర్ధ నాయకత్వం నర్సీపట్నంలో కోనసాగుతుందని అన్నారు. ఈ సంఘనపై గొలుగొండ ఎస్ఐ నారాయణరావు సంఘటనా స్థలంకు చేరుకోని ఇరు వర్గాలను సర్ధిచెప్పే ప్రతయ్నం చేపారు. ఏమ్మెల్యే ప్రోద్భలంతోనే తమపై వైసిపి నాయుకులు మహిళలను రెచ్చగోట్టి దాడికి పాల్పుడ్డారిన అరోపించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గండెం దోరబాబు,రేగుబల్ల సాంభశివ,లంక సత్యనారాయణ,ఎటిశెట్టి శ్రీను తదితర ముఖ్యనాయుకులు పాల్గోన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం

చోడవరం, నవంబరు 14, ప్రభాతవార్త



బాలల దినోత్సవం సందర్భం గా జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకులను హెచ్‌ఎం రవికళ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. నెహ్రూ పటానికి రవికళ పూలమాల సమర్పిం చారు. వివిధ సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. జి.నాయుడు అనే 5వ తరగతి విద్యార్థి ఏకపాత్రాభినయం చేశారు. బిందు హిరణ్మయి, ప్రహర్షిత, మౌనికలు నెహ్రూ గురించి ఉపన్యసించారు. సోషల్ ఉపాధ్యాయిని ఎన్.లక్ష్మీకాంతం నెహు గురించి ఉపన్యసించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతి ప్రధానం చేశారు. ప్రధానోపాధ్యాయిని ఉపన్యాసానంతరం కార్యక్రమాన్ని ముగించారు.

## యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన నెహ్రూ

ముంచంగిపుట్టు, నవంబర్ 14 ప్రభాతవార్త



యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన స్వాతంత్ర్య పోరాట నాయకుడు భారత దేశ తొల ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అని హెచ్ఎంలు పల్లవి, మాణిక్యాలరావు అన్నారు. మండలంలో 23 పంచాయితీల్లో అన్ని పాఠశాలల్లోను సోమవారం నెహ్రూ జయంతిని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. బాలల హక్కులు, సంరక్షణ, విద్యపై అవగాహన కల్పిస్తూ, పిల్లల పట్ల ప్రేమ, ఆప్యాయత ఎక్కువగా నెహ్రూ చూపించే వారని పిల్లలంటే చాలా ఇష్టం అని హెచ్ఎం పల్లవి, మాణిక్యాలరావు అన్నారు. అనంతరం విద్యార్థులకు నెహ్రూ జయంతి సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ సంస్కృతిని విడనాడాలి

అరకులోయ, నవంబర్ 14 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకులోయ, ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రాం, జాతీయ సేవాపథకం యూనిట్ 1,2 ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. భరతకుమార్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ మత్తుపానీయాలకు బానిసలు కావద్దన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత మాట్లాడుతూ ర్యాగింగ్ వంటి చెడు అలవాట్లుకు దూరంగా ఉండి, అందరు సోదర భావంతో మెలగాలన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక సిఐ జిడి బాబు మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడినట్లయితే ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం కఠినమైన శిక్షలు అనుభవింపక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్, డా.పి.కొండబాబు, అధ్యాప కులు, డా.కె.పుష్పరాజు, పి.సుందరిరాణి, ఎవిఆర్ ప్రసాదరావు,ఎన్.నాగేశ్వరరావు, బి.గురవయ్య, ఎం.అనితకుమారి, ఎస్.రాజు, జి.సంధ్య, పి.శోభన్, కె.గోపాలకృష్ణ, ఎస్.అన్నపూర్ణ పాల్గొన్నారు.

## నుర్మతి ఆధ్వర్యంలో పౌర కార్యక్రమం

జి.మాడుగుల, నవంబర్ 14 ప్రభాతవార్త



నుర్మతి ఆధ్వర్యంలో జి.మాడుగులు అల్లూరి సీతారామ రాజు జిల్లా శ్రీ మార్గ దర్శకత్వంలో పౌర కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజేష్ పాండే, కమాండెంట్ 198 బిఎన్ సతీష్ కుమార్, ఐపిఎస్ సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీస్, సివిక్ ఆక్షన్ ప్రోగ్రామ్ రేడియోలో నుర్మతి పంచాయతీ గ్రామస్థుల దగ్గర నుండి మారుమూల ప్రాంతంలో నివసించే పేద ప్రజలకు రేడియో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం బి.ఉదయ కుమార్, అసిస్టెంట్ కమాండెంట్, ఆఫీసర్ కమాండింగ్ బి/198 బిఎన్ సమక్షంలో నిర్వహించబడింది. సిఆర్పీఎఫ్ సిఐ సత్యనారాయణ, జి.మాడుగులు పోలీస్ స్టేషన్, ఇన్‌స్పెక్టర్ నుర్మతి సర్పంచ్, పులుసు మామిడి. లబ్ధిదారులు మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో లేకపోవడం వల్ల రేడియో సెట్‌లను పంపిణీ చేయడం ద్వారా ప్రయోజనం పొందారు. కొండ ప్రాంతాలు, మారుమూల గ్రామాలలో మొబైల్ నెట్‌వర్క్ సిగ్నల్ అందుబాటులో లేని కారణంగా కింది ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని స్థానిక జనాభాకు రేడియో సెట్ ఇవ్వడానికి ప్రణాళిక చేయబడింది. డిజిటల్ సమాచారాన్ని యాక్సెస్ చేయడంలో సహాయపడే మారుమూల ప్రాంతం నుండి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సాధారణ జ్ఞానాన్ని పొందడంలో సహాయం చేయండి. ప్రభుత్వం, ప్రైవేట్ ఏజెన్సీలు నిర్వహించే కార్యక్రమాల ద్వారా వ్యవసాయ పద్ధతుల గురించి అవగాహన పొందగల రైతులు వ్యవసాయం, గృహనిర్మాతలకు సేవలందిస్తున్న మహిళా సాధికారత ప్రభుత్వం ప్రకటించిన వివిధ ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు వినడానికి సహాయం చేస్తుందన్నారు. నురుమతి పోలీస్ సిబ్బంది, జి.మాడుగుల పోలీస్ సిబ్బంది సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణానికి రూ.45 లక్షలతో స్లాబ్

జి.మాడుగుల, నవంబర్ 14 ప్రభాతవార్త



జి.మాడుగుల మండలం పెదలువ్వాసింగి పంచాయితీ సచివాలయం రూ.45లక్షలతో నిర్మించనున్న భవన నిర్మాణానికి సోమవారం స్లాబ్ వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసీ మాట్లాడుతూ భవన నిర్మాణాన్ని నాణ్యత లోపం లేకుండా స్లాబ్ వెయ్యాలని చెప్పడం జరిగిందని ఈ నిర్మాణం పనులు కూడా సకాలంలో పూర్తి చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లువ్వాసింగి సూపర్ సర్పంచ్ వైసీపీ సీనియర్ నాయకుడు కొండపల్లి సత్యనారాయణ ఎంపిటిసీ గబ్బాడి సన్యాసి దొర ఉప సర్పంచ్ గబ్బాడి గణపతి మాజీ సర్పంచ్ గబ్బాడి పండు దొర వైసీపీ నాయకులు బెధర బంగారు రాజు ఉలంగి క్రిరీపడాల్ సుకూరు నీలకంఠం వాలంటీర్ బోరుబోజి మత్యకొండబాబు గబ్బాడి కొండబాబు సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ మత్యారాస ఉమారాణి కోరాబు వెంకటేష్ పడాల్ పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

జి.మాడుగుల, నవంబర్ 14 ప్రభాతవార్త



జి.మాడుగుల మండలంలో బాలల దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో చైల్డ్ లైన్ 1098 ఎల్.ఈశ్వరి ఆధ్వర్యంలో ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిబిఎస్. సిడిపిఓ పిల్లలకు ఉన్న రైట్స్ గురించి మాట్లాడుతూ పిల్లలకు ఉన్న హక్కులు ప్రతియొక్క వినియోగించుకుంటూ బాగా చదువుకుంటూ నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో వస్తున్న చైల్డ్ ఇష్యూస్ గుర్తుంచుకుంటూ చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ -1098కు సమాచారం ఇవ్వాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 టీమ్ మెంబర్ ఈశ్వరి, సిడిపిఓ సువర్ణ సూపర్‌వైజర్ లక్ష్మణ, అన్నపూర్ణ, సుమిత అంగన్వాడీ టీచర్స్, గాంధీనగర్ టిడబ్ల్యూఏ జిహెచ్ హెచ్ఎం సుభద్ర, టీచర్స్, పిల్లలు 300 మంది పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన పసుపు కుంకుమ కార్యక్రమం

పాడేరు, నవంబర్14, ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ గౌరీ పరమేశ్వరుల గుడి వద్ద పసుపు కుంకుమ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడేరు గ్రామంలోని అధిక సంఖ్యలో మహిళలు గుడి వద్దకు వచ్చి గౌరీ పరమేశ్వరుల ప్రసాదమైనటువంటి పసుపు కుంకుమలను తీసుకున్నారు. అదే విధంగా ఈ నెల 16వ తేదీ బుధవారం జరుగనున్న అన్నసంతర్పణ కార్యక్రమానికి గ్రామ ప్రజలందరూ హాజరు కావాలని గౌరీ సేవా సంఘం సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లపు మోహన్, కొణతాల సతీష్, మల్ల పరమేశ్వర రావు, సరిస మధు, బీశెట్టి సాయి, కొణతాల ప్రశాంత్, గౌరీ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం సందర్భంగా సహస్ర కుంకాభిషేకం

ఎస్.రాయవరం. నవంబర్ 14 ప్రభాతవార్త



మండల కేంద్రమైన ఎస్.రాయవరం గ్రామంలో గల వైభవ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో కార్తీకమాసోత్సవాల్లో భాగంగా సోమవారం సహస్ర కుంకాభిషేకం, అగ్ని ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించారు. వేదపండితులు, పురోహితుల మంత్రోచ్చారణలతో భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణం నిండిపోయింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరి మాట్లాడుతూ గ్రామంలో గల ఈ వైభవ వెంకటేశ్వర స్వామివారి ఏడవ కల్యాణ మహోత్సవం సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ఆదివారం నుండి స్వామివారికి విశేష పూజలు, ఆదిత్య పారాయణం అలాగే కార్తీక సోమవారం సందర్భంగా నిత్యార్చన, అభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామని, మంగళవారం ఉదయం మహాలక్ష్మి యాగం నిర్వహించి సాయంత్రం స్వామివారి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని, బుధవారం భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని కావున భక్తులు యావన్మంది ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొనవలసిందిగా కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్‌వైజర్లు, సిడిపిఓలు క్షేత్ర పర్యటనలు చేయాల్సిందే

### గర్భిణీలు, బాలింతల వివరాలతో రికార్డులు నిర్వహించక పోతే సర్వీస్ రిజిస్టర్లో రెడ్ మార్క్: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, నవంబర్ 14, ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది, సూపర్ వైజర్లు, సిడిపిఓలు, మహిళా పోలీసులు ఒక ఆరు నెలల పాటు గట్టిగా కృషి చేస్తే మార్పు వస్తుందని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మం దిరంలో అరకు నియోజక వర్గం పరిధి లోని ఐసిడిఎస్ అధికారులు, మహిళా పోలీస్ లతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ సచివాలయాలలో మహిళా పోలీస్ పాత్ర చాలా ముఖ్యమైనదని, వారు డీలర్ల రేషన్ షాపులు, ఎం.ఎల్.ఎస్ పాయింట్లు సందర్శించాలని, అంగన్వాడి సూపర్‌వైజర్లు, ఆ యాలు, హెల్పర్లకు సహకరించాలని సూచించారు. డీలర్లు అంగన్వాడీ కేంద్రాలకు సక్రమంగా సరుకు పంపిణీ చేయటం లేదనే ఆరోపణలు, గర్భిణీలు ప్రసవాలకు ఆసుపత్రులకు రావటం లేదనే అంశాలపై కలెక్టర్ పై విధంగా స్పందించారు. జిల్లాలో బరువు, ఎత్తు తక్కువున్న పిల్లలు, హై రిస్క్ గర్భిణీలు, రక్త హీనతతో భాద పడేవారు ఎక్కువగా ఉన్నారని, అటువంటి వారిపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. ఆరు నెలల నుండి 36 నెలల పిల్లలకు తప్పనిసరిగా పౌష్టికా హారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రక్త హీనతతో బాధ పడుతున్న వారిని, హై రిస్క్ గర్భినీలను గుర్తించి వారికి సరైన అవగాహన కల్పించాలని, క్రమం తప్పకుండా వారిని ట్రాక్ చేయాలని, వారి భర్తలతో మాట్లాడి పౌష్టికాహారం తీసుకోనేల చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ నెలలో కుడా అంగన్వాడి కేంద్రాలలో స్టాక్ ఉండకూడదని, ఎవరి రేషన్ వారికి ఇంటికే అందించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అధికంగా యువ మహిళా పోలీసులు ఉన్నందున గిరిజన గర్భిణీ, బాలింతల భాద్యతను వారు తీసుకోవాలని సూచించారు. ఇంట్లో వారికి సేవలు అందించే విధంగానే వారికి కూడా సేవలంచాలన్నారు. మాత, శిశు మరణాల నివారణలో మహిళా పోలీస్ పాత్ర కీలకమన్నారు. అదే విధంగా సచివాలయాలలో ఉన్న వాలంటీర్ల సహాయంతో ఇంటికి రేషన్ పంపించాలన్నారు. వారు అంగన్వాడికి రానంత మాత్రాన వారికి పౌష్టికాహారం అందకుండా పోరాదని, తద్వారా వారు రక్త హీనతకు గురి కారాదని హితబోధ చేశారు. రాలేకపోయిన గర్భిణీలు, బాలింతలకు వారి ఇంటికే పౌష్టికాహారం పంపించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సచివాలయ సందర్శనలో మహిళా పోలీసులు గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న సేవలపై రికార్డులు తనిఖీ చేస్తానని ప్రతి ఒక్కరు అందుకు సంబంధించిన రికార్డులు నిర్వహించాలని ఆదేశించారు. పరిశీలనలో లోపాలు కనబడితే సంబంధిత వ్యక్తులకు షోకాజ్ నోటీసు బదులు వారి వారి సర్వీస్ రిజిస్టర్లలో రెడ్ మార్క్ ఎంట్రీ నమోదు చేస్తానని హెచ్చరించారు. ఎస్పి సమీక్షలలో కూడా మహిళా పోలీసులకు సూచనలు జారీ చేయిస్తామన్నారు. ఎం.డి.యు. వాహనాల ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు రేషన్ సరఫరా చేయాలని, అంగన్వాడి కేంద్రాలకు రాని పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో, సర్పంచ్‌తో మాటాడి వారిని రప్పించాలని, రాని పిల్లలకు పాలు, గుడ్లు పంపించాలని ఆదేశించారు. తద్వారా వారి ఆరోగ్యం మెరుగుకు కృషి చేయాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని, అందుకోసమే మీ జాబ్ అనే విషయం గుర్తించాలన్నారు. ప్రతి సూపర్‌వైజర్ వీలైనన్ని అంగన్వాడి కేంద్రాలు సందర్శించాలని ఆదేశించారు. మహిళా పోలీసులు మారుమూల ప్రాంతాలను కూడా సందర్శించాలని ఆదేశించారు. శిక్షణ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, ఐసిడిఎస్ పథక సంచాలకులు సూర్య లక్ష్మి, అరకు నియోజక వర్గం పరిధిలోని అనంతగిరి, అరకు, దుంబ్రిగుడ, హుకుంపేట, పెదబయలు, ముంచింగిపుట్టు మండలాల ఎంపిడిఒలు, ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్‌వైజర్లు, ఆయా మండలాల మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## రిసార్ట్స్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి

పాడేరు, నవంబర్14, ప్రభాతవార్త



పాడేరులో ఉన్న రిసార్ట్స్ యాజమానులతో పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ సర్కిల్ కార్యాలయంలో సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రిసార్ట్స్ వద్ద సిసి కెమెరా ఖచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు. రిసార్ట్స్ యజమానులకు సిఐ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎస్ఐలు జి.లక్ష్మణ రావు, రంజిత్, మణి కంటా లాడ్జి యజమాని కొట్టగుల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటలపై రైతులకు శిక్షణా కార్యక్రమం

నక్కపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త




అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం ఆంధ్రప్రదేశ్ సమీకృత సాగునీరు, వ్యవసాయ పరివర్తన పథకంలో భాగంగా ఎస్.రాయవరం. మండలం ఎస్ రాయవరం గ్రామంలో ఉన్న అనంత సాగరం వేమగిరి, ఉమ్మడి సూదిపురం గ్రామంలో ఉన్న రామ సాగరం రైతులకూ శారద వ్యాలీ డెవలప్మెంట్ సమితి ఉద్యానవన పంటలపై రైతులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం స్థానిక రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉద్యానవన అనకాపల్లి జిల్లా యలమంచిలి సబ్ డివిజన్ హార్టికల్చర్ ఆఫీసర్ జి.సోనీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉద్యానవన పంటలను ప్రోత్సహిస్తుందని ఉద్యానవన పంటలపై ఎన్నో రాయితీలు ఉన్నాయని రైతులందరూ ఒకే పంటగా కాకుండా అన్ని రకాల పంటలను ప్రోత్సహించాలని కూరగాయలు జీడి మామిడి పామాయిల్ కొబ్బరి అరటి కూరగాయలు వాణిజ్య పంటలను ప్రోత్సహించాలని తక్కువ నీటితో ఎక్కువ దిగుబడిని ఇచ్చే పంటలు ప్రోత్సహించాలని ప్రభుత్వం ఎన్నో రకాలుగా సబ్సిడీలు ఇస్తుందని తద్వారా రైతు ఆర్థికంగా ఎదగాలని అన్నారు ఎలమంచిలి సబ్ డివిజన్ హార్టికల్చర్ వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని తద్వారా ఏపీఐఐ ఏటీపీ ప్రాజెక్టులో ఎన్నో రకాల సబ్సిడీలు ఉన్నాయని ఈ సబ్ డివిజన్ పరిధిలో ఎస్.రాయవరం మండలలో ఉన్నాయని ముఖ్యంగా కూరగాయలు ఆరుతడి ప్రోత్సహించడం జరుగుతుందని రైతులకు ఏ విధమైన సహాయ సహకారాలు అందించడానికి రైతులు నన్ను నేరుగా కలవచ్చని ఎప్పటికప్పుడు వ్యవసాయ రంగంలో మార్పులను గమనిస్తూ పండ్ల తోటలు కూరగాయలు ఫ్రూట్స్ జీడితోటలను ప్రోత్సహించాలని అన్నారు. బీసీటీ శాస్త్రవేత్త మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం సేంద్రియ వ్యవసాయాలపై సస్యరక్షణ సేంద్రియ ఎరువుల తయారీ వాటి ఉపయోగాలు అవగాహన కల్పించారు. సంస్థ టీం లీడర్ జి.ఎల్.నాయుడు, బీసీటీ శాస్త్రవేత్త ప్రవీణ్ గ్రామ సర్పంచ్ అబ్బాయి దొర మాజీ సర్పంచ్ పోతు రంగారావు శివరాం కన్నూరు శ్రీకాళహస్తి మహిళలు గ్రామ పెద్దలు సచివాలయ సిబ్బంది సెక్రటరీ వీఆర్వో, సమస్థ సిబ్బంది కొన అప్పారావు, చక్రవర్తి పాల్గొన్నారు

## అల్లరి చేసిన చిన్నారులు.. ఆకట్టుకున్న ప్రదర్శనలు

### ఘనంగా కేజీబీవీలో బాలల దినోత్సవం

నక్కపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త



జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో సోమవారం చిన్నారులు, బాల బాలికలు అల్లరి చేసి ఆకట్టుకునే వివిధ జాతినేతల వేషధారణలతో పలు ప్రదర్శనలిచ్చారు. మండలంలోని కేజీబీవి పాఠశాలల్లో బాలబాలికలు ముందుగా మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రిన్సిపాల్ త్రివేణి ఆధ్వర్యంలో ఘనంగా నివాళ్లు అర్పించారు. ఇదిలా ఉండగా మండలంలోని ఎలిమెంటరీ, ఉన్నత పాఠశాల, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. కేజీబీవీలో నెహ్రూ వేషధారణతోపాటు జాతినేతల వేషధారణలతో పలు ప్రదర్శనలు, ప్రసంగాలు ఇవ్వడంతో విశేషంగా ఆకట్టుకున్నాయి. గురూస్ హైస్కూల్‌లో డైరెక్టర్ సుబాని ఆధ్వర్యంలో అట్టహాసంగా బాలల దినోత్సవాన్ని ఆవరణలో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బి.పుష్పరాగం, లలితా, వేమగిరి నూకరాజు, భవాని, కోడి శ్రీనివాసరావు, పి.వెంకట్రావులతో పాటు పలువురు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి ప్లేట్లు పంపిణీ

ఎస్.రాయవరం, నవంబర్ 14 ప్రభాతవార్త



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని గోకులపాడు అంగన్వాడీ కేంద్రానికి చిన్నారుల కోసం జనసైనికులు ప్లేట్లు, టేబుల్స్ పంపిణీ చేశారు. సోమవారం జనసేన నాయకులు శానాపతి బాబురావు (మాస్టారు) మత్తికార్తిక్‌లు ఆర్థిక సహాయంతో 40 ఎమంది చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు టేబుల్స్ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నక్కా శ్రీనివాసరావు, పిల్లి నగేష్, లింగంపల్లి నానాజీ, కొలాంటి మురళి నాగేశ్వరరావు బందోకిరాజు, ప్రసాదు, గణేష్ శ్రీను, నాగరాజు, వీరబాబు, లోవరాజు, రఘు, నాని (దాదా), లచ్చ, సతీష్‌లు పాల్గొన్నారు.

## ఉదార స్వభావులు డా.పివిజి రాజు

### - వర్ధంతి కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, నవంబర్ 14 ప్రభాతవార్త



నిరంతరం ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా ఆలోచించే ఉదార స్వభావులు పూసపాటి విజయరామ గజపతిరాజు అని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు ఉద్ఘాటించారు. పివిజి రాజు 27వ వర్ధంతిని పురష్కరించుకొని భీమిలి జోన్ 3వ వార్డు తెలుగుదేశం పార్టీ, ఆదర్స్ హిందీ ప్రేమిమండలి భీమిలి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ దగ్గర ఉన్న ఆయన నిలువెత్తు విగ్రహానికి గంటా నూకరాజు, ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్ తదితరులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సును కోరే నిత్య శ్రామికుడు పివిజి రాజు అని అన్నారు. విద్యకు ప్రతిరూపం ఆయన నైజమని చెప్పారు. పూసపాటి వంశీయులకు ఉండే యావదాస్తిని ప్రజా సంక్షేమం కోసం ధారాదత్తం చేసిన త్యాగమూర్తి అని కొనియాడారు. ఆంధ్రా యూనివర్సిటీ కోసం, కోరుకొండ సైనిక్ స్కూల్ కోసం, మహారాజా ఆసుపత్రి కోసం, మహారాజా విద్యాలయాల కోసం, దేవాలయాల కోసం, ఆశ్రమాల కోసం, పేదప్రజల అభ్యున్నతి కోసం కొన్ని వేల ఎకరాలను దారాదత్తం చేసిన ఘనత ఆ కుటుంబ నైజమని అన్నారు. తెలుగుదేశం పార్టీ భీమిలి జోన్ 3వ వార్డు ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్, తెలుగు యువత అధ్యక్ష, కార్యదర్శిలు కనకల అప్పలనాయుడు, కంచెర్ల కామేష్, నాయకులు రాజగిరి రమణ, పిల్లా తాతారావు, వాసుపల్లి వంశీ, వియ్యపు పోతురాజు, శ్రీ నూకాంబికా ఆటో యూనియన్ నాయకులు గెడ్డయ్య, ఉపాధ్యాయులు, విద్యార్ది విద్యార్దినులు పాల్గొన్నారు.

## దివీస్ సంస్థ సేవలు మరువలేనివి

భీమునిపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త



దివీస్ సంస్థ చేస్తున్న సేవలు మరువలేమనీ మండల విద్యాశాఖాధికారిణి కె.ఎ బాలామణి అన్నారు. దివిస్ ప్రతినిధులు డి.సురేష్ కుమార్, శేఖర్ బాబు, ఫణీంద్ర సుమారు రూ.3,75,930లతో చిట్టివలస జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు 525 మందికి హార్లిక్స్ ప్యాకెట్లు, ఎస్.ఎస్ వాటర్ బాటిల్‌లును అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారిణి మాట్లాడు తూ విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి ఈ హార్లిక్స్ ప్యాకెట్లు ఎంతో ఉపయోగపడు తున్నాయని, అంతేకాకుండా ఈ వాటర్ బాటిల్స్‌లో వాటర్ ప్రతీ గంటకు ఒకసారి త్రాగాలనీ సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్ మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడంలో దివిస్ సంస్థ, వారి ప్రతినిధులు ఎప్పుడు ముందంజలో ఉంటారని వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఎంతో మంచి పేరు సంపాదించుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి

భీమునిపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త



భీమిలి మండలం, తాళ్ళవలస తిరుమల విద్యా సంస్థల డైరెక్టర్స్ ఇ.మృత్యుంజయ రావు, ఎమ్.సత్యనారాయణ, కె.ఎన్.వి. సత్యనారాయణ, ప్రిన్సిపాల్ ఎమ్.బాబూరావు ఆధ్వర్యంలో సోమవారం స్వతంత్ర భారతానికి తొలి ప్రధానమంత్రి పండిట్ చాచా నెహ్రూ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జవహర్ లాల్ నెహ్రూ భారతదేశ తొలి ప్రధాని, భారత స్వాతంత్ర్య పోరాట నాయకుడని పండిత్‌గా ప్రాచుర్యం పొందిన ఈయన రచయిత, పండితుడు, చరిత్రకారుడు కూడా అని భారత రాజకీయలలో శక్తివంతమైన నెహ్రూ-గాంధీ కుటుంబానికి ఈయనే మూల పురుషుడని ఈయనకు పిల్లలు అంటే చాలా ఇష్టం అని ఈయన పుట్టినరోజు నాడు భారత ప్రభుత్వం బాలల దినోత్సవంగా నిర్వహించమని తెలియజేసిందని విద్యార్థులకు చెప్పారు. విద్యార్థులకు చక్కని పాటలు ఆటలు ఆడి పాడి ఆనందంగా గడిపారు. పోటీలల్లో గెలిచిన వారికీ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన కార్యక్రమం

భీమునిపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త

మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తున్న డొకరపేట (కృష్ణంరాజుపేట) రామాలయం భీమిలి మండలం, డొకర పేట శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి సేవ పీఠంలో 41 రోజులు నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా 19 అక్టోబర్న ప్రారంభమై 28 నవంబర్ వరకు అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. ప్రతిరోజు రోజుకో కొత్త రుచులతో అయ్యప్ప స్వామియే పరితపించే విధంగా అక్కడ నిర్వాహకులు చేస్తున్నటువంటి కార్యక్రమం వర్ణనాతీతం అని ఎందుకంటే రోజుకి సుమారు 750 నుంచి 800 అయ్యప్ప స్వామి భక్తులు, భవాని దీక్షాపరులు, శివ భక్తులు ఈ కార్యక్రమానికి వస్తున్నారని... డొకరపేట (కృష్ణంరాజుపేట) రామాలయంలో అన్నదానం ఒక్కసారైనా తిని వెళ్ళాలని స్వాములు భవాని లు అనుకుంటున్నారన్నారు.


## కిటకిట లాడిన శివాలయాలు.. పలుచోట్ల అన్నదాన కార్యక్రమం

ఆనందపురం, నవంబర్ 15, ప్రభాతవార్త



కార్తిక సోమవారం శివాలయాలు భక్తులతో నిండిపోయాయి. మండలంలోని ఆనందపురం, మెట్టమీద పాలెం, నేల్తేరు, గుడిలోవ, బోని, సొంటియం, కుసులవాడ గ్రామాలలో ఉన్న శివాలయాలలో భక్తులు తెల్లవారు జాము నుండి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గుడిలోవ దేవస్థానం చైర్మన్ కోరాడ గిరిరాజు ఆధ్వర్యంలో భక్తులకు ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టారు. అనంతరం భక్తులు స్థానిక ప్రజాప్రతినిధులు ఆర్థిక సాయంతో సుమారు 3000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రౌతు శ్రీను, వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, బంక మహేష్, బంక కృష్ణమ నాయుడు,షినగం పెద్ద రామారావు, షినగం చిన్న రామారావు, ఎం.రాంజీ, గంధవరపు కుమార్, చందక శంకర్, ఎన్. సోము నాయుడు, మీసాల నర్సింగరావు, బుత్తల మధు, షినగం సురేష్, పాల్లూరి రాజు, కొత్ర మల్లికార్జునరావు, లోడగల వెంకట్రావు, కోరాడ రమణ, చందక వెంకట్రావు ఆర్థిక సాయం అందజేశారు.

## ఘనంగా చిల్డ్రన్స్ డే



ఆనందపురం, నవంబర్,14, ప్రభాతవార్త

చిల్డ్రన్స్ డే సందర్భంగా వేములవలస పంచాయతీ ఎంపీపీ ప్రైమరీ స్కూల్ నందు టీడీపీ యువ నాయకుడు ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ రావు ఆధ్వర్యంలో సోమవారం బాలల దినోత్సవం పురస్కరించుకొని స్కూల్లో ఆటల పోటీలు నిర్వహించి పదివేల రూపాయలతో గెలుపొందిన వారికి జ్ఞానేశ్వర్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. దీనికి గాను ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని పిల్లలకు గుర్తు చేసి అధ్యాపకులని ఎలా గౌరవించాలో తగు జాగ్రత్తలు సూచనలు చెప్పి పిల్లల సమక్షంలో కేక్ కటింగ్ చేసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. అధ్యాపకులు స్వర్ణలత వి.సుభాషిని, టీచర్లను ఈ పిల్లలు భవిష్యత్తులో ఒక అబ్దుల్ కలాం ఒక నేతాజీ వంటి గొప్ప ప్రయోజకుల్ని తీర్చిదిద్దే బాధ్యతలు మీ పైన ఎంత ఉందని వారికి గుర్తు చేసి వారి యొక్క సేవను ఈ సభ ముఖంలో కోరాడ నవీన్ జ్ఞానేశ్వరరావు కొనియాడారు.


## భీమిలి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

భీమునిపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త

స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం,ఆర్‌టిఎస్ గ్రూప్ ట్రైనింగ్ ప్రోగ్రాం భీమిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు నిర్వహించడం జరిగింది. రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి ఆర్‌టిఎస్ (రియల్ టైం స్టాటజీ) ట్రైనింగ్ ఇవ్వటానికి ఆర్‌టిఎస్ టీం నుండి పసలపూడి జాన్, ఆరేటి మహేష్, వేముల చైతన్య, వెంకట శ్యామ్, వచ్చి ఆర్టిఎస్ గ్రూప్ కొరకు ట్రైనింగ్ ప్రోగ్రాం ఇవ్వడం జరిగింది. గ్రూపులో చేయవలసిన కార్యచరణ తెలియజేస్తూ అందరికీ అవగాహన వచ్చే విధంగా ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యనిర్వ కార్యదర్శి పిల్ల వెంకట్రావు, రాష్ట్ర పద్మశాలి సభ్యులు వానపల్లి సత్య, రాష్ట్ర సాధికారిక కమిటీ డొకర అప్పలనారాయణ, ఆనందపురం మండల పార్టీ ప్రెసిడెంట్ బొద్దాపు శ్రీనివాస్ పద్మనాభ మండల పార్టీ ప్రెసిడెంట్ కోరాడ రమణ వార్డు అధ్యక్షులు బడి గంట నీలకంఠం, పాసి నర్సింగరావు, శెట్టిపల్లి గోపి, పంచదార శ్రీనివాసరావు, పద్మనాభం మండల యువత అధ్యక్షులు కాళ్ళ సత్యానారాయణ, విశాఖ పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయి వెంకటరమణ, భీమిలి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పతివాడ రాంబాబు, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు బోయి రమాదేవి, నియోజకవర్గ వాణిజ్య విభాగం ఉప అధ్యక్షులు ఎరబాల అనిల్ ప్రసాద్, లిభీమిలి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఆర్ టి ఎస్ గ్రూప్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించిన భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు పాల్గొన్నారు.

## సూర్య ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా దీపోత్సవం

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త



విరాట్ హిందూ సమ్మేళనంలో దీపోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సూర్య ఉత్సవ కమిటీ ప్రతినిధులు, సన్ గ్రీన్ శృతి టీం కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఎఎస్ రాజా మైదానంలో నిర్వహించింది. భక్తులకు ఉచితంగా దీపాలను అందజేశారు. దీపోత్సవాన్ని శ్రీనివాసానంద సరస్వతి స్వామి, ఎంపీ జీవీఎల్ నరసింహారావు, ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. భక్తులు కార్తీక దీపాలు వెలిగించి ఆ పరమేశ్వరుడిని పూజించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కోటి కార్తీక దీపాలు వెలిగించడంతో ప్రాంగణం దేదీప్యంగా వెలిగిపోయింది. దీప కాంతులతో ఆ ప్రాంతమంతా సరికొత్త శోభతో నిండిపోయింది. ఈ సందర్భంగా సన్ గ్రీన్ శృతి మాట్లాడుతూ, పరమశివునికి అంత్యంత ప్రీతి పాత్రమైనది కార్తీక మాసం అని అన్నారు. కార్తీక దీపోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తుల పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. కార్తీక మాసంలో శివుని పేరున దీపం వెలిగిస్తే ఎంతో పుణ్యం కలుగుతుందని ఆమె వివరించారు.

## పల్లెల అభివృద్ధితో పాటు నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యం



విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు మీనాల్ యువ సంఘటన భారత్ జాతీయ అధ్యక్షులు నవదీప్ రామనంద్ తెలిపారు. నగరంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఏపీ మీనాల్ యువ సంఘటన్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బీచ్‌రోడ్డులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనతరం నవదీప్ రామనంద్ మాట్లాడుతూ, పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్, నిర్మాణ భారత్ సర్వీస్ సంయుక్త ఆధ్వర్యంలో మినాల్ సంఘటన ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు విద్య, వైద్య సేవలు అందించడమే తమ ప్రాజెక్టు లక్ష్యమని వివరించారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే దేశం మరింత ప్రగతిని సాధిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో తాము పల్లెల అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రాజెక్టును దేశవ్యాప్తంగా దశలవారీగా అమలు చేస్తున్నామని నవదీప్ రామనంద్ తెలియజేశారు. మీనాల్ యువ సంఘటన ప్రాజెక్టు రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఎంవీకె ప్రసాద్ మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యకలాపాలను ఈ నెల 20వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్టు వివరించారు. 20 నుంచి తమ ప్రాజెక్టులో చేరిన ఉద్యోగులందరికీ నియామక పత్రాలు, గుర్తింపు కార్డులను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రజిత్ సింగ్,నిర్మాణ ఎండీ భవాని, దినేష్ అగర్వాల్, జితేంద్ర పరిహార్, లోకగోపి, భానుశ్రీ, శైలజ, వాసు, మణికంత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకులు 'సూరాడ'కు ఘన సత్కారం

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త



55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా సోమవారం ఉదయం సిరిపురం సమీపంలో వున్న వీఎంఆర్‌డిఎ చిల్డ్రన్స్ ఎరీనాలో నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావును మంత్రి గుడివాడ అమర్‌నాథ్, జిల్లా కలెక్టర్ మల్లికార్జున, ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్‌కుమార్, తిప్పల నాగిరెడ్డి, జిల్లా గ్రంథాలయ శాఖ ఛైర్‌పర్సన్ కొండా రమాదేవి చేతులమీదుగా ఘనంగా సత్కరించారు. 114 సార్లు రక్తదానం చేయడంతో పాటు, చుట్టుపక్కల పేద విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన అందిస్తూ, సంస్థ ఏర్పాటు నుంచి నిత్యాన్నదానాన్ని నిర్వహిస్తుండడం, అనాథ వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్న సూరాడ అప్పారావును పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ, డీసీఎంఎస్ ఛైర్‌పర్సన్ పల్లా చినతల్లి తదితరులు పాల్గొన్నారు.

## 'గ్రేటర్' కమిషనర్ రాజాబాబును అభినందించిన జెమ్స్ ప్రతినిధులు



విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త

దేశ ప్రధాని నగర పర్యటన ఎంతో స్ఫూర్తితో విజయవంతంగా జీవీఎంసీ ఉద్యోగులుచే నిర్వహించిన కమిషనర్ పి. రాజా బాబును జీవీఎంసీ ఎంప్లాయిస్ మినిస్టీరియల్ స్టాఫ్(జెమ్స్) ప్రతినిధులు అభినందించారు. సోమవారం మధ్యాహ్నం జీవీఎంసీ కార్యాలయంలో కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా జెమ్స్ ప్రతినిధులు కలిశారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ విశాఖ పర్యటన దిగ్విజయంగా పూర్తిచేసినందుకు జీవీఎంసీ కమిషనర్ రాజాబాబును వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, జీవీఎంసీ సిబ్బంది, ఉన్నతాధికారులు, జెమ్స్ కలిసికట్టుగా దేశ ప్రధాని పర్యటనను విజయవంతం చేశారని కొనియాడారు. ఈ అభినందన కార్యక్రమంలో జీవీఎంసీలోని ఎంప్లాయిస్ మినిస్టీరియల్ స్టాఫ్ ప్రతినిధులు సిహెచ్ రామనారాయణ, ఏ.అప్పలనాయుడు, టి.నాగేంద్ర, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాంబమూర్తి స్వామి వారి శులాలు మహోత్సవం


అనకాపల్లి, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజక వర్గం మునగపాక మండలం నాగులపల్లి గ్రామంలో సాంబమూర్తి స్వామివారి శులాలు మహోత్సవం సందర్భంగా మునగపాకతెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు విచ్చేసిన బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి మల్ల సురేంద్ర చేతుల మీదుగా భక్తులకు ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా నాగులపల్లి గ్రామంలో పండుగను ఇంత ఘనంగా చేస్తున్న నిర్వాహకులను మల్ల సురేంద్ర అభినందించారు. కార్యక్రమంలో బీసీ సాధికార సమితి రాష్ట్ర డైరెక్టర్ ఎల్లపు శ్రావణకుమార్, సూరిశెట్టి శివాజీ, పెతకంశెట్టి రాజు, పొలమరశెట్టి నాగు, మల్ల రమేష్, పోలవరపు శ్రీనాథ్, కొణతాల పాంగురంగారావు, బీటీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ కార్యాచరణపై డిసెంబర్ 10

### -అంబేద్కర్ ఆలోచనా ఫౌండేషన్ సదస్సు



అల్లిపురం, నవంబర్ 14, ప్రభాతవార్త

2024లో జనరల్ ఎన్నికల్లో ప్రతి పార్లమెంట్, జనరల్ అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థులుగా న్యాయ వాద ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులను ఎంపిక చేసేందుకు డిసెంబర్ 10వ తేదీన విజయవాడ అయిలాపురంలోని గల ఫంక్షన్ హాల్లో ఉదయం పదిగంటలకు సామాజిక రాజకీయ పరిస్థితులపైనా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపైనా పార్లమెంట్, అసెంబ్లీ పోటీలో కమిటీల భవిష్యత్ కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందిస్తామని అంబేద్కర్ ఆలోచనా ఫౌండేషన్ రాష్ట్రచైర్మన్ పినిపె వెంకటరమణ, రాష్ట్ర కన్వీనర్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్ కుమార్ తెలిపారు. జిల్లా కోర్టు సమీపంలోగల బీసీకె చాంబర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్ని సామాజికవర్గాల అధ్యక్షులు, కార్యదర్శులతో వర్చువల్ నిర్ణయం తీసుకుంటున్నామన్నారు. ఏ రాజకీయ పార్టీతోను సంబంధాలు లేకుండా ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలన్నామని ఇది ఒక ఉద్యమంగా తీసుకువెళ్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుచేయాలని రాజ్యాంగాన్ని పరిరక్షించాలని న్యాయవాదుల రక్షణ చట్టాలని నినాదించారు. ఈసమావేశంలో అంబేద్కర్ ఆలోచనా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి చిన్నారావు, కన్వీనర్ డా.బోనుబాబు, సూర్యారావు, గంధ్యాడ నిర్మల, పిల్లి శ్యామలా, మహిళా కన్వీనర్ నాగమణి, అసెంబ్లీ కన్వీనర్ పి పద్మాబాయి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నిరసన - ఇది దారుణం

నక్కపల్లి, నవంబర్14, ప్రభాతవార్త



ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలాలు లబ్దిదారులుకు ఉపయోగపడే విధంగా లేవని జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రపార్టీ పిలుపు మేరకు మండలంలోని ఎస్.నరసాపురం, చందనాడ ప్రాంతాల్లో లబ్దిదారులకు కేటాయించిన స్థలాలు నిర్మాణాలు



చేయడానికి యోగ్యంగా లేవని, నీలకుండీల నరసాపురంలో 104మందికి ఇళ్లు స్థలాలు ఇస్తే నలుగురు మాత్రమే ఇళ్లుకట్టుకున్నారని దీనిని బట్టి చూస్తే పేదల ప్రట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందోనన్నారు. జనసేన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చందనాడ, నీలకుండీల నరసాపురంలో లబ్దదారులకు కేటాయించిన ఇళ్లస్థలాల వద్ద జగనన్న ఇల్లు - పేదలందరికీ కన్నీళ్లు అనే నినాదంతో నిరసన తెలిపారు. పలువురు జనసేన కార్యకర్తలు పిక్కిస్వామి ఉన్నారు.

## నక్కపల్లి డిగ్రీ కళాశాలకు స్థలం ఏర్పాటు

నక్కపల్లి,నవంబర్14,ప్రభాతవార్త



నక్కపల్లి డిగ్రీ కళాశాల నిర్మాణానికి సంబంధించిన స్థల సేకరణ విషయమై నక్కపల్లి వారపు సంత వద్ద ఉన్న స్థలాన్ని తహాశీల్దార్ సుబ్రహ్మణ్య శాస్త్రి సోమవారం పరిశీలించారు. ఇటీవల ఉన్నత విద్యాశాఖా కమీషనర్ పోలా భాస్కర్ ఆదేశాల మేరకు సంతను ఆనుకొని ఉన్న ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని డిగ్రీ కళాశాలకు అనుగుణంగా ఉంటుందని భావించి,



తహాశీల్దార్ సుబ్రహ్మశాస్త్రి, సర్వే బృంధంతో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీతో కలసి స్తలాన్ని సర్వేచేసి డిగ్రీ కళాశాలకు స్థలాన్ని కేటాయించేందుకు సిద్దమయ్యారు. ఈ మేరకు పరిశీలించిన భూముల వివరాలను సర్వే నివేదికను జిల్లా కలెక్టర్‌కు, కమీషనర్‌కు పంపిస్తామని తహాశీల్దార్ స్థానిక విలేఖరులకు చెప్పారు.

## రౌండ్ టేబుల్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త



రౌండ్ టేబుల్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం శాంతి ఆశ్రమంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. రౌండ్ టేబుల్ ప్రతినిధులు మక్సద్ అహ్మద్, సౌరభ్ ధనుక, నీలేష్ జైన్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. పిల్లలకు వినోదం కోసం మ్యాజిక్ షో కూడా ఏర్పాటు చేసి... పిల్లలందరికీ మానసిక ఉత్సాహాన్ని అందజేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులుకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ సభ్యులు సుప్రజ కంచర్ల, భారత్ కల్లపొడి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి

### కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మీ వెల్లడి

అగనంపూడి ప్రభాతవార్త

85వ వార్డు పినమడక ఆ ఏరియా లో విశాక మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాలు మేరకు 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మీ ప్రసాద్ క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) మరియు స్వేచ్ఛ సర్వేక్షన్ 2023 లో భాగంగా పరిసరాలు పరిశుభ్రత మరియు చెత్త విభజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా గాజువాక జోనల్ కమీషనర్ సింహచలం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఎస్ కిరణ్‌కుమార్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్‌సి మాట్లాడుతూ చెత్తను తడి మరియు పొడి చెత్త, ప్రమాదకర చెత్తగా వేరుచేసి రోజూ మన ఇంటికి వచ్చే జీవీఎంసీ పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని తెలియజేశారు. అదేవిధంగా మన చుట్టూ ఉన్నపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత మన అందరు మీద ఉంది అని తెలియజేయడం జరిగింది. అదే విధంగా వాలంటీర్స్ సచివాలయం సిబ్బంది ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో వుండాలి అని తెలిపారు. మన వద్ద వున్న తడి చెత్తతో హోమ్ కంపోస్టింగ్ తయారు చేసుకోవచ్చు అని దాని ద్వారా మొక్కకు నాణ్యమైన పోషక పదార్ధాలు అందే అవకాశం ఉందని ప్లాస్టిక్ వాడకం ఆరోగ్యానికి మంచిదికాదు అని ఫ్యూచర్ లో మన వెనుకటితరాలు వారికి చాలా సమస్యలు వచ్చే అవకాధం ఉందని ప్లాస్టిక్‌కి బదులు గుడ్డ సంచులు వాడాలని, వార్డు కార్పొరేటర్ మాట్లాడుతూ మా వార్డులో తప్పనిసరిగా కమిషనర్ వారు ఇచ్చిన ఆదేశాలు పాటిస్తాము అని తప్పనిసరిగా స్వేచ్ఛ సర్వేక్షన్ 2023లో మెరుగైన రాంక్ సాధించడానికి మావార్డులో కృషి చేస్తేమన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లపు ప్రసాద్, జోనల్ శానిటరీ సూపర్వేజర్ బివి రామారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ బి సీతరామయ్య, గ్రామ ప్రజలు వార్డు సచివాలయం సిబ్బంది,వార్డు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలల వసతి గృహంలో ఘనంగా బాలల హక్కుల వారోత్సవాలు



ఆరిలోవ, నవంబర్ 14, ప్రభాతవార్త

స్థానిక 13వ వార్డు దీనదయాళ్‌పురంలో ఉన్న ప్రభుత్వ బాలల వసతి గృహం సూపరింటెండెంట్ వీరయ్య ఆధ్వర్యంలో సోమవారం బాలల హక్కుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల కమిషన్ సభ్యులు గొందు సీతారామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలు మారుతున్న కలానుగుణంగా పరిస్థితలపై అవగాహన పెంపొందుకుని జాతీయ నాయకుల జీవిత చరిత్రలు చదువుతూ మంచి అభిప్రయాలతో మంచి నడవడికతో జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఉద్బోదించారు. మంచి జీవన విధానంతో ఆర్థిక సామాజిక రంగాలలో మంచి రక్షణ సంరక్షణ విధానంతో అన్నీ రంగాలలో అభిరుధి పొందే హక్కు కలిగివున్నారని ప్రభుత్వం, బాలల అభివృద్ధికి అన్ని చర్యలు సదుపాయాలు కలగజేయడం జరిగిందని బాలలు మంచి దిశ నిర్దేశంతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సాధికరత సేవా సంస్థ కార్యదర్శి కెకె వి బులికృష్ణ, బాలల సంక్షేమ కమిటీ అధ్యక్షులు కె ఎల్ ఆర్ రాధ, లక్ష్మి, చైల్డ్‌లైన్ 1098 జిల్లా సమన్వయకర్త జీ డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అనీల్ నీరుకొండ హాస్పిటల్‌లో వరల్డ్ డయాబిటీస్ డే అవగాహన సదస్సు

అల్లిపురం, నవంబర్ 14, ప్రభాతవార్త



వరల్డ్ డయాబిటిక్ డే సందర్భంగా మంగళవారం అనీల్‌నీరు కొండ హాస్పిటల్ తగరపువలస నందు డయాబెటిక్ మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా షుగర్ వ్యాధి నియంత్రణ చికిత్సా విధానం గురించి జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డా.రామలక్ష్మి, మెడికల్ సూపరిన్‌టెండెంట్ డా.క్రిష్ణమూర్తి, ప్రిన్సిపాల్ డా.రాధామాధవ్ త్రిపాఠి పాల్గొని మాట్లాడుతూ 500 మంది రోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి వారికి ఉచిత షుగర్ రక్త పరీక్షలు నిర్వహించారు. తదుపరి విద్యార్థులు, వైద్యులు నిర్వహకులు, తరగపువలస నందు ర్యావిల పాల్గొని అక్కడి ప్రజలకు షుగర్ వ్యాధి గురించి అవగాహన కలిపంచారు. అనిల్‌నీరుకోండ హాస్పిటల్ నందు నెఫ్రాలజీ (డయాలిసిస్ సేవలు) కార్డియాలజీ న్యూరాలాజీ, యూరాలజీ, అత్యవసర వైద్య సేవలు, అందుబాటులో ఉన్నామని, ప్రజలు ఈ వైద్య సేవలును వినియోగించుకోవాలని జనరల్ మేనేజరు గణేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నేడు విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఆడారి షెడ్యూల్ వివరాలు



అల్లిపురం, నవంబర్ 14, ప్రభాతవార్త

పశ్చిమ నియోజవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో మంగళవారం నాటి షెడ్యూలు వివరాలు వెల్లడించారు. మంగళవారం ఉదయం 9 గంటలకు 62వ వార్డు నందు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో త్రినాధపురం కమ్యూనిటీ హాలు వద్ద ఆడారి తులసిరావు ట్రస్ట్ (ఏటిఆర్ ట్రస్ట్) వారి సౌజన్యంతో ఉచిత గుండె పరీక్ష శిబిరం ప్రారంభిస్తారు. 62వ వార్డులో జనతా కాలనీ నందుగల విశ్వబ్రహ్మణ సేవా సంఘం పెద్దలతో ఆత్మీయ సమావేశం నందు పాల్గొంటారని, అనంతరం ఇటీవల మరణించిన రావాడ అచ్చమ్మ కుటుంబాన్ని పరామర్శించడం అని తెలిపారు. 11 గంటలకు 91వ వార్డులో బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో పాత గోపాలపట్నం కరణాల వీధి నందు గడపగడపకు మన ప్రభుత్వం పూర్తయిన సందర్భంగా మంజూరైనటువంటి 20 లక్షల రూ.లతో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నందు పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం విశాఖ డెయిరీ అక్కిరెడ్డిపాలెం నందు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 57వ వార్డు కార్పొరేటర్ ముర్రు వాణి నానాజీ ఆధ్వర్యంలో సాకేతపురం సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నందు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం పరిధిలోగలకార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, స్టేట్ జిల్లాసిటీ సంఘాల సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సంఘటితంగానే కాపుల సమస్యలకు పరిష్కారం

### -కంచరపాలెం కేటిబి జనఐక్య సంఘం నూతన కార్యవర్గం సమావేశం

### -పాల్గొన్న డిప్యూటీ మేయర్



అల్లిపురం, నవంబర్ 14, ప్రభాతవార్త

కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాల సమస్యల పరిష్కారానికి అవసరమైన అందరి సహకారం తీసుకుంటామని మహావిశాఖ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ అన్నారు. ఇక్కడ ఇండస్ట్రీయల్ ఎస్టేట్ ప్రాంగణంలో కంచరపాలెం కేటీడీ జన ఐక్య నూతన కార్యవర్గం సమావేశం నిర్వహించారు. సంఘమునూతన కన్వీనర్ గా నియమితులైన డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ కాపులకు సంబంధించిన అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని దశలవారీగా పరిష్కరించుకుందామన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రైవేటు సంస్థలోనూ ఉపాధి అవకాశాలు దక్కించుకోవడానికి పిల్లలు పోటీ పడే విధంగా వారిని తీర్చిదిద్దాలన్నారు. విద్యా, ఉపాధి, అవకాశాలు మెరుగుపడుతున్నప్పుడే ఆర్థికంగా కుటుంబాలు బలోపేతం కాగలగుతాయనానరు. సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలను శ్రీధర్ అభినందించారు. సంఘం చైర్మన్ అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ కాపులు సమ్యలను సంఘటితముగా పరిస్కరించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఎన్నికల సమయంలో కాకుండా వేర్వేరు సందర్భాల్లో అవసరమైన పెద్దలు సహకారం తీసుకుంటే కాపుల సమస్యలను పరిస్కరించుకోవడానికి మంచి అవకాశం కలుగుతుంది అన్నారు. ప్రజలకు సంఘ సభ్యులకు మెరుగైన సేవలు అందించినప్పుడే ఆయా సంఘాలకు వారి వద్ద సముచిత స్థానం లభిస్తుంది. అన్నారు. గత కార్యవర్గంలో కూడా తాను సేవలు అందించడం జరిగిందని ఈ సారి కూడా తన శక్తి మేరకు సంఘము అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పదవులతో పని లేకుండా అందరం సమిష్టిగా ముందుకు సాగుదామని పిలుపు నిచ్చారు.

## డిసెంబర్ 18న కార్తీక వనసమారాధన

అల్లిపురం, నవంబర్14, ప్రభాతవార్త



కంచరపాలెం కేటీబీ సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 18న వన సమారాదన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు ఎం కొండబాబు ప్రధాన కార్యదర్శి మహేంద్ర తెలిపారు. సింహాచలంలో ఈ వన సమారాధన కార్యక్రమం జరుపుతామన్నారు. భవిష్యత్తులో కూడా ఈ సంఘం సభ్యులకు విశేషంగా సేవలు అందిస్తుందన్నారు. సంఘం కోసం పనిచేయడానికి వచ్చే అందరికీ కార్యవర్గంలో అవకాశం కల్పించానమన్నారు. త్వరలోనే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం సభ్యులు ను ఘనంగా సత్కరించారు. సంఘం అధ్యక్షులు మేరపు కొండబాబు,సెక్రటరీ మహేంధ్ర, ట్రెజరర్ వూడి రాము, పల్లా ఆనంద్ నారింబిల్లి వెంకట సత్యనారాయణ, పినపాత్రుని చంద్రరావు, కంపర సత్తి బాబు, కడగల రామకృష్ణ, చొక్కాకుల కాళీ ప్రసాద్, దాసరి దుర్గ, నూకరత్నం మంగ దంగెటి సత్తిబాబు, దాసరి శివ, ఇల్లపు హరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అపోలో ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్షలు

ఆరిలోవ, నవంబర్ 14, ప్రభాతవార్త



వరల్డ్ డయాబెటిక్ డే సందర్భంగా అపోలో హాస్పటల్స్ అధినేత ప్రతాప్ సి రెడ్డి ఆదేశాలు మేరకు విశాఖ నగరం అంతట మధుమేహం రక్త పరీక్షలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అపోలో హాస్పటల్స్ సిఒఒ జె.రామచం ద్ర మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం మన దేశంలో సుమారు 77 మిలియన్ల మంది ప్రజలు మధుమేహం వ్యాధితో బాధపడుతున్నారని, భారత ప్రభుత్వ కుటుంబ సంక్షేమ శాఖ వారి అధ్యయం ప్రకారం 45 సంవత్సరాల వయస్సుగల వారిలో సుమారు 11.5 శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నారన్నారు. మధుమేహం రోగులకు తమవంతుగా ఎంతో కొంత సహాయాన్ని అందించాలనే సదుద్దేశంతో విశాఖ నగరంలోని ప్రముఖ షాపింగ్ కాంప్లెక్షులు, బీచ్ రోడ్డు, కొన్ని ప్రముఖ సంస్థలలో, అపోలో ఫార్మసీస్ నందు ఉచితంగా సుమారు ఐదు వేల మందికి రక్త పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రపంచ మధుమేహం దినోత్సవం సందర్భంగా సామాన్యులకు అందుబాటులో డయాబెటిక్ స్క్రీనింగ్ ప్యాకేజీని అపోలో హాస్పటల్లో అందిస్తున్నారని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మధుమేహం వ్యాధిని ప్రథమ దశలోనే గుర్తించి చిన్న చిన్న ఆహార మార్పులు, జీవనశైలిలో మార్పులు చేసుకొని పెద్ద ఆనారోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిఒఒ కోరారు.

## అనకాపల్లి జిల్లా ఎస్పీ స్పందనకు 30 ఫిర్యాదులు

అనకాపల్లి ప్రభాతవార్త

జిల్లా పోలీసు కార్యాలయంలో నవంబర్ 14న ఎస్పీ ఎంఎస్ గౌతమిశాలి, స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి, వారి సమస్యల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని ఫిర్యాదుదారలకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.

## భూ బాధితులకు న్యాయం జరిగేనా ?

(సింహచలం, ప్రభాతవార్త)



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి దేవస్థానం భూములకు, పంచగ్రామాల భూబాధితులకు న్యాయం జరుగుతుందా, లేదా అంటూ పంచగ్రామాలు ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. 2004 వరకు దేవస్థానంకు ఎల్.ఆర్.సి అప్లికేషన్లు 6,110 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో 2,514 మందికి ఎల్.ఆర్.సి. మంజూరు అయినాయి. ఇంకా పూర్తిగా చెల్లించిన 794 ఎల్.ఆర్.సి పెండింగ్ ఉన్నాయి. అదేవిధంగా 2,802 అప్లికేషన్స్ కొద్ది మొత్తాన్ని చెల్లించారని విశ్వసనీయ సమాచారం. 2004 తరువాత ఎవరికి నచ్చినట్లు వారు వారి వివిధ ఉత్తర్వులతో నిర్మాణాలు జరిగాయి. ఎల్.ఆర్.సిలను ఏమార్చి నిర్మాణాలు జరుగుతున్న, ఏంటది అని అధికారలను అడిగితే వారికి ఎల్.ఆర్.సి ఉందని మేము తనిఖీ చేశామని అధికారలు చెబుతున్నారు. పేద, సామన్య, మధ్యతరగతి భూ బాధితులు వాపోతున్నారు. దశాబ్దాలుగా ఆ భూములను సాగు చేసుకుంటూ శిస్తు కడుతున్న వాటిపై హక్కు మాత్రం వారికి లేదు. ఇల్లు రిపేరు చేయించుకోవాలన్న అనుమతులు లేవాయే. ఆయా ప్రభుత్వాలు 100 గజాల్లోపు ఎవరిని ఇబ్బంది పెట్టవద్దని చెబితే, వీటిపై ఓ ఉన్నతాధికారి ఎవరికి ఎటువంటి అనుమతులు ఇవ్వద్దని కోర్టు నుంచి ఉత్తర్వులు తీసుకోచ్చారని సమాచారం. ఎన్నికలు వచ్చినప్పుడల్లా భూసమస్య పరిష్కరిస్తామని నాయకులు చెప్పే మాటలు నమ్మి ఓట్లు వేస్తున్న ఆ పేద ప్రజలకు చివరికి నిరాశే ఎదురవుతోంది. ఎన్నికలు ముందు రాజకీయ పార్టీలు హామీలు ఇస్తూనే ఉన్నాయి. ప్రభుత్వాలు మారుతూనే ఉన్నాయి. పంచగ్రామాలు భూబాధితులు తలరాతలు మాత్రం మారడం లేదు. ఒకటా రెండా ఇప్పటికి రెండున్నర దశాబ్ధాలు గడుస్తోంది. సమస్య ప్రస్తావనకు వచ్చేటప్పుడల్లా న్యాయస్థానం పేరుచెప్పి పాడిన పాటే పాడుతున్నారు. న్యాయస్థానం ముందు వాదనలు వినిపించడంతో ప్రభుత్వ, దేవదాయశాఖ ప్రతినిధులు విఫలమవుతున్నారు. దీంతో భూసమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో ప్రయత్నాలు జరగడంలేదన్న అనుమానం సర్వత్రా వ్యక్తమవుతుంది. పాత ఇల్లుకు మరమ్మత్తులు, శిధిలమైపోతున్న వాటి స్థానాల్లో పునర్నిర్మాణాలకు అనుమతిలివ్వాలని బాధితులు మొరపెట్టుకుంటున్న పట్టించుకున్న నాధుడు లేడు. కాని కొంతమంది వారి వారి పలుకుబడి ఉపయోగించి నిర్మాణాలు సాగిస్తున్న దేవస్థానం అధికారలు వారికే వత్తాసు పలుకుతున్నారు. ఇటీవల కాలంలో దేవస్థానం భూపరిరక్షణ అధికారలు కొంతమంది చూసి చూడనట్టు అనుమతులు ఇచ్చినట్లు ఇస్తూ ఇదిగో అల్లా విలేకరి పోటోలను ఇటకు పెట్టారని మధ్యతరగతి చిన్న చిన్న నిర్మాణాలను కూలగొడుతున్నారు. భూపరిరక్షణ విభాగం వలన ఏడాది అప్పన్న దేవస్థానంకు సుమారు రెండు కోట్ల రూపాయలు నష్టం వాటిల్లుతుంది. పోని భూ అక్రమణలు నిర్మాణాలు ఆగుతున్నాయా ? అంటే అదిలేదాయే అంటూ బాధితులు వాపోతున్నారు.

# కళ్లుతిరిగి కిందపడ్డ యంగ్ హీరో



టాలీవుడ్ యంగ్ ఈరో నాగశౌర్య స్వల్ప అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారు. తాజా సమాచారం ప్రకారం నాగశౌర్య షూటింగ్ స్పాట్‌లో కళ్లు తిరిగి పడిపోయారు. ఈపాత్ర కోసం తన బెస్ట్ ఇవ్వటానికి గత 3 రోజులుగా డైట్‌లోఉన్నారు. కళ్లు తిరిఇ పడిపోవటంతో వెంటనే హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఎఐజి ఆసుపత్రికి ఆయన్ని తరలించారు. డీహైడ్రేషన్ కు గురయ్యారని, ఆయన ఆరోగ్యంపై ఆందోళన చెందాలిసన పని లేదని వైద్యులుతెలిపారు. మంగళవారం డిశ్చార్జి చేస్తారి తెలిపారు. కాగా రానున్న ఆదివారం బెంగళూరులో నాగశౌర్య, అనుషా శెట్టిల వివాహం జరగనున్న సంగతి తెలిసిందే.

# 'శాసన సభ' లిరికల్ వీడియో

కేజీఎఫ్, కేజీఎఫ్2 చిత్రాలతో సంగీత దర్శకుడిగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన మ్యూజిక్ దర్శకుడు రవిబసుర్, ..ఇపుడు సంగీతం అందిస్తున్న మరో పాన్‌ఇండియా మూవీ 'శాసన సభ'.. ఇంద్రసేన, ఐశ్వర్యరాజ్ జంటగా సీనియర్ నటుడు డాక్టర్‌రాజేంద్రప్రసాద్, సోనియా అగర్వాల్, పృధ్వీరాజ్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ ,కన్నడ భాషల్లో తెరకెక్కుతోంది.. ఈచిత్రానికి వేణు మణికంటి దర్శకుడు.. తులసీరామ్ సాప్పని, షణ్ముగం



సాప్పనిలు సాబ్రో ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఈచిత్రానికి సంబంధించిన ఓ ప్రత్యేక పాటను విడుదల చేశారు. హెబ్బాపటేల్ నటించిన ఈ ఐటమ్‌సాంగ్‌ను ప్రముఖ గాయని మంగ్లీ ఆలపించారు.. ఈచిత్రం విశేషాలను నిర్మాత తెలుపుతూ పాన్‌ఇండియా సినిమాగా రూపొం దుతున్న పొలిటికల్ థ్రిల్లర్ మూవీ అన్నారు. యూనివర్సల్ కథాంశంతో రూపొందుతున్న ఈచిత్రా నికి రవిబసుర్ అందిస్తున్న సంగీతం, నేపథ్య సంగీతం మెయిన్‌పిల్లర్‌గా ఉంటాయన్నారు. ఆయన˘తో పనిచేయటం గర్వంగా ఉందన్నారు. హెబ్బాపటేల్ ప్రత్యేక పాట చిత్రంలో ఎంతో కలర్‌ఫుల్‌గా ఉంటుందన్నారు. ఈ పాటకు మంచి స్పందన వచ్చిందన్నారు. త్వరలోచిత్రం ట్రైలర్‌ను విడుదల చేస్తామన్నారు.వచ్చేనెలలో చిత్రాన్ని విడుదల చేస్తామని తెలిపారు.

# డివోషనల్ మిస్టీరియస్ థ్రిల్లర్ 'వారాహి'

వారాహి అమ్మవారిని ఏడుశక్తి రూపాల్లో ఒకరిగా కొలుస్తారు. ఏడుగురు దేవతా మాతృమూర్తుల్లో వారాహి ఒకరు. వరాహ స్వామి శక్తి నుంచి ఉద్భవించిన వారాహి అమ్మవారి ఆలయ నేపథ్యంలో సుమంత్ హీరోగా వారాహి చిత్రాన్ని రూపొందిస్తున్నారు దర్శకుడు సంతోష్ జాగర్లపూడి.. వీరి కాంబినేషన్లఓగతంలో సుబ్రహ్మణ్యపురం అనేసినిమా రూపొందింది.. ఈసినిమా మంచి విజయం అందుకుంది. ఈనేపథ్యంలో సుమంత్, సంతోష్ జాగర్లపూడి కొత్త చిత్రం వారాహి ఆసక్తి నెలకొల్పుతోంది.. ఈచిత్రాన్ని జీకే మూవీ మేకర్స్ పతాకంపై రమాదేవి నారగాని నిర్మిస్తున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో పూజా



కార్యక్రమాలతో ప్రారంభమైంది.. ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. నిర్మాత సురేష్‌బాబు కెమెరా స్విచ్చాన్‌చేశాను.. డివోషనల్ బేస్డ్ మూవీగా ఓ సరికొత్త కాన్సెప్ట్‌తో ఈచిత్రాన్ని రూపొందిస్తున్నట్టు మేకర్స్ తెలపిఆరు. ఈసందర్భంగా దర్శకుడు సంతోష్ జాగర్లపూడి మాట్లాడుతూ, సప్త మాతృకల్లో ఒకరైన వారాహి అమ్మవారి నేపథ్యంలో డివోషనల్ మిస్టీరియస్ థ్రిల్లర్‌గా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు.. వచ్చేనెల నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభవుతుందన్నారు.. హీరో సుమంత్ మాట్లాడుతూ, ఈ కథ చెప్పగానే క్లాప్స్ కొట్టానని అన్నారు. భారీఎత్తున ఈసినిమాను చేయబోతున్నామనిఅన్నారు. మా కాంబినేషన్‌లో మరో మంచి చిత్రంగా ఉంటుందన్నారు. ఈచిత్రం కచ్చితంగా ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుం దన్నారు. సత్యసాయి శ్రీనివాస్, గెటప్ శ్రీను, కృష్ణచైతన్య ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈశ్వర్ చంద్ సంగీతం అందిస్తున్నారు. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.

# ఎపి04 రామాపురం

ఆర్ఆర్ క్రియేటివ్ క్రియేషన్స్ పతాకంపై ఎస్‌వి శివారెడ్డి సమర్పణలో రామ్ జక్కల, అఖల ఆకర్షణ నటీనటులుగా యు హేమారెడ్డి స్వీయదర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం ఎపి04 రామాపురం.. ఈచిత్రానికి సంబంధించిన రెండో లిరికల్ వీడియో పాటను ఎస్‌వి ఇంజనీరింగ్ కాలేజ్‌లో కళాశాల



యాజమాన్యం , విద్యార్థులుకలిసి ఈ పాటను విడుదల చేశారు. ఈసందర్భంగా యూనిట్ పాల్గొంది.. సినిమా హీరో రామ్ జక్కల మాట్లాడుతూ, ఈసినిమాను ప్రేక్షకులకు ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు. దర్శకుడు యు.హేమారెడ్డి మాట్లాడుతూ, ఈ సినిమానుచాలా కష్టపడి ఇష్టంతో చేశామని అన్నారు. సినిమాను త్వరలో విడుదల చేస్తున్నామని తెలిపారు. అందరి సపోర్ట్ మా చిత్రబృందానికి ఇవ్వాల్సిందిగా కోరుతున్నానని అన్నారు.

# విశాల్ గొప్ప విజయం అందుకోవాలి

## -'లాఠీ' ఈవెంట్‌లో విజయేంద్ర ప్రసాద్



మా అబ్బాయి రాజమౌళి మాదిరిలాగే విశాల్ కూడ గొప్ప విజయాన్ని అందుకోవాలని ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్ అన్నారు. హీరో విశాల్‌-రానా ప్రొడక్షన్స్ పాన్ ఇండియా మూవీ లాఠీ టీజర్, ఫస్ట్‌సింగిల్, గ్లింప్స్ లాంచింగ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విజయేంద్ర ప్రసాద్ మాట్లాడారు. విశాల్ హీరోగా ఏ.వినోద్‌కుమార్ దర్శకత్వం లో రానాప్రొడక్షన్స్ పై ఈచిత్రం రాబోతోంది.. రమణ, నంద సంయుక్త నిర్మాణంలో భారీగా తెరకెక్కిస్తున్నారు. విశాల్ సరసన సునయన హీరోయిన్‌గా నటిస్తోంది. తెలుగు, తమిళ, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో డిసెంబర్ 22న విడుదల కానుంది. ఈ పాన్‌ఇండియా మూవీ టీజర్, ఫస్ట్‌సింగిల్, గ్లింప్స్ లాంచింగ్ ఈవెంట్‌ను హైదరాబాద్ జెఆర్సీ కన్వెన్షన్ హాలులో నిర్వహిం చారు. కార్యక్రమంలో హీరో కార్తికేయ, శివబాలాజీ , మధుమిత, అభినయ తదితరులు పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌లో పోలీసు డ్రెస్‌లో బైక్‌పై విశాల్ వచ్చిన తీరు ఆకట్టుకుంది. కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.. హీరో విశాల్ మాట్లా డుతూ, డిసెంబర్ 22న ప్రేక్షకుల ముందుకుఈచిత్రం రాబోతోందని తెలిపారు. నిర్మాతలు చాలాప్యాషన్‌తో ఈసినిమాను తీశారన్నారు. యువన్ శంకర్ రాజా మంచి సంగీతం అందిం చారని అన్నారు. డాక్టర్ పవన్ సినిమాను తెలుగులోపంపిణీ చేస్తున్నారని తెలిపారు. విజయేంద్రప్రసాద్ మాట్లాడుతూ, విశాల్ మంచి నటుడని పేర్కొన్నారు, లాఠీ చిత్రం కూడ అద్భుతమైన విజయం అందుకుంటుందని అన్నారు. అందరికీ ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. హీరో కార్తికేయ మాట్లాడుతూ, చాలా మంది అమ్మాయిలు విశాల్‌గారికి ఫ్యాన్‌గా ఉండేవారని అన్నారు. ఆయనతో స్టేజ్ షేర్ చేసుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమా కచ్చి తంగా పాన్‌ఇండియాబ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకం ఉంద న్నారు. థియేటర్‌లోచూడటానికి ఎదురుచూ స్తున్నానని అన్నారు. దర్శకుడు వినోద్‌కుమార్ మాట్లాడుతూ, ఇది యాక్షన్ అడ్వెంచర్ సర్వైవల్ థ్రిల్లర్ మూవీ అన్నారు. ఒక సాధారణ కానిస్టేబుల్ , అతని సాహసాలకు సంబందించిన కథ అన్నారు. విశాల్‌గారు ఈసినిమాకు మెయిన్ పిల్లర్ అని చెప్పారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన విశాల్ గారికి ధన్య వాదాలు అన్నారు. నిర్మాత రమణ మాట్లాడుతూ, విశాల్ లాంటి హీరో మా తొలి సినిమా చేయటం ఆనందంగా ఉంద న్నారు లాక్‌డౌన్‌లో లాఠీ కథ విన్నామని, చాలా నచ్చింద న్నారు. ఈ ప్రాజెక్టు చివరకు పాన్‌ఇండియా ప్రాజెక్టుగా మారిందన్నారు. అద్భుతమైన యాక్షన్ సీక్వెన్సులు ఉన్నా యన్నారు. విశాల్‌కు ఈసినిమాతో నేషనల్ అవార్డు వస్తుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో సునయన, యువన్ శంకర్ రాజా, శివ బాలాజీ, మాటల రచియత రాజేష్

# కాన్ఫిడెంట్‌తో ఉన్నా: గెహ్నా సిప్పి

**సుడిగాలి సుధీర్‌హీరోగా నటిస్తున్న పక్కా మాస్ అండ్‌యాక్షన్ ఎంటర్‌టైనర్ 'గాలోడు'.. గెహ్నా సిప్పి హీరోయిన్‌గా నటిస్తోంది.. రాజశేఖరరెడ్డి పులిచర్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని ప్రకృతి సమర్పణలో సంస్కృతిఫిలింస్ నిర్మిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచిచంది. ఈచిత్రం నవంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతున్న నేపథ్యంలో హీరోయిన్ గెహ్నా సిప్పి మీడియాతోమాట్లాడారు. ఆమె మాటల్లోనే.**

నా ఫొటోలు, వీడియోలు చూసి నాకు ఈ చిత్రంలో అవకాశం ఇచ్చారు. సోషల్‌మీడియాలో మెసేజ్‌లు పెట్టారు. నేను ముంబైలో ఉండేదాన్ని.. నా ఫొటోల ద్వారానే నాకు తెలుగు ఇండస్ట్రీలో అవకాశాలు వచ్చాయి..ఇక్కడకు వచ్చి ఫొటో షూట్లు చేశాను. అలా నాకు ఈ 'గాలోడు' లో సినిమా ఆఫర్ వచ్చింది. గాలోడు అంటే మొదట్లో నాకు అర్థం తెలియదు.. కానీ ఇపుడు నాకుతెలిసింది.. గాలోడు అంటే వేస్ట్ ఫెల్లో అని మా డైరెక్టర్ చెప్పారు. నేను ఇందులోనేను ఓ అమ్మకూచి నాన్న కూచి లాంటి పాత్ర చేశాను.

కాలేజ్ గర్ల్.. క్యూట్ గర్ల్‌గా కన్పిస్తాను.. కరోనా



సమయంలోఎంతో కష్టపడి ఈసినిమాను షూట్ చేశాం.. నను ఈసినిమాకు దగ్గర దగ్గరగా 25 రోజులు పనిచేశాను.. నాకు డైలాగులు చెప్పటంలో అంతా ఇబ్బంది అన్పించ లేదు.సెట్‌లో అందరూ తెలుగులోనే మాట్లాడేవారు.. నాకు అలా అలవాటైంది.. లడఖ్‌లో షూటింగ్ కాస్త కఠినంగా అనసఇపంచింది.అక్కడ ఆక్సి జన్ లెవల్‌కూడ తక్కువగా ఉండే ది.. ఇది నా రెండో చిత్రం. నాకు రాబోయే అవకావాలు గురించి ఎక్కువగా ఆశించటం లేదు. ఈ సినిమాపై ఎంతో పాజిటివ్‌గా ఉన్నాను.. నేను తెలుగు సినిమాలు చూస్తుం టాను. అందుకే నాకు తెలుగు డైలాగులు చెప్పటం ఈజీ గా మారింది.. డైలాగ్స్ పరంగా నేను ఎక్కువగా ప్రిపేర్ అయ్యే దాన్ని ..డబ్బింగ్ మాత్రం నేను చెప్పలేదు.. సుధీర్ ఎక్కువగా సిగ్గుపడుతుంటాడు. ఆయన చాలా మంచి వ్యక్తి. అందరూ కంఫర్ట బుల్‌గా ఉండేట్టు చూసుకుంటారు.. సీన్స్ గుఇరంచి డైలాగులు గురించి చర్చిస్తుంటారు.. షూటిం గ్ కంటే ముందు జబర్దస్త్ షోను, సుధీర్ స్కిట్సు చూశాను.. నటిగా నను ఎంతో ఇంప్రూవ్ అయ్యాను. ఇలాగే ముందుకు వెళ్లాలని అనుకుం టున్నా ను.. నా జర్నీలో ఏది వస్తే దాన్ని స్వీక రిస్తూ వెళ్తాను. నాకు చిన్నప్పటి నుంచి డ్యాన్స్ అంటే ఇష్టం. నాకు అది సహజంగానే వచ్చింది.. టౌన్ అండ్ కాలేజ్ గర్ల్,మాస్ అబ్బాయి మధ్య జరిగే లవ్‌స్టోరీనే గాలోడు.. ఇద్దరి మధ్యప్రేమ ఎలా మొదలైంది?..దాని తర్వాత ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారు అనేది కథ.. గాలోడు సినిమా నా జీవితానికి చాలా దగ్గరగా ఉండే పాత్ర నాది.. నాకు సంగీతం ఇష్టం. ఈసినిమాలో ఐదు పాటలుంటాయి.. నేను మూడు పాటల్లో కన్పి స్తాను. ముందు స్క్రిప్ట బాగుంటే నేను కథకు ఓకే చెబుతాను.. ఆ తర్వాతే టీం గురించి ఆలో చిస్తాను.. కానీ ఓ సినిమాకు ఆ రెండూ ముఖ్యమే.. హీరోల్లో ధనుష్ సార్ అంటే ఇష్టం.. నాగచైతన్య, రామ్‌చరణ్ అంటేచాలా ఇష్టం.. నాని భలే భలేమగాడివోయ్..నితిన్ ఇష్క్ సినిమా ఇలా నాకు చాలా ఇష్టం.. నాకు తెలుగు సినిమాలన్నా, మాస్ స్టెప్పుల్లన్నా ఐటం సాంగ్స్ అన్నా చాలా ఇష్టం.. నేను ఈ సినిమాపై పాజిటివ్ కాన్ఫిడెంట్‌గా ఉన్నాను. ప్రస్తుతం కొన్ని ప్రాజెక్టులు చర్చల దశల్లో ఉన్నాయి..

# 'ఎర్రర్ 500' ట్రైలర్ లాంచ్

మైత్రేయ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై యు.బాలరెడ్డి (ఇన్ఫోసిటీ బిల్డర్స్) నిర్మాగా యువ నటుడు జస్వంత్ పడాల (జెస్సీ), నక్షత్ర త్రినయని ప్రధాన పాత్రల్లో నూతన దర్శకుడు సాందీప్ మైత్రమే .ఎస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ఎర్రర్ 500.. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను



ఘనంగా నిర్వహించారు. దర్శకుడు వివిఎస్ ఆత్రేయ, హీరో ఆకాష్ పూరితో పాటు బిగ్‌బాస్ రవి, సోహెల్, సిరి, కాజోల్,నేహా చౌదరి, అర్జున్‌కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ దర్శకుడు వివిఎస్ ఆదిత్యమాట్లాడుతూ, ఈచిత్రం జెస్సీకి పర్ఫెక్ట్ యాప్ట్ టైటిల్ అన్నారు. ఒకేసారి మల్టిపుల్ పనులు చేయగలడని అన్నారు. ఈచిత్రం ట్రైలర్ బ్రిలియంట్‌గా ఉందన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ అని అన్నారు. జెస్సీ మాట్లాడుతూ, ఈచిత్రం కోసం చాలా హార్డ్‌వర్క్‌చేశామని తెలిపారు. అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చిందన్నారు. మా నిర్మాతలు ఎంతో నమ్మకంగా ఎక్కడా రాజీపడకుండా నిర్మించారని అన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. యూనిక్ కథతో ఈచిత్రాన్ని రూపొం దించారన్నారు. అందరికీ తప్పకుండా నచ్చుతుందని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు సాందీప్, ఫణికళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# 'మసూద' భయపెట్టబోతోంది..

మసూద.. ట్రైలర్ వాటే గ్రేట్ ట్రైలర్.. అద్భుతం.. చూస్తుంటే ఎగ్జయిటింగ్‌గా ఉంది. ఈ సినిమాకు నా పూర్తి మద్దతు ఉంటుందని ప్రముఖ స్టార్ హీరో విజయ్ దేవరకొండ అన్నారు. తాజాగా మసూద ట్రైలర్ విడుదల సమయంలో ఆయన ట్వీట్ చేసిన సంగతి తెలిసిందే.. ఆయన చెప్పినట్టుగానే ఇపుడీ సినిమా టీమ్‌కు తన సపోర్ట్ అందించారు. చిత్రం టీమ్‌ను కలిసి కాసేపు ముచ్చటించారు. సినిమా విశేషాలనుఅడిగి తెలుసుకున్నారు.. మసూద సినిమాపై తనకున్నప్రేమను తెలిపారు. మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్‌బ్యానర్‌లో నిర్మాత రాహుల్‌యాదవ్ నక్కా నిర్మించిన మూడోచిత్రమిది.. హారర్ డ్రామాగా తెరకెక్కిన ఈచిత్రంతో సాయికిరణ్ దర్శకుడిగా



పరిచయం అవుతున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకున్న ఈచిత్రం నవంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. అపుడే భయపడాల్సిన అవసరం లేదు.. అసలు భయం ముందుంది.. అంటూ తాజాగా విడుదలైన ఈచిత్రం ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్‌ను సొంతం చేసుకుంటోంది.. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, టీమ్‌లోచాలా మంది తనకు తెలుసు అని, హీరో తిరు,నా ఫస్ట్ సినిమా అప్పటి నుంచితెలుసు అన్నారు. ఇపుడ మళ్లీ కొత్త బంచ్‌తో ఈసినిమా చేస్తున్నారని అన్నారు. సాయికిరణ్ ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడని అన్నారు. ప్రశాంత్ ఆర్.విహారి సంగీతం అంటేతనకు చాలా ఇష్టమని ఈసినిమా ఈనెల 18న థియేటర్లలోకి వస్తోందన్నారు. ఈసినిమా చాలా ఆసక్తికరంగా ఉండటమే కాకుండా భయపెడుతుందన్నారు. ట్రైలర్ చాలా బాగా నచ్చిందన్నారు. అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ నిర్మాత దిల్‌రాజు తన ఎస్‌విసి బ్యానర్‌ద్వారా విడుదలచేస్తున్నారు.

# 'చెప్పాలని ఉంది' అందరినీ అలరిస్తుంది: ఆర్‌బి చౌదరి

ప్రతిష్టాత్మక సూపర్‌గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆర్‌బి చౌదరి సమర్పణలో రూపొందిన 94వ చిత్రం 'చెప్పాలని ఉంది'.. ఒక మాతృభాష కథ' అనేది ఉప శీర్షిక.. యష్‌పూరి, స్టెఫీ పటేల్ ప్రధాన పాత్రల్లోనటించారు. అరుణ్ భారతి.ఎల్ దర్శకత్వంలో తెరకెక్కుతోంది.. ఈచిత్రాన్ని వాకాడ అంజన్ కుమార్, యోగేష్‌కుమార్ నిర్మించారు. డిసెంబర్ 9న థియేటర్లలో ఈచిత్రం విడుదల కాబోతోంది.. ఈచిత్రం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు.. ప్రముఖ నిర్మాత ఆర్‌బిచౌదరి



మాట్లాడుతూ, చెప్పాలని ఉంది. మా 94వ చిత్రమన్నారు. మా సంస్థ చాలా మంది నటీనటులు, సాంకేతిక నిపుణులను పరిచయం చేసిందన్నారు.ఇపుడు మరో ప్రతిభావంతుడైన టనుడు యష్ పూరిని హీరోగా పరిచయం చేస్తున్నామని తెలిపారు. ఈ చిత్రంయూనిక్ సబ్జెక్టతో కూడుకుందన్నారు. డబుల్ పాజిటివ్ చూసిన తర్వా యష్ నటన పట్ల చాలా సంతృప్తిగా ఉన్నామన్నారు. తనకు చాలా మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. హీరోయిన్‌గా చేసిన స్టెఫీ పటేల్‌కు కూడ మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈచిత్రంతో అరుణ్‌ని దర్శకుడిగా పరిచయం చేస్తున్నామని అన్నారు. వైవిధ్యమైన కథలను తెలుగు ప్రేక్షకులు ఎపుడూ గొప్పగా ఆదరిస్తారని అన్నారు. అందకే ఈచిత్రాన్ని ముందుగా తెలుగులోనే రూపొందించామన్నారు. తెలుగు తర్వాత తమిల్‌తోపాటు మిగతా భాషల్లో రీమేక్ చేస్తామన్నారు.ఈచిత్రం అందరికీ నచ్చుతుందని, హామ్స్ టెక్ ఫిలిమ్స్‌తో కలిసి ఈసినిమా చేశామన్నారు.. విజయ్ చక్కటి మాటలురాశారని, చిత్ర యూనిట్ అందరికీ ఆల్ దిబెస్ట్ అని అన్నారు. యష్ పూరి, స్టెఫీ పటేల్, వాకాడ అప్పారావు, హామ్స్ టెక్ ఫిలిమ్స్ యోగేష్, దర్శకుడు అజయ్ భారతి, మాటల రచియత విజయ్‌చిట్నీడి తదితరులు మాట్లాడారు. ఈచిత్రంతో సత్య, పృధ్వీ, మురళీశర్మ,సునీల్,తనికెళ్ల భరణి, రాజీవ్ కనకాల, రఘుబాబు,అలీ, సత్యం రాకేష్,నంద కిశోర్, అనంత్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

vaartha.com

## భక్తులతో పోటెత్తిన శివాలయాలు!





**శృంగవరపుకోట, నవంబర్ 14 ప్రభాతవార్త :** కార్తీకమాసం మూడవ సోమవారం కావడంతో మండలంలో ఉన్న శివాలయాలు భక్తులతో పోటెత్తారు. తెల్లవారు మూడు గంటల ప్రాంతం నుంచే శివాలయాలు వద్ద భక్తులు బారులు తీరారు. ముఖ్యంగా ఎస్.కోట శివారు కొండ ప్రాంతాల్లో ఉన్న ఉత్తరాంధ్ర ప్రసిద్ది పుణ్యక్షేత్రం అయిన పుణ్యగిరి శ్రీ ఉమాకోటి లింగేశ్వరస్వామి ఆలయంకు భారీ ఎత్తున భక్తులు తరలి వచ్చారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అయ్యప్పస్వాములు, భవానీ స్వాములు కూడా భారీ ఎత్తున హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దర్మవరం, శ్రీ సన్యాసేశ్వర శివాలయం, గోపాలపల్లి, కొత్తూరు, వెంకటరమణపేతో పాటు రాజీపేట గ్రామంలో శంబల నగరిలో శివాలయాలు వద్దకు భక్తులు తరలివెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొత్తం మీద కార్తీక మాసం మూడవ సోమవారం కావడంతో తెల్లవారు జాము నుంచే భక్తులు శివనామస్మరణతో శివాలయాలు బారులు తీరాయి.

## విజ్ఞాన వికాసానికి పుస్తక పఠనం అనివార్యం



**గరివిడి, నవంబర్ 14 ప్రభాతవార్త :** ప్రతీఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుఉకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాస రావు, ఎంపిపి మీసాల విజయలక్ష్మి కోరారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఎం.ఉషారాణి అద్యక్షతన జరిగాయి. ఈ ఉత్సవంలో తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జడ్పీటీసీ, ఎంపిపిలు విద్యార్థులు, పురజనులు, పుస్తక ప్రియులను ఉద్దేశించి ఉపన్యసించారు. విజ్ఞాన వికాసానికి గ్రంథాలయాలు ఇతోధికంగా తోడ్పడతాయన్నారు. ప్రతీపౌరుడు విజ్ఞానాన్ని, విషయ పరిజ్ఞానాన్ని విస్తరించుకునేందుకు గ్రంథాలయాలను ఆశ్రయించాలన్నారు. పెరిగిన సాంకేతికతకు దగ్గరై పుస్తకాలుకి దూరమయ్యే నేటితరం యువత తమ ఆలోచనా విధానం మార్చుకోవాలన్నారు. పుస్తకాలే తమ మేదసును పెంపొందిస్తున్న కోణంలో ప్రతీపౌరుడు నిరంతరం పుస్తకాలు చదివేందుకు ఉత్సుకత చూపాలని మీసాల, వాకాడ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు, గ్రంథాలయ అధికారి ఎం.ఉషారాణి, సర్పంచ్ పి.ప్రమీల, ఉపసర్పంచ్ బమ్మిడి కార్తీక్, డిసిసిబి డైరెక్టర్ శివుకు కాంతారావు, వలిరెడ్డి లక్ష్మణ, నిర్మల తదితరులు పాల్గొని గ్రంథాలయాల ప్రాముఖ్యత, ప్రాదాన్యతను వివరించారు.

## ఘనంగా చిల్డ్రన్స్‌డే!



**బొబ్బిలి రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త :** స్థానికంగా నెలకొన్న బొబ్బిలి శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం జరిగిన చిల్డ్రన్స్‌డే సంబరాలు అంబరాన్ని తాకాయి. స్వాతంత్ర్య సమర శాంతిదూత, స్వతంత్ర్య భారత తొలి ప్రధాని, పండిత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య సమక్షంలో విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో, విభిన్న స్కిట్స్‌తో, ఉత్సాహభరితమైన ఉపన్యాసాలతో చిన్నారులు ఒక పండగ వాతావరణాన్ని తలపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పాఠశాల ప్రినిసపాల్ కోట మురళీధర్ మాట్లాడుతూ నెహ్రూకు ఇష్టమైన గులాజీలను గుండెపై పెట్టుకుని, అంతకంటే ఇష్టమైన పిల్లలను మాత్రం గుండెలోపల పెట్టుకున్నారన్నారు. పిల్లలను అంతగా ప్రేమించిన వ్యక్తిత్వం నెహ్రూకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, పాఠశాల డీన్ శ్యామ్, సహాయక డీన్ ప్రసాద్, ఇన్‌చార్జి దుర్గాప్రసాద్, పాఠశాల రీజనల్ ఇన్‌చార్జి శ్రీనువాసు, ఎగ్జిక్యూటివ్ ఎజిఎం సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ అనూజ్‌కుమార్ బాధ్యతలు స్వీకరణ



**గజపతినగరం, నవంబర్ 14 ప్రభాతవార్త :** మండలంలోని మరుపల్లి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం రెండో మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ అనూజ్‌కుమార్ రాయ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ మెడికల్ ఆఫీసర్‌గా పని చేసిన డాక్టర్ రంగుల నాగరాజు ఉన్నత చదువు నిమిత్తం శెలవుపై వెళ్ళడంతో ఆయన స్థానంలో అనూజ్‌కుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని ఆరోగ్య కేంద్రం పరిధిలోని మెరుగైన వైద్య సేవలు రోగులకు అందేలా తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం



**పాచిపెంట, నవంబర్ 14 ప్రభాతవార్త :** పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోగల పాచిపెంట మండలం, అంగన్వాడీ కేంద్రాల్లో పాచిపెంట, పనుకువలస, మోసూరు, పాంచాలి తదితర గ్రామాల్లో నవంబర్ 14 సోమవారం పురస్కరించుకుని బాలల దినోత్సవం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాల యంలో ప్రాజెక్టు అదికారిణి అనంతలక్ష్మి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిధిలో అంగన్వాడీ కేంద్రాల్లో బాలల దినోత్సవం ఘనంగా జరుపుకొని పిల్లలతో వివిధ రకాల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయని ఆమె అన్నారు. అదేవిధంగా మండల కేంద్రమైన పాచిపెంట గ్రంథాలయంలో 55వ జాతీయ వారోత్సవాలు పురస్కరించుకుని వివిధ రకాల వేషధారణతో బాలుర నీ అలంకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఒ లక్ష్మీకాంత్ హాజరయ్యారు. ఉపన్యాసికులు, పంచాది కృష్ణాజీరావు, ఎ.ఎస్.ఐ ముసలయ్య, లైబ్రేరియన్ ఉదయ బాస్కరరావు, దండి ఏడుకొండలు పాల్గొన్నారు.

## 18న చినమేరంగిలో జాబ్‌మేళా



**పార్వతీపురం, నవంబర్ 14 ప్రభాతవార్త :** నవంబర్ 18న చిన మేరంగిలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. జాబ్‌మేళా పోస్టర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ నెల 18న చినమేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే జాబ్‌మేళాలో నిరుద్యోగులు పాల్గొనాలని ఆయన కోరారు. సాలూరు, చైన్నై, హైదరాబాద్, విశాఖపట్నం, తుని, విజయవాడ, తిరుపతి, శ్రీసిటీ వంటి నగరాలలో ప్రముఖ కంపెనీలలో ఖాళీలను భర్తీ చేస్తున్నామని తెలిపారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లమో, బీటెక్ చదివిన అభ్యర్థులు అర్హులని అన్నారు. వేతనం పది వేల నుంచి ముప్పైవేల వరకు ఉంటుందని వివరించారు. జిల్లాలో నిరుద్యోగులైన అభ్యర్థులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. అభ్యర్థులు వారి బయోడేటా, ఒరిజనల్ సర్టిఫికేట్స్, జెరాక్స్‌లు, ఫొటోలు తీసుకురావాలని వివరించారు. మరిన్ని వివరాలకు 89788557 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

## మోటారు బైకును ఢీకొన్న కారు



**కురుపాం, నవంబర్ 14 ప్రభాతవార్త :** కురుపాం నుంచి వెళుతున్న మోటారు బైకుకు గుమ్మలక్ష్మీపురం నుంచి వస్తున్న కారు ఋ కొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సోమవారం జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గుమ్మలక్ష్మీపురం నుంచి పార్వతీపురం కారు వెళుతుంది. కురుపాం నుంచి పొడి పంచాయతీ బూర్జుమనుగుడా చెందిన భార్యభర్తలు మోటారు బైకుపై వెళుతున్నారు. కురుపాం మండలం ములుగూడ జంక్షన్ వద్ద కారు బైకు ఢీ కొట్టడంతో బైకుపై ఉన్న సోమయ్య (48), కుమారి 30) గాయాలు ఏర్పడ్డాయి. ప్రధమ చికిత్సకు కురుపాం ఆసుపత్రికి తరలించగా ప్రధమ చికిత్స చేసి, మెరుగైన వైద్యచికిత్సల నిమిత్తం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. కురుపాం ఎస్.ఐ సి.హెచ్.ప్రసాద్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏనుగులు ధ్వంస చేసిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి



**గరుగుబిల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త :** మండలంలోని సంతోషపురంలో ఏనుగులు ద్వంసం చేసిన పంట పొలాలను కురుపాం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వరి పరిశీలించి పంట నష్టపోయిన రైతు కిలాన తిరుపతిరావు తదితర రైతులతో మాట్లాడి ఓదార్పు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏనుగుల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని తగిన విధంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా ఏనుగులను తరలించడానికి ప్రభుత్వం ఎలాంటి కృషి చేయలేదని ప్రభుత్వాన్ని ఎండగట్టారు. ఇప్పటికైనా గుర్తించి ఏనుగులను తరలించాలని కోరారు. ఆమె వెంట మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు అక్కేన మధుసూధన రావు, అంబటి రాబాబు, ముదిలి బాబు, విజయాంకుశం తదితరులు ఉన్నారు.

## పిక్నిక్‌ల సందడి!



**వేపాడ, నవంబర్ 14 ప్రభాతవార్త :** కార్తీకమాసంలో పిక్నిక్ స్పాట్‌గా పేరుగాంచిన వేపాడ మండలం కొండ గుల్లుప్రాంతంలో పిల్లలు పెద్దలతో సందడి సందడిగా మారింది. అలాగే బొద్దం గ్రామంలో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. స్థానిక శివాలయంలో ఏర్పాటు చేసిన ఈ అన్నసమారాధనలో భాగంగా ముందుగా చేసిన పూజల్లో భక్తులు పాల్గొని స్వావారిని దర్శించుకున్నారు. భక్తుల తాకిడి అధికంగా ఉన్నప్పటికీ ఎటువంటి సౌకర్యాలు కలగకుండా సర్పంచ్ రామ సత్యవతితోపాటు మాజీ సర్పంచ్ జనపరెడ్డి ఈశ్వరరావు తదితరులు జాగ్రత్తలు తీసుకోవడంతో అన్న సమారాధన కార్యక్రమం సజావుగా సాగింది. మండలంలోని కొండగుల్లు శివాలయం ఆవరణలోను, జాకేరు, బానాది, కరకవలస తదితర గ్రామాలలో కూడా భారీ స్థాయిలో అన్న సమారాధన కార్యక్రమాలు జరిగాయి. అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం గుల్లేపల్లి గ్రామానికి చెందిన సబ్బవరం ఎంపిపి బోకం కుమారి, రామునాయుడు దంపతులు మండలంలో బానాది గ్రామంలో గల శివాలయంలో శివలింగానికి వెండి నాగాభవణనాన్ని సమకూర్చగా గ్రామ పెద్దలు, ఆలయ అర్చకుల సమక్షంలో వేడుకగా అమర్చారు.

## బకాయిలో ఉన్న మెస్ బిల్లులు విడుదల చేయాలి



**పార్వతీపురం రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త :** గిరిజన సంక్షేమ వసతి గృహాల, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎస్ఎఫ్ఐ పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర నిశాంత్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అద్యక్ష కార్యదర్శులు డి.పండు, పి.రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో గిరిజన విద్యార్థులు సంక్షేమ వసతి గృహాలలో అనేక రకాల స్థానిక సమస్యలతో ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. మెస్ బిఉల్లు బకాయిలో నిలిచిపోవడంతో విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు చేయ డానికి హాస్టల్ వార్డెన్‌లు ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, దానివలన విద్యా ర్థులు కూడా మానసికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె.బాస్కరరావు, సి.హెచ్. సింహాచలం, ఎం.ఉదయ్‌కుమార్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమంపై ప్రభుత్వం నిర్లక్ష్యం

**– టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు వనజాక్షి**

**– నెల్లిమర్లలో 'మాటా – మంతీ' కార్యక్రమం ప్రారంభం**



**నెల్లిమర్ల, నవంబరు 14 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం మహిళల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నదని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి విమర్శించారు. టిడిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో 'మాటా –మంతీ' కార్యక్రమాన్ని వనజాక్షి సోమవారం నెల్లిమర్లలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన మహిళలతో ముచ్చటించారు. వైసిపి ప్రభుత్వంలో అమలవుతున్న పథకాలు, నిబంధనలు, లబ్దిదారుల ఎంపికలో ప్రభుత్వం పెట్టిన ఆంక్షలు తదితర విషయాలపై ఆమె మహిళల వద్ద ఆరా తీశారు. పలువురు మహిళలు నిత్యావసర వస్తువుల ధరల గురించి ఆమె వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే అమ్మఒడి పథకం, చేయూత తదితర పథకాల అమలులో విధించిన ఆంక్షలు గురించి మహిళలు వివరిస్తూ ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం లో మహిళలకు రక్షణ కరువైందని అన్నారు. ధరలను నియంత్రించే నాథుడే లేడని ఆమె మండిపడ్డారు. రేషన్‌సరుకులను తీసుకునేందుకు రోడ్లపై గంటల కొద్దీ ఎండలో నిరీక్షించాల్సిన పరిస్థితులు ఉన్నాయని వనజాక్షి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి అనూరాధ బేగం, పత్తిగిల్ల సూర్యకుమారి, కార్యదర్శి లెంక హైమావతి, నెల్లిమర్ల నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, జిల్లా అధికార ప్రతినిధి కింతాడ కళావతి, పార్టీ నాయకురాళ్లు చిల్లా పద్మావతి, రెడ్డి సంతోషి, చీకటి సుహాసిని, కోట్ల సునీత, మంగమ్మ, సాహు, పార్వతి, మంగమ్మ, సన్యాసమ్మ, కౌన్సిలర్లు నరవ రామలక్ష్మి, ముడిమంచి లక్ష్మి, మీనాక్షి, పొడుగు కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహన తనిఖీలు చేసిన పోలీసులు



**గంట్యాడ, నవంబర్ 14 ప్రభాతవార్త :** మండలంలోని కొండతామరాపల్లి జంక్షన్‌లో జిల్లా ఎస్పీ దీపిక ఆదేశానుసారం సోమవారం విస్తృత వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహన చోదకులకు గతంలో ఉన్న పెండింగ్ చలానాలను కట్టించడం జరిగింది. మొత్తం 21 వాహనాలకు గాను 4780 వాహన చోదకుల నుంచి అపరాధ రుసుము కట్టించడం జరిగిందని ఎస్.ఐ రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ వాహన చోదకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
మంగళవారం, 15 నవంబర్ 2022

## నగరం పరిశు"భ్రమేనా"!

**– శ్రీరామ...!! ఇది "సత్య"మేనా!!**

**– పారిశుద్ధ్య కార్మికులుగా వైట్‌కాలర్, బినామీలు**

**– కంపుకొడుతున్న హెల్త్ విభాగం**



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 14 ప్రభాతవార్త :** విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్థంగా ఉంది. పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రతీయేటా కోట్లాది రూపాయలు ఖర్చవుతున్నా ఆశించిన స్థాయిలో ప్రయోజనం కనిపించడం లేదు. ఒకవైపు పందులు, కుక్కలు బెడద, మరోవైపు దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీనికితోడు డ్రైనేజి వ్యవస్థ అత్యంత దారుణంగా ఉండటంతోపాటు చెత్తచెదారం వ్యర్థాలు పేరుకుపోవడంతో నగర ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. హెల్త్ విభాగంలో కొంతమంది పారిశుద్ధ్య కార్మికులు వైట్ కాలర్ ఉద్యోగులుగా, మరికొంత మంది బినామీలుగా పనిచేయడం వలన పారిశుద్ధ్య నిర్వహణ నిర్దేశించిన విధంగా జరగడం లేదు. హెల్త్ విభాగంలో 489 మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఉండగా, 180 మంది పర్మినెంట్ కార్మికులు ఉన్నారు. ఇందులో సింహభాగం కార్మికులు తమకు బదులుగా వేరే (బదిలీ) కార్మికులకు తక్కువ జీతాలు ఇచ్చి తమ పనుల్లో పెట్టుకుంటున్నారు. బదిలీ కార్మికులను పనుల్లో పెట్టుకున్న పర్మినెంట్ కార్మికులు వ్యాపారాలు ఆదాయం ఎక్కువగా వచ్చే ఇతర పనులు చేసుకుంటున్నారు. అలాగే విధులకు హాజరైన కొంతమంది పర్మినెంట్ కార్మికులు సక్రమంగా పనిచేయడం లేదన్న ఆరోపణలు చాలారోజుల నుంచి వస్తున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఒక ప్రదాన యూనియన్‌కు చెందిన ప్రదాన కార్యదర్శి ఔట్‌సోర్సింగ్ కార్మికురాలిగా పని చేస్తున్న ఆయన భార్య తమ పనులకు బదులుగా బినామీ కార్మికులను పనిలో పెట్టుకున్నారు. అనేక మంది కార్మికులు ఇతర విభాగాల్లో డిప్యుటేషన్లపై సంవత్సరాలు తరబడి పని చేస్తున్నారు. వీరి డిప్యుటేషన్లను రెడ్డి శ్రీరాములునాయుడు కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మొదట్లో అమలు చేయలేకపోయారు. వాస్తవానికి డిప్యుటేషన్లపై పని చేస్తున్న వారికి హెల్త్‌సెక్షన్ నుంచి జీతాలు అందుతున్నాయి. నగర పరిధి పెరగడం, కొంతమంది డెప్యుటేషన్లపై పని చేయడం బదిలీ కార్మికులను పనిలో పెట్టుకోవడం, మరికొంతమంది విధులకు హాజరైనా సక్రమంగా పని చేయకపోవడం తదితర కారణాల వలన హెల్త్ విభాగం పనితీరు నిస్తేజంగా మారింది. ప్రతీరోజూ కుప్పలుకుప్పలుగా చెత్త, వ్యర్థాల సేకరణ పెరగడంతో సిబ్బంది ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ముఖ్యంగా కార్మికులు తమ పి.ఎఫ్ ఖాతాల ద్వారా రుణాల కోసం దరఖాస్తులు చేసుకుంటే కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి అధిక మొత్తంలో మామూలు వసూలు చేసేవాడని ఆరోపణలు ఉన్నాయి. అలాగే ఔట్‌సోర్సింగ్ కార్మికుల జీతాలు కూడా ఆ ఉద్యోగే చేసేవాడు. విధులకు హాజరు కాని ఉద్యోగులు విధులకు హాజరైనట్లు జీతాలు బిల్లు పెట్టి చేతివాటం ప్రదర్శించేవాడనే విమర్శలు కూడా ఉన్నాయి. ఆ ఉద్యోగిపై ఎన్ని అవినీతి ఆరోపణలు వచ్చినా సంబంధిత అధికారులు కనీసం పట్టించు కోవడం లేదు. కొద్ది రోజులు ఆ ఉద్యోగిని వేరేచోటకు పంపారు. ఎన్ని జరుగుతున్నా మున్సి పల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సత్యనారాయణ ఏం చేస్తున్నారో అర్థం కావడంలేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా కమీషనర్ శ్రీరాములునాయుడు ప్రత్యేకంగా దృష్టిసారించాలని వారు కోరుతున్నారు.

## మంచి పుస్తకం మనిషి జీవితంలో మార్పు తెస్తుంది

**– జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు**



**విజయనగరం (ప్రభాత వార్త) :** మంచి పుస్తకాలు మనిషి జీవితంలో గొప్ప మార్పును తీసుకువస్తాయని జెడ్పి చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ప్రతీ ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని కోరారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు సమాజం పట్ల అవగాహన అవసరమన్నారు. గొప్ప గొప్ప రచయితల రచనల ద్వారా సమాజం పట్ల, వివిధ అంశాల పట్ల అవగాహన పెంచుకోవచ్చునన్నారు. పుస్తకాలు సమాజంలో ఎన్నో మార్పులకు దోహదడం చేశాయని పేర్కొన్నారు. పుస్తక పఠనం ప్రతీ ఒక్కరికీ అవసరమని, మంచి పుస్తకాలను అధ్యయనం చేయడం అలవాటు చేసుకోవాలని కోరారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఎన్నో విలువైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని సూచించారు. గ్రంథాలయాల్లో మరిన్ని మౌలిక వసతులను కల్పించి మంచి పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని చెప్పారు. గ్రంథాలయాల అభివృద్ధికి జిల్లా పరిషత్ నుంచి తమవంతు సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రెడ్డి పద్మావతి మాట్లాడుతూ సమాజ వికాశంలో గ్రంథాలయాల ప్రాధాన్యతను తెలియజేసేందుకు, గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. పిల్లలు టీవీలు, సెల్‌ఫోన్‌లకు పరిమితం కాకుండా పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పెద్దవారు కూడా పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవడమే కాకుండా పిల్లల్లో పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలని కోరారు. బాలల దినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన బాల క్రీడాకారుడు, స్కేటింగ్‌లో విశేష ప్రతిభ చూపుతున్న సాయి కౌషిక్‌ను జ్ఞాపికతో సత్కరించారు. కౌషిక్‌ను అన్నివిధాలా ప్రోత్సహిస్తామని జెడ్పి చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిఇఒ కె.వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎన్.లలిత, డాక్టర్ ఎ.గోపాలరావు, పసుమర్తి సన్యాసిరావు తదితర ప్రముఖులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**దత్తిరాజేరు, నవంబర్ 14 ప్రభాతవార్త :** మండల పరిధిలో గల చినకాద గ్రామంలో సోమవారం నాడు గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య, ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు అర్హులైన ప్రతీ ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాలపై అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి కుటుంబ సభ్యులు సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని సచివాలయ సిబ్బందిని సూచించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గేదెల సింహాద్రప్పలనాయుడు, వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, మాజీ జడ్పీటీసీ మంత్రి అప్పల నాయుడు, ఎఎంసి వైస్ చైర్మన్ మండలి శ్రీనివాసరావు, సర్పంచ్ ఆవు గడ్డి ఈశ్వరమ్మ, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం పలుశాఖాధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటసిలు పాల్గొన్నారు.

15-11Pg10exB:Layout 1 11/15/22 12:41 AM Page 1



## ఐసిసి టీమ్ ఆఫ్‌ది టి20 టోర్నీ

# టీమిండియానుంచి ముగ్గురు




**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌లో సత్తాచాటిన ఆటగాళ్లతో ఐసిసి టీమ్ ఆఫ్‌ది టోర్నమెంట్‌ను వెల్లడించింది. టోర్నీలో టాప్‌స్కోరరుగా నిలిచిన టీమిండియా స్టార్‌ప్లేయర్ విరాట్ కోహ్లీతో పాటు మూడోస్థానంలో నిలిచిన సూర్య కుమార్ యాదవ్‌కు ఈజట్టులో స్థానం లభించింది. కప్ గెలిచిన ఇంగ్లండ్ నుంచి అత్యధికంగా నలుగురు ఆటగాళ్లను ఎంపికచేసిన ఐసిసి పాకిస్థాన్‌నుంచి ఇద్దరు ఆటగాళ్లను ఎంపికచేసింది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నెదర్లాండ్స్‌కు ఈజట్టులో ప్రాతి నిధ్యం లభించింది. ఓపెనర్లుగా ఇంగ్లండ్ పెనర్ జోడీ అలెక్స్ హేల్స్, జోస్‌బట్లర్‌లను ఐసిసి ఎంపిక చేసింది. సెమీస్‌లో భారత్‌పై 47 బంతుల్లో 86 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన హేల్స్ టి20 కప్‌లో ఇంగ్లండ్‌తరపున ఎక్కువ స్కోరుచేసిన రెండో ఆటగాడిగానిలిచాడు. హేల్స్ 212 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ న్యూజిలాండ్‌పై తప్పక గెలిచే మ్యాచ్‌లో 47 బంతుల్లో 73 పరుగులుచేసాడు. సెమీస్‌లో టీమిండియాపై 49 బంతుల్లో 80 పరుగులు చేసాడు. మొత్తం 225 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ తరపున టాప్‌స్కోరరుగా నిలిచాడు.

ఇక విరాట్‌కోహ్లీ మూడు, నాలుగోస్థానాలకోసం భారత క్రికెటర్లు విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్‌లను ఐసిసి ఎంపికచేసింది. 98.66 సగటుతో 296 పరుగులుచేసిన కోహ్లీ ఈ టి20 ప్రపంచకప్‌లో టాప్ స్కోరరుగా నిలిచాడు. పాకిస్థాన్‌తో జరిగిన తొలిలీగ్‌మ్యాచ్‌లో 53 బంతుల్లో 82 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన విరాట్ ఒంటిచేత్తో ఆమ్యాచ్‌లో భారత్‌ను గెలిపించాడు. నాలుగోప్లేస్‌లో సూర్య కుమార్ యాదవ్ తన దూకుడు తీరుతో అందరినీ ఆకర్షించాడు. 189.68స్ట్రైక్‌రేట్‌తో 239 పరుగులు చేసిన సూర్య ఈ టోర్నీలో అత్యధిక స్కోరుచేసిన జాబితాలో మూడోప్లేస్‌లో నిలిచాడు.

భారత్ ఆల్‌రౌండర్ హార్ధిక్ పాండ్యను టోర్నీలో 12వ ఆటగాడిగా ఐసిసి ఎంపికచేసింది. ఆరు మ్యాచ్‌ల్లో 8 వికెట్లుతీసిన పాండ్య, లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసినా టీమిం డియా తరపున మూడో ఎక్కువ స్కోరరుగా నిలిచాడు. సెమీస్‌లో 33 బంతుల్లో 63 పరుగులుచేసిన హార్ధిక్ భారత్‌కు పోరాడే స్కోరు ఇచ్చాడు. పాక్‌తో జరిగిన తొలిమ్యాచ్‌లో చివరి ఓవర్‌వరకూ క్రీజులో నిలిచి కోహ్లీకి మంచి సహకారం అందించాడు. అలాగే పాకిస్థాన్ బౌలర్ షాహిద్ అఫ్రిదీని కూడా ఐసిసి ఎంపికచేసింది. కొత్తబంతితో వికెట్లు తీయడంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్నాడు.

ఏడు మ్యాచ్‌ల్లో 11 వికెట్లుతీసాడు. టోర్నీలో ఫాస్ట్ బౌలర్‌గా నిలిచిన మార్క్‌వుడ్ గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బుల్లెట్ల లాంటి బంతులు సంధించిన వుడ్ సూపర్ 12 దశలో నాలుగు మ్యాచ్‌ల్లో తొమ్మిది వికెట్లు తీసాడు. అన్రిచ్‌నోకియా ఐదు మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీస్తే ఇంగ్లండ్ బౌలర్ శాంకర్రన్ తొలిమ్యాచ్‌లోనే ఐదు వికెట్లు తీసాడు. ఫైనల్‌లో 12పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లుతీసి టోర్నీలో మొత్తం 13 వికెట్లు తీసాడు. పాక్ బౌలర్ స్పిన్ ఆల్‌రౌండర్ షాదాబ్ ఖాన్ బౌలింగ్‌లో 11 వికెట్లు తీసినట్లు నమోదయింది. ఇక జింబాబ్వే ఆల్‌రౌండర్ సికందర్ రజా ఈ టోర్నీలో బ్యాట్‌తోపాటు బంతితోను మెరిసాడు. 219 పరుగులుచేసి పది వికెట్లు కూడా తీసాడు. టి20 కప్‌టోర్నీలో సెంచరీనమోదుచేసిన ఇద్దరిలో గ్లేన్ ఫిలిప్స్ ఒకడు. కివీస్ సెమీస్‌కు చేరడంలో కీలకంగా పనిచేసాడు. 15 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన కివీస్‌కు ఫిలిప్స్ సెంచరీతో ఆదుకున్నాడు.

## ధోనీ ట్రాక్‌లోనే బట్లర్
### వికెట్ కీపర్లే ట్రోఫీ విన్నర్లు

**లండన్:** ఇంగ్లండ్‌క్రికెట్ టీమ్ టి20 ప్రపంచకప్‌ను గెలుచుకున్న సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌తోజరిగిన ఫైనల్‌లో ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. బౌలింగ్‌లో సామ్‌కర్రన్, ఆదిల్‌రషీద్‌లురాణించగా బ్యాటింగ్‌లో బెన్‌స్టోక్స్ చివరివరకూ క్రీజులో నిలిచి ఇంగ్లీష్ జట్టుకు విజయం అందించాడు. టి20 ప్రపంచకప్ ఫైనల్‌లో ఇంగ్లండ్ విజయంసాధించగానే భారత్‌లో అనూహ్యంగా ఎంఎస్‌ధోనీపేరు ట్విట్టర్‌లోట్రెండ్ అవుతోంది. టీమిండియా దిగ్గజ క్రికెటర్‌కు ప్రస్తుత ఇంగ్లండ్‌జట్టు కెప్టెన్‌కు మధ్య సామీప్యతలు ఉండటమే దీనికి కారణం. ధోనీ, బట్లర్ ఇద్దరూ వికెట్‌కీపర్ బ్యాటర్లు, ఒకరు టీమిండియా కెప్టెన్‌గా కొనసాగితే మరొకరు ఇపుడు ఇంగ్లండ్‌జట్టు కెప్టెన్‌గా ఉన్నారు. ధోనీ నాయకత్వంలో భారత్ టి20 ప్రపంచకప్‌తోపాటు వన్డే వరల్డ్‌కప్‌నుగెలిచింది. 2007 టి20 ప్రపంచకప్ కెప్టెన్‌గా ధోనీకి తొలిమెగా టోర్నీ కాగా ఇపుడు బట్లర్‌కుకూడా కెప్టెన్‌గా ఇదే తొలి టి20 ప్రపంచకప్. ఈ ఏడాది జూన్ లోనే బట్లర్‌కు ఇంగ్లండ్ పరిమిత ఓవర్ల కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించింది. టి20 ప్రపంచకప్ వన్డే వరల్డ్‌కప్ గెలిచిన వికెట్ కీపర్లు ధోనీ బట్లర్లుమాత్రమే. ఇంగ్లండ్ వరల్డ్‌కప్ గెలిచాక ఆదేశ మాజీ క్రికెటర్ మైకేల్ వాన్ మాట్లాడుతూ 32 ఏళ్లవయసులో కెప్టెన్‌గా బట్లర్ తొలి వరల్డ్‌కప్ గెలిచాడు. ఆతడికి సొంత లెగసీని ఏర్పాటుచేసుకునే వీలుంది. ధోనీ చాలా ఏళ్లపాటు భారతకెప్టెన్‌గా ఉన్నాడు. బట్లర్‌కూడా చాలా కాలం ఇంగ్లండ్ కెప్టెన్‌గా ఉండగలడని అన్నాడు. బట్లర్ ఇపుడు ఒక ఫార్మాట్‌మీదే ఉన్నాడు. బట్లర్ కళ్లలో ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. జట్టులో లెఫ్టార్మ్‌మ సీమర్, పేస్, స్వింగ్; స్పిన్, ముగ్గురు స్పిన్నర్లు ఉన్నపుడు కెప్టెన్ అన్నింటినీ కవర్‌చేసినట్టే. ప్రపంచకప్‌లు ఆడేకొద్దీ బట్లర్ మెరుగవుతాడని వాన్ అన్నాడు.

## కామెంట్రీనుంచి మళ్లీ టి20 ప్రపంచకప్‌లోకి
### ఇంగ్లండ్ బ్యాటర్, బౌలర్ శామ్‌కర్రన్



**లండన్:** టి20 ప్రపంచకప్‌ఫైనల్‌లో పాక్‌పై విజయం సాధించిన ఇంగ్లండ్‌జట్టులో సామ్‌కర్రన్ తీరేవేరు. నాలుగు ఓవర్లలో 12 పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లు తీసిన సామ్ కర్రన్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. టోర్నీలో మంచి ప్రదర్శన ఇచ్చిన ఆతడు ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా కూడా నిలిచాడు. గాయంతో గత ఏడాది టి20 కప్‌లో ఆడే ఛాన్స్ మిస్ అయిన శామ్ కామెంటేటర్‌గా అవతరించాడు. గాయంనుంచి కోలుకుని తిరిగి జట్టులోకి వచ్చిన ఆతడు ఈ ఏడాది అద్భుతప్రదర్శనతో ఇంగ్లండ్‌కప్ గెలవడంలో కీలకపాత్రపోషించాడు. ఏడాది వ్యవధిలోనే తనేమిటో నిరూపించు కున్నాడు. గాయం ఎంతో అసహనానికి గురిచేసిందని, ప్రపంచకప్ ఆసాంతం స్కైస్పోర్ట్స్ క్రికెట్‌తో పనిచేయడాన్ని ఎంజాయ్‌చేసానని, అదో గొప్ప అనుభవం అని కర్రన్ అన్నాడు. ఈ ఏడాది టి20 ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా నిలిచిన తర్వాత తన సంతోషాన్ని ఇన్‌స్టాగ్రామ్‌ద్వారా వ్యక్తంచేసాడు. ఇది కలకాదు అంటూ వ్యాఖ్యలు జోడించాడు. ఈ ఏడాది వరల్డ్‌కప్‌లో సగటు 11.38తో 13 వికెట్లు తీసిన కర్రన్ టోర్నీ మొత్తంలో 6.52 ఎకానమితోనే పరుగులు ఇచ్చాడు. శామ్‌కర్రన్‌పై ప్రత్యర్థి జట్లకు చెందిన ఆటగాళ్లుసైతంప్రశంసలు కురిపిస్తున్నారు. ఫైనల్‌లోకర్రన్ బౌలింగ్‌లో ఔట్ అయిన షాన్‌మసూద్ ఇంగ్లీష్ బౌలర్లను ప్రశంసించాడు. చివరిక్షణం వరకూ బ్యాటర్‌ను గమనిస్తాడని, బ్యాటర్ తేలిగ్గా అంచనావేసేలా బంతిని విసరడన్నాడు.



## టి20 టోర్నీ ఓడినా అగ్రస్థానంలో భారత్

**దుబాయ్:** ఐసిసి టి20 ప్రపంచకప్‌లో భారత్ గెలవకపోయినా సెమీఫైనల్‌కే పరిమితం అయినా ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో మాత్రం అగ్రస్థానం నిలబెట్టుకుంది. ఆదివారం పాక్‌తోజరిగిన ఫైనల్‌లో ఇంగ్లండ్ ఐదు వికెట్లతేడాతో గెలిచి విశ్వవిజేతగా నిలిచింది. మెగా టోర్నీ ముగిసిన తర్వాత ఐసిసి తాజా ర్యాంకింగ్స్‌ను విడుదలచేసింది. టి20 టీమ్ ర్యాంకింగ్స్‌లో 268 రేటింగ్ పాయింట్స్‌తో ఇండియా అగ్రస్థానంలో కొనసాగు తుంటే ప్రపంచకప్ గెలిచిన ఇంగ్లండ్ 265 రేటింగ్ పాయింట్లతో రెండోస్థానం దక్కించుకుంది. రన్నరప్ స్థానంలో పాకిస్థాన్ 258 పాయింట్లతోమూడోస్థానంలో ఉంటే దక్షిణాఫ్రికా, సెమీఫైనలిస్టు న్యూజిలాండ్‌లు నాలుగు ఐదుస్థానాల్లో ఉన్నాయి. అగ్రస్థానంలో ఉన్న టీమిండియా 61 మ్యాచ్‌లు ఆడగా రెండోస్థానంలో ఉన్న ఇంగ్లండ్ 48 మ్యాచ్‌లు మాత్రమే ఆడింది.

### టివి టాక్‌షో ప్రమోషన్ కోసమే
## సానియా విడాకుల నాటకం!



**న్యూఢిల్లీ:** భారత్ టెన్నిస్‌స్టార్ సానియా మీర్జా, పాకిస్థాన్ వెటరన్ క్రికెటర్ షోయబ్‌మాలిక్ విడాకులు తీసుకోబోతు న్నట్లు జరిగినప్రచారం అంతా వట్టిదేనని తేలింది. ఒక టివి టాక్‌షో ప్రమోషన్స్ కోసం ఈ విడాకుల నాటకం ఆడినట్లు తేలింది. ఇక షోయబ్‌మాలిక్ పాకిస్థాన్ మోడల్ ఆయేషా ఒమర్‌తో ఎఫైర్‌పెట్టుకున్నాడని, ఇదితెలిసి సానియా విడాకులకు సిద్ధమైం దని సోషల్ మీడియా కోడైకూసింది. వీటిని ఖండించని ఈ జంట వాటికి బలం చేకూర్చేలా ట్వీట్లుచేసారు. ఇవన్నీ వట్టిదేనని తేలింది. తాజాగా ఉర్దూ ఫ్లిక్స్ ఒటిటి ప్లాట్‌పామ్ సానియా మీర్జా, సక్షయబ్‌మాలిక్‌కలిసి నిర్వహించ బోతున్న టివిటాక్‌షోకు సంబంధించిన పోస్టర్‌ను పంచుకుంది. ఈ ప్రోగ్రామ్‌కు ది మీర్జా మాలిక్‌షో అని పేరుపెట్టినట్లు వెల్లడించింది. ఈ పోస్టర్‌చూసిన ఫాన్స్‌కు సానియా మాలిక్‌ల నాటకం అర్థం అయింది. టాక్‌షోకు పాపులారిటీ క్రేజ్ తెచ్చేందుకు మీరామజ మాలిక్‌లు విడాకులు తీసుకుంటున్నట్లు పుకార్లు పుట్టించారన్న విషయం అర్థం అయింది. ఇదంతా మార్కెటింగ్ ఎత్తుగడ అని తేలింది. తీవ్ర ఆగ్రహంతో నెటిజన్లు సానియాజోడీపై మండిపడుతున్నారు. టివిషోకోసం ఇంత దిగజారాలా అని విమర్శలుచేసారు. వీళ్ల స్వార్థానికి అయేషా ఒమర్ తీవ్రవిమర్శలు ఎదుర్కొందని ఆమె క్యారెక్టర్‌ను బ్యాడ్‌చేసారని ఆగ్రహం వ్యక్తంచేసారు.

# రతన్ టాటా నయా ప్లాన్

**ముంబై, నవంబరు 14:** దేశీయ విమానయాన రంగంలో పెద్ద పందెం వేసేందుకు టాటా సన్స్ సిద్ధమైంది. కేంద్ర ప్రభుత్వం నుంచి తన మహా రాజాను తిరిగి వెనక్కి తీసు కొన్న టాటాలు, తమ మిగిలిన విమానయాన కంపెనీలను కూడా ఎయిర్ ఇండియా కిందకు తీసుకొస్తున్నారు. ప్లాన్‌లో భాగంగా విస్తారా, ఎయిర్‌ఏసియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లను ఎయిర్ ఇండియాలో విలీనం చేయబోతోంది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ విస్తారాలో టాటాగ్రూప్ భాగస్వామి, దీనిపై సింగపూర్ ఎయిర్‌లైన్స్‌తో టాటా మాట్లాడినట్లు విశ్వసనీయ సమాచారం.



టాటాలు తీసుకున్న నిర్ణయం అమల్లోకి వస్తే, ఫ్లీట్, మార్కెట్ వాటాపరంగా ఎయిర్ ఇండియా దేశంలో రెండవ అతి పెద్ద విమానయాన సంస్థగా అవతరిస్తుంది. దీనిపై వారం రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. అయితే ఒకే సంస్థగా పని చేయడం ప్రారంభించడానికి యేడాది కంటే ఎక్కువ సమయం పట్టవచ్చు. సింగపూర్ ఎయిర్‌లైన్స్ ఎయిర్ ఇండియా 20 నుంచి 25శాతం వాటాను కలిగి ఉంటుంది. విలీనంలో భాగంగా విస్తారాకు చెందిన కొంత మంది బోర్డు సభ్యులను ఎయిర్ ఇండియా బోర్డులో చేర్చవచ్చు. ప్రస్తుతం సింగ పూర్ ఎయిర్‌లైన్స్ విస్తారా మాతృ సంస్థ టాటా సింగపూర్ ఎయిర్‌లైన్స్‌లో 49శాతం వాటాను కలిగి ఉంది. విస్తారాలో టాటాసన్స్‌కు 51 శాతం వాటా ఉంది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఏసియా ఇండియాల మెర్జర్ ప్రక్రియను టాటా గ్రూప్ ఇటీవలే పూర్తిచేసింది. ఎయిర్ ఏసియా ఇండియాలో, మలేషియా ఎయిర్‌లైన్స్‌కు ఉన్న మిగిలిన 16శాతం వాటాను కూడా టాటాలు కొనుగోలు చేశారు.

## వెక్టార్ గ్రీన్‌ను కొనుగోలుచేసిన సెంబ్‌కార్ప్

**సింగపూర్, నవంబరు 14:** భారత్‌లో మరింతగా పునరుత్పత్తి విద్యుత్ సామర్థ్యం పెంచుకునే లక్ష్యంగా సింగపూర్ కేంద్రంగా ఉన్న సెంబ్‌కార్ప్ హరిత విద్యుత్ సంస్థ వెక్టార్‌గ్రీన్‌ను కొనుగోలు చేసింది. ఈ కొనుగోలుతో గ్రూప్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 583 మెగావాట్లు పెరుగుతుందని కంపెనీ ప్రకటించింది. 2025 నాటికి 10 గిగావాట్ల స్థూల ఉత్పత్తి సామర్థ్యం చేరుకోగలమని సెంబ్‌కార్ప్ ప్రకటించింది. 474 మిలియన్ సింగపూర్ డాలర్లకు ఈక్విటీ వాటాలను కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. వెక్టార్‌గ్రీన్ స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థగా ఉంది. పునరు త్పత్తి విద్యుత్ ఉత్పత్తిపరంగా 13 భారతీయ రాష్ట్రాల్లో ఆస్తులున్నాయి. 495 మెగావాట్ల సోలార్ సామర్థ్యం, 24 మెగావాట్ల పవన విద్యుత్ సామర్థ్యంతో ఉంది. మరో 64 మెగావాట్ల సోలార్‌ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. వెక్టార్‌గ్రీన్‌తో కలుపుకుంటే సెంబ్‌కార్ప్ స్థూల పునరు త్పత్తి విద్యుత్ పోర్టుఫోలియో మూడు గిగావాట్లకు పెరుగుతుందని, ఇందులో సోలార్ ఒక గిగావాట్ కాగా రెండు గిగావాట్ల పవన్ విద్యుత్ సామర్థ్యం ఉంటుందని సెంబ్‌కార్ప్ గ్రూప్ అధ్యక్షుడు సిఇఒ వాంగ్‌కిమ్ యిన్ ప్రకటించారు. ఈ కొనుగోలు వల్ల భారత్‌లో తమ సోలార్, పవన విద్యుత్ సామర్థ్యం 8.5 గిగావాట్లకు పెరుగుతుందని ఆయన అన్నారు. గ్రూప్ దక్షిణాసియా సిఇఒ విపుల్ తులి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేసారు.



## టెలికంపై విప్రో ఫోకస్

**ముంబై, నవంబరు 14:** విప్రో టెలికం రంగంపై ఫోకస్ పెంచింది. ఇందులో భాగంగా ఆగ్నేయాసియాలో టెలికం పరిశ్రమ విభాగానికి అధిపతిగా అంకుష్ సైగల్‌ను నియమించింది. వ్యాపార వృద్ధిని సాధించడానికి సైగల్ బాధ్యత వహిస్తారు. సైగల్ క్లయింట్ల ట్రాన్స్‌మేషన్ వేగవంతం చేయడం, ఆపరేటింగ్ మోడళ్లను పునర్నిర్మించడం, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడం ద్వారా వృద్ధిని సాధించేందుకు కంపెనీకి సహాయపడనున్నారు. ఆయన ఐటితో పాటు అనుబంధ సేవల్లో మంచి ట్రాన్ రికార్డ్ కలిగి ఉన్నారు. సైగల్ నైపుణ్యం కంపెనీ వృద్ధికి తోడ్పడనుంది. సైగల్ ఆటోమోటివ్ పరిశ్రమ, తయారీ, ఇన్సూరెన్స్, ప్రభుత్వ రంగ, టెల్కో, ట్రావెల్ అండ్ లాజిస్టిక్స్ రంగాల్లో అనుభవం ఉంది. వీటికి తోడు డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, బిజినెస్ డెవలప్‌మెంట్, అకౌంట్ మేనేజ్‌మెంట్, కన్సల్టింగ్ అండ్ సొల్యూషన్ సేల్స్ నుంచి ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్ వరకు స్పెషలైజేషన్ కలిగి ఉండడం కంపెనీకి వెన్నుముకగా మార నుందని నిపుణులు అంటున్నారు. సైగల్ గతంలో సంక్లిష్టమైన వ్యాపారాలను, అడ్వైజరీ సర్వీసెస్, అలయన్స్ మేనేజ్‌మెంట్, జిటిఎం వ్యూహం, డీల్ క్రిప్లింగ్, ఆర్థిక, వ్యాపార విశ్లేషణలను విజయవంతంగా నిర్వహించారు. బుల్డింగ్ మేనేజ్‌మెంట్ టీమ్స్, డెలివరీ అండ్ బిజినెస్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్ వంటి విజయవంతమైన పాత్రలను నిర్వహించారు.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ట్రేడింగ్‌ను ప్రారంభించిన సూచీలు, కాసేపటికే నష్టాలోకి జారుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 170.89 పాయింట్లు క్షీణించి 61,624.15 పాయింట్ల వద్ద స్థిరపడగా, నిఫ్టీ 20.55 పాయింట్లు నష్టపోయి 18,329.15 పాయింట్ల వద్ద నిలిచింది. కోటక్ మహీంద్రా బ్యాంకు, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్, మారుతి సుజుకీ, టిసిఎస్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. డాక్టర్ రెడ్డీస్, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, టైటాన్ కంపెనీ, విప్రో, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. భారత్ ఫోర్జ్ షేర్లు సోమవారం 3.83శాతం క్షీణించి రూ.853 వద్ద స్థిరపడింది. ఈ యేడాది రెండో త్రైమాసికంలో కంపెనీ ఆర్థిక ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపర్చడమే ఇందుకు కారణంగా చెప్పవచ్చు. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.21 వద్ద స్థిరపడింది.

## 19 నెలల కనిష్టానికి టోకు ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, నవంబరు 14:** టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం 19 నెలల కనిష్టానికి దిగివచ్చింది. అక్టోబరులో డబ్ల్యూపిఐ సూచీ 8.39 శాతంగా నమోదైంది. ఇంధన, తయారీ వస్తువుల ధరలు దిగిరావడమే ఇందుకు దోహదం చేసింది. దాదాపు 18 నెలల తర్వాత టోకు ద్రవ్యోల్బణం రెండంకెల దిగువకు చేరడం విశేషం. 2021 మార్చిలో నమోదైన 7.89 శాతమే చివరిది. ఖనిజ చమురు, ప్రాథమిక లోహాలు, లోహ ఉత్పత్తులు, వస్త్రాలు, ఖనిజాల ధరలు తగ్గడం ద్రవ్యోల్బణం దిగిరావడానికి కారణమైనట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. సెప్టెంబర్‌లో 11.03శాతంగా ఉన్న ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం 8.03 శాతానికి తగ్గింది. కూరగాయాల్లో 39.667 శాతం నుంచి 17.61 శాతానికి ద్రవ్యోల్బణం తగ్గింది.

## క్షీణిస్తున్న ప్రపంచ ఆర్థిక వృద్ధి : ఐఎంఎఫ్

**న్యూఢిల్లీ, నవంబరు 14:** అంతర్జాతీయంగా ఆర్థిక వ్యవస్థల్లో పరిస్థితులు చాలా వేగంగా మారుతున్నాయని, అవి చాలా ఆందోళనకరంగా మారాయని ఐఎంఎఫ్ పేర్కొంది. నిరంతరం ద్రవ్యోల్బణం పెరగడం, కరోనా లాక్‌డౌన్ వల్ల చైనాలో బలహీనమైన వృద్ధి, కొనసాగుతున్న ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం వల్ల సరఫరాల అంతరాయం, పెరుగుతున్న ఆహార ధరలు ఆందోళనకరంగా మారిన పరిస్థితులకు కారణమని ఐఎంఎఫ్ నిందించింది. 2023కి ప్రపంచ వృద్ధి గత నెలలో ఇచ్చిన 2.9శాతం నుంచి 2.7శాతానికి తగ్గించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లు అపారమైనవని, ఇవి రానున్న కాలంలో సవాళ్లను మరింతగా పెంచుతా యని ఐఎంఎఫ్ పేర్కొంది. ఐరోపాలో తీవ్రమవుతు న్న ఇంధన సంక్షోభం వృద్ధికి తీవ్ర హాని కలిగిస్తూ ద్రవ్యోల్బణాన్ని పెంచుతోందని అభిప్రాయపడింది. ఐరోపాపై ద్రవ్యోల్బణం భారం సుదీర్ఘకాలం కొనసాగుతుందని అంచనా వేసినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల ప్రకారం అది ఊహించినదాని కంటే ఎక్కు వ కాలం కొనసాగవచ్చని తెలుస్తోంది. ఇది వడ్డీరేట్లపెంపుకు కూడా కారణంగా మారి రుణ సంక్షోభం ప్రమాదాన్ని పెంచుతుంద ని ఐఎంఎఫ్ ఆందోళన వ్యక్తం చేసింది.



# వాణిజ్యం

## ఎల్ఐసి షేర్ల ర్యాలీ

**ముంబై, నవంబరు 14:** ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికం తర్వాత లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) షేర్లు సోమవారం 9శాతం వరకు పెరిగాయి. దేశం లోని అతిపెద్ద బీమా సంస్థ సెప్టెంబర్‌తో ముగి సిన త్రైమాసికంలో రూ.15,952 కోట్ల స్టాండ్ లోన్ నికర లాభాన్ని ప్రకటించింది. ఇది గతేడాదితో పోలిస్తే రూ.1,433 కోట్ల కంటే చాలా ఎక్కువ. త్రైమాసికంలో నికర ప్రీమియం ఆదాయం సంవత్సరానికి 26.6శాతం పెరిగి రూ.1.32 లక్షల కోట్లకు చేరుకుంది. పెట్టుబడు ల ద్వారా వచ్చే నికర ఆదాయం యేడాదికి 10శాతం పెరిగి రూ.84,104 కోట్లకు చేరుకుం ది. బ్రోకరేజ్ సంస్థ ఐసిఐసిఐ సెక్యూరిటీస్ స్టాక్ పై కవరేజీని ప్రారంభించింది. రూ.917 టార్గెట్ ధరతో కొనుగోలు రేటింగ్‌ను సిఫార్సు చేసింది. ప్రస్తుత ధరతో పోలిస్తే ఇది 38శాతం ఎక్కువ.

## ఎటిఎంల్లో చిరిగిన నోట్లు బ్యాంకులదే బాధ్యత

**న్యూఢిల్లీ, నవంబరు 14:** ఎటిఎంలోనగదు విత్‌డ్రా చేసినప్పుడు చిరిగిన నోట్లు వస్తే ఆందోళన చెందనవసరం లేదు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొత్త నిబంధనప్రకారం చిరిగిన నోట్లు బ్యాంకుఎటిఎం నుంచి వచ్చినట్లయితే ఆబాధ్యత బ్యాంకులదే. ఈ నోట్లను మార్చుకోవడానికి బ్యాంకు నిరాకరించదు. నోట్ల మార్పిడి ప్రక్రియ చాలా సులభం. జులై2016లో ఆర్‌బిఐ అటు వంటి నోట్లను మార్చడానికి సర్క్యులర్ కూడా



జారీచేసింది. బ్యాంకు నోట్లను మార్చుకోవడానికి నిరాకరిస్తే ఆ బ్యాంకులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్‌బిఐ హెచ్చరిస్తోంది. అలాంటి నోట్లను మార్చడంలో బ్యాంకులు అభ్యంతరం తెలిపితే బ్యాంకులపై ఆర్‌బిఐచర్యలు తీసుకుం టుందని గుర్తించుకోవాలి. అలాంటి బ్యాంకుకు రూ.10 వేల వరకు జరిమానా విధించవచ్చు. బ్యాంకు ఎటిఎం నుంచి చిరిగిన నోట్లు వస్తున్నా యంటే ఆ బాధ్యత బ్యాంకుపైనే ఉంటుంది. అలాంటి నోట్లను మార్చుకునే బాధ్యత బ్యాంకు దే. అందుకే ఎటిఎంలోనే నోట్లను డిపాజిట్ చేసేటప్పుడు సరిచూసుకోవడం బ్యాంకు పని.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.